అరుణతార

సాహిత్య, సాంస్కృతిక మాసపత్రిక

సంపుటి: 44 సంచిక: 7 హైదరాబాద్ 327 ఆగస్టు, 2016 పేజీలు: 68 వెల: రు. 20



'సమాజంలోని వికారతనంతా మాటుగాసి
దెబ్బకొట్టే వాళ్లదే అందమంటే' అన్నాను
'అందం అంటే గెరిల్లానా?'
ఆశ్చర్యపోతూ చివరి తూటానూ, చివరి ప్రశ్ననూ సంధించింది

24 జూలై 2016న విశాఖపట్నంలో జరిగిన కామ్రేడ్ చలసాని ప్రసాద్ మొదటి వర్ధంతి సభ దృశ్యాలు

31 జూలై 2016న విజయవాడలో జరిగిన కామ్రేడ్ చలసాని ప్రసాద్ మొదటి వర్ధంతి సభ దృశ్యాలు



17 జూలై 2016న మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న గ్రామాల ప్రజలను సందర్శించిన విరసం సభ్యులు

KLVA101M190

అరుణతార

సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక

327

సంపుటి : 44 ◆ సంచిక : 7 ◆ ఆగస్టు, 2016 వెల : రు. 20/-

విరసం

ఎడిటర్
దుప్పూరి వెంకట రామక్రిష్ణారావు

రచనలు, విరాళాలు
పంపించాల్సిన చిరునామ:
ఎం.ఐ.జి. - 14, ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ,
కార్బైడ్ కంపెనీ ఎదురుగా, మౌలాలి,
హైదరాబాద్ - 500 040.

* **కేవలం పోస్ట్, బుక్‌పోస్ట్ ల ద్వారా**
రచనలు పై చిరునామాకూ,
ఇ-మెయిల్ ద్వారా
arunatara1977@gmail.com కూ
పంపవచ్చు

కార్యాలయం:
12-15-963, మాణికేశ్వరినగర్,
ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, తార్నాకా,
హైదరాబాద్-500007.

సంపాదకవర్గం :
ఉజ్వల్, బాసిత్, కూర్మనాథ్

విరసం కార్యదర్శి చిరునామా
పి. వరలక్ష్మి
5-1820, గీతాశ్రమం వీధి,
ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516 360.

డి. టి. పి. అండ్ లే అవుట్
ఆర్. భాగ్యలక్ష్మి, డి. వైజయంతి

కవర్ డిజైన్ : పి. వరలక్ష్మి,
ఆర్. భాగ్యలక్ష్మి

ఫొటోలు : కెక్యూబ్‌వర్మ, అరసవిల్లి కృష్ణ,
విరసం మిత్రులు

Like Page://viplava rachayitala sangham arunatara

facebook ://viplava rachayitala sangham virasam

Virasam website :
www.virasam.org,
www.virasam.in
www.arunatara.in

సంపాదక లేఖ..

ఎస్.సి. రిజర్వేషన్‌ల వర్గీకరణ ఆందోళన మరోసారి బలంగా ముందుకు వచ్చింది. ఈసారి దేశ రాజధానిలో మాదిగలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అత్యంత ప్రజాస్వామికమైన మాదిగల ఆకాంక్ష 22 ఏళ్లయినా సాకారం కాలేదు. మధ్యలో 2000లో రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టం వచ్చినా అది నాలుగేళ్లు మాత్రమే అమలైంది. మాల నాయకత్వం వల్ల సుప్రీంకోర్టు వర్గీకరణ చట్టం అమలును నిలిపేసింది. ఫలితంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా వర్గీకరణ చట్టం చేయాలని పాలకులపై అందరం వొత్తిడి తేవాలి.

ఎం.ఆర్.పి.ఎస్. ఆందోళనా చరిత్ర మన సామాజిక, రాజకీయ వ్యవస్థల స్వభావాలకు అద్దం పడుతోంది. న్యాయమైన, అతి చిన్న డిమాండ్ సాధించుకోడానికి ఎక్కడెక్కడి నుంచి ఎన్నెన్ని అవరోధాలు ఉంటాయో ఇది నిరూపిస్తోంది. మాదిగలు అదనంగా ఒక్కటి కూడా అదగడం లేదు. ఉన్న రిజర్వేషన్‌లనే ఎస్.సి. కులాల, ఉప కులాల జనాభా ప్రాతిపదికన పంచిపెట్టమని కోరుతున్నారు. సామాజిక న్యాయ భావనలోని అతి మౌలిక విషయం ఇది. దీన్ని పాలకవర్గం పట్టించుకోవడం లేదు. ఇప్పటికి ఎన్ని ప్రభుత్వాలు మారోయో.. ఒక్కటీ ఈ సమస్య పరిష్కారానికి చేయవలసింది చేయడం లేదు. ఎన్నికల సమయంలో వర్గీకరణ గురించి మాట్లాడటం తప్ప చేస్తున్నదేమీ లేదు. ఈ క్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. నాయకత్వం ఎన్ని పోకడలు పోయిందో లెక్కే లేదు. వర్గీకరణే లక్ష్యంగా ఏ రాజకీయ ఎత్తుగడకైనా సిద్ధమన్నట్లు మాదిగ నాయకత్వం వ్యవహరిస్తూ వచ్చింది. దళితుల.. అందునా మాదిగల సంక్షేమమే తమ కర్తవ్యం అన్నట్లు రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అంటూ వచ్చాయి. అయినా వర్గీకరణ సమస్య నేల మీదికి దిగలేదు.

ఒక చిన్న రాజ్యాంగబద్ధ సమస్య పరిష్కారం కావడానికి బూర్జువా వ్యవస్థలో ఎన్ని ఆటంకాలు ఉంటాయో ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు. అదే సమయంలో భారతదేశంలోనే గుర్తించదగిన దళిత ఉద్యమ చరిత్ర ఉన్న తెలుగు సమాజంలో వర్గీకరణ సమస్య ఇంత జటిలంగా మారిందనే సంగతి మర్చిపోవడానికి లేదు. ఉమ్మడి కోటాలో తమకు కలుగుతున్న ప్రయోజనం దెబ్బతింటుందనే ఒకే ఒక్క కారణంతో మాల నాయకత్వం వర్గీకరణ కోసం కోర్టుల్లో, వీధుల్లో పోరాడుతోంది. అంటే స్వకుల ప్రయెజనం తప్ప సాటి దళిత కులం అడుగుతున్న న్యాయమైన కోరికను పట్టించుకోదల్చుకో లేదు. ఇది దేన్ని సూచిస్తోంది? ఇంత చిన్న విషయంలో ప్రతిఘాతుకంగా వ్యవహరించడమేగాక దళితుల ఐక్యత, సామాజిక న్యాయం, ఉమ్మడిగా పోరాటంతో రాజ్యాధికార సాధన .. వంటి ఉదార్త విషయాలను అడ్డం పెట్టుకోవడం చూస్తే ఏమనిపిస్తుంది? దేశంలో వేర్వేరు పోరాట శక్తులు, మౌలికంగా వ్యవస్థను మార్చే పోరాటాలు ఐక్యమవుతున్న ఆశావహ తరుణంలో మాల నాయకత్వం ఇలాంటి చర్చ చేస్తున్నది. ఈ ఐక్యత దేనికంటే రిజర్వేషన్‌లను ఉమ్మడిగా ఉంచి తమ కులం బాగుపడటానికి తప్ప మరెందుకూ కాదు.

దళిత కులాల.. మొత్తంగానే పీడిత కులాలు తప్పక ఐక్యత దిశగా ప్రయాణించాల్సి ఉంది. వర్గీకరణను అడ్డుకొని ఐక్యత సాధించడమా? న్యాయమైన వర్గీకరణ సాధించుకొని ఐక్యం కావడమా? అనేదే ప్రశ్న. తెలుగు సమాజంలోని ప్రగతిశీలశక్తులన్నీ ఆది నుంచీ మాదిగల డిమాండ్‌ను బలపరుస్తున్నాయి. అగ్రకుల భూస్వామ్య శక్తుల వైపు నుంచి సాగుతున్న దాడులను, వెలి వేతను ఎదిరిస్తూనే, అలాంటి పోరాటాల్లో ఉమ్మడిగా పోరాడుతూనే వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తూ వచ్చాయి. రెండు దశాబ్దాలు దాటినా మాల నాయకత్వం వైఖరిలో మార్పు రాలేదని తాజా ఘటనలు కూడా తెలియజేస్తున్నాయి. ఇది మౌలికంగా మన దళిత ఉద్యమ అవగాహన ముందు సీరియస్ ప్రశ్నలను నిలబెడుతోంది. దాన్ని అధిగమించకపోతే వర్గీకరణ ఉద్యమమే కాదు, దళితుల సాంఘిక విముక్తి ఆకాంక్ష కూడా తీవ్రమైన సవాళ్లతో సతమతం కావాల్సి వస్తుంది. మౌలికంగానే సామాజిక న్యాయ భావనకు ఉన్న ప్రతిపత్తి బలహీనపడుతుంది. దళిత ఉద్యమం దాన్ని కాపాడుకుంటూ వర్గీకరణ విషయంలోనే కాదు, అన్ని రకాలుగా దళితుల పట్ల దుర్మార్గంగా, అమానవీయంగా ఉన్న అగ్రకుల పాలక శక్తులపై పోరాడాల్సి ఉన్నది.

తాజా కలం : యాధాటి కాశీపతి (78), ఆగస్టు 10న హైదరాబాదులో అనారోగ్యంతో కన్ను మూశారు. విరసం వ్యవస్థాపక సభ్యులలో కాశీపతి ఒకరు. కవిగా, రచయితగా, ఉపన్యాసకునిగా ప్రసిద్ధులు. వారి స్మృతికి విప్లవ రచయితల సంఘం అరుణారుణ జోహార్లు తెలియజేస్తోంది. ఆగస్టు 12న చనిపోయిన ప్రముఖ కవి, సాహితీవేత్త అవంత్స సోమసుందర్ (92), ఆగస్టు 14న చనిపోయిన విరసం తొలితరం సభ్యులు కా. మల్లిఖార్జున్ (78)ల స్మృతికి విరసం అరుణారుణ జోహార్లు తెలియజేస్తుంది. వారిపై రచనలు వచ్చే సంచికలో ప్రచురిస్తాం. - సం.

అరుణతార నిర్వహణ, శాశ్వత నిధుల కోసం మా ప్రకటన చూసి వకూళాభరణం రామకృష్ణ-హైదరాబాద్, రూ.2,000/-; పొత్తూరి వెంకటేశ్వరరావు-హైదరాబాద్, రూ.1,000/-; వై. వెంకటేశ్వరరావు-హైదరాబాద్, రూ.10,000/-, కళ్యాణదుర్గం స్వర్ణలత-కర్నూలు, రూ.500/-; తన పేరు ప్రకటించవద్దని కోరుతూ ఒక విప్లవ సాహిత్య అభిమాని - రూ.50,000/- విరాళంగా ఇచ్చారు. వారికి ఉద్యమాభినందనలు. - సం.

సంపాదకీయాలు (5-6)
మహాశ్వేతాదేవి-నక్సల్బరీ - **పి.వరలక్ష్మి**

పాట / కవిత్వం (6-11)
సుక్కల్లారా .. సూ డుర్ని - **ఉదయమిత్ర**
భూమి ప్రతిఘటిస్తుంది - **అశోక్ కుంభం**
భోగాపురం సంత - **కె.ఆంజనేయ కుమార్**
నిచ్చెక చోట.... - **దొడ్డి రామ్మూర్తి**
నేను కూడా - **ఇబ్రహీం నిర్గున్**
నిప్పులు చిమ్ముతూనే ఉంటాం - **రమేష్ గోండ్యాల**
ప్రకృతి-వికృతి - **కోడం కుమారస్వామి**
శ్యామల - **షహీదా**
విధ్వంసక మనువాదులు - **బాలసాని రాజయ్య**
బతుకుతానంటే చెల్లదు - **సు. దే. చె**

కథ (11-20)
హక్కుదార్లు - **ఎం.రఘువంశి**

చిన్న కథ (20-21)
మరో దిద్దుబాటు! - **బమ్మిడి జగదీశ్వరరావు**

వ్యాసాలు (22-27)
ఆ కాగడా అందుకోవాలి - **ఉదయమిత్ర**
వెలివేయబడ్డ స్త్రీల వేదన - బేదనబాల - **కె.సుభాషిణి**

నివాళి (28-29)
లెఫ్ట్ ఫ్రంట్ - మహాశ్వేతాదేవి - **వరవరరావు**

కథా విశ్లేషణ (30-31)
అమరావతి- ఓ రెండు కథలు - **అరసవిల్లి కృష్ణ**

లేఖ (31)
లేఖ - **షహీదా**

వ్యాసాలు (32-37)
భూమికి సరే, జ్ఞాపకాలకు నష్టపరిహారం ఇవ్వగలరా? - **సి. కాశీం**
ఊళ్లను ముంచాల్సిందేనా? - **బాసిత్**

సమీక్ష (38-39)
బాసిత్ కథావరణం - **మాతంగి**

పోషలిజమే ప్రత్యామ్నాయం (39-42)
శ్రామిక జన విముక్తికి దిక్సూచి - **పత్యం, కె.జి. సత్యమూర్తి**

వ్యాసాలు (42-47)
ఆ పది టి.ఎం.సి.లు తాగడానికేనా? - **పాణి**
తల్లులకు రక్షణ లేని ప్రపంచ తల్లుల దినం - **పాథవ**

నివాళి (48)
'జనతన రాజ్యం'లో విప్లవ ప్రజాస్వామ్యం - **విరసం**

సాహిత్య వ్యాసం (49-60)
వరవరరావు కవిత్వంలో అభివ్యక్తి, వస్తు వైవిధ్యం - 2
- **బిఎస్ రాములు**

సీరియల్ (61-62)
మార్క్స్ పెట్టుబడి - రచనా క్రమం - 11 - ఫ్రాన్సిస్ వీన్,
అనువాదం : **ముక్తవరం పార్థసారథి**

కరపత్రం (63, 66)
వర్గపోరాటంతోనే విప్లవ ప్రజాస్వామ్యం - **విరసం**

మా వద్ద అందుబాటులో ఉన్న విరసం, ఇతర ప్రచురణల సూచి (64-66)

గమనిక : మిత్రులారా, కామ్రేడ్స్! అరుణతార డిటిపి, డిజైనింగ్, ప్రింటింగ్, పోస్టింగ్, రవాణా ఇలా అన్ని ఖర్చులు చాలా పెరిగిపోయాయి. అనివార్య పరిస్థితులలో విడి ప్రతి వెలను ఫిబ్రవరి 2016 సంచిక నుంచి రూ. 20 కు పెంచవలసి వచ్చింది. ఇది గమనించగలరు. ఎప్పటిలానే మీ ఆదరాభిమానాలను, సహకారాన్ని ఆశిస్తున్నాం. అలాగే ఫిబ్రవరి 2016 సంచిక నుంచి అరుణతార సంచికల క్రమాన్ని సంపుటి 44 గాను సంచిక 1 గాను సరిచేసాం. ఈ విషయాన్ని గమనించగలరు. - సం.

అరుణతార చదవండి!
చదివించండి!
చందాదారులు కండి!

విడి సంచిక వెల - రు. 20; సంవత్సర చందా - రు. 240;
రెండు సంవత్సరాల చందా - రు. 450; మూడు సంవత్సరాల చందా - రు. 680;
ఐదు సంవత్సరాల చందా - రు. 1100; దశాబ్ది చందా - రు. 2200/-

అరుణతార చందాదారులకు విజ్ఞప్తి!

ఏ కారణం చేతనైనా మీకు అరుణతార అందకపోతే పిన్‌కోడ్‌తో సహా మీ చిరునామాను మరోసారి **8500809250** మొబైల్ నంబర్‌కు మెసేజ్ పెట్టగలరు. గమనిక : ఈ నెంబర్ కేవలం మెసేజ్‌ల కొరకు మాత్రమే! - సం.

మహాశ్వేతాదేవి-నక్సల్బరీ

వరలక్ష్మి

మహాశ్వేతాదేవి జులై 28న మరణించింది. సరిగ్గా చారుమజుందార్ అమరత్వం రోజున. ఇది యాదృచ్ఛికమే. తొంభై దాటిన వయసులో అప్పటికి కొద్ది రోజులుగా ఆమె మృత్యువుతో పోరాడుతోంది. ఆమె విస్తారమైన సాహిత్య, సామాజిక జీవితం తలంపుకొచ్చినా, ఆ రోజు నక్సల్బరీ పోరాటమూ, మహాశ్వేతాదేవి సాహిత్యమూ కలిసి స్మృతిపథంలో మెదిలాయి.

మహాశ్వేతాదేవి కమ్యూనిస్టు ఆవరణలో పుట్టి పెరిగింది. బహుశా నక్సల్బరీ కాలం నాటికి ఆమె సాహిత్యం పదునెక్కింది. ఝాన్సీ రాణి నవలా రచన కోసం బుందేల్ ఖండ్ గ్రామసీమలు తిరిగేనాటికే ఆమె చారిత్రక మూలాల అన్వేషణలో ఉంది. 1960ల్లో ఆదివాసీ గూడేలు స్వయంగా చూసి అక్కడి ప్రజల దుర్భర జీవితం, భూస్వాముల పీడన గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నది. అది మొదలు ఆదివాసీ జీవితాల వెంట ఆదివాసీ గ్రామాల్లో అలుపెరగని ప్రయాణం చేసి, వారితో కలిసి దుఃఖించి, ఆగ్రహించి అడివంత విస్తృతమైన, అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించి వెళ్ళిపోయింది. వేరొక సమూహపు అనుభవాలను తన అనుభవాలుగా చేసుకొని ఆమె ఎంత లోతైన, గాఢమైన, సాహిత్యాన్ని, ఎంత గొప్ప కళాత్మక విలువలతో సృష్టించిందో అంత లోతు, విస్తృతి ఇంకెవరికైనా సాధ్యమయ్యిందా? యుద్ధభూమి నుండి అనేక పరిమితుల్లో ఇప్పటి దండకారణ్య రచయితలు ప్రయత్నిస్తున్నారు తప్ప బహుశా ఆమెలా ఆదివాసీలను మనకు అత్యంత సన్నిహితంగా పరిచయం చేసినవారు లేరు.

ప్రపంచవ్యాప్తంగా అనేక సంచలనాలను చూసిన అరవైలనాటి కాలం, భారతదేశంలో రివిజనిజాన్ని స్పష్టంగా గీతగీసి చూపించి, ఆచరణాత్మక విప్లవ పంథాను నెలకొల్పిన నక్సల్బరీ సిలిగురి ఆదివాసీ ప్రాంతాల్లో పురుడుపోసుకుంది. అటువంటి ఆదివాసీ ప్రాంతాల్లోనే భారతదేశపు నిజస్వరూపాన్ని చూశానంటారు మహాశ్వేతాదేవి. 67లో నక్సల్బరీని నిండు హృదయంతో ఆహ్వానించింది. నక్సల్బరీ నగరాలను కార్మిక, యువజనోద్యమాలై మండించింది. 70-71 ప్రాంతంలో కలకత్తా వీధులను విప్లవ విద్యార్థి, యువజనుల నెత్తురు ముంచెత్తింది. ఆ కాలంలో నగరంలోని రెండు భిన్న ప్రపంచాలను, వాటి మధ్య సంఘర్షణను, ఒత్తిడిని 'హజార్ చురాషిర్ మా' ('ఒక తల్లి పేరు'తో తెలుగులోకి అనువాదమైన సుప్రసిద్ధ నవల)లో మహాశ్వేతాదేవి ఉద్వేగభరితంగా చిత్రీకరించారు. ఆ రోజుల్లో తరచుగా ముఖాలు చెక్కివేయబడి వీధుల్లోకి విసిరేసిన యువకుల మృతదేహాలు, సాలిటరీ సెల్స్‌లో చిత్రహింసలు, పోలీసులు ఉసిగొల్పిన లంపెన్ బ్యాచ్‌లు చేసే హత్యాకాండలు "..పదహారేళ్ళ నుండి ఇరవై నాలుగు దాకా ఒక తరం హతమారిపోతోంది" అంటూ ప్రజాస్వామ్య నిజస్వరూపాన్ని బిడ్డను పోగొట్టుకున్న ఒక తల్లి దుఃఖపు తడిలో చూపించారు. ఆ రచనను ఆమె సాహిత్య జీవితంలో ఒక మలుపుగా చెప్తారు. బిడ్డను పోగొట్టుకున్న 1084 (బిడ్డ శవానికి మార్చురీలో ఇచ్చిన గుర్తింపు సంఖ్య) తల్లి ఉన్నత మధ్య తరగతి సంకుచిత పరిధి నుండి ఆవలికి వచ్చి తన బిడ్డ ఎవరికోసమైతే ప్రాణమిచ్చాడో ఆ పీడిత సమూహంలో ఒక వాస్తవిక జీవితాన్ని ఆవిష్కరించుకుంటుంది. అటువంటి ఆవిష్కరణ మహాశ్వేతాదేవి తన రచనల్లో చేశారు.

ఆమె తన రచనల లక్ష్యం స్పష్టంగా ప్రకటించారు. "భారత దేశపు నిజస్వరూపంపై ప్రభుత్వం కప్పిన ముసుగును చీల్చివేసి దాని అసలు రూపాన్ని, క్రూరత్వాన్ని, ఆటవికతను, కులవర్గ దోపిడిని బట్టబయలు చేయాలి. వేయి తలల భారత రాకాసిని ప్రజాకోర్టులో అణగారిన లక్షలాది జనం ముందు నిలబెట్టాలి."

అందుకే ఆమె పాత్రలు భద్రజీవితాలు గడుపుతున్న మనవంటి వాళ్ళను సిగ్గుపడేలా చేస్తాయి. 'బషాయిటుడు'లో బెతుల్ (అజ్ఞాత ఆదివాసీ తిరుగుబాటుదారుడు ఉద్ధవ్ తండ్రి) అంటాడు. "నిద్రలో ఉద్ధవ్ తల్లి కలలో కనిపించింది. నన్ను భోజనానికి పిలుస్తోంది. ఆకలితో కడుపు కాలుతున్నప్పుడు అన్నం గురించి కలలొస్తాయి". ఒక నిజాయితీ గల ప్రభుత్వాధికారి వ్యవసాయ కూలీలతో కనీస వేతనాలు అందుతున్నాయా అని తెలుసుకోడానికి పోయినప్పుడు 'భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు కూడా తమకు తెలీదని.. ఇంగ్లీషు వాళ్ళకే భారత ప్రభుత్వం అనే పేరు వచ్చిందేమో అని వాళ్ళు అనుకుంటున్నారని' తెలుసుకుంటాడు. ఇప్పుడున్నది మన ప్రభుత్వమే అని వాళ్ళు నమ్మలేకపోతారు. ఇంత గాఢంగా, ఇంత సున్నితంగానే కాదు, ఆమె కథల్లో ఘోరమైన పీడనకు, హింసకు, వెలివేతకు గురైన కొన్ని పాత్రలు బీభత్సంగా ఉంటాయి. 'దెయ్యాలున్నాయి జాగ్రత్త' కథలో వలె దెయ్యాల్లనే పట్టుకుంటాయి. వ్యంగ్యం, ఆగ్రహం, క్రౌర్యం కలగలసిన వాక్యాలు మర్యాదస్తులను నివ్వెరపాటుకు గురిచేస్తాయి.

స్వరాజ్య భ్రమలే కాదు, రివిజనిస్టు పార్టీలపై భ్రమల్నీ తొలగిస్తూ మళ్ళీ ఆదివాసీలే చేపట్టిన పోరాటానికి ఆమె సమున్నత స్థానాన్నిచ్చారు. ఒకప్పటి కమ్యూనిస్టు కార్యకర్త, 'బషాయిటుడు' ఆదివాసీ విప్లవకారుడిగా పరిణామం చెందుతాడు. ఎన్ని సార్లు 'ఎన్‌కౌంటర్' చేసినా మళ్ళీ మళ్ళీ పుట్టుకొచ్చే పాత్ర అది. కాళీ సంత్రాతో బాషాయి చేసే సుదీర్ఘ సంభాషణాల్లో సిద్ధాంత చర్చలుండవు. కమ్యూనిస్టు పార్టీ రైతుకూలీలకు ఎట్లా దూరమై ధనిక రైతులకు, భూస్వాములకు కొమ్ముగాసే పార్టీగా తయారైందో సూటిగా చెప్తాడు. 'బాబూ' కమ్యూనిస్టులు ఎన్నడూ ఆదివాసులను,

(మిగతా 24వ పేజీలో...)

సుక్కల్లారా .. సూ డున్రి

ఉదయమిత్ర

సుక్కల్లారా.. సూడున్రి
మా శర్మన్న వొచ్చిండు చూసుకోండి
మీ కడుపుల వెట్టుకు దాచుకోండి
మీ కండ్లల్ల వెట్టుకు చూసుకోండి "సుక్కల్లారా"

ఏ ఇంటి మారాజో, గూడానికొచ్చిండు
కన్నీటి కథలన్ని ఇవరంగ ఇన్నాడు
సావైన బతుకైన ఈడనే అన్నాడు
"సావు బతుకుల మధ్య సత్యమే కన్నాడు "సుక్కల్లారా"

దేశానికేమో స్వాతంత్ర్య మొచ్చెనని
సంబరాలు అందరు జేసుకున్నపుడే
తెల్లోని పాలన నల్లోడు వట్టంగ
"గిరిజనుల హక్కులు, అడుగంటెనన్నాడు "సుక్కల్లారా"

కాకులూ దూరని కారడవిలోన
కాలి నడకల తోటే తిరిగాడినాడమ్మ
అబూజ్మాడునే చుట్టి ఒచ్చినోడు
"అందనంత ఎత్తు....ఎదిగినాడమ్మ" "ఓ...సుక్కల్లారా"

ఆకుల్ల నడుగున్రి, పువ్వుల్ల నడుగున్రి
బాటల్ల నడుగున్రి, పక్షుల్ల నడుగున్రి
పేరుకేమో తాను పట్నావాసి"
"మనసంతా గిరిజనులా....లయగలిసేనమ్మా" "ఓ....సుక్కల్లారా"

మా అడవి మాకేమో దూరమైపోతుంటే
తానేమో దగ్గరై మాలోన గలిసిండు.....
మాటనో, రాతానో, మనిషంత మాఓడే
"కంటికీ రెప్పలా...కావలి గాసిండు.." "ఓ సుక్కల్లార"

బిడ్డలాకోసమె, తల్లి ఓర్చినట్టు
అవమానమే మింగి, కొండలానిల్చిండు...
చెప్పులదండేసి, బత్తెల నడిపిస్తే
"ఇట్లాంటి వాటికీ.....సిద్దముండాలనే" "ఓ...సుక్కల్లార"

తాళమే లేనట్టి..ఇల్లమ్మఆయనది
సంకెళ్ళు లేనట్టి, మనసమ్మా ఆయనది
మురికివాడలోన ఇరుకు ఇల్లైతేమి...
"అడవంత ఆయనా.....ఇల్లేగాద తల్లి" "ఓ సుక్కల్లార"

శర్మనే లేడంటే అడవంత నవ్వింది
ఆకు ఆకుల మీద చరితల్ని జూపింది
మా ఆటపాటల్లో, మా పోరుబాటల్లో
"కలకాలమేనిల్చి... గెలిపిస్తాడోయమ్మ"
(బిడి శర్మగారికి).

భూమి ప్రతిఘటిస్తుంది

అశోక్ కుంభం

నేను కేవలం మట్టిని కాదు
మట్టి మనుషుల జీవబంధాన్ని
నాలో భాగమైన మనిషిని పెకిలించి
గుండెల మీద మాయని గాయం చేయొద్దని
నాతో నిత్య సహవాసం చేసె
బక్క రైతుల బతుకు ఆగం చేయొద్దని
చెట్టు, చేనుతో వాళ్ళ చెలిమిని రద్దు చేయొద్దని
రెక్కలనే నమ్ముకున్న కూలి
కుతికల మీద జల ఖడ్గం పెట్టొద్దని
భూమి వేడుకుంటోంది

నీళ్ల కోసం
నిండు జీవితాలలో నిప్పులు పోయొద్దని
ప్రగతి పేరిట
తాతల, తండ్రుల జ్ఞాపకాలను
పాతర వేయొద్దని
రక్తమాంసాలే ఆస్తిగ బతికెటోళ్లను
నడిబజార్లో సరుకుగ మార్చొద్దని
బంగారు తునక చేయ
బడుగుజీవులను బలి తీసుకోవద్దని
భూమి చేతులెత్తి మొక్కుతోంది

ముంచుకొచ్చే ముంపుకు
చెదిరిపోయె గుంపును
ఛిద్రమయ్యే భవిష్యత్‌ను
చిన్నబోయిన చిరకాల సోపతిని
దిక్కుతోచక బెంగ పడుతున్న బాల్యాన్ని
అన్ని దిక్కుల కాపాడమని వేడుకుంటున్న యవ్వనాన్ని
ఏ దిక్కూ, మొక్కూ లేని వృద్ధాప్యాన్ని
దీనంగా చూస్తూ
భూమి బోరు బోరున ఏడుస్తోంది

త్యాగం పేరిట పాలకులు ఎన్ని ప్రవచనాలు పలికినా
చట్టాలతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా
"అభివృద్ధి" కుట్రలతో ఎంత మభ్యపెట్టినా
పుట్టెడు దుఃఖంలో సహితం

భూమి ప్రశ్నిస్తోంది
ప్రజల సమాధుల మీద
ఏ నాగరికత నిర్మితమయ్యిందని?
మనిషి-ప్రకృతి కేంద్రం కాని ఏ నమూనా
చరిత్రలో వెలిగిపోయిందని?

అయినా, రాజ్యం మొండిగ ముందుకుపోతే
దండు గట్టి గ్రామాలకు అండగుంటనని
కలిసొచ్చే అన్ని శక్తుల కలుపుకొని
పోరాట వారసత్వానికి తల్లి వేరునై
భూమి పుత్రులతో భుజం భుజం కలిపి
బరి గీసి ప్రతిఘటిస్తనని
భూమి బాస చేస్తోంది.
(మల్లన్నసాగర్ బాధితుల పోరాటానికి సంఘీభావంగా ...)

భోగాపురం సంత

కె.ఆంజనేయ కుమార్

ఇప్పుడు నేను
ఎన్ని అద్దాల గదుల అలమరాల సంతకెళ్ళినా
ఎన్ని శీతల గదుల పరిమళాల సంతకెళ్ళినా
చిన్నప్పుడు నాన్నతో వెళ్ళిన
భోగాపురం సంతే గుర్తుకొస్తుంది
విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్ళే
జాతీయ రహదారి పక్కన
పెద్ద పెద్ద ట్రక్కులు, పది చక్రాల లారీలు వెళ్ళేటప్పుడు
భుమ్మంటూ రేగిన నల్లటి ధూళిలో...
ఎర్రమట్టిపైన ఎత్తుపల్లాల తివాచీ వేసినట్టు
చింతచెట్టు, వేపచెట్టు, నీడలు కలిసిన చోట...
మిట్ట మధ్యాహ్నం నేలకు దిగిన ఆకాశంలా
తాటాకు చాపల మీదక చేరిన
నక్షత్రాల్లాంటి చేపలు...
చందమామ వంటి చందువా చేపలు...
చిన్న చిన్న రాశులుగా పడి ఉంటే
పెద్ద పెద్ద కళ్ళు చేసుకొని చూసేవాడిని!
ఇప్పుడున్నట్టు
వీధి వీధికో సంత
దేశం దేహమంతా విస్తరించిన సంతల్లా కాక
అప్పుడు ఊరకొకటే సంత ఉండేది
ఇప్పటిలా
ఎలక్ట్రానిక్ తూకాలు లేకపోయినా
హెచ్చుతగ్గులు వీసమంతైనా లేని
వాటాల కుప్పలే నిజాయితీతో సరితూగేవి
లేలేత తాటాకు మట్టిని
ఎంతెంతో నాజూకుతో...
వెదురు కర్రని సన్న బద్దలుగా చీల్చే
మేదరిలాంటి మహా నైపుణ్యంతో
వీలైనన్ని నార దారాలుగా చేసి
వాటిని చేప నోట్లోంచి ముడేసి
సంతలో వాళ్ళు అందిస్తే
ఇంటికి దర్జాగా ఊపుకుంటూ తీసుకెళ్ళడం
ఒక జ్ఞాపకమై చేపముల్లులా గుచ్చుకుంది!
ఇప్పుడు మహా మేధావులు, అనుభవజ్ఞులు
చేపల మెడలో పార్టీ కండువాలు కప్పి...
"మా వంటగది నచ్చింది కాబట్టే...
చేపలు వాటంతట అవే ఎగురుకుంటూ
నడిచి వచ్చాయి"
అని బాకాలతో బుకాయిస్తుంటే...
భోగాపురం సంతలో చేపలమ్మిన పల్లెకారుల
కాళ్ళకి సాష్టాంగ నమస్కారం చేయాలనిపిస్తోంది ఇప్పుడు!
ఆ చేపలు ఒడ్డున పడితే
గిలగిలా కొట్టుకునేవి!
కానీ ఈ చేపలు అధికార పార్టీ ఒడ్డుకి చేరగానే
గల గలా అని డబ్బుల కట్టలు రెప రెప కొట్టుకుంటున్నాయి!
వరి పొలాలను చేపల చెరువులు చెయ్యటం
నిన్నటి విషాదం అయితే..
వరి పొలాలను బహుళ అంతస్తుల పంజరాలలో నివశించే
వెన్నెముకలు లేని మొక్కలుగా మార్చటం
నేటి రాజధాని విషాదం కదా!
ఎవరూ ఏమీ ఎదురు మాట్లాడలేకోవటమే
నేటి మహా ఉద్దండ ప్రసంగం!
మరుగుదొడ్డి లేని భర్త ఇంటిని
రెండో రోజే వదిలి వెళ్ళిపోయిన ప్రియాంకభారతి
ఆత్మగౌరవమే కాపాడుకుందన్న ప్రభుత్వ ప్రకటన...
వంటగదిలోకి మొదటిరోజే కాదు... ఏ రోజూ రాని
పప్పు, ఉప్పు, బియ్యం, నూనెల సంగతి మర్చిపోయింది!
ధరలు పెరగడం గురించి మాట్లాడలేదు కాబట్టే
రాజ్యం ప్రకటనల్లో రాణిలా ఇంకా బతికే ఉంది
ప్రజలు తినడానికి అన్నం లేకపోతేనేం?
రాజ్యం ప్రతి పథకం పేరులో చివర "అన్న" అని
ఎంతో దయార్ద్ర హృదయంతో పెడుతోంది కదా!
భూముల ధరలు విపరీతంగా అయినకాడికి పెంచేసి
వ్యవసాయం చేయడం కంటే...అమ్ముకుంటేనే లాభమని
నిరూపించిన వారు కదా! అందుకనే...
చేపల ధరలు ముప్పై కోట్లకు పెంచాక
చేపలైనా కానందుకు ఓటర్లు బాధపడితే చూడాలని
రాజకీయ అక్వేరియం బాబుల ఉబలాటం!
రాజధానిలో ఎకరం భూమి ఇస్తాననగనే
ఈ రాజ్యంలో అమ్ముడుపోనిదేదీ లేదని వారి విశ్వాసం!!

కరువొచ్చి పంట భూములన్నీ ఎండిపోయాయని
ఎందుకంత బాధపడతారు?
రాజధాని కట్టడానికి పునాది వేసే గోతుల్ని
ఇంకుడు గుంతల్నీ...
త్వరగా...తేలికగా...తవ్వుకోవచ్చని
తెలుసుకోరేం?
శ్రమ తగ్గిందని పరవశించరేం?

నిచ్చొక చోట....

దొడ్డి రామ్మూర్తి

ఉయ్యాల కట్టని ఊరుండదు
కులం బుస కొట్టని పల్లె ఉండదు
కులం వేయి పడగల పుట్ట
మతం అవతారాల కట్టు కథ
ఎదిగే పొద్దును ఓర్వలేక
పొదసాటు దొంగ దెబ్బైతది
సమానత్వం మింగుడు పడక
మూడడుగుల నేలకు
నక్క గీస్తది
ఎదురు తిరిగితే
ఎద గదిలో బల్లెమైతది
గద్దె సుద్దులు
పదిహేను శాతానికి పాలుతాపి
కార్పొరేట్ బవంతులై లేస్తయి
అచ్చురాలు ముద్దాడే వాడలకు
ఇన్ప కంచెల పొదులైతయి
కులం మదమెక్కిన ఆంబోతై
మా కనుపాపల ఒంటిపై
యాసిడ్ బాటిళ్ళై తిరుగుతై
కులం దోషి రచ్చబండ తీర్పుల
నిర్దోషి నీడలై నవ్వులు చల్లుకుంటై
కులం కుబుసం కప్పుకున్న కత్తి
కులం తరాల ఎట్టికి
నెత్తురు అత్తరు చేసుకున్న చక్రవడ్డీ
కులం కేన్సర్‌కు వైద్యం
అందని ద్రాక్ష గుత్తి
లక్షింపేట మాలల్ని
కత్తికి కండతగా తెగ నరికిన బలుపు కులం
అవమానం ఈటెల్తో కుమ్మేసి
విశ్వవిద్యాలయం కులం
నిచ్చొక చోట అవతారాల పుట్ట కులం
ఇన్నేండ్ల సొసంత్ర దేశంల
సమానత్వం సహించనిది కులం

ఈనిచ్చిన మెట్ల కంచెల్ని కూల్చాలంటే
కుల నిర్మూలనే ఆయుధం
మను విధ్వంసక వీరులు

నేను కూడా

ఇబ్రహీం నిర్గన్

నిద్ర పట్టదు
వడ్రంగి పిట్టలా ఒక్కటే విషయం
మనసును తొలుస్తుంది
మంచానికి నాలుగువైపులా
నిద్రను కట్టి పడేసా
తలదిండును మార్చి మార్చి వేసుకున్న

అయినా !
పలుపు తెంచుకున్న లేగదూడలా
వాకిట్లోకి మనిషిని లాక్కొచ్చింది
మనసు మాత్రం
సాయంకాలం ఊరెనక అడవిలోకి అడుగులైన తుపాకి భుజం
పొద్దులో కలిసిన ఆలీవ్ గ్రీన్ యూనిఫాం వైపే లాగుతుంది

రాత్రి చిక్క బడుతున్న కొద్ది
ఊరు మత్తుగా నిద్రపోతుంది
ఆకాశంలో చుక్కలు
మిణుగురు పురుగుల్లా
మెరుస్తూ కదులుతున్నాయి

పక్కనే సెలయేటి అలల మీద
గంటకో అరగంటకో వంతెన దాటే రైళ్ళు
పట్టాలని నిద్రపోనియ్యవు

కూలికెళ్ళిన అమ్మ
మధ్యాహ్నం ఇంటికి దారి కాలేకపోయింది.
పాల కోసం ఎదురు చూసే పసి పిల్లాడిలా నేను
సాయంత్రం అడవిలో పూచిన సింధూరం
ఏమై ఉంటుందా... అని
అటు వైపే లాక్కెళుతున్న మనసు

చీకటిని తడముతున్న తోడేళ్ళ కవాతు
కుందేళ్ళ మీద తూటాలను విసురుతుంది
చెదిరిన పక్షులు ఆర్తనాదం తుపాకీ శబ్దం
దట్టంగా కురుస్తున్న మంచు
మసక మసక వెలుతురుతో మోపులా కట్టి
ఈడ్చుకెళుతున్నారు

ఎక్కడో.. !
తల్లి పురిటి నొప్పులు మంచు పొరల్ని చీలుస్తూ
నెత్తుటి పువ్వు మట్టి మీద
ఆకలి జెండా ఎగరేసింది

రాలిన ఆకులన్నీ
ఎరుపు రంగేసుకున్నాయి
అడవి ఆలీవ్ గ్రీన్ యూనిఫాంతో చిగుర్లు తొడుగుతుంది .

నేను కూడా.....

నిప్పులు చిమ్ముతూనే ఉంటాం

రమేష్ గోండ్యాల

ఎగుడు దిగుళ్ళను
కష్ట నష్టాలను అధిగమించి
కఠినమైన దారుల గుండ ప్రయాణించడానికి సాహసించే వారికే
వెలుగు నిచ్చే శిఖరాలను చూసే అవకాశం ఉంటుంది

గుండె లోతుల్లో భయాన్ని తొణికిస లాడించుకుంటూ
రోజూ చస్తూ బతుకుతూ
చీకటికి మోకరిల్లి తలవంచి బతుకుతున్న వాడికి
వెలుగు కిరణాల జాడ ఎట్ల కనిపిస్తుంది

కరుకు పడుతున్న గడ్డిపోచలను
పుష్పిస్తున్న పువ్వులను ఎగతాళి చేసి
ప్రజల నడకలో వచ్చే నవ్వుల్ని
తుడ్చివేయాలని
వెన్నెలను కమ్మిన మబ్బులా
తెగ ఆరాట పడుతున్నవు ఎందుకు?

దు:ఖాలను దాటించి
తీరానికి చేర్చే అక్షర వనంలో
విషపు గుళికలతో పెరుగుతున్న హైబ్రిడ్ మొక్కలు
తుప్పు పట్టిన వికాసంతో
ఉట్టి భ్రమలో బతకటమే
అంతిమంగా మార్పు
అనివార్యం అవుతుంది

నువ్వు వినాశన మానవ వలయంలో చిక్కుకొని
ఎంత విషం చిమ్మినా
ఎంత హేళన చేసినా
దోపిడీ రహస్యాలపై
మిట్ట మధ్యాన్నపు సూర్యుడిలా
నిప్పులు చిమ్ముతూనే ఉంటాం

ప్రకృతి-వికృతి

కోడం కుమారస్వామి

పచ్చని పల్లెను మింగిన
బూడిద కుప్పలు
పంట పొలాలను
పాతి పెట్టిన బొందల గడ్డలు

ఈనేల జ్ఞాపకాల వ్యథ
మట్టి సుగుంధం వాసనలు
బుక్క బుక్కలో ఓ మనాది
పాలు దాపిన వంటిల్లు
పాఠం నేర్పి బడి
కళ్ళ ముందే కరాళ విధ్వంసం

తలపోసిన ఊరు దుఃఖం
చీకటి తెరలు తెరలుగా
వెంటాడుతున్న వికృతి
వెలుగులెక్కడో సుఖం ఎవడికో
ప్రకృతి పరిహాసం బతుకు నిత్య పోరు

ఒట్ల పర్కలకు తోపెల పట్టిన
తెల్ల కొంగల దొంగ దీక్ష
ఎలచ్చన్ల తాటిమట్ట నాల్కల విన్యాసం
ఏరు దాటినంక బోడ మల్లిగాడు

తల్లి గర్భాన్ని తోడుతున్న
ఇనుప ముక్కు రాబందులు
బూడిద బొందల గడ్డల్లో
బతుకీడుస్తున్న శవాలు
సానుభూతి మడుగులో.
రాచ మొసలి కన్నీరు
నల్ల బంగారం దొంగలెవ్వరని
పదునెక్కిన ప్రశ్నల కొడవళ్ళు

కరవాలం ఎత్తిపట్టే కలాలు
పిడికిలి దించని యోధులు
వజ్రాయుధ వీరులు
ఊరుమ్మడి స్వప్నాల్ని
గానం చేసే గాంధర్వుల
కోసం వేయిన్నొక్క కళ్ళు
తోరణాలు కడుతున్నయ్
వికృతాలపై తిరగబడు ప్రకృతి కవులుగా
జత కట్టి జై కొడుదాం
ద్రోహుల్ని తరిమి కొడుదాం.

శ్యామల

షహీదా

నల్లమల అడవిలో
ఓ మునిమాపు వేళ
రెండు జ్వలిస్తున్న కళ్లనుండి
మెరుపుల బాణంలా
నా ముంగిట దిగబడిందో ప్రశ్న
'నల్లనివన్నీ అందం లేనివేనా?'

చివాల్న తలెత్తి చూశాను
ఆ నల్లని ముఖంలో సన్నగా వెలుగుతున్నది
వ్యంగ్యమో, క్రోధమో
తేల్చుకునేలోగానే
'తెల్లనివన్నీ అందమైనవేనో?'

టోపిపై ఎర్రనక్షత్రం ధగధగలాడుతుండగా
శత్రువు పైకి తుపాకిని ఎక్కుపెడుతూ
'అసలు అందం అంటే ఏమిటి? ఎలా ఉంటుంది?'

సర్రు..సర్రు...మంటూ
ఏకలవ్యుడిలా నా చుట్టూ
ప్రశ్నల పంజరాన్ని బిగిస్తో

కుండపోతగా కురుస్తున్న తూటాల మధ్యనే తెప్పరిల్లి
'సమాజంలోని వికారతనంతా మాటుగాసి
దెబ్బకొట్టే వాళ్లదే అందమంటే' అన్నాను

'అందం అంటే గెరిల్లానా?'
ఆశ్చర్యపోతూ చివరి తూటానూ, చివరి ప్రశ్ననూ సంధించింది

'అవును, అది నీలా ఉంటుంది' అన్నా
యుద్ధంలో ఒరిగిన ఆమె
నొసటిని ముద్దాడుతూ
(కా. మాధవ్, ఇతర కామ్రేడ్స్‌తో పాటు 23 జూలై, 2006న అమరురాలైన కా. శ్యామలను ఇంటి వద్ద 'కెరెద్రానా' అనీ, 'అందంగా లేదనీ' ఈసడిస్తే తల్లడిల్లేదని తెలిసి...)

విధ్వంసక మనువాదులు

బాలసాని రాజయ్య

విశ్వవిద్యాలయంలో విషమించిన మనువాదులకు
సవాల్ విసురుతున్న సాహస వీరులు
సమ సమాజ స్థాపనకు దారులు వేస్తున్న
సమరశీల పోరాట వీరులు
యూనివర్సిటీలో పిడికిలి బిగిస్తూ...
విప్లవ నినాదమైన సమర వీరులు
కళాశాలలో మతోన్మాదాన్ని తుద ముట్టించగా
మార్క్సిజం బాట వేస్తున్న తత్వ శోధకులు
కులం కుళ్ళును మతం మత్తును
కూకటి వేళ్ళతో పెకలిస్తున్న వీర సాధకులు
శాస్త్రీయ విద్య కోసం
ప్రాణం ఇచ్చిన చిచ్చర పిడుగులు
క్యాంపస్ నుంచి క్యాంపెన్‌లా కదిలి
ఢిల్లీ ముట్టడించిన విద్యార్థి లోకం
అలజడి ఉప్పెనలా ఉప్పొంగింది
విద్యార్థి యువతరం ఉరకలేసింది
కాలేజీలే కదన రంగాలై
విశ్వ విద్యాలయాలు విప్లవ బీజం పాదుకున్నాయి
భగత్‌సింగ్ వారసులై
కదం తొక్కుతూ కదులుతున్నారా...
విషం చిమ్ముతున్న విష సంస్కృతిపై
ఉద్యమ పోరు కేకలై గర్జిస్తున్నారా...
కాషాయ సన్యాసుల వాదాన్ని కడతేర్చి
సమ సమాజ జెండా ఎగరేయడం ఖాయం.

బతుకుతానంటే చెల్లదు

సు. దే. చె

ఇక్కడ తెల్లవారుతూనే
ఎవరో జీవితానికి
మరెవరో చరమాంకం రాస్తుంటారు

ఇక్కడ కాల్పులు మేలుకొలుపుతాయి
అజ్ఞన నిదురలోంచి కాదు
శారీరక నిదురలోంచి

ఇక్కడ ఎన్‌కౌంటర్
అయిన ప్రతిసారి
చందమామ తడికన్నులతో
ఉగ్రరూప దర్శనం ఇస్తాడు.

ఇక్కడ చంద్రుడు
వెన్నపూస రంగులోనే ఉన్నాడు
అయితే ఒక్కరికి ఒక్కరు
ఎదురుపడి ఉండరు
తుపాకీ గొట్టాలను స్పర్శించు
ఆ ఉష్ణమే జవాబు ఇస్తుంది

హక్కుదార్లు

ఎం.రఘువంశీ

ప్రధాన కార్యాలయం ముఖద్వారంకి కొద్ది దూరంలో అనేక వాహనాలు ఆగి ఉన్నాయి. ద్వారానికి, వాహనాలకి మధ్య సుమారు మూడు వందలమంది ఇరవై నుండి నలభై సంవత్సరాల మధ్య వయసున్న వారు పురుషులొకవైపు, స్త్రీలొక వైపు. కొందరు నేలపై చతికిల పడి కూర్చుని, మరికొందరు వారి వెనుక నిలబడి నినాదాలిస్తున్నారు. వారి చేతుల్లో వెదురు బద్దలకి కట్టిన ప్లకార్డులు ఉన్నాయి. వాటిపై రాసి ఉన్న వాటినే వారు స్లోగన్లు గా చెబుతున్నారు. మూసి ఉన్న గేటుకు ఆనుకుని సంస్థ కు సంబంధించిన రక్షణ సిబ్బంది, కొందరు సి ఐ ఎస్ ఎఫ్ జవానులు, మరికొందరు పోలీసులు జగరూకతతో నిలుచుని ఉన్నారు.

"కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలి" అంటూ నినాదాలు అక్కడ ఆగి ఉన్న వాహనాల హారన్ల మధ్య, పక్కనే ఉన్న రాష్ట్రీయ రహదారిపై సాగుతున్న వాహన శబ్దాల మధ్య వినవస్తున్నాయి.

ఒకవైపు ప్రధాన రహదారి, మరో వైపు ఇతర కార్యాలయాలవైపు, ఆసుపత్రి వైపు వెళ్ళే రోడ్లతో, మధ్యలో దీవుల్లా ఉన్న రెండు చిన్న చిన్న పార్కులు, రోడ్ల పక్క విశాలంగా పెరిగిఉన్న చెట్లు, రోడ్లనిండా మనుషులు, వాహనాలు, వాటి శబ్దాలు, అప్పటికే తీక్షణమైన వేసవి ఎండతో ఆ ప్రాంతమంతా కుతకుత లాడుతున్నట్టు ఉంది.

ఉదయపు పూట ఆఫీసు పనులకు చేరుకుంటున్న ఉద్యోగులంతా లోనికి పోకుండా ధర్నా చేసే కార్మికులతో నిరోధింపబడ్డారు. వారంతా నెమ్మదిగా వాహనాలని చెట్లనీడల్లో నిలుపుకుని చిన్న చిన్న సమూహాలుగా చెట్ల నీడన పార్కు బెంచీలపైన సర్దుకుంటున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ అప్పటికింకా రాని స్నేహితులకు ఫోనుల్లో ధర్నా గురించి చెప్పి అప్పుడే రానవసరం లేదంటున్నారు. ప్రొజెక్టింగు డిపార్ట్మెంటు ఆఫీసు బయటపక్క ఉన్న టి బంకులో అమ్మకాలు పుంజుకున్నాయి. టీ పొడి, పంచదార, యాలక్కాయ తో మరుగుతున్న 'చాయ్' తీయని వాసనలు, మత్తు తో కూడిన జరదా పాన్ వాసనలూ, మధ్యలో సిగరెట్టు, గుట్కా వాసనలు, అప్పుడే మొదలైన వేసవి గాడ్పుతో తేలివస్తున్నాయి.

వివిధ విభాగాల ప్రధాన అధికారుల అద్దె కార్లు అక్కడే చక్కర్లు కొట్టి దగ్గర్లో ఉన్న ప్లానింగు డిపార్ట్మెంటు భవనంవైపు సాగుతున్నాయి. అక్కడ కూర్చుని ధర్నా అంతసేపూ మిగతా ఆఫీసర్లతో బాతాఖాని వేయటం మామూలైపోయింది..

ఆఫీసు బయట కూర్చున్న సుమారు రెండు వందల మంది వరకూ ఉన్న సంస్థ ఉద్యోగులలో అధికభాగానికి అక్కడ జరిగే ధర్నా పెద్దగా ఉత్సుకత కలిగించి నట్టు లేదు. అలవాటైన ఒక సంఘటనను మళ్ళీ చూస్తున్నట్టే తమకు దానితో ప్రమేయంలేనట్టే వారి ప్రవర్తన ఉంది.

బాంకు ఎదురుగా ఉన్న జాగాలో వాహనాన్ని నిలిపి కార్యాలయంవైపు బయలు దేరాడు సుదర్శన్. అతను మానవ వనరుల విభాగంగా ఇటీవల పేరు మార్చ బడ్డ పర్సనల్ డిపార్ట్మెంటులో మిడిల్ మానేజిమెంటులో ఉన్నాడు.

ఇక్కడ కొండలలో తవ్వకం
చేసే సాహసం చేయకు
చేస్తావా.... నీ కర్మ
నీవు నమ్మే సిద్ధాంతాలను
'అనగనగా' చరిత్రలో
నమ్మిన వ్యక్తుల బొక్కలను చూస్తావ్.

ఇక్కడ నిశ్శబ్దం ప్రశాంతమైంది
కాదు
ఇక్కడ నిశ్శబ్దం 144 సెక్షన్ అంత
క్రౌర్యం నింపుకుంది

ఇక్కడ రణం రన్‌లో ఉన్నప్పుడు
రైఫిల్స్ ఢీ కొన్నప్పుడు
శబ్దం కంటే
నిశ్శబ్దం తెరతీసే భయానిదే పై చెయ్యి

ఇక్కడ మట్టిని గుప్పెట్లో తీసుకో
ఆ ఎరుపు 'ఖనిజం'ది కాదు
రక్తకణాలు నింపుకున్నది

ఇక్కడ
అక్కడిలాగా
బతుకుతానంటే చెల్లదు

ఇక్కడ నీవు అనుమానితుల
జాబితాలో ఉండకూడదు
ఉన్నావా... ఉండి ఉంటే
ఇలా ఉండవులే.

ఆసుపత్రి రోడ్డులో పళ్ళరసాలు అమ్మటం కోసం తాత్కాలికంగా వేసిన షామియానా నీడలో నిలుచుని కొందరు సీనియర్ ఆఫీసర్లు మాట్లాడుకుంటున్నారు. వాళ్ళను చూసి పలకరించాడు సుదర్శన్. సపోటా జ్యూసు కోసంచెప్పినట్టున్నారు. 'గయ్ 'మంటూ జ్యూసరు తిరుగుతుంది.

పదవీవిరమణకు దగ్గర్లో ఉన్న మోహనరావు సుదర్శన్‌ను పైనుండి కిందవరకూ చూస్తూ "ఏం సుదర్శన్, టెన్నిస్ ఇంకా ఆడుతున్నావా?" అని అడిగాడు. సుదర్శన్ ఔననే లోపలే అంత క్రితం వాళ్ళు మాట్లాడుకునేదాని కొనసాగింపుగా "మానేజిమెంటు అధికారులకందరికీ లాప్ టాపులు కూడా ఇవ్వబోతుందట. అప్పుడు మనమంతా ఇలాటి చోట నుంచే ఆఫీసు పని చేసేసుకోవచ్చు" వ్యంగ్యం మిళితంచేసి అన్నాడు. అతని మెడ కింద సెకండ్ చిన్ బాగా కనపడుతుంది.. బాగా పెరిగిన నడుము టక్ చేసిన షర్ట్ వల్ల తెలుస్తుంది. ఇటీవల జరిగిన బదిలీలలో కూడా అతన్ని 'లూప్ లైన్ ' నుండి బయటకు తేకపోవడంతో అతిరథుణ్ణి అర్ధ రథుడు చేసినట్టు బాధ పడుతూ మానేజిమెంటు పై అలిగి ఉన్నాడు.

"ఇప్పుడు మాత్రం ఏమి పనులు ఆగుతున్నాయి. ప్రొడక్షన్ రిపోర్టులు, ఎం ఐ ఎస్ డేటా ఉదయానికల్లా మెయిల్స్‌కి వచ్చేస్తూనే ఉంది." ప్లానింగులో పనిచేస్తున్న మహేందర్ చెప్పాడు. కొద్దికాలం క్రితం బైపాస్ సర్జరీ చేయించుకుని 'లైట్ జాబ్'గా ప్లానింగు విభాగానికొచ్చాడు. కళ్ళదిగువ భాగాన, చంపలమీగ జుట్టురంగు వల్ల ఏర్పడ్డ పిగ్మెంటేషన్ కనిపిస్తుంది.

"ధర్నాతో ఆఫీసు పనులు ఆగిపోయి తమ డిమాండుల్ని అటెండు అవుతారని ధర్నా చేసేవాళ్ళు కూడా ఏమీ భ్రమల్లో ఉంటారని అనుకోను.. ఆ మీడియా వాళ్ళేదో త్వరగా కవరు చేసేస్తే కెమెరా ముందు ఆవేశంగా స్లొగన్లు ఇచ్చేసి ఎటు వాళ్ళు అటు సర్దుకుంటారు". చేతులు కట్టుకుని వళ్ళు విరుస్తూ, వేళ్ళమీద ఒక సారి పైకి లేచి అన్నాడు శంకర్. అతను ఐ టి డిపార్ట్ మెంటులో మానేజరు. వెడల్పాటిమెడ, చిన్న క్రాఫింగుతోపదేళ్ళపాటు పోలీసుగా పనిచేసిన వ్యక్తికి మామూలు దుస్తులు వేసినట్టున్నాడు. అతనినుంచి వచ్చే సెంటు ఘాటుగా తాకుతుంది.

వీళ్ళు నిలుచున్న పక్కనే చెప్పులు బాగుచేసే అతను రోజూ లాగానే తన జాగాలో సామాను సర్దుకుంటున్నాడు.

సుదర్శన్ అక్కడ నుండి ఏ టి ఎం పక్కనే ఉన్న చెట్లకింద లాన్ లో కూర్చున్న మహిళా ఉద్యోగుల్ని దాటాడు. వారి మాటలు వినపడుతున్నాయి. నేరేడు చెట్టు కింద గడ్డిలో 'మే డే' కిచెందిన ఫ్లెక్సీని కింద పరచుకుని కొంతమంది ఉద్యోగినులు కూర్చున్నారు. ఫోనుల్లో ఈ మధ్యే జరిగిన 'విమెన్స్ డే' వేడుకలసందర్భంలో తీసిన ఫొటోలు చూస్తూ ముచ్చటించుకుంటున్నారు.. ఇంచుమించు అందరి ఫోన్ల లోనూ అప్పటి ఫొటోలు ఉన్నాయి. ఫోన్లు ఒకరివొకరు మార్చుకుంటు ఫోటోలు చూస్తూ వ్యాఖ్యానించుకుంటున్నారు. కొంతమంది తమవెంట తెచ్చుకున్న వారపత్రికలతో విసురు కుంటున్నారు. కొద్దిగా ఇవతల క్లర్క్ గా పనిచేసే సువర్ణ కూతురి డెలివరీకి అమెరికా వెళ్ళి, వస్తూ అక్కడినుండి తెచ్చుకున్న 'కోచ్ ' బ్యాగు ను ఇంకో క్లర్క్ కు చూపిస్తుంది.

రోడ్డు దాటుతుంటే డైరెక్టరు పర్సనల్, స్టాఫ్ ఆఫీసరు కారు కిటికీ నుండి తల బైటకు పెట్టి పలకరించాడు. అతనితో కొన్ని ఫైళ్ళ గురించి చర్చించేది ఉంది సుదర్శన్ కు. కుదిరితే కొద్దిసేపు మాట్లాడవచ్చనుకున్నాడు. "ఎం డి కాంపు ఆఫీసులో గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ల మీటింగు జరగబోతుంది. ఇన్‌ఫర్మేషన్ ఫోల్డర్లు అక్కడ ఇచ్చేసి మీటింగు స్టార్ట్ ఐనాక వస్తాను" అన్నాడు.

ఆ సమావేశం మొదట ప్రధానకార్యాలయంలో ఈ రోజు పది గంటలకు జరపాలని నిర్ణయించబడిందని సుదర్శనానికి గుర్తుకు వచ్చింది.

ఇంజనీర్స్ పార్క్‌లోకి ప్రవేశించేసరికి అక్కడ చెట్టు నీడన ఉన్న సిమెంటు బెంచీ మీద కూర్చుని రవిప్రసాద్ సిగరెట్టు కాలుస్తూ కనిపించాడు. రవిప్రసాద్ కు 'గుడ్ మార్నింగు' చెప్పి తన పక్కనే కూర్చున్నాడు సుదర్శనం. మానవ వనరుల విభాగంలో సీనియర్ ఆఫీసర్ ఐన ఆయనంటే సుదర్శన్‌కి గౌరవం ఉంది. ముప్పై ఐదేళ్ళక్రితం పర్సనల్ మానేజిమెంటు ఇండియాలో ప్రొఫెషనల్ సబ్జెక్ట్ గా వేళ్ళూనుకునే ధశలో మంచి లేబర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుండి చదివి సంస్థలో చేరాడతను. ఎప్పుడూ లేత రంగు బ్రాండెడ్ దుస్తులతో చక్కటి ఫిట్ నెస్‌తో ఉంటాడు. డై చేయబడని సాల్ట్ అండ్ పెప్పర్ జుట్టూ, మీసకట్టుతో పెద్ద తరహా పాత్రలు వెస్తున్న సీన్ కానరీ లా అవుట్ డేట్ కాని, అప్టు డేటు అనలేనీ ఒక విశిష్టమైన స్టైయిల్ తో ఉంటాడతను.

ఆరడుగుల దూరంలో చక్రపాణి ఫోనులో వాళ్ళ ముఖ్యాధికారితో మాట్లాడుతున్నాడు." అలాగె సర్. మీరు మెయిల్ చూసి ఓ కే చేస్తే, ఆన్ లైన్ పేమెంట్స్ అరేంజి చేస్తాము.. .. సరే సర్". ఫోను పెట్టేసి అతనుకూడా వీరితో పాటు చేరాడు. అతను ఫైనాన్స్ విభాగంలో అధికారి. సుదర్శన్ సంస్థ లో చేరినప్పుడే అతనూ చేరాడు. అంకెలతో తయారైన మనిషనిపించేటంతగా అలవోకగా గణక, గణాంక వివరాలు చెప్పేస్తుంటాడు. కంపనీ లో చేరినప్పడు ఓ పార్టీలో తీసిన అతని ఫొటో సుదర్శన్ దగ్గర ఉంటే ఈ మధ్య అతనికి వాట్స్ యాప్‌లో పంపిస్తే, వాళ్ళావిడ గుర్తుపట్టలేదట. ఎందుకు బరువు పెరిగాడోఅందులో తన ప్రమేయం ఎందుకులేదో సిద్ధాంతపరంగా ఒప్పించేటట్టు చెప్పగలడు. అంకెల్ని, ఎకౌంటింగు స్టాండర్డ్‌లను అమితంగా ప్రేమిస్తాడు.

"సో .. . ఆల్ మోస్ట్ వర్చువల్ ఆఫీసు నడుపుతున్నామన్న మాట" నవ్వుతూ చక్రపాణి ని పలకరించాడు సుదర్శన్.

ఆఫీసు నడచిపోతుందని మనకి తెలుసు. ఆఫీసును ఆపేశామని వాళ్ళనుకుంటున్నారు. ఇలాంటి ధర్నాలతో ఆఫీసు పనులేమీ పారలైజ్ కాకుండా చాలా ఏర్పాట్లు చేసుకున్నాంగా" ధర్నా చేసేవాళ్ళను దృష్టిలో పెట్టుకుని అన్నాడు చక్రపాణి.

"అలా వాళ్ళనుకుంటున్నారని నాకనిపించడంలేదు. టోపీల వర్తకుడు, కోతుల కథలో లాగా వర్తకుడికేకాదు, కోతులకూ వాళ్ళ తాత తమ అనుభవాలు, జరిగిన చరిత్ర చెబుతాడుగా?" అన్నాడు రవిప్రసాద్.

అంతలో ఎకనామెట్రిషియన్ గా పదేళ్ళుగా పనిచేస్తున్న ప్రతిభ అక్కడికి వచ్చి అందర్నీ పలకరించి కూర్చుంది. లేత ఆకుపచ్చ,

ఆవు వెన్న రంగుల కలయికతో ఉన్న కాటన్ డ్రెస్ తో చిన్న శరీరాకృతితో ఉంది. ఆమె ఆఫీసర్స్ క్లబ్ లిటరరీ సెక్రెటరీ . ఆఫీసులోనికి వెళ్ళటానికి టైం పడుతుందని తెలుసేమో రెండు కారీ బాగుల్లో రోడ్డు పక్కన అమ్ముతున్న తాటిముంజలు కొనుక్కొచ్చి అవి అందరిమధ్య పెట్టింది. హాండు బాగులో ఉన్న నీళ్ళ సీసా తీసి తాగి 'తాగుతారా'? అని మిగతా వాళ్ళను అడిగింది.

జరిగిన సంవత్సరం సంస్థ ఆర్థిక ఫలితాలు ఐదు రోజులముందు తెలిసాయి. చట్టబద్ధంగాను, వేతన ఒప్పందాల పరంగాను కాకుండా గత పన్నెండేళ్ళు గా కార్మికులకు ఇవ్వబడుతున్న 'లాభాలలో ప్రత్యేక వాటా' గురించి సంస్థ కు, గుర్తింపు కార్మిక సంఘాల నాయకులకు ఈ రోజు చర్చలు జరుగనున్నాయి. సాధారణంగా అలాంటి చర్చలన్నీ ప్రధాన కార్యాలయంలో ఉన్న సమావేశాల కోసం కేటాయించిన హాలు లో జరుగుతాయి. ఈరోజూ అక్కడే జరుగనున్నాయి.

ఈ నేపథ్యంలో కార్యాలయం దగ్గర ధర్నా జగురుతుంది.

ధర్నా చేసేవారంతా ఆ ప్రాంతంలో సంస్థ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల దగ్గర పనిచేసే వాళ్ళు. వాళ్ళ లోనూ ఎక్కువ భాగం ఉపరితల గనుల్లో కాంట్రాక్టర్ల దగ్గర పని చేసేవారే. అక్కడ ఉపరితలం మీద ఉన్న మట్టిని భారీ యంత్రాల ద్వారా ఎత్తి దూరంగా పోస్తూ మట్టి కింద ఉన్న ఖనిజాన్ని బహిర్గత పరుస్తారు. సంస్థ కు సంబంధించి న ఉత్పత్తిలో ఎనభై శాతం ఇలాంటి ప్రక్రియ ద్వారానే వస్తుంది. ఈ పనిలో ఎనభై శాతం పైగా కాంట్రాక్టర్ల ద్వారానే చేయబడుతుంది.

ఈవేళ ప్రకటింపబడే కార్మికుల వాటాగా వచ్చే లాభాల్లో తమకీ వాటా కావాలని వారి డిమాం డు.

ఇప్పుడు జరిగే ఘటనలపట్ల రవిప్రసాద్ అభిప్రాయం తెలుసుకోవాలనిపించింది సుదర్శన్‌కు.

"కంపారటివ్ అడ్వాంటేజ్ అనే పాత ఎకనామిక్ ప్రిన్సిపుల్ మీదే అవుట్ సోర్సింగు వచ్చింది. ఐతే వాటి సరిహద్దులు మారిపోతూ దేశాలకు సంబంధించి కాకుండా ఆర్గనైజ్డ్ సెక్టార్‌కూ అనార్గనైజ్డ్ సెక్టారువరకూ వచ్చేశాయి. అడ్వాంటేజి కూడా మ్యూచ్యువల్ కాకుండా ఒకవైపే వుండే స్థితి కనిపిస్తుంది" కొన్ని సెకన్లు ఆగి"లయబిలిటీ ని లిమిట్ చేసుకోవడం పారిశ్రామిక పరిణామం లో ఒక భాగమే. అలాగే రిస్క్ ని తగ్గించుకోవడం, కాస్ట్ తగ్గించుకోవడం, లాభాలు పెంచుకోవడం కూడా. అందులో భాగంగానే అవుట్ సోర్సింగు" నా వైపు చూస్తూ చెప్పాడు.

"అవుట్ సోర్సింగు సంస్థ కి లాభదాయకమైతే, పోగొట్టుకునేది ఎవరు?" చక్రపాణి చర్చ మొదలుపెట్టాడు.

"ఒకరి లాభం మరొకరి నష్టం కానవసరం లేదని మీరు చదివిన మానేజిమెంటులో లేదా"? నవ్వుతూ అడిగినా రవిప్రసాద్ తన మాటలపట్ల తనకి పూర్తి ఆమోదం లేదనిపించింది సుదర్శన్ కు.

చక్రపాణి వదిలిపెట్టలేదు."అన్ని రకాల ఇనెఫిషిఎన్సీలు అధిగమించేసిన స్థితిలో.. ఆప్టిమం .. ఇంకా .. బెస్ట్ వర్కింగు కండిషన్స్ లోనన్నా ఒకరి లాభం ఒకరి నష్టమౌతుంది" అన్నాడు.

అంటే మరి విన్.. విన్.. కాన్సెప్ట్ మీద మీకు నమ్మకం లేదా? అన్నాడు రవిప్రసాద్.

"పంచుకోవాల్సిన దానికి ఇద్దరే కర్తలై, పంపకాలు ఆ ఇద్దరి మధ్యే ఐతే ఓ కే. కాని అనేకమంది సృష్టించింది ఇద్దరే పంచుకొన్నప్పుడు ఇది వర్క్ అవుట్ అవ్వుద్దా?" ప్రశ్నించాడు సుదర్శన్.

ఎప్పుడొచ్చాడో తెలియదు సుబ్రహ్మణ్యం బిగ్గరగా అన్నాడు "అలాంటప్పుడు విన్.. విన్ అంటే మా భాషలో దొంగలు దొంగలు వూళ్ళు పంచుకున్నట్టు". మా భాష అంటే అతని ఉద్దేశం వాళ్ళ పల్లెలో అని. గనులలో పనిచేసి ఈ మధ్యే కార్పొరేట్ ఆఫీసుకు బదిలీ అయ్యాడు. క్షేత్ర స్థాయిలో ఎక్కువ కాలం శ్రామికులతో పనిచేసి చేసి ఒకింత మొరటుదనంతో ఉంటాడు. ఇంకా కార్పొరేట్ లక్షణమైన 'సోఫిస్టికేషన్ 'అలవరచుకోలేదు.

"సాధారణంగా లేబర్ యూనియన్లు చేంజ్ ను వ్యతిరేకిస్తాయంటారు. మరి అవుట్ సోర్సింగు వంటి మేజర్ చేంజ్ ను ఎలా అమోదించించాయి." అడిగింది ప్రతిభ.

"పదిహేనేళ్ళ క్రితం ఎన్ని కార్మిక సంఘాలుండేవో గుర్తుందా" సుదర్శన్ వైపు చూస్తూఅడిగాడు.

"డెబ్భై కి పైగా" చెప్పాడుసుదర్శన్.

"మేము ఫీల్డ్ లెవెల్లో పనిచేసేటప్పుడు అన్ని యూనియన్స్ ను ఫేస్ చేసేవాళ్ళం. ఇరవై ఐదు యేళ్ళ క్రితం ఏ రోజు ఏ గనిలో సమ్మె జరుగుతుందో, ఎక్కడ బందు జరుగుతుందో తెలీని స్థితి ఉండేది. మానేజిమెంటు కార్మికులు రెండు వైరి వర్గాల లానే తలపడుతున్నట్టు కనిపించేది. యాంత్రీకరణకు ముందు దశలో శారీరక శ్రమ చేసే కార్మికులకు సంబంధించి అనేక డిమాండ్లు ముందుకొచ్చాయి. మానేజిమెంటు వాటిని అపోజ్ చేయడం, దానిమీద అన్ రెస్ట్. కొన్ని హింసాత్మక ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.

'హేచెట్ మాన్ ' అంటే తెలుసుగా. కొందరు అధికార్లు మానేజిమెంటుకు అలా పనిచేసే వారు. నా ఇంకో అబ్జర్వేషన్ .. ఈ 'హేచెట్ మాన్' అధికార్లు వాళ్ళ ఔద్యోగిక పాత్రను సరిగా అర్థం చేసుకోలేదు. ఉద్యోగికి ఓనరుకు ఉన్న తేడా తెలియనట్టే వాళ్ళ వ్యవహార శైలి ఉండేది. వాళ్ళలో ఎక్కువమంది తొలితరం ఉద్యోగులు.. ఇంకా చూస్తే రూరల్ బాక్ గ్రౌండ్ తోనూ, వ్యవసాయ రంగం నుంచి వచ్చినవాళ్ళు. వారి మానేజిమెంటు స్టైల్ కు తగ్గట్టే పర్యవసానాలూ వచ్చాయి. గనులలో డిస్ట్రిబ్యూషన్ టైములోనూ, లోపల పని స్థలాలలో ఘటనలు యుద్ధవాతావరణాన్ని తలపించేవి. ఒకదశలో చిన్న కరపత్రం, ఒక వాల్ పోస్టర్ వంటివి కూడా కార్మికులను సమ్మె చేయించగలిగేవి.

ఆ పరిస్థితుల్లో ఒకసారి జాతీయ కార్మిక సంఘాలతో కాక గని కార్మిక సమాఖ్యతో మాట్లాడటానికి సంస్థ చైర్మన్ ఒక్కడే ఒక రహస్య ప్రదేశానికి వెళ్ళాడని చెప్పుకునేవారు". రవిప్రసాద్ చెబుతున్నాడు.

ఇంతలో సుబ్రహ్మణ్యం అన్నాడు "అప్పుడు నేను ట్రెనీ గా ఉన్నాను. వాతావరణం కొత్త. మా సీనియర్లు చెప్పేవారు.. మిలటరీ, పోలీసు వ్యవస్థలతో సమానమైన బాసిజం ఈ ఇండస్ట్రీ లో

ఉంటుందని. ఓ మాదిరి వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చానేమో బాసిజం భరించడం కష్టమయ్యేది. మెల్ల మెల్లగా పడటం, అనడం అలవాటయ్యింది. అదే కాలంలో పరుగు పందెంలో పాల్గొని ఉద్యోగం సంపాదించుకుని కొత్త వర్కర్లు వచ్చారు. ఆ తర్వాతే కదా ఒక మానేజర్ని గొడ్డళ్ళతో నరికారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్లలో డాక్టర్లొచ్చారు కాని అతను బతకలేదు".

మరి ఇప్పటి సంగతి ఏమిటి? రవిప్రసాద్ కొనసాగిస్తున్నాడు.

మానేజిమెంటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన రెండు మూడు సంఘాలతో డీల్ చేసుకుంటే సరిపోతుంది. ట్రేడ్ యూనియన్ల ప్రాధాన్యాలు కూడా మారిపోయాయి. అప్పటి కార్మికులకు ఇప్పటి కార్మికులు కారు. అంటే నా ఉద్దేశం కొత్త కార్మికులు వచ్చారని కాదు. పని కి సంబంధించికాని జీత భత్యాల గురించి కాని అప్పటి దైన్య స్థితి ఇప్పుడులేదు".

"వాళ్ళలో ఏమి మార్పు వచ్చింది?" అడిగింది ప్రతిభ.

"నీడ్స్ హైరార్కీ లో ఒక స్టెప్ పైకెళ్ళారు. చెప్పాలంటే ఇదివరకు ఆఫీసర్ల మానసిక స్థితి కి ఇప్పుడు వాళ్ళు వచ్చారని నాకనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే టేబుల్ కి ఆపోజిట్ సైడులో ఉండవలసిన వాళ్ళు రెండో వైపుకు వెళ్ళిపోయారు. ఒకప్పుడు మానేజిమెంటు పనిచేయించేది అనుకుంటే కార్మికులు పనిచేసేవారు. కొద్ది మినహాయింపులతోఇప్పుడు సంస్థ ఉద్యోగులంతా పనిచేయించే వాళ్ళయ్యారు. అవుట్ సోర్సుడు కార్మికులు పనిచేస్తున్నారు. మీరు గమనించే ఉంటారు. ఎలెక్టయిన యూనియన్ నాయకులు ఆల్ మోస్ట్ ఒక డైరెక్టరు హోదానే అనుభవిస్తున్నారు. ఎస్ యూ వీ ల్లో తిరుగుతూ, ఒక ప్రజాప్రతినిధికో, పెద్ద కాంట్రాక్టరుకో తీసిపోనట్టు ఆకారం, డ్రెస్సింగు, బాడీ లాంగ్వేజ్ తో అనుచరగణంతో కనిపిస్తున్నారు".

సుబ్రహ్మణ్యం కల్పించుకుని "కార్మికులు అవుట్ సోర్సింగును వ్యతిరేకించడమా? నేను మొన్నటివరకూ అండర్ గ్రౌండ్ మైనులోనే పనిచేశానుగా. అక్కడ వర్కర్ల మనసుల్లో ఇప్పుడుఏముందో తెలుసా? వాళ్ళకు ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ఓపెన్ కాస్ట్ మైనులకన్నా చాలా తక్కువవస్తుంది. దానికి కారణం అక్కడ అవుట్ సోర్సింగు వల్ల ప్రొడక్షన్ ఎక్కువ రావడం. అండర్ గ్రవుండ్ లోకూడా పనులు అవుట్ సోర్సింగు చేసి ఉత్పత్తి పెంచి తమకి ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ఇవ్వమని వాళ్ళ ఉద్దేశం. ఇదొక సర్ ప్రయిజ్ నాకు. వీళ్ళేనా పన్నెండేళ్ళ క్రితం ఓ. బి (ఉపరితల మట్టి) మాత్రమే కాకుండా ఖనిజాన్నికూడా తీయడానికి ఇచ్చే కాంట్రాక్ట్ ని ఆపటంకోసం రెండు వారాలు స్ట్రయిక్ చేసిన వాళ్ళు అని" అన్నాడు.

చక్రపాణి ఏదో అనబోయేటంతలో గేటు దగ్గర నుండి నినాదాలు మరింత గట్టిగా వినపడసాగాయి. పారిశ్రామిక సంబంధాల విభాగం అధికారులు అక్కడికి రాగానే ఆందోళన కారులు తమని డైరెక్టర్ని కలవటానికి అనుమతించాలని నినదిస్తున్నారు. ముప్పై రెండేళ్ళ యువకుడు అక్కడి సమూహానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు "డైరెక్టరు కు మెమోరాండం ఇవ్వటానికి అనుమతించాలి" అని అధికారుల్ని అడుగుతున్నాడు. పక్కనున్న మరికొందరు" అనుమతించాలి" అంటున్నారు.

"డైరెక్టరు ఈ రోజు అవైలబుల్ లేరు. మీరు కావాలనుకుంటే ఐ ఆర్ సెక్షన్ హెడ్ ని కలవచ్చు" అధికారి చాలా బరువు మోస్తున్నట్టు మొహం పెట్టి చెబుతున్నాడు. దానిపై సమూహం నుంచి గడబిడ మొదలయ్యింది. "యాజమాన్యం దాక్కుంటుంది. యాజమాన్య వైఖరి నశించాలి" మరికొన్ని నినాదాలు.

రవిప్రసాద్ నవ్వుతూ "సాంకేతికంగా వాళ్ళ కి సంబంధించి వాళ్ళ కాంట్రాక్టరే యాజమాన్యం. మన మానేజిమెంటు వీళ్ళు కలిసినా అదే చెబుతుంది." అన్నాడు.

సుదర్శన్ కు అవుట్ సోర్సింగు కార్మికులగురించి ఆలోచనలో పడ్డాడు.

కొద్ది రోజుల క్రితం ఒక ఉపరితల గనికి ఆఫీసు పనిమీద చూడటానికి వెళ్ళినప్పుడు ఓవర్ బర్డెన్ వెలికితీత కాంట్రాక్టరు కాంపు చూశాడు. ఒక్కో కాంపులోను వందల సంఖ్యలో కార్మికులు. వాళ్ళలో ఆపరేటర్లు, డ్రైవర్లు, మెకానిక్కులు, సూపర్వైజర్లు.. . సంస్థకు మరో చిన్న రూపం. మూడొంతులు పైగా వేరే చోటనుండి వచ్చిన వంటరి వాళ్ళే. కాంపులు, వాటిలో ఉండే సదుపాయాలు మరీ హీనంగా లేవు. చిన్న చిన్న రేకులషెడ్లు, ఆహారానికి మెస్ వసతి. నిజంచెప్పాలంటే ఇదివరకటి వలస కార్మికుల నివాసాలతో పోలిస్తే మెరుగైన వసతే. పేపరు మీద ఏమున్నా డిమాండు సప్లై ని బట్టి జీతాలు. కాంట్రాక్ట్ అగ్రిమెంటు లో వారందరికి కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రావిడెంటు ఫండు ఏర్పాట్లు లాంటివన్నీ ఉన్నాయి. వాటి అమలు లో సంస్థ సూపర్ విజన్ నామ మాత్రమే. వాళ్ళ పని స్థలాన్ని చూసినపుడు వందలాది టిప్పర్లు హాల్ రోడ్ల వెంట చీమల బారుల్ల సాగుతూనే ఉన్నాయి. ఏ ఒక్క వనరూ, కాలంకాని, లేబరు కానీ, వాహనం కానీ వృథా అవుతున్నటు కనపడట్లేదు.

అవుట్ సోర్సింగు కాన్సెప్ట్ అమలు కాబడిన తొలి నాళ్ళలో మిడిల్ మానేజిమెంటు, మరింత సీనియర్ స్థాయి అధికారుల మధ్య చాలా చర్చ నడచేది. క్లబ్బుల్లో కూర్చొన్నపుడు, మీటింగుల్లో వెయిటింగు సమయాల్లోనూ తెలియకుండానే చర్చ అవుట్ సోర్సింగు మీదకు మళ్ళేది.

"మన కోర్ కాంపిటెన్స్గా చెప్పుకునే పనిని ఏ మాత్రం అనుభవం లేని కాంట్రాక్టరు అంత తక్కువ ఖర్చుతో ఎలా చేయగలుగుతున్నాడు?".

"వాళ్ళు చాలా తక్కువ వేతనాలు ఇస్తారు" ఇది మొదటిగా చెప్పే కారణం.

మొత్తం ఖర్చు లో వేతన భాగం అందులో మన సగటు జీతం, కాంట్రాక్టరు సగటు జీతంతో లెక్కలు కట్టారు. లెక్క తేలలేదు. అది పూర్తి సమాధానం కాలేదు.

"పైపెచ్చు వాళ్ళు క్వాలిఫైడ్ కాని వాళ్ళని సాంకేతికంగా నిపుణులు కాని వాళ్ళను పెట్టుకుంటారు"

"అవి లేకపోయినా వాళ్ళకి పని వేగంగా నడుస్తుంది. అంటే అంత క్వాలిఫైడ్ మనుషులు మనకూ అవసరం లేదా?

"వాళ్ళు వాడే మెషీన్లు కెపాసిటీ తక్కువ. సంఖ్య ఎక్కువ . కొన్ని రిపేరుకు వచ్చినా మిగతావి పనిచేస్తుంటాయి. మనవి హెవీ ఎక్విప్మెంటు. తక్కువ సంఖ్యలో ఉంటాయి . రిపేరుకి ఒకటి వచ్చినా

చాలా పని అగుతుంది".

ఇదీ నిలబడే వాదన కాదు. సంస్థకు హయ్యర్ కెపాసిటీ మెషీన్లు కొనేటప్పుడు దీనికి వ్యతిరేక వాదన చెప్పి అప్రూవల్ తీసుకున్నారు.

"వాళ్ళ ఎక్విప్మెంటు డవున్ టైము తక్కువ. స్పేర్లు, సామాన్లు కొనుక్కోవడానికి వాళ్ళకు పట్టే టైము తక్కువ."

"అదే ప్రొసీజరు మనమూ ఫాలో అయ్యి డవున్ టైము తగ్గించు కోవచ్చుగా.?".

ఇంత పెద్ద సెట్ అప్.. పెద్ద ఆర్గనైజేషన్.. దశాబ్దాల అనుభవం.. ప్రొఫెషనల్ మానేజిమెంటు.. మానేజిమెంటు డెవలప్మెంటు ప్రోగ్రాములు, ట్రయినింగులు, విదేశీ స్టడీ టూర్లు .. వీటన్నింటిని కాలేజి డ్రాప్ అవుట్ కాంట్రాక్టరు చిన్న సైన్యంతో ఛాలెంజి చేస్తున్నట్టనిపిస్తుంది.

అనేక ప్రశ్నలు. అనేకసమాధానాలు..

ఒక సారి క్లబ్ లో బారు రూంలో దీని మీదే చర్చ అవుతుంది. కృష్ణాజీ అని ఒక జనరల్ మానేజర్ సంస్థ లో సంస్కరణ పట్ల కొన్ని అనుమానాలతో ఉన్నట్టున్నాడు. అప్పటికి రెండో పెగ్గు నడుస్తూంది.. అవుట్ సోర్సింగు నేపథ్యంలో వి ఆర్ ఎస్ అమలుకు బాధ్యుడుగా ఉన్న మరో జనరల్ మానేజర్‌తో ఓ మాదిరి జగడం వేసుకున్నాడు."ఓ బీ రిమూవల్ సరే అవుట్ సోర్స్ చేసారు. అక్కడ అంతకుముందు అదే పనికి ఉన్న సంస్థ కార్మికుల్ని ఐడిల్‌గా కూర్చోబెట్టారు. కొద్ది రోజులకు వాళ్ళని సర్ ప్లస్ పూల్ అన్నారు. మళ్లీ ఇప్పుడు కాలనీ మెయింటనెన్స్, జనరల్ మజ్దూర్ పనుల్ని అవుట్ సోర్స్ చేస్తానంటావ్. మన కార్మికుల్ని ఖాళీగా పెట్టి సర్ ప్లస్ అనేబదులు వీళ్ళతో ఆపని చేయించవచ్చుగా?" అన్నాడు.

"కొన్ని పాలసీలు అమలు చేసేటప్పుడు ప్రతీ ప్రశ్నకు డీటెయిల్ సమాధానం ఉండదు. అందర్నీ కన్విన్స్ చేసి ఆ తర్వాతే పనులు చేయాలంటే కుదరదు." దాటవేస్తున్నట్టు సమాధానం చెప్పాడాయన. ఆయన జిఎంగా ఉన్న డిపార్ట్‌మెంటు పేరు ఆ మధ్యే స్ట్రేటజిక్ ప్లానింగు డిపార్ట్మెంటుగా పేరు మార్చుకుంది.

కృష్ణాజీ మళ్ళీ అడిగాడు "ఇప్పటి వి ఆర్ ఎస్ స్కీములో నా స్టెనో అప్లై చేశాడు. ఎందుకు అని అడిగితే తనకున్న మిగిలిన నాలుగేళ్ళ సర్వీసు చేస్తే వచ్చే మొత్తం, ఇప్పుడు వి ఆర్ ఎస్ స్కీము ద్వారా వచ్చేస్తుందని లెక్కలు చూపించాడు. అంత మొత్తం ఇప్పుడే ఇచ్చేసి అతన్ని పంపించెయ్యడంవల్ల కంపెనీకి ఏమిఉపయోగం? అతన్ని రోల్స్‌లో ఉంచి అతనితో ఏ కొద్ది పనిచేయించుకున్నా మేలేకదా?".

"కొన్ని స్కీముల్ని మాక్రో లెవల్లోనే చూసి డెసిషన్ తీసుకుంటాం. మైక్రో డీటెయిల్స్ కెళితే కొన్ని ఎక్సెప్షన్లు ఉంటాయి." కంపెనీ భవిష్యత్తుకోసం అమలుచేసే వ్యూహాలన్నింటినీ ఓన్ చేస్తున్నట్టు చెప్పాడా జి.ఎం. ఆయనేకాదు ఆ రోజుల్లో అమల్లో పెట్టబడే సంస్కరణల వంటివాటి అమలు, ప్రచారం చేసే అనేకమంది అధికార్లు వాటి పూర్తి పర్యవసానాల పట్ల పూర్తి అవగాహన లేకపోయినా వాటిని భుజాన వేసుకునేవారు. అదికూడా ఒక ఆఫీసు డ్యూటీ నిర్వహిస్తున్నట్టు కాకుండా ఒక పవిత్ర కార్యాన్ని నిర్వహిసున్నట్టు ఫీలయ్యేవారు.

తర్వాత తర్వాత అలాంటి చర్చలు కూడా తగ్గుముఖం పట్టాయి. కొంతకాలానికి పరిస్థితి ఎలా వచ్చిందంటే అవుట్ సోర్సింగు ని ప్రశ్నించడమంటే అబ్సొలీట్ ఐపోయిన మానేజిమెంటు ధృక్పథంతో ఉన్నట్టేనన్నంతగా.

"మరి ఈ మొత్తం ప్రోసెస్‌లో కార్మికుల, వాళ్ళ సంఘాల రోల్ ఏమిటి"? చక్రపాణి రవిప్రసాద్‌ని ప్రశ్నించడంతో ప్రశ్నతో సుదర్శన్ వాస్తవంలోకి వచ్చాడు.

"మొదట్లో కొన్ని సంఘాలు దీన్ని వ్యతిరేకించాయి. లక్ష పైగా మానవ వనరు వున్న సంస్థ లో కొన్ని పనులు అవుట్ సోర్సింగుకు ఇవ్వడంతో ఆమేరకు కార్మికుల వినియోగం తగ్గింది. వారినేం చేస్తారు అన్న దానికి 'గెయిన్ ఫుల్ రిడిప్లాయ్ మెంటు' అనేది సమాధానంగా వచ్చేది".

"అలాంటి గెయిన్ ఫుల్ రిడిప్లాయ్‌మెంటు ఏమైనా జరిగిందా?" మధ్యలో అడ్డమొస్తూ ప్రతిభ అడిగింది.

"గెయిన్ ఫుల్ సంగతి అటుంచితే వారిని రిడిప్లాయ్ చేసిందే లేదు. అలా దఫ దఫాలు గా ఐడిల్ ఐన కార్మికుల్ని, డిపెండెంటు ఎంప్లాయ్ మెంటు ద్వారా వచ్చిన కొందరిని, ఆక్సిడెంటు కేసుల్లో అన్ ఫిట్‌అయ్యి తేలికపాటి పనులు చేస్తున్న కొందర్ని.. స్వచ్ఛంద పదవి విరమణ, స్వర్ణ కర చాలనం వంటి స్కీములు ఆకర్షించాయి. దానితో కార్మికుల సంఖ్య సగానికి సగం తగ్గింది. స్కీములు రూపకల్పనలో కొన్నిసార్లు మిగిలిన ఉద్యోగ కాలంలో వచ్చే జీతాలకన్నా, ఇవ్వజూపే పరిహారం ఎక్కువయ్యింది.. కొన్ని సార్లు మానేజిమెంటు నిర్ణయాలు ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ని పట్టించు కోకుండానే తీసుకోబడతాయనుకుంటా."

కొద్దిసెకన్లు వ్యవధి తీసుకుని తిరిగి చెప్పసాగాడు.

"సమాంతరంగా ఇదే కాలం లో గనుల్లో కార్మికుల ఎప్పటి నుంచో డిమాండు చేస్తున్న మాన్ రైడింగు సదుపాయాలు, షాఫ్ట్ లు ఏర్పాటు అవుతు వచ్చాయి. సెమి మెకనైజేషన్‌లో భాగంగా భూగర్భ గనుల్లో ఖనిజం వెలికితీతకు చిన్న స్థాయి యంత్రాలు వచ్చాయి. గని కార్మికులకు పీడకల లాంటి భుజాలపైనో తలపైనో తట్టలో ఖనిజం మోసే పని దగ్గర దగ్గర అంతర్ధానమైపోయింది. సంస్థలో సమ్మెల సంఖ్య గణనీయంగా తగ్గింది. కార్మిక సంఘ నాయకుల కార్యకలాపాలు కూడా కార్మికుల బదిలీలు, క్వార్టర్ అలాట్ మెంట్లు లాంటి వాటికి పరిమితమయ్యాయి. కాలక్రమంలోఅనేక కార్మిక డిమాండ్లు అమలుకు నోచుకున్నాయి. కారణాలేమైనా ఇప్పుడు మానేజిమెంటుకు కార్మికులకు మధ్య అప్పటి ఘర్షణ వైఖరి లేదు".

"ఇది ఒక్క ఈ సంస్థ కు సంబంధించిందేనా? లేకపోతే కార్మిక సంఘాల అవసరం మొత్తంమీద తగ్గిపోతుందా?" ప్రతిభ అడిగింది

రవిప్రసాద్ చెప్పాడు."కార్మిక సంఘాలకూ పరిణామ శీలత ఉంటుంది. కార్మికుల చైతన్య స్థితి, వాళ్ళ అవసరాలు, యాజమాన్య ధృక్పథాలలో మార్పులు వీటిని బట్టి ట్రేడ్ యూనియన్లు తమ పాత్ర ను పునర్నిర్వచించుకోవాలి. కొద్దిగా ఆలస్యంగానైన అది జరుగుతుంది. అలా కాని పక్షంలో అవీ అబ్సొలీట్ ఐపోతూ వేరే వాటికి చోటిస్తాయి. అంతేకాని వాటి అవసరం లేకపోవడం అంటూ

లేదు."

"ప్రాథమికంగా మానేజిమెంటు బలమైన కార్మిక సంఘాన్ని అభిలషిస్తుందని అనుకోలేం. ఎం. ఎన్ సి కంపెనీల్లో కాని, ఇప్పటి సాఫ్ట్ వేర్ కంపనీల్లో కాని ట్రేడ్ యూనియన్లు పెద్దగా పనిచేస్తున్నట్లు కనపడదు. కలెక్టివ్ బార్గెయినింగు అక్కడ ఏముంటుంది. ప్రతి ఉద్యోగి ఇండివిడ్యువల్ గా సంస్థతో డీల్ చేసుకుంటాడు. అక్కడ ఎంప్లాయీ మొబిలిటీ ఎక్కువ. సంస్థ తో పర్మనెంటు రిలేషన్ అనేది లేదు. మన వంటి పబ్లిక్ సెక్టారులలో రిలేషను ఇంచుమించు జీవితకాలం ఉండేదే. కార్మికులతో డీల్ చేయాల్సినప్పుడు ఉదాహరణకు వేతన ఒప్పందాలవంటివి .. అది యూనియన్ల ద్వారా జరగాల్సిందే. అంచేత యూనియన్ అవసరం లేకపోవడం ఉండదు"

సుదర్శన్ ఆలోచనలో పడ్డాడు. మామూలు పరిస్థితుల్లో మన కంపెనీ ఉద్యోగులు ట్రేడ్ యూనియన్ల నేతృత్వంలో ఇలాంటి ధర్నాలు ఇదే స్థలంలో చేపట్టటం చూసాడు. ఇప్పుడు మూడో పక్షం, ప్రైవేటు కార్మికులు గా కంపెనీ కి వ్యతిరేకం గా ఇక్కడ నిలబడింది. సంస్థలో పనిచేసే కార్మికులని రిప్రెజెంటు చేసే యూనియన్ జెండాలు కొన్ని ఇక్కడ కూడా కనిపిస్తున్నాయి. పోలరైజేషనే జరగాల్సి వచ్చి, కంపెనీ, ప్రైవేటు కార్మికులు గా రెండే వర్గాలు వుండాల్సి వస్తే కార్మిక సంఘాలు, ప్రత్యేకంగా గుర్తింపు సంఘం ఎటువైపు వుంటుంది?. అదే ప్రశ్న ను అడిగాడు.

"ఇక్కడ మూడోపక్షం కోరేదేమిటి.. ఇదివరకు కంపెనీ ఉద్యోగులు మాత్రమే పంచుకుంటున్న లాభాల్లో కొంత భాగమైన ప్రత్యేక ఇన్సెంటివ్‌లో వాటా. అదే జరిగితే నష్టపోయేది ఎవరూ?? అంచేత కంపెనీ ఉద్యోగులు, వాళ్ళమీద ఆధారపడ్డ శ్రామిక సంఘాలు ఎటు ఉంటారనేది చెప్పల్సిన పనేలేదు" నిర్ద్వందంగా చెప్పాడు రవిప్రసాద్.

ఇంతలో గేటు దగ్గర ధర్నా చేశేవారి తరపున ఒక యువకుడు మీడియా కోసం మాట్లాడుతున్నాడు. అతని పేరు 'లక్ష్మణ్'. ఈ మధ్య పేపర్లలో కనిపిస్తున్న పేరది.

"ఈ రోజు యాజమాన్యం మా నుంచి మెమోరాండం తీసుకోవడానికే నిరాకరిస్తూ ఒక చిన్న ఉద్యోగికిచ్చి మమ్మల్ని ఇక్కడనుంచి ఖాళీ చేయమంటుంది. దానికీ, మెమోరాండం ను పోస్ట్ లో పంపినదానికీ తేడా లేదు. మా గురించి ఇక్కడ జరగాల్సిన పెద్ద సమావేశాన్ని గెస్ట్ హవుస్‌లో జరుపుకుంటున్నారు. ఇదీ మాకు ఒక విజయమే. మా కోర్కెలకు సంబంధించి మానేజిమెంటు అంటుంది ప్రైవేటు కార్మికులకు సంస్థకు ఏమీ సంబంధం లేదనీ. ఇక్కడ మా మనవి... సమస్యను సాంకేతికంగా మాత్రమే చూడొద్దు. ఇక్కడ మాదొక ప్రశ్న. గత దశాబ్ద కాలంలో తగ్గిన ఉద్యోగుల సంఖ్య ఎంత? అప్పటి ఉత్పత్తి ఎంత? ఇప్పటి ఉత్పత్తి ఎంత? పెరిగిన ఉత్పత్తి తగ్గిన మానవ వనరులతో ఎలా సాధ్య పడింది?? మీ గణాంకాలు, మీరు వెబ్ సైట్‌లో పెట్టిన వివరాలు కూడా చూడండి. ఉత్పత్తి లోనూ లాభాలలోనూ పెరుగుదల కు ఎవరి కంట్రిబ్యూషన్ ఎంత, అందులో కాంట్రాక్టరు ద్వారా పని చేసే మా పాత్రేమీ లేదా? అందుకే లాభాలలో వాటా కంపెనీ ఉద్యోగులతో పాటు మాకూ కావాలని మేము అడుగుతున్నాం. మాది న్యాయబద్ధమైన డిమాండు" అతని ఉపన్యాసం కొనసాగుతూనే ఉంది.

"న్యాయబద్ధమైనవన్నీ ప్రస్తుతానికి చట్టబద్ధమై ఉండకపోవచ్చు. ఇప్పుడున్న చట్టాలు .. అందులోనూ కార్మిక చట్టాలు గమనిస్తే అనేక డిమాండ్ల ద్వారా.. పోరాటాల ద్వారా ఇప్పుడువ్న స్థితికి వచ్చాయి. ఇప్పటి వీళ్ళ డిమాండు ప్రస్తుతానికి పరిహాసం చేయబడుతుంది. ఎప్పటికో అక్సెప్ట్ చేయబడుతుంది." రవిప్రసాద్ అన్నాడు.

ధర్నా దగ్గర మైకులో మాటలు సాగుతుండగానే మరోవైపు చిన్నపాటి గలాటా మొదలయ్యింది. ఆఫీసుకు వచ్చిన ఒక ఉద్యోగి కారు కాంట్రాక్ట్ కార్మికుల సమూహం దగ్గరగా వచ్చి గట్టిగా హారన్ మోగించాడు. అక్కడనుండి మాటకు మాట పెరిగింది. ఒక కాంట్రాక్ట్ కార్మికుడు పెద్ద గొంతుతో అంటున్నాడు."మీరు చేయాల్సిన పని మేము చేస్తున్నాం. మాకన్నా ఏడెనిమిది రెట్లు జీతం తీసుకుంటున్నారు. మా కడుపు మంట మీకర్థం కాదు. కాసేపు మాకోసం ఆగలేకపోతున్నారా?". ఇంకొకరంటున్నారు "కడుపు నిండినోడికి కడుపు మండేవాడి సంగతేం తెలుస్తుంది?."

కొందరతన్ని వారిస్తున్నారు. మరికొందరు ధర్నా చేసేవాళ్ళు ఆయన్ని కారు అద్దంగుండానే ప్రశ్నిస్తున్నారు. ఆఫీసుకు చెందిన వాళ్ళు కొందరు సెక్యూరిటీ ని పిలుస్తున్నారు. ఎండ పదిగంటలకే తీవ్రమయ్యింది. అక్కడున్నవాళ్ళ కోపోద్రేకాలకి తీక్షణమైన ఎండ, వేడిగాలులు ఆజ్యంపోస్తున్నాయి.

సుదర్శన్ సంస్థతో అనుభవాన్ని వెనక్కు తిరిగి చూసుకున్నాడు. చూస్తుండగానే శతాబ్దంలో నాలుగో వంతు గడచిపోయింది. జరిగేటప్పుడు తెలియలేదుకానీ సంఘటనల సారాంశం చూస్తే ఈగమనమంతా యాదృచ్ఛికంగా జరిగిందిగా అనిపించట్లేదు.

ఇరవై ఐదు సంవత్సరాల నుండి క్రమంగా సంస్థకు నష్టాలు పేరుకుపోసాగాయి. అప్పటికి ఖనిజ అమ్మకపు ధర ప్రభుత్వమే నిర్ణయించేది. పెరిగిన ఉత్పత్తి ఖర్చుకు ప్రభుత్వ నిర్ణీతమైన అమ్మకంధరకు పొంతనలేదు. ఖర్చు ఎంత నియంత్రణ చేసినా సరిపోని స్థితి. డీఏ పెరుగుదలతో ముడిపడివున్న వేతనాల పెరుగుదల, మిగతా ముడి వస్తువుల పెరుగుదల, వీటితో ఉత్పత్తి ఖర్చు, పూర్వ స్థితిలోనే ఉత్పాదకత, గిట్టుబాటుకాని ఖనిజ అమ్మకపుధరతో తప్పని నష్టాలు. నష్టాల వల్ల సంస్థ బి. ఐ. ఎఫ్. ఆర్ కు రిఫర్ కావడం జరిగింది. అనేక నాటకీయ మలుపుల తర్వాత పునర్నిర్మాణ పాకేజీ ఇవ్వడం, కొన్ని మాఫీలు, కొన్ని రాయితీలు, కొన్ని ఆంక్షలు.. . వీటితోపాటు అమ్మకం ధరలపై చాలా వరకూ నియంత్రణలు ఎత్తివేయడం, వీటితో సంస్థ ఆర్ధిక స్థితిలో వెసులు బాటు వచ్చింది. ప్రభుత్వ విధానాలలో అప్పుడు వచ్చిన మార్పుల నేపథ్యంలోమరిన్ని సంస్కరణలు. వాటిలో భాగంగా కార్మిక సంఘాల ఎన్నికలు.. అనేక సంస్థానాలను ఒకే గొడుగు కిందికి తెచ్చినట్టు అసంఖ్యాకమైన యూనియన్ల స్థానంలో అతికొద్ది యూనియన్ లే ఉండేట్లూ చేయటం తో ఆ కొద్దిటితోనే నెగోషీయేట్ చేసుకునే సరిపోయే వీలు మానేజిమెంటు కు కలిగింది. అప్పటికి ఐ టి రంగం ప్రపంచాన్ని చుట్టుముడుతుంది. కంపెనీలో అప్పటివరకూ పరిమిత

సంఖ్యలో ఉండే కంప్యూటర్ల స్థానంలో విరివిగా లాపు టాపులూ, ఎల్ సి డి ప్రొజెక్టర్లూ వచ్చిచేరాయి. ఔత్సాహికులైన కొందరు యువ అధికారుల సాయంతో మానేజిమెంటు కంపెనీ స్థితిగతుల్ని, తద్వారా కంపెనీ భవిష్యత్తు ను కార్మికులకు చూపగలిగింది. వివిధ యాజమాన్య విభాగాల అధికారులు కలిసి ఒక ఉద్యమంగా కార్మికుల్ని 'ఎడ్యుకేట్' చేసారు. రానున్న ఉపద్రవాలపై వీడియోచిత్రాలు, వాటిని కార్మిక వాడల్లో ప్రదర్శించడానికి సంచార వాహనాలు. కొందరు ఉద్యోగులు అది ఒక రకమైన భయోత్పాతం సృష్టించడమేనని అనుకున్నా అది కొట్టి పారవేయబడింది.

ఇలాంటి ఎడ్యుకేటింగు కమిటీలో సభ్యునిగా తను ఒక భూగర్భగని ఆఫీసులో పాల్గొన్నప్పటి సంఘటన సుదర్శన్ గుర్తుతెచ్చుకున్నాడు. భూగర్భ గనులు నష్టాలు ఎలాపెంచుతున్నాయో కమిటీ సభ్యులు వివరించాక ఒక కార్మికుడు బాధతో "మీరు చెప్పిందంతా నిజమే అయ్యుంటుంది. మేమంతా కార్మికులం, మీరుచెప్పింది, చెప్పినచోట పనిచేస్తాం. లాసులు వచ్చేచోట పనిచేస్తూ ఎవరో సంపాదించేది తినటం మాకు బాధే. మాతో కావల్సినట్టు పనిచేయించుకుని లాభాలుతీయాల్సిన పని మీదికదా?" అని అడిగాడు. దానికెవరూ సమాధానం చెప్పినట్టులేరు.

'ది ఎండ్స్ జస్టిఫై ది మీన్స్ ఫిలాసఫీ ని అందరూ గట్టిగా నమ్మినట్టే ఉన్నారు. ప్రభుత్వ రంగ సంస్థకైనా అంతిమలక్ష్యం లాభార్జనేనా? పరస్పర విరుద్ధమైన అనేక లక్ష్యాలు ప్రభుత్వరంగ సంస్థలకున్నాయి. అవన్నీ పోటీ పడినప్పుడు లాభార్జనే నెగ్గుతుంది. సంస్థ ప్రస్తుత విధానాలతో అప్పటివరకూ ఉన్న నాలుగంకెలు దాటిన సంస్థ సంచిత నష్టాలు క్రమంగా తగ్గనారంభించాయి. అంటే కొనసాగే విధానాలకు ఇంకేమి సర్టిఫికెట్ కావాలి. అవి మరింత ముమ్మరమయ్యాయి.

కార్మిక సంఘాలకు ఉన్న కొద్దిపాటి అభ్యంతరాలు సంస్థ సాధించిన లాభాల్లో పది శాతం కార్మికులకు పంచటమనే నిర్ణయంతో సమసిపోయాయి.

సమాంతరంగా అంతకు ముందు కొద్ది స్థాయి లో కొనసాగిన అవుట్ సోర్సింగు పెద్ద ఎత్తున అమలులోకి వచ్చింది. దానితో మానవ వనరు సర్‌ప్లస్ ఐపోయింది. వి ఆర్ ఎస్ .. గోల్డెన్ షేక్ హ్యాండు ద్వారా కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గింది. మానేజిమెంటు పరిభాషలో చెబితే మాన్ పవరు 'రైట్ సైజ్' చేయబడింది.

అదే సమయంలో సివిల్ సర్వీసెస్ నుండి మొదటిసారి ఫైనాన్స్ డైరెక్టరు గా డెప్యుటేషన్ మీద ఒకాయన వచ్చాడు.. అప్పటికి అవుట్ సోర్సింగును ఇంటర్నల్ డైరెక్టర్లు కొద్దిగా అనుమానంగా చూస్తుండేవాళ్ళు. ఇది వరకు తన పరిధిలోలేని చాలా విభాగాలని తన అజమాయిషీలోకి తీసుకున్నాడు. అమలౌతున్న మార్పుల్ని, ప్రత్యేకంగా అవుట్ సోర్సింగును వేగవంతంచేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. అప్పటి ఆయన ఇనిషియేటివ్స్, అచీవ్ మెంట్స్ ను ఒక పేపరు గా రికార్డ్ చేస్తూ అందులో ఈ సంస్థను గాడిలో పెట్టటానికి 'అవుట్ సోర్సింగు' ఒక కిల్లర్ అప్లికేషన్‌గా, అప్పటి పరిస్థితులకు ఒక పనసియా (సర్వ రోగ నివారిణి) గా చెప్పుకొచ్చాడు. తన పవర్ పాయింటు ప్రెజెంటేషన్ సున్నంరాలిపోయిన గని కార్యాలయపు గోడల మీద ఎలా మెరిసిందో... దాన్ని ఒక అద్భుతంగా కార్మికులు ఎలా రిసీవ్ చేసుకున్నారో వర్ణించాడు. 'హూ మూవ్డ్ మై చీజ్' తరహా లో తాను కాయిన్ చేసిన 'హూ మూవ్డ్ మై మినరల్ ' స్లోగన్ని ఎలా ప్రచారంచేయగలిగాడో చెప్పుకొచ్చాడు. వీటన్నింటితో రాసిన పేపరు కలర్ ఫొటోలతో, గ్లాసీ పేపరుతో వచ్చే ఓ ఖరీదైన మానేజిమెంటు మాగజైనులో పబ్లిష్ చేశాడు.

క్రమంగా పెరిగే లాభాలతో పాటు ఉద్యోగులకు పంచే లాభాలలో వాటాశాతం పెరగసాగింది.

ఎంతో అట్టహాసంగా సంస్థ ఆవిర్భావ దినోత్సవాలు జరపడం, 'సంస్థ కోసం పరుగు' పేరుతో నిర్వహించే పరుగు, సంస్థను శ్లాఘిస్తూ ప్రముఖ సినీ సంగీత కళాకారులతో పాడినంచిన పాటలు, అప్పటి సి. ఎం. కు పర్సనల్ ఫొటో గ్రాఫర్‌గా పనిచేసినాయనతో సంస్థ ప్రచార ఫొటో గ్రాఫులు, రంగురంగుల బ్రోచర్లు, మల్టికలర్ మాగజైన్, సంస్థ ఇచ్చిన సెల్ ఫోనుల్లో కంపనీకి కీర్తిస్తూ సాగే రింగుటోనూ సంస్కరణలు అమలయ్యే ఆ ఆరేడేళ్ళు సంస్థ ఒక ఉద్యమ స్ఫూర్తి తో ఊగిపోయింది. జాతీయోద్యమ కాలంలో దేశభక్తిలా ఈ కాలంలో సంస్థ భక్తి అందరిలో పెల్లుబికింది.

సంస్కరణలంటే.. కార్మికుల హాజరు శాతంపెంచడం, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం, ఉత్పత్తి వ్యయం తగ్గించడం, యంత్రాల సామర్థ్యం పూర్తిగా వినియోగించుకోవడం ఇలాటి వాటి ని మానిటరు చేసుకుంటూ సంస్థను అభివృద్ధి బాట పట్టించడం. ఉత్పత్తి వ్యయంలో డెబ్బై శాతం వేతనాలే ఉన్న పరిశ్రమలో ఇవి చేయగలిగేది ఉడత చేసినసాయమే కృష్ణుడు చేసినసాయం లాంటిది చేయగలిగేది అవుట్ సోర్సింగేనని .. . అది తప్పని సరైన బ్రహ్మాస్త్రమని మానేజిమెంటు చెప్పకనే చెప్పింది. పెద్ద ఎత్తున దాని అమలుకు అవరోధాలు లేకుండా చేసుకోగలిగింది.

సంస్థ నష్టాల ఊబి నుండి లాభాలబాట పట్టటం ఒక పునరుత్థానమని చెప్పబడి కొంతకాలం అది ఒక బజ్ వర్డ్‌గా మారిపోయింది. ఆ స్థితికి రావడానికి చేసిన కార్యకలాపాలు, సంస్కరణలు, వాటి అమలు లోసాగిన బహుముఖ వ్యూహాలతో విభాగాలవారీ ప్రెజెంటేషన్లు తయారు చేయబడ్డాయి. వాటన్నింటినీ కలిపి కంపనీ మొత్తానికి సంబంధించి ప్రెజెంటేషన్లు చేశారు.. రెండు మూడేళ్ళు సీనియర్ ఆఫీసర్లు సెమినార్లలో, వర్క్ షాపుల్లో ఎవరెక్కడకెళ్ళినా ఇవే ప్రెజెంటేషన్లు ప్రదర్శించేవారు. ఆ ప్రెజెంటేషన్ స్క్రీను మీద నడిచినంతసేపూ వారి మొహాల్లో ఒరకమైన గర్వం దాగేది కాదు. 'టర్న్ అరౌండ్' బాక్ గ్రవుండ్ తో అప్పట్లో సంస్థకు వచ్చిన అవార్డులతో డైరెక్టర్ల, ఉన్నతాధికారుల రూముల్లో గ్లాసు అల్మైరాలన్నీ నిండిపోయాయి.

ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటు సంస్థలతోపోటీ పడాల్సినవి క్రమేణా చాలా వరకూ కనుమరుగైపోయాయి. బ్రెడ్స్ తయారు చేసే మోడరన్ ఫుడ్స్ ను ప్రైవేటైజ్ చేసేటపుడు 'ప్రభుత్వం బ్రెడ్స్ అమ్ముకోవడానికి లేదు ' అన్న మినిస్టర్ మాటలు జ్ఞప్తి కొచ్చాయి. ప్రస్తుతం ఉన్నవాట్లో ఆయా రంగాలలో మోనోపలీ అనుభవించేవే

ఎక్కువ.

ఇంచుమించు మోనోపలీ అనుభవిస్తున్న ఒక ప్రభుత్వ రంగ సంస్థ లాభాలు ఆర్జిస్తుందంటే, ఆమేరకూ ఈ సంస్థ ఉత్పత్తిని ముడి సరుకుగా వాడే సంస్థల ఉత్పత్తులు ఖరీదు పెరిగినట్లేనా?

సరే ఈ సంస్థ కు లాభాలు ఎలావస్తున్నాయి? హఠాత్తుగా ఉద్యోగస్తుల సామర్థ్యం పెరిగిపోయిందా? మానేజిమెంటు నిర్వహణా సామర్థ్యం గొప్పగా మారిపోయిందా? ఉత్పత్తి ప్రక్రియలో టెక్నలాజికల్ అడ్వాన్స్ మెంటు పెరిగిందా? గత పదిహేనేళ్ళు గా వచ్చే లాభాలకు ప్రధాన కారణం గా 'అవుట్ సోర్సింగు' ఒప్పుకోవాల్సిందేనా?. రెండు దశాబ్దాలుగా సంస్థలో పరిణామాలు చూస్తే ఉద్యోగులు కు గనుల్లో పని పరిస్థితులు మెరుగయ్యాయి, శారీరక శ్రమ కొంత తగ్గింది, కార్మికుల సంఖ్య సగానికి సగం తగ్గడంతో క్వార్టరు వసతి అందరికి దొరికింది, పెద్ద యెత్తు కంప్యూటరైజేషన్ తో ఆఫీసుల్లో ఉద్యోగులకు పేపరు వర్కు తగ్గింది, మానేజిమెంటు కు పారిశ్రామిక సంబంధాలు సజావుగా ఉండకపోవడానికి ఏముంది? అంటే యాజమాన్యం కంఫర్టబుల్ గా ఉంది, కార్మికులు సంతోషంగానే ఉన్నారు, యూనియన్లు కష్టపడనవసరం తగ్గింది, ప్రభుత్వాదాయం పెరిగింది, ఉత్పత్తి పెరిగి సొసైటీ అవసరాలు తీరుతున్నాయి. వీటన్నిటికీ కారణం అవుట్ సోర్సింగేనా? దీని బరువంతా ఎవరు మోస్తున్నారు? సమాధానం తెలిసినా ప్రశ్న తిరిగి ఉత్పన్నమౌతూనే ఉంది.

వచ్చిన లాభాల పంపకం వాటికి కారణమైన వాళ్ళ మధ్యసజావుగా ఉందా? అసలు వాటాదార్లు ఎవరెవరు?

వాటా సంబంధించినంతవరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింహ భాగస్తులే. లాభాలు వచ్చినప్పుడే కాదు, సంస్థ నష్టాల్లో ఉన్న ఉన్నా వాటికి రావాల్సిన పన్నులు క్రమం తప్పకుండా ఎక్స్ చెకర్ రు కు జమౌతూనే ఉండాలి. ఉత్పత్తి ప్రోసెస్ లో వాడే వస్తువులన్నిటిమీదా వాట్, సంస్థ తీసుకునే సేవలమీద సర్వీసు టాక్సు, ఉత్పత్తి ఐన ఖనిజం పై ఎక్సైజు, సెస్సులు, రాయల్టీలు.. ఇవన్నీ కలిసి సంస్థ మొత్తం టర్న్ ఓవరులో సుమారు సగం ఉంటాయి. ఉద్యోగుల ఆదాయపు పన్నూ సుమారు మొత్తం వేతన చెల్లింపులో ఇరవై శాతం ప్రభుత్వ ఖాతాకు జమౌతునే ఉంటుంది. లాభ నష్టాల్లో నిమిత్తం లేకుండా ఇదంతా ప్రభుత్వాదాయమే.

సంస్థ లాభాలు సాధిస్తే అందులోనూ ప్రభుత్వానిది పెద్దకొడుకు వాటానే. ప్రభుత్వ మూలధనం మీద కనీసం ముప్పై శాతం డివిడెంటుగా చెల్లించాలి. అంతేకాదు ఆ డివిడెంటు చెల్లింపు పై డివిడెంటు డిస్ట్రిబ్యూషన్ టాక్స్ కూడా సంస్థ ప్రభుత్వానికి చెల్లించాల్సిందే. సరే ప్రభుత్వం పొందింది తిరిగి సమాజానికే చెందుతుందనుకున్నా, ప్రభుత్వం తీసుకున్నదానికి సమాజం తిరిగి సజావుగా అందించేదానికి గరాటు పైభాగ వైశాల్యానికి కిందిభాగ వైశాల్యానికి ఉన్నంత తేడా ఉంటుంది.

సుదర్శన్‌కు దేవుణ్ణి ప్రార్థించే ఏదో స్తోత్రంలోని ఒక పాదంగుర్తుకొచ్చింది. దాని సారాంశం "రాజ భయ, చోర భయ, పరమంత్ర, పర యంత్ర, పర తంత్ర" ఇలాంటి వాటినుండి రక్షించమని. అంటే రాజు పట్ల భయం కూడా చోరుల పట్ల భయంలాంటిదేనా?

తర్వాత ఉద్యోగులు.. ఉద్యోగులుగా రావలసిన జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు పొందుతూనే, ఇదివరకటి కంటే పనిస్థలాలలో మంచి పరిస్థితులు ఏర్పరచుకోగలిగారు. లోతుగా చూస్తే లాభాల్లో వాటాఅదనంగా పొందటానికి అర్హత అవుట్ సోర్సింగు ను వ్యతిరేకించకపోవటమే. అందుకు ప్రతిఫలంగా వచ్చిన లాభాల్లో కార్మికుల వాటా పదవ వంతుగా లాభాల పంపిణీ మొదలయ్యింది. గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు పది శాతం వాటాను ఇరవై శాతానికి గత పదిహేనేళ్ళలో పెంచగలిగాయి. సంస్థ ఉద్యోగులు ఉన్నతాధికారులనుండి కింది స్థాయి వరకూ అందరూ మిరాసీదార్ల వంటి హక్కును పొందేశారా?

లాభమనే కేకు లో ముప్పై శాతం డివిడెంటు గానూ, దానిమీద టాక్స్ గానూ ప్రభుత్వంపొందుతుంది. ఇరవై శాతం కార్మికులకు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వబడుతుంది. అందులో కనీసం రెండు శాతం సంస్థ సామజిక బాధ్యతగా చట్టప్రకారం ఖర్చు పెట్టాల్సి ఉంది. మిగతా లాభాలలోనే సంస్థ విస్తరణ పనులు వంటివి చేసుకోవాలి.

ఆలోచనల నుండి బయటకొచ్చి సుదర్శన్ చక్రపాణిని అడిగాడు. "మీ ఎకౌంటింగు భాషలో లాభాలను ప్లవ్ బాక్ చేయడమని అంటారుగా. మరి లాభాలు స్టేక్ హోల్డర్ల పంచేసుకుంటే ఎలా?"

"ఇప్పుడు విస్తరణ కోసం ఇదివరకటంత మూలధనావసరాలు లేవు. అవుట్ సోర్సింగు కారణంగా హెవీ మెషీనరీ మీద పెట్టల్సిన పెట్టుబడులూ బాగా తగ్గాయి. గత దశాబ్దకాలంలో కాస్ట్ రిపోర్టుల్లో ట్రెండు గమనిస్తే భారీ యంత్రాలమీద మూలధన వ్యయం బాగాతగ్గింది. దానితో తరుగుదల ఖర్చు తగ్గింది. మాన్ పవర్ బాగా తగ్గటం వల్ల మొత్తంఖర్చులో వేతన భాగం తగ్గింది. ఈ తగ్గిన ఖర్చులను భర్తీ చేస్తూ 'సేవల వినియోగ వ్యయం' అంటే అవుట్ సోర్సింగు కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల ఖర్చు క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఈ ట్రెండు సంస్థకు దీర్ఘకాలంలో మంచిదేనా?" అడిగాడు చక్రపాణి

"సంస్థ అంటే ఏమిటి? సంస్థ బాగు కు ఉద్యోగి కి సంబంధం ఎంతవరకు? సంస్థ పట్ల అభిమానం, అటాచ్ మెంట్, కృతజ్ఞతాభావం ఇలాంటివి టెస్టింగు టైములో నిలబడతాయా?" రవిప్రసాద్ ప్రశ్నకు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

సుదర్శన్ కు వెంటనే ఒక సంఘటన గుర్తుకొచ్చింది. ప్లానింగు డిపార్ట్ మెంటు కు సబ్మిట్ చేయడానికి రాబోయే రెండు ఫైవ్ ఇయర్ ప్లాన్ కాలానికి ప్రొజెక్షన్స్ చేసారు. పదేళ్ళకాలంలో ఉత్పత్తి, కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడులు, పెరిగే ఉత్పత్తి ఖర్చులు, మాన్ పవర్ అవసరాలు లాంటివివరాలతో స్టేట్ మెంట్లు ఇవ్వబడ్డాయి. దానిని సంబంధించి హెచ్ ఓ డీలు అందరూ చర్చ కు కూర్చున్నారు. మీటింగు మధ్యలో టీ బ్రేక్‌లో వాళ్ళ టేబుల్ మీద ఉన్న ప్రాఫిటబిలిటీ ప్రొజెక్షన్ పేపర్లో మార్కు చేయబడ్డ సంవత్సరం చూస్తే.. రమారమి అందరి విషయంలో అది వాళ్ళ ఇయర్ ఆఫ్ రిటైర్మెంటే. అంటే అందరికి అసంకల్పితంగానే వారందరికీ తమ రిటైర్మెంటు నాటికి

సంస్థ ఆర్థిక స్థితి ఎలా ఉంటుందనేది ముఖ్యమైనవిషయంగా అనిపించి ఉండాలి. అత్యంత ఉన్నతాధికారులనుండి అత్యల్ప ఉద్యోగి వరకూ సంస్థ బాగు అంతే .. మొదటిగా కనీసం తమ రిటైర్మెంటు వరకూ కంపెనీ క్షేమంగా ఉండటం. క్షేమమంటే తన జీతానికి తన టెర్మినల్ బెనిఫిట్లకి ఢోకా లేకపోవడం. ఇంతేనా?

"సంస్థ పట్ల అంకితభావంలేకపోతే ఉద్యోగి చేసే పనులు సత్ఫలితాలనిస్తాయా?" మనసులోని ఆలోచనలకు కొనసాగింపుగా అడిగాడు సుదర్శన్.

"సత్ఫలితాలంటే నీఉద్దేశం మానేజిమెంటు అభిలషించిన ఫలితం అనేకదా! నేను చెప్పేది ఉద్యోగి సంస్థతో ఆబ్జెక్టివ్, ప్రొఫెషల్ రిలేషన్ ని కలిగిఉండాలి. అలాంటి ఉద్యోగి చేసే పని నువ్వనే అంకితభావంతో చేసే పనికన్నా చాలాసార్లు ప్రొడక్టివ్ గానే ఉంటుంది. పైపెచ్చు ఉద్యోగి తర్వాత ఎప్పుడూ రిపెంటు అయ్యేపరిస్థితి రాదు."

సుదర్శన్ మొహంలోకి చూస్తూ తిరిగి చెప్పాడతను.

"ఇండస్ట్రీకి సంబంధించిన ప్రభుత్వ విధానాలు ఇక్కడ అమలౌతాయి. అందుకు కొసం ఉన్న సెటప్‌లో భాగంగా అత్యున్నత స్థాయి అధికారులు ప్రభుత్వంచే నియమితులౌతారు. కంపనీ ఎటు నడవాలో వాళ్ళు నిర్దేశిస్తారు. కంపనీ ఉన్నతాధికారులు ఎటు అన్నదానితో నిమిత్తం లేకుండా ఆ గమనాన్ని మాత్రం వేగవంతం చేస్తారు. ఈ ప్రోసెస్‌లో చాలా మందీ అనేక కారణాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తారు.. కొందరు పదోన్నతులకోసం, కొందరు గుర్తింపు కోసం, మానేజిమెంటులో తాము ఇంటిగ్రల్ పార్ట్ అనుకుంటూ అందులో తమని తాము ఐడెంపై చేసేసుకుని కొందరు."

ఇదివరకొకసారి అలాంటి వారి గురించి డిస్కస్ చేస్తున్నప్పుడు రవిప్రసాద్ అన్న మాటలు సుదర్శన్ మననం చేసుకున్నాడు.. ." తామే కోర్ మానేజిమెంటు అనుకున్న కొందరు సీనియర్ ఆఫీసర్లు పక్కకు నెట్టబడి కాళ్ళు చల్లబరచుకోవడం చూశాం. సో కాల్డ్ డైరెక్టర్స్ .. దే కెన్ బి షోన్ ది డోర్ ఎట్ ఎనీ మూమెంట్'. తన ఆ మాట అన్న తర్వాత కొద్ది రోజులకే తానే కంపనీ .. కంపనీ యే తాను అనుకున్న ఒక డైరెక్టరు, మోస్ట్ అన్ సెరిమోనియస్ గా బయటకు పంపబడ్డాడు. 'బిగిన్ విత్ ది ఎండ్ ఇన్ మైండ్' అంటూ తరచూ చెబుతుండే ఆయన అందులోనే ఫెయిల్ అయ్యాడనిపించింది.

"అదటుంచితే ఇప్పుడు ఈ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు వాటా దక్కుతుందా? ఆ మేరకు తమవంతు వదులుకోవడానికి కార్మిక సంఘాలు ఒప్పుకుంటాయా"? చక్రపాణి ప్రశ్న.

"ఆ.. అవును.. కిందపడ్డ చిక్కుడు గింజను సైతం పంచుకు తింటాం అంటారు. మీరు చాలా ఆశ పడుతున్నారే!" అంది ప్రతిభ.

"తమచేతిలో ఉన్నది వదులుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. ఒక దశ దాటాక ఇష్టమున్నాలేకపోయినా ఇవ్వక తప్పదు. ఇట్స్ ఎ మాటర్ ఆఫ్ టైం. నిజానికి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రమే భాగముందా? పరోక్షంగా మరింతమంది దీనికి దోహదపడుతున్నారు లేదా ఈ ఉత్పత్తి ప్రక్రియలో కష్టాలు పడుతూ 'సోషల్ కాస్ట్'ను తాము భరిస్తున్నారు. ఇంతే కాక ఇంకా ఎన్విరాన్‌మెంటు రిలేటెడ్ కాస్టు.. చట్టవరంగా అమలుచేయాల్సినవన్నీ చేసినా పర్యావరణంలో నార్మల్సీ రిస్టోర్ చేయడం అసాధ్యం." అన్నాడు రవిప్రసాద్

"సోషల్ కాస్ట్? అవును .. ప్రాజెక్టుకు సంబంధించి సోషల్ కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ గురించి చదివాను." అన్నాడు చప్పున చక్రపాణి.

"ఇక్కడ అది ఎలా అప్లికబుల్ అవుతుంది?" అంది ప్రతిభ.

"ఇక్కడకు దగ్గర్లోనే ఉన్న సత్యాపురం గని నుండి ఖనిజం టిప్పర్ల ద్వారాఎనభై కిలోమీటర్లు రవాణాఅవుతుంది. అంతదూరమూరోడ్డు పక్క ఉన్న గ్రామాలు ట్రాఫిక్కును, ధూళిని, శబ్దాలను భరిస్తున్నారు. డెబ్బై, ఎనభై టన్నుల బరువుతో భారీ వాహనాలూ, వాటి వల్ల గుంతలు పడ్డరోడ్లు, వర్షాకాలం, చీకట్లో ట్రాఫిక్కు ఆగిపోయి, ఎయిర్ హారన్లతో వాహనాల రొద, ఎలాంటి వారికైనా సహనం అంతరించే వాతావరణం, దీనంతటిని ఆయా గ్రామస్థులు దేనికోసం భరించాలి?అక్కడి జనం కోల్పోయిన ప్రశాంతత మొత్తం ఖనిజ ఖరీదులో కలవాల్సిందే. రోడ్డు పై గత పదేళ్ళలో ఐన యాక్సిడెంట్లు, మరణాల విలువకూడా ఇప్పుడు వచ్చి ఉన్న లాభాల్లో కలిసిపోయి ఉందా? గని ఆవరణ జరిగిన ఆక్సిడెంటు విలువ, అదే గని ఉత్పత్తి రవాణాలో కొద్ది దూరంలో జరిగిన ఆక్సిడెంటు విలువ ఒకటికాదు. ఆవిలువలో తేడా కూడా సోషల్ కాస్టే! అంటే ఈలాభాలలో న్యాయపరమైన వాటాదారులు మరింతమంది ఉన్నారు. పరిశ్రమలతో మారుమూల ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయంటారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆదర్శాలలో అదీ ఒకటి. చాలా సంస్థల విషయంలో అది నిజంకాలేదు. ఒక రచయిత అభిప్రాయపడ్డాడు' ఒక పబ్లిక్ సెక్టారు యూనిట్టు కన్నా ఒక పెట్రోలు బంకు ఎక్కువ ప్రాంతీయాభివృద్ధికి దోహదంచేస్తుంద'ని. అతిశయోక్తి కావచ్చుకాని అబద్ధమైతే కాదు."

"అందుకోసమేగా సి ఎస్ ఆర్ అమలు కోసం చట్టం చెయబడింది." అంది ప్రతిభ

"సి. ఎస్. ఆర్ గురించి ఒక మాట చెబుతాను. నా చిన్న తనంలో యాయ వారం చేసుకొనే ఆయన ఇంటికి వచ్చినప్పుడు, ఇంట్లో వాళ్ళు పళ్ళెం నిండా బియ్యం, కొన్ని కూరగాయలు, మిర్చి వంటివి ఇస్తే, ఆయన అవి తీసుకుని సంచిలో వేసుకుని, ఏవో మంత్రాలు చదువుతూ తిరిగి సంచిలోంచి గుప్పెడుకి తక్కువ బియ్యం, ఒక్కో కూరగాయ తీసి పళ్ళెం లో పెట్టి తిరిగి ఇచ్చేసేవాడు, బహుశా ఆ మంత్రాలు ఋణ విముక్తికై ఉంటాయని నాకనిపించేది. అతనేదో జీవిక కోసం ఆపని చేస్తుండేవాడు కావచ్చు. కాని ఇప్పుడు సంస్థలు సమాజంనుండి పొందాల్సినదానికన్నఎక్కువపొంది సి. ఎస్. ఆర్ పేరుతో రుణవిముక్తులైపోతున్నాయి. అదీ చట్టంచెప్పిన తర్వాత." అన్నాడు రవిప్రసాద్.

బస్టాండు కు వెళ్ళే రోడ్డుపై మిగతా వాహనాలతో పాటు నాలుగు ట్రాక్టర్లు వరసగా వస్తున్నాయి. ట్రాక్టరు ట్రక్కులనిండా మనుషులు. మొదటి ట్రాక్టరు ట్రక్కులో ఎవరిదో శవం. గుంపుగా వున్న జనంనుంచి కొందరు అటు పరిగెత్తారు. వివరాలు కనుక్కుని వెనుదిరిగివారిలో సుదర్శన్ ఆఫీసు ప్యూన్ ఉన్నాడు. సుదర్శన్ను చూసి అక్కడకు వచ్చి చెప్పాడు. దగ్గర్లో ఉన్న వూరుకి చెందిన ఒక

మరో విద్దుబాటు!

బమ్మిడి జగదీశ్వరరావు

"విశాఖపట్నంలో వుంది గదా.. మళ్ళీ భోగాపురంలో ఎయిర్ పోర్టు యెందుకు..?"

"అభివృద్దండీ.. అభివృద్ధీ.. అదీ తెలీదా..?"

"నాలుగువేల ఎకరాల్లోనా? ఢిల్లీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టే మూడువేల అయిదొందల ఎకరాలు.."

"ప్రపంచ స్థాయి రాజధాని.. ప్రపంచ స్థాయి ఎయిర్ పోర్టు.. మనవన్నీ ప్రపంచ స్థాయే..!"

"అదికాదు.. ముంబై ఎయిర్ పోర్టు రెండువేల రెండువందల ఎకరాలు.. బేగంపేట ఎయిర్ పోర్టు ఏడువందల ఎకరాలు.."

"హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు ఐదువేల నాలుగొందల ఎకరాలు.."

"భూమంతా రాజధానికి, ఎయిర్ పోర్టులకే సరిపోయినట్టుంది.. తినడానికి మట్టి కూడా దొరకదు.."

"ఇలాంటి మాటల వల్ల రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు వెనక్కి పోతాయని సియ్యమ్మగారు చెప్పారు.."

"నిజమే గాని ఎయిర్ పోర్టుల్లో ఢిల్లీకి పద్నాలుగు వొందలు, ముంబైకి పన్నెండు వొందలు, చెన్నైకి నాలుగు వొందలు, హైదరాబాదుకి మూడు వొందలు, అహమ్మదాబాదుకి నూటా యిరవై, గోవాకి నూరు, త్రివేండ్రంకి యాభై, విశాఖపట్నంకి నలభై, భువనేశ్వరంకి ముప్పై ఐదు, రాజమండ్రికి పదహారు విమానాలు వొక రోజుకు వచ్చిపోతుంటాయి.."

"అంతకంటే భోగాపురంలో ఎయిర్ పోర్టుకు యెక్కువ విమానాలు రావాలి..!"

"ఎలా వస్తాయి? భోగాపురం నగరం కాదు, పట్టణం కాదు, చిన్న పల్లెటూరు.. బస్సు స్టాండే సరైంది లేదు, ఎయిర్ పోర్టు యెందుకు..?, రణస్థలంకీ రాజాంకీ చిలకపాలెంకీ శ్రీకాకుళానికీ లోకల్ ట్రిప్పులు వేసుకోవాల..! బాబూ సీటు ఖాళీ.. అమ్మా సీటు ఖాళీ.. అని విమానం ముందు నిలబడి ఆపి అరవాల..!"

"మరీ అంత వెటకారం పనికిరాదు..!"

"లేకపోతే అటు విజయవాడ ఎయిర్ పోర్టు, యిటు

రైతు ఆత్మ హత్య చేసుకున్నాడుప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరగాల్సిన కార్యక్రమాలు పూర్తయ్యాక వెనక్కి తీసుకువెళుతున్నారు. ధర్నా మూలంగా ఉన్న జనసందోహం, వాహనాలవల్ల ట్రాక్టర్లు చాలానెమ్మదిగా కదులుతున్నాయి.

సుదర్శన్ నుంచుని ఆమూలనుండి ఈమూలదాకా ఉన్న జనసమూహాలుని తలతిప్పుతూ చూశాడు. ఒక వైపు సంస్థకు చెందిన అధికార్లు, వాళ్ళకు ఇవతలగా అధికార్లు కాని మిగతా సంస్థ ఉద్యోగులు, మరోవైపు ధర్నాచేశే కంట్రాక్ట్ కార్మికులు, వారికి అవతల నెమ్మదిగా కదులుతున్న రైతుల ఊరేగింపు. సమాంతరంగా నాలుగు వేరువేరు రంగుల్లో సాగుతున్న ప్రవాహాల్లా అనిపించాయతనికి.

గేటు దగ్గర ధర్నా ముగింపు కొచ్చినట్టు ఉంది. నినాదాలు బిగ్గరగా వినిపిస్తున్నాయి. మోటారు వాహనాలు స్టార్ట్ చేసే శబ్దాలు, ఆక్సెలరేటర్లు పెంచుతూన్న శబ్దాలు, హారన్ల మోతలు. అప్పటికప్పుడు అందరూ చలనశీలులౌతున్నరు. ధర్నా దగ్గరనుండి ఒక పాట వినవస్తుంది.. పాటలో పెద్దగా లాలిత్యంలేదు, శ్రావ్యతా తక్కువే, కోపంలేదు, వేదన ఉంది, నిష్టూరం ఉంది, కొద్దిగా నమ్మకముంది.. . ఆ పాట చెబుతుంది.. ప్రత్యర్థి ఎక్కడ ఉన్నా ఏరూపంలో ఉన్నా గుర్తుపట్టమని, పోరాడమని, సాధించమని.

పాట వింటూ రవిప్రసాద్ అంటున్నాడు."వీరికి సంబంధించి నంతవరకూ మానేజిమెంటు అనేది ఒక అదృశ్య శక్తి. దానితో యుద్ధం చేయాల్సి వస్తే అదొక మేఘనాధుడి లాంటిదే. అంతే కాదు కార్యకలాపాలో ట్రాన్సరెన్సీ, సమాచారం పొందే హక్కు ఇవన్నీఉన్నా, లోతుగా చూస్తే అవి చొచ్చుకుపోలేని కొన్ని కార్యకలాపాలు ఉంటాయి... దానికో,ఉదాహరణే లాభాలకు ఎవరు నిజమైన హక్కుదారులనేది".

మేమూ హక్కుదారులమే అని నిలబడి ఇప్పుడు అడుగు తున్నారుగా? అన్నాడు సుదర్శన్.

"వీళ్ళేనా? ఇంకా చాలా మంది ఉన్నారు. వాళ్ళు భవిష్యత్తు లో అడుగుతారు. అపుడు చేతులు కట్టుకుని లెక్కలు చెప్పాల్సి వస్తుంది." అన్నాడు రవిప్రసాద్

సుదర్శన్‌కు హటాత్తుగా అనిపించింది. ఒకవేళ కాంట్రాక్ట్ కార్మికులు వాళ్ళు పొందాల్సింది వాళ్ళుపొందాక తర్వాత మిగులులో వాటా కోసం ఆ రైతులే ఎక్కడ ధర్నా కు కూర్చుంటారేమో.

ఉత్పత్తి అనే మధనంలో పుట్టిన లాభమనే అమృతాన్ని పొందే వారెవరో, రిక్త హస్తాలతో మిగిలే వారెవరో, ఆ క్రమంలో పుట్టిన గరళాన్ని భరించే వారెవరో బాగా అర్థమయ్యింది" పొయెటిక్ గా చెప్పింది ప్రతిభ.

అది మిగిలిన హక్కుదార్లకు అర్థమైనప్పుడు, అర్థంచేసుకుని ఊరుకుంటారా? విషాన్ని మింగినవారూ, శ్రమించి ఫలితం దక్కని వాళ్ళూ వాళ్ళ వాటా కోసం ధర్నా చేస్తారు. అంటే ధర్నా చేసేవారు మారుతుంటారు కానీ ధర్నా చేయబడే స్థలం మాత్రం స్థిరంగానే ఉంటుందా? .. సుదర్శన్ ఆలోచిస్తున్నాడు.

విశాఖపట్నం ఎయిర్ పోర్టు, మధ్యలో రాజమండ్రి ఎయిర్ పోర్టు వుండగా చాలదని భోగాపురం ఎయిర్ పోర్టు యెందుకు..? అవేమన్నా ఎర్ర బస్సులా? ఎయిర్ బస్సులా?"

"దటీజ్ నవ్యాంధ్రప్రదేశ్.."

"పదమూడు పోర్టులు.. భావనపాడు పోర్టు, కళింగపట్నం పోర్టు, భీమునిపట్నం పోర్టు, విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు, ముత్యాలమ్మపాలెం పోర్టు, కాకినాడ పోర్టు, రావా(సురసేన యానాం)పోర్టు, నరసాపూర్ పోర్టు, నిజాంపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, ఓడరేవు పోర్టు, మచిలీపట్నం పోర్టు.. మినీ మెనీ పోర్టులు.."

"ఇంపోర్ట్ అండ్ ఎక్స్ పోర్టు.. ట్రాన్స్ పోర్టు సౌకర్యమూ.. యింకా వేల ఎకరాల్లో సెజ్జులూ.. అసలు రాష్ట్రాన్ని పట్టలేమనుకో.."

"అందుకే ఉత్తరాంధ్ర ప్రజలు ఊళ్ళు వదిలి వలసలు పోతున్నారు.."

"మీరు ప్రజలు పోవడమే చూస్తున్నారు గాని పెట్టుబడిదారులు వొరుసకట్టి ఈ ప్రాంతానికి వలస రావడం మర్చిపోతున్నారు.."

"అదికాదు, పక్క పక్కనే అన్నన్ని ఎయిర్ పోర్టులూ నౌకాశ్రయాలూ యెందుకు..?"

"సియ్యమ్మ తెలివితక్కువ వారు కాదు, జపాన్లో చూసారు.. ప్రపంచస్థాయిలో ఏపీనికూడా.."

"చైనాలో నూటయాభైకి నూటముప్పై విమానాశ్రయాలు నష్టాల్లో వున్నాయి.. ఆర్థిక లోటుతో వున్న రాష్ట్రానికి యివన్నీ అవసరమా..?"

"మరి ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవద్దా..?"

"ఎవరి ఉపాధి..?"

"రైతులది..!"

"రైతులేం చేస్తారు.. విమానాలు నడుపుతారా..?"

"ఎయిర్ పోర్టు రావడం వల్ల భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల భూములకు యెన్నడూ రాని మంచి గిరాకీ.. మంచి ధరలూ వస్తాయి.."

"అంటే రైతుల్ని భూములు అమ్ముకోమని చెపుతున్నారా..?"

"రైతులు బాగుపడడం మీకు యిష్టం లేదు.. రైతులు అభివృద్ధిలోకి రావడం మీకు యిష్టం లేదు.."

"ఆ రైతులే.. భోగాపురం ప్రాంత రైతులే తిరగబడు తున్నారుగా..?"

"అభివృద్ధికి అడ్డుపడితే సహించం అని సియ్యమ్మ నుండి మంత్రుల దాక చెపుతున్నారుగా..? శాంతి భద్రతల సమస్య చూసుకోవడానికి పోలీసులున్నారు..!"

"ప్రజలకు వార్నింగు యిస్తున్నారా..?"

"ప్రజలకు యిప్పుడు కొత్త ఎజెండా వుంది..!"

"ఏమిటది..?"

"భోగాపురం ఎయిర్ పోర్టుకు ఏ పేరు పెట్టాలి? అని విద్యార్థులూ మేధావులూ సామాజిక మాధ్యమాల్లో చర్చిస్తున్నారు.."

"కరక్టే.. భూమితో సంబంధం లేనివాళ్ళే భూమి గురించి చర్చించాలి..!"

"అశోక గజపతి రాజు పేరు పెడదామంటే ఆయన విమానయాన మంత్రి గనుక బాగోదు అంటున్నారు! ఆయన తండ్రిగారు పీవీజీ రాజుగారి పేరు పెడితే బాగుంటుందని కొందరు.. సోదరుడు దివంగత ఆనంద గజపతి రాజు పేరు పెడితే బాగుంటుందని కొందరు.. వాళ్ళ.."

"అందరూ వాళ్ళ కుటుంబ సభ్యులేనా..? ఇంకెవరూ లేరా..?"

"ఎందుకు లేరు? మీరు చెప్పండి.. సజెస్ట్ చేయండి..!"

"ఇంతకు ముందు విజయనగరం జిల్లా పేరు మార్చాలని అనుకున్నప్పుడూ యిదే చర్చ వచ్చింది.."

"అవునవును.. మీరు చెప్పింది కరెక్టు కూడా..!"

"అప్పుడు మేం గురజాడ అప్పారావుగారి పేరు ప్రపోజ్ చేసాం.."

"పలు ప్రజా సంఘాలవాళ్ళూ.. లెఫ్టు పార్టీలు మీరన్నట్టే బలపరిచాయి కూడా.."

"చెప్పనా.. యింకో ప్రపోజల్ కూడా వచ్చింది.. మనిషి కన్నా దైవం గొప్పది.. జిల్లాకే కాదు, ఉత్తరాంధ్రకే తలమానికం పైడితల్లి అమ్మవారు.. కల్చరల్ సింబల్.. ఆమె పేరు పెట్టాలని అప్పుడూ యిప్పుడూ బలమైన డిమాండు మన ముందుకు వస్తోంది.."

"దేవుడి పేరు పెట్టనంత మాత్రాన దేవుణ్ణి మరిచిపోతారా చెప్పండి.. పైగా దేవుళ్ళు మతానికి రిప్రజంటేటివ్లు.. సో మహనీయుల పేర్లయితే బెటర్.."

"ఎక్కువ మంది యెవర్ని కోరుకుంటే.. ఆపేరే పెట్టొచ్చు.."

"గురజాడ ఎయిర్ పోర్ట్.."

"ఘనంగా వుంది, ఘనమైన నివాళిగా కూడా వుంది.."

"మహాకవిని.. మన ప్రాంతంలో పుట్టిన వైతాళికుణ్ణి మనం గౌరవించుకోకపోతే యెవరు గౌరవిస్తారు..?"

"మరేం.. బెంగాలీయులు రవీంద్రనాథ్ ఠాగూర్ ని దేశమంతా విస్తరింపజేశారు.. మన తెలుగు వాళ్ళకి తెలుగువ్వాడే తక్కువ.. చులకన.."

"బాగా చెప్పారు.. కన్యాశుల్కం లాంటి రచన మరొకటి చూపించమనండి..!"

"ఎయిర్ పోర్టుకు గురజాడ పేరు పెట్టి... మనల్ని మనం గౌరవించుకుందాం..!"

☆

అరుణతార చందాదారులకు విజ్ఞప్తి!

ఏ కారణం చేతనైనా మీకు అరుణతార అందకపోతే పిన్ కోడ్ తో సహా మీ చిరునామాను మరోసారి **8500809250** మొబైల్ నంబర్కు మెసేజ్ పెట్టగలరు. గమనిక : ఈ నెంబర్ కేవలం మెసేజ్ల కొరకు మాత్రమే! - సం.

ఆ కాగడా అందుకోవాలి

ఉదయమిత్ర

"నా దేశం ఇంకా చీకట్లోనే మగ్గుతున్నది
అత్యంత నిరుపేదలు
ప్రధాన ప్రవంతి నుండి
దూరంగా విసిరేయబడ్డారు"

- మహాశ్వేతా దేవి

మహాశ్వేతాదేవి గురించి ఒక కథ చెబుతుంటారు. ఆమె జార్ఖండ్‌కు పోయినప్పుడల్లా 'బిర్సాముండా'ను సంకెళ్ళ నుండి విముక్తం చేయమని డిమాండ్ చేసేదట. 1900లో బ్రిటిష్ జైల్లో చనిపోయిన గిరిజనయోధుడు బిర్సాముండా (25) విగ్రహాన్ని రాంచీలో బిర్సాముండా చౌక్‌లో ఏర్పాటు చేశారు. కాని అది సంకెళ్ళు వేయబడిన విగ్రహం. చూపరులను అది ఇట్టే ఆకర్షిస్తుంది. అట్ల సంకెళ్ళలో ఉన్న ఆయన విగ్రహాన్ని చూస్తే ఆయన చేసిన మహత్తర పోరాటం గుర్తుకొస్తుందని, అక్కడి ప్రభుత్వ అధికారులు సమర్థించుకుంటారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చినంక ఇంకా ఆయనకు సంకెళ్ళేమిటి?" అని ఓ వృద్ధస్త్రీ ఈసడించుకోవడం ఆమె స్వయంగా విన్నది. ఎట్టకేలకు బిర్సాముండా మరణించి 116 సం.ల తర్వాత మహాశ్వేతాదేవి డిమాండ్ మేరకు ప్రభుత్వం దిగివచ్చి ఆయనను బంధవిముక్తుణ్ణి చేసింది.

"బిర్సాముండా" బంధ విముక్తుడైన విగ్రహ దృశ్యాన్ని ఆమె చూడలేకపోవచ్చు గాని, తమ స్వేచ్ఛా స్వతంత్ర్యాల కోసం పోరు జేస్తున్న అనేకానేక బడుగు వర్గాల అశేష జనవాహినిలో ఆమె ఉన్నది. మహాశ్వేతాదేవి బిర్సాముండాను కథానాయకుడిగా "ఎవరిదీ అడివి?" నవల రాసింది. 19వ శతాబ్దంలో బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా ఆదివాసులు జేసిన మహత్తర పోరాటాన్ని ఈ నవల చిత్రీకరిస్తుంది. చోటానాగపూర్, రాంచీలలో జరిగిన గిరిజన ప్రతిఘటనోద్యమం ఆధారంగా ఆమె ఈ నవల రాశారు. ఆ కాలంలో అడవిలో బతికే గిరిజనులను బ్రిటిష్ వాళ్ళు దొంగలుగా, నేరస్తులుగా పరిగణించే వారు. ఇప్పుడు మన ప్రభుత్వాలు చేస్తున్న పని అదే.

సాధారణంగా వేరే రచయితలైతే పైపైన ఆధారాలు సేకరించి ఏదో రాస్తుంటారు. పోలీసులైతే అసలు విషయాలు దాచిపెట్టి, చరిత్రను వక్రీకరిస్తారు. కేవలం సృజనాత్మక రచయితలే అక్కడి మట్టిని తాకి, ఆ మట్టి చరిత్రను వెలికితీస్తారు. మహాశ్వేతాదేవి అదే పని చేసింది. భారతీయ గిరిజనుల ఆత్మఘోష మొత్తం ఈ ఒక్క నవల గురించే వినిపిస్తుంది. ఈ నవలకు గాను ఆమెకు 1979లో సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

ఆదివాసీల కోసం తమ రచనల ద్వారా, ఆచరణ ద్వారా ఆమె చేసిన గొప్ప కృషికి గాను ఆమెకు 1997లో మెగసెసే అవార్డు ఇచ్చారు. అయితే తన రచనల వల్ల వచ్చిన పేరు అట్టడుగు వర్గాలవైపు సమాజం దృష్టిని మరల్చడానికి మరింత ఉపయోగ పడ్డాయి.

ఆమె ప్రధానంగా రాజకీయ, సాంఘిక కార్యకర్త కావడంతో తనకొచ్చిన అవార్డులకు అంతగా ప్రాధాన్యత ఇచ్చేవారు కాదు. ఆమె 'జ్ఞానపీఠ అవార్డు' తీసుకోవడాన్ని ఎవరో విమర్శిస్తే 'ఆ డబ్బుతో ఎన్ని గిరిజన గూడాల్లో బావులు తవ్వించవచ్చో తెలుసా?' అని ఎదురు జవాబిస్తుందామె.

ఆమె రాసిన శక్తివంతమైన నవలలు, కథలు లెక్కకు మించిన వ్యాసాలు బెంగాల్‌లో రెండు తరాల వాళ్ళపై చెరగని ముద్ర వేశాయి. నేను రాసిన రచనలకన్నా మంత్రులకు రాసిన 'అర్జీలు' ఎక్కువున్నాయి అంటుందామె. శరత్‌బాబు తర్వాత అంతగా తెలుగులోకి అనువదించబడిన రచయిత్రి మహాశ్వేతాదేవి. ఆమె మొదటి రచన 'ఝాన్సీరాణి' నుండి ఇటీవలి 'కులపుత్రి' వరకు ప్రతి పుస్తకాన్ని తెలుగు సమాజం సమాదరించింది. భారత దేశంలో అత్యధికంగా అనువదించబడిన రచయితల్లో ఆమె కూడా ఒకరు. ఆమె నవలలు, కథలు, నాటకాలు దాదాపు అన్ని ప్రముఖ భారతీయ భాషల్లోకి అనువదింపబడ్డాయి.

సమాజంలోని భ్రష్టుపట్టిన రాజకీయాలను, సాంఘిక దురాచారాలను తన రచనల ద్వారా, ఆచరణ ద్వారా తీవ్రంగా ఎదుర్కొన్నది ఆమె. గొంతులేనివారికి గొంతునిచ్చింది. ఆమె తిరిగిన పద్ధతి చూసినప్పుడు ఆమె స్త్రీ అన్న విషం జ్ఞాపకం వస్తే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. బందిపోట్లు తిరిగే బుందేల్‌ఖండ్ ప్రాంతంలో తిరిగి ఝాన్సీరాణి కోసం వివరాలు సేకరించడం ఆమెకే సాధ్యమైంది.

ఆమె జన్మతః ఒక బ్రాహ్మణ స్త్రీ అయినప్పటికి తన వర్గాన్ని స్థాయినీ వదులుకొని ఎంచుకున్న కార్యరంగంలో కాళ్ళూనింది. స్టడీరూమును వదిలి, కొండకోనల్లో గిరిజన - జీవితాల కుదుళ్ళలోకి చొచ్చుకుపోయి వాళ్ళ తిరుగుబాటు మూలాలను కనుగొన్నారామె. తాను కనుగొన్న వేళ్ళ వెంబడే ఇంకా లోతులకు పోయి భూమి సమస్యను పట్టుకున్నది. నక్సల్‌బరిలోను, ఆ చుట్టు పక్కల గ్రామాల్లోను తిరుగుబాటుకు పురిగొల్పింది భూ సమస్యనేనని తెలుసుకున్నారు. మూడు దశాబ్దాలు అట్టడుగు వర్గాల మధ్యలో తిరిగి వాళ్ళ సమస్యల్ని ఓపికగా విని, అర్థం చేసుకొని వాళ్ళ జీవితాల్ని తన జీవితంగా భావించి వాటిని ఎత్తిపట్టి అసలు నాగరికులెవరో, అనాగరికులెవరో సభ్యసమాజానికి చూయించి సిగ్గుపడేలా చేసింది. (రూట్స్ నవల చదివి

మొత్తం అమెరికన్ సమాజం సిగ్గుతో తలవంచుకుంది).

దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర దారిద్ర్యంలో, ఆకలితో అలమటించే వారి జీవితాల్ని యథార్థంగా చిత్రీకరిస్తే 'ఇది నిజమా, ఇది జరిగిందా' అనిపిస్తది. 'పశ్చిమ బెంగాల్‌లో పులిసిపోయిన అంబలి అమ్ముతున్నారు. బియ్యం వండి వార్చిన గంజి చౌకబారు హోటళ్ళనుంచి మట్టి పైపులతో బయటికి పారుతుంటే వాటిని పట్టుకొని అవి తాగి ప్రాణాలు నిలుపుకున్న జనాలున్నారు' అంటాడు బషాయిటుడు. తన మిత్రుడు కాళీ సంత్రాతో - "బషాయిటుడు" నవలలో.

అయితే ఆమె రచనలలో అతిశయోక్తి ఎంత మాత్రం ఉండదు. అవి ఒక రిపోర్టులాగా ఉండకుండా వాటిని విశ్వజనీన ఇతివృత్తాంతాలుగ మార్చడంలో ఆమె సఫలమైంది. ఇందుకు ఆమె వారసత్వం కూడ తోడ్పడ్డది. ఆమె కళాకారుల కుటుంబంలో జన్మించింది. తండ్రి మనీష్‌ఘటక్, తల్లి ధరిత్రీదేవి ఇద్దరూ రచయితలే. చిన్నాన్న రుత్విక్‌ఘటక్ సుప్రసిద్ధ సినీ దర్శకుడు. మేనమామ సచిన్ చౌదరి 'ఎకనామిక్ & పొలిటికల్ వీక్లీ' సంస్థాపకుడు. ఆమె కొంత కాలం శాంతినికేతన్‌లో చదువుకుంది. ఈ వారసత్వాన్ని తాను ప్రతిభావంతంగా వికసింపజేసి అణగారిన వర్గాల జీవితాలలో మార్పు కోసం కృషి చేసింది.

1956లో రాసిన 'ఝాన్సీరాణి'తో తన రచనా వ్యాసంగం మొదలైంది. అంతకుముందే మరి కొంత రచన చేసినా అది అంత ప్రాముఖ్యమైంది కాదు. ఈ నవల సీరియల్‌గా ప్రచురించబడడంతో అంతదాక అనామకురాలిగా ఉన్న మహాశ్వేతాదేవికి ప్రజల్లో బాగా పేరొచ్చింది. అయితే దీనికోసం ఆమె గ్రంథాలయాలు పూర్వకాలపు దస్తావేజులపై ఆధారపడలేదు. అప్పటికి ఈ ఆధారాలలో 400 పేజీలు రాసి ఉన్నా ఆమెకు తృప్తి కలుగలేదు. వాటిని చించి వేసి బుందేల్‌ఖండ్‌కు ప్రయాణమయ్యింది. అమూల్యమైన సమాచారం సామాన్య ప్రజల స్మృతుల్లోనే ఉంటుందని ఆమె భావించి, బుందేల్‌ఖండ్‌లో ఝాన్సీరాణి తిరిగి ప్రాంతాన్ని తిరిగి, అక్కడి ప్రజల్లో ప్రచారంలో ఉన్న కథల్ని స్థానిక మహిళల ద్వారా సేకరించి రాశారు. ఈ ప్రయాణం ఆమెకు అట్టడుగు వర్గాల చరిత్రల పట్ల ఆసక్తిని రేపింది. అటు తర్వాత ఆమె రచనా ప్రవంతి మొత్తం ఆ దిశగానే మళ్ళింది. "నేను నదిలాంటి దానిని, అనుకోకుండా ఆదివాసీలపైపు వెళ్ళాను. అట్లా ఎందుకు వెళ్ళానో, ఇప్పుడు ఆలోచించదల్చుకోలేదు" అంటుందామె...

ఆమె రాసిన నవలల్లో ఒక తల్లి (హజారీ చౌరాసియా మా) అత్యంత ప్రజాదరణ పొందింది. దీనిని గోవింద్‌నిఖలానీ హజారీ చౌరాసియామా (1084 నెంబరు తల్లి) గా తెరకెక్కించడంతో అది అంతర్జాతీయంగా పేరు పొందింది. ఈ నవలా కథాకాలం ఒకరోజు. జనవరి 17. చిన్నకొడుకు "ప్రతి" జ్ఞాపకాలతో పురిటినాటి జ్ఞాపకాలతో ఆరంభమై ఆ కొడుకు దుర్మరణానికి దారి తీసిన కారణాలు వెతుక్కుంటూ ఆ రోజంతా తిరిగి తిరిగి అలసిపోయి ఇంటికివచ్చి ఇంటిలో జోరుగా పార్టీ జరుగుతుంటే ప్రాణాలు విడుస్తుంది.

"కొడుకును తెలుసుకునే క్రమంలో ఆమె తనను తాను తెలుసుకుంటది." పగటి భాగవతుల జాసిబయపడే తన కొడుకు సకల భయాలకు అతీతుడెట్లయ్యాడో, అందుకు పురికొల్పిన శక్తులేమిటో ప్రభుత్వ దమన కాండ ఎంత క్రూరంగ అమలయ్యిందో అర్థం జేసుకుంటది. (ఒక రకంగా ఈ నవల చదువుతుంటే మనకు వివేక్ గుర్తుకొస్తడు). అయితే కొడుకును తెలుసుకునే క్రమంలో తానేమిటో, తన స్థానమేమిటో తెలుసుకుంటది. శవగంధం ప్రసరించే మనుషుల్లో తాను ఒంటరిదైపోయి ఆమె జ్ఞాపకాల్లో సమాజ శ్రేయస్సు కోసం బలైపోయిన కొడుకు ప్రతి మాత్రమే మిగిలిపోతాడు.

"బషాయిటుడు" మరొక చెప్పుకోదగ్గ నవల. ఉన్నాడు, లేడు అనిపించే పరస్పర విరుద్ధ భావాలు రేపే ఒక ఉత్కంఠ భరిత ఆదివాసీ రైతాంగ విప్లవ కథా నాయకుడిని ఆవిష్కరిస్తుంది ఈ నవల. ఎక్కడ దిక్కులేని కూలీలు పీడనకు గురైనా అక్కడ ఆయన ప్రత్యక్షమౌతాడు. పోరు బాటలో ముందుండి వాళ్ళను నడిపిస్తాడు, చనిపోతాడు. అతని మృతదేహం గుర్తు బట్టడానికి నిరంతరం అతని మిత్రుడు అకుంఠిత కమ్యూనిస్టు, జర్నలిస్టు కాళీ సంత్రా వెళ్ళి వస్తుంటాడు. ఈ విధంగా వాస్తవికతకు కాల్పనికత జోడించి బషాయిటుడును అజేయునిగా చూపెట్టడం ద్వారా విప్లవం అజేయమైనదని ఒకచోట అణిచివేస్తే మరొక చోట పుట్టుకొస్తుందని చెప్పదలచింది ఆమె.

గ్రామీణుల దుర్భర జీవితాల్ని యథాతథంగా చిత్రీకరించిన మరో నవల 'రాకాసికోర'. బీహార్ రాష్ట్రంలో భాడా, నవాఘడ్ ప్రాంతాలలో పాతుకు పోయిన ఫ్యూడలిజంపై తిరుగుబాటును చిత్రీకరించారు. ఆ ప్రాంతాల్లో గల తొమ్మిది జమీందార్ల కుటుంబాల దౌర్జన్యాలమీద భంగీలు ఇతర అట్టడుగు వర్గాల తిరుగుబాటును అద్భుతంగా చిత్రీకరించారు ఆమె. 1982లో ప్రచురించబడిన ఈ నవలలో స్వాతంత్ర్యం ఎట్లా విఫలమైందో సమాజం మీద రాజ్యం, అధికారులు, దళారుల పట్టు ఎట్లా బిగుసుకున్నదో దీనిలో చూస్తాం. ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే ప్రజలే తమ సమస్యల్ని పరిష్కరించుకుంటారని ఆమె స్పష్టం చేసింది.

ఆమె 100కు పైగా కథలు రాసింది. లెక్కకు మించి వ్యాసాలు రాసింది. చిన్న పిల్లల కోసం అందమైన కథలు రాసింది. ఆమె రచించిన అతి శక్తివంతమైన మూడు కథలు "చోళీకేపీచే", "పాలతల్లి", "ద్రౌపది" ఈ మూడు కథల్లో కనపడే సాధారణ అంశం స్తనాలు. వీటిలో అవి ప్రతీకలు మాత్రమే కావు అవి దోపిడీ వ్యవస్థలోని కర్కశమైన అత్యాచారాలని బట్టబయలు చేస్తాయి.

"చోలీకేపీచే క్యాహై" అన్న పాట ఆ కాలంలో కుర్రకారును ఉర్రూతలూగించింది. కాని ఈ కథలో గగుర్పొడిచే విషయాలు కనబడతాయి. ఒకప్పుడు నిండైన ఆకర్షణీయమైన స్తనాలు గలిగిన ఆదివాసి స్త్రీ "గంగోర్" ఇపుడెట్లా ఉంది. "రొమ్ములు లేవు. రెండు ఎండిపోయిన మచ్చలు, ముడతలు పడిన చర్మం, రెండు అగ్నిపర్వతాలు పేలిపోతూ లావా వెదజిమ్మినట్లుంది. సామూహిక అత్యాచారం: కొరకడం, కోరడం, పోలీసులు, కోర్టు కేసు, మళ్ళీ లాకప్‌లో సామూహిక అత్యాచారం ఆమెను పూర్తిగా ఛిద్రం చేశాయి. అంతా అయిపోయింది. ఇప్పుడు కాంట్రాక్టరు విటుల్ని పట్టుకొస్తాడు. పబ్లిక్‌ను భయపెడుతున్నాడు. పాట, పాట చోలీకేపీచే..." అట్లా

ముగుస్తుందీ కథ.

ద్రౌపది కథ మరింత గగుర్పాటు కలిగిస్తుంది. గాయాలతో నెత్తురోడే రొమ్ములతో నగ్నంగా నడుస్తుంటే సాయుధుడైన శత్రువు వణికిపోతాడు. పురాణాలలోని ద్రౌపది పాత్రను తీసుకొని ఆమెలోని ధిక్కారస్వభావాన్ని ఈ పాత్రలో చూయించే ప్రయత్నం చేశారు. 'గాయపడ్డ రొమ్ములు - శత్రువును వణికించే ఆయుధాలు' అని చెబుతుందామె.

'పాలతల్లి' కథలో తన కుటుంబాన్ని పోషించుకోవడానికి కిరాయికి పాలిచ్చే తల్లి వృత్తిని చేపడుతుంది యశోద. చివరకు తను పాలిచ్చి సాకిన జమిందారు కొడుకులు ఆమెకు ద్రోహం చేస్తారు. తండ్రి చనిపోవడంతో ఆమెను ఇంట్లో నుంచి వెళ్ళగొడతారు. ఆమెకు రొమ్ముక్యాన్సర్ వస్తుంది. తన పాలతో వాళ్ళను బతికించిన పాలతల్లి చివరికి దిక్కులేని చావు చస్తుంది. కలవరపెట్టే అతి విషాద దృశ్యాలను ఈ కథలో రచయిత్రి సృష్టించారు.

వేగంగా మారుతున్న సమాజం అట్టడుగు వర్గాల దుస్థితిని కనీసం పట్టించుకోవడం లేదన్నది ఆమె వాదన. "చట్టాలు తేనైతే తెచ్చారు కాని వాటిని అమలు చేయనక్కరలేదని, ఎవరి కోసం చట్టాలు తెచ్చారో వాళ్ళకు వాటివల్ల ఏ ప్రయోజనం లేదని ప్రాచీన మహా రుషుల దివ్యదృష్టితో కూలీలు తెలుసుకున్నారు" బషాయిటుడు.

అందుకని ఏ చదువు సంధ్యాలేని, నిలువ నీడలేని నిరుపేదల వైపు ఆమె అడుగులు పడ్డాయి. వాళ్ళు ఆమె రాసింది చదువుకోలేక పోవచ్చు. కాని కేవలం ఆమె రాసిన రాతల వల్లనే ప్రపంచానికి వాళ్ళ దుర్భరమైన బతుకులు తెలిసిపోయాయి. ఆమె రచనలు చీకటి బతుకుల మీద వెలుగును ప్రసరింపజేయడమే గాక ఆ చీకటిని పారదోలే మార్గాలన్వేషించారామె. దళితులే దళితుల గురించి బాగా రాయగలరని, ఆదివాసీలే ఆదివాసీల గురించి బాగా రాయగలరనే ఆలోచనను తోసిపుచ్చి అనుభవించడమే కాదు ఇతరుల అనుభవాన్ని కూడా తనలోకి తీసుకొని గొప్ప సాహిత్యాన్ని సృష్టించగలరని ఆమె నిరూపించారు. ఆమె భారతీయ సమాజానికి ఒక స్ఫూర్తిని, ప్రపంచానికి ఒక గొప్ప విశ్వాసాన్ని అందించారు.

ఆమె రచనలు ఎంత సూటిగా ఎంత నిర్భయంగా ఉండేవో ఆమె ఆచరణ అంతే నిర్భయంగా ఉండేది. తాను వామపక్షభావాలు కలదైనప్పటికి నందిగ్రామ్, సింగూర్ ఘటనల్లో భూ నిర్వాసితుల వైపు నిలబడి వామపక్ష ప్రభుత్వాన్ని ఎదిరించింది. 80 సంవత్సరాల ఓ బక్క పలచని వృద్ధురాలు ర్యాలీలో తిరిగి ప్రజలను ఉత్తేజపరిచింది. అప్పట్లో ప్రతిపక్షాలకు ఆ విషయం కలిసొచ్చింది. అయితే తాను రాజకీయాలలో పరివర్తన తీసుకొస్తానన్న మమతా బెనర్జీ అధికారంలోకి వచ్చాక అదే నిరంకుశ ధోరణిలో నడవడంతో ఆమెను కూడా వ్యతిరేకించింది. ఇంత నిర్భయంగా మొరటుగా విషయాలను చెప్పే మహాశ్వేతదేవి, స్వతహాగా నెమ్మదస్తురాలు, సున్నిత మనస్కురాలు, సౌందర్య పిపాసి. రవీంద్రుని గీతాలను చక్కగా ఆలపిస్తుంది. క్రికెట్‌ను ఎంజాయ్ చేస్తుంది. చిన్న పిల్లల కోసం అందమైన కథలు రాసింది. "ప్రేమ, ప్రేమించడం అతని స్వభావం" అంటుంది బషాయిటుడు గురించి ఒకచోట. అయితే ఏ అట్టడుగు వర్గాల గురించి రాసి, తపించి, శ్రమించి, అక్షరీకరించి జీవితాన్ని ధారబోసిందో ఆ జీవితాలు సరళీకరణ విధానాల కింద తన కళ్ళ ముందరే మరింతగా దిగజారిపోవడం ఒక విషాదం. తనను అత్యంత ప్రేమగా ఆదరించి మారిందాయి (పెద్దక్క)గా పిలుచుకునే ఆదివాసీల జీవితం నేడు నెత్తుటి మడుగులో గిలగిల కొట్టుకోవడం పెను విషాదం.

ఆమె కలలు వాస్తవాలుగా మారే క్రమంలో ఇంకెన్ని నెత్తురు టేర్లు పారుతాయో. "చీకటి తెరలు చీల్చండి / పొరల కావల వాస్తవాలను చూడండి. ఆ క్రమంలో మిమ్మల్ని మీరు తెల్సుకోండి" అంటుందామె తాత్వికంగా...

ఏది ఏమైనా... వందకు పైగా పుస్తకాలు రాసి, వందలకొద్దీ మైళ్ళు నడిచి, వేలకొద్ది అర్జీలు పెట్టి, అనేకానేక స్వచ్ఛంద సంస్థలు స్థాపించి ఆదివాసీల కోసం కృషి చేసిన ఆమె తన మరణంతో ఒక పెద్ద గ్యాప్ (ఖాళీ)ని మిగిల్చిపోయింది. దాన్ని పూడ్చడం రచయితల, ప్రజాస్వామికవాదుల తక్షణ కర్తవ్యం. ✩

(5వ పేజీ తరువాత...)

దళితులను అర్థం చేసుకోలేరంటాడు. తానొక ఆదివాసీ విప్లవకారుడిగానే ఉంటాడు గానీ నక్సలైట్ ఉద్యమంలోనూ కలవడు. సందర్భాన్ని బట్టి వాళ్ళ మద్దతు తీసుకుంటానంటాడు. అట్లా నక్సలైట్ ఉద్యమానికి సమాంతరంగా ఒక ఆదివాసీ విప్లవోద్యమాన్ని ఆమె నవల్లో సృష్టిస్తారు. అయితే బాషాయిటుడు పోరాటంలో పాల్గొన్న దోపదీ మేఝున్, దుల్నా మాఝీ దంపతులు మరో కథలో నక్సలైట్లుగా (కామ్రేడ్) ప్రస్తావించబడతారు. (ఆదివాసులు కొత్త ప్రతిఘటనా పద్ధతులు తెలుసుకున్నారు. నక్సలైట్లయ్యారు.) మహాశ్వేతాదేవి కథల్లో అత్యంత శక్తివంతమైన 'ద్రౌపది' కథ అది. దోపది సహచరుడు దుల్నా మాఝి ఎన్ కౌంటర్ లో చనిపోతాడు. కొంత కాలం తర్వాత దోపదిని పట్టుకుంటారు. పోలీసు క్యాంపులో క్రూరంగా అత్యాచారం చేస్తారు. ఒళ్ళంతా గాయాలు చేస్తారు. నగ్నంగా ఒళ్ళంతా గాయాలతో ఇంతకన్నా ఇంకా నన్నేమి చేయగలరు అని నిలుచుంటే నిరాయుధురాలైన శత్రువు ముందు నిలబడ్డానికి పోలీసు అధికారి జడుసుకుంటాడు.

భారతదేశపు నిజస్వరూపం వలె లెఫ్ట్ ఫ్రంట్ నిజస్వరూపాన్ని కథల్లో, నవలల్లోనే కాదు భూమ్మీద, భూపోరాటాల మధ్య, విస్థాపితుల పోరాటాల మధ్య నిలబడి బట్టబయలు చేసారు. సింగూరు, నందిగ్రామ్, లాల్ గఢ్ పోరాటాలకు మద్దతుగా నిలిచారు. లెఫ్ట్ ఫ్రంట్ మీద ఆగ్రహం మీదనో ఏమో, ఆమె మమతా బెనర్జీని సమర్థించారు. సరే, అటు తర్వాత అధికారం అటు ఇటైంది. మమత పచ్చి ఫాసిస్టు అని మాహాశ్వేతాదేవి ఆగ్రహించారు. అదెట్లున్నా పీడితుల పట్ల, ముఖ్యంగా ఆదివాసుల పట్ల ఆమె ప్రేమ చెక్కుచెదరలేదు. శక్తి ఉన్నంతవరకూ ఆదివాసుల పక్షాన నిలిచి రాజ్యం చేస్తున్న ప్రజలపై యుద్ధాన్ని నిరసించారు. రాజ్యమూ, దాని సకల విధాల హింసాత్మక రూపామూ ఒక వైపు, ప్రజాప్రత్యమ్నాయం మరోవైపు, అదీ ఆదివాసీ సమాజంలో నిర్మాణం అవుతున్న దశలో మహాశ్వేతాదేవి అమరత్వ సందర్భం. ఆమె రచన, ఆచరణ ద్వారా ఆదివాసీల గురించి మాట్లాడుకుంటూ దండకారణ్య ఆదివాసీల పోరాటాన్ని నిర్మాణమవుతున్న చరిత్ర వైపు నుండి చూస్తే మరో భిన్న ప్రపంచం కనిపిస్తుంది కదా. ✩

వెలివేయబడ్డ స్త్రీల వేదన - బేదనబాల

కె.సుభాషిణి

If the sky were sheet of full paper
if every blade of grass on earth were pen
If the seven seas were awash with ink
If all of that were used up even then
it would not be enough for their history to be written.

ఈ వాక్యాలతో బేదనబాల నవలిక ముగుస్తుంది. నవలికే అయినప్పటికి ఎంతో మంది స్త్రీల జీవితాలను తడిమి పాఠకులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మహాశ్వేతా దేవి జీవిత లక్ష్యం ఏమిటో, ఆమె తొంభై సంవత్సరాల నిండు జీవితం ఎవరి కోసమో అర్థమవుతుంది. అణదొక్క బడిన, వంచనకు గురి కాబడిన మరీ చెప్పాలంటే వెలివేతకు గురి అయిన అథోజగత్తు స్త్రీలు, ఆదివాసుల జీవితాలకు సాహిత్య రూపం యివ్వటానికే ఆమె కలం చేపట్టారు. కలాన్ని ఆయుధంగా చేసుకున్న మహాశ్వేత దేవి రచనలు దాదాపు అన్ని భాషల్లోకి అనువాదం అయ్యాయి. ఆ ఆయుధం పదును తెలుగు పాఠకులకు బాగా ఎరుకనే! తెలుగులోకి అనువాదం కాని మహాశ్వేతా దేవి రచనలలో ఒకటైన 'బేదనబాల' (?) 1996లో బెంగాలీ పాఠకుల ముందుకు వచ్చింది. 2005లో సునందిని బెనర్జీ "Bedanabala Her life, Her times"పేరిట ఆంగ్లంలోకి అనువదించారు. బే(వే)దనబాల తన జీవితం గురించి చెప్పటం అంటే తన జీవితంలో తారసపడిన, విన్న అభాగ్య స్త్రీల గురించి చెప్పటం. అమానుషమైన, అమానవీయమైన వ్యవస్థ చేతిలో మోసగించబడి, నాగరిక జీవన సమూహం చేత వెలివేతకు గురి అయిన స్త్రీల వేదన గురించి చెప్పటం. పతితులు, పాపులు, సమాజానికి చీడపురుగులు, సంసారాలను కూల్చేవాళ్లుగా ముద్ర పడ్డ స్త్రీల జీవితాలనూ, వాళ్ల ఆశలనూ, భయాలనూ, కన్నీళ్లనూ, చావులనూ అందుకు దారితీసిన పరిస్థితులను బయట ప్రపంచం ముందు చర్చకు పెడ్తుంది.



ఈ నవలిక ప్రారంభం నుండి చివర వరకు బేదనబాలనే ప్రథమపురుషలో కథ చెప్పుకుంటూ వెళ్తుంది. కాని సంఘటనలు, సంభాషణలు, పాత్రలు వారి అనుభవాలు అన్నింటిని బేధనబాల చూడనప్పటికీ చూసినట్టుగా కథ నడుస్తుంది. అంటే ప్రథమ పురుష సర్వసాక్షి కథనం జమిలిగా సాగిన నవలిక యిది. బేధన బాల నవలిక ఒక క్రమంలో సాగిన కథలాగా కూడా కనిపించదు. బేదనబాలను ఆమె తల్లి కమలిని ప్రసవించటం అనే సంఘటన దగ్గర మొదలయ్యే నవలిక ఆ తర్వాత కాలానికి సంబంధించినదిగా వుండదు. బేదనబాల బాల్యం, తల్లిదండ్రులతో ఆమె గడిపిన జీవితానికి సంబంధించిన సంఘటనలు నవలిక చివరి పుటల్లో కనిపిస్తాయి. బెంగాల్ విభజన కంటే దాదాపు ఒకటిన్నర దశాబ్దం ముందటి కలకత్తా చరిత్రను పాఠకులు నామమాత్రంగానైనా తెలుసుకుంటారు. నాగరిక సమాజం చేత చీత్కరించబడుతూ, బయట సమాజంతో ఎలాంటి బహిరంగ పరిచయాలు కానీ, సంబంధాలు కానీ నామమాత్రంగా కూడా లేని వేశ్యల జీవితాల గురించి మాట్లేడే సందర్భంలోనే సమాజంలో మార్పు కోరే సంఘసంస్కరణ వుద్యమాలూ, విదేశీ పాలనకు వ్యతిరేకంగా సాగుతున్న స్వదేశీ వుద్యమాల గురించి కూడా మాట్లాడుతుంది. ఈ వుద్యమాలకు ప్రభావితం అయిన వారిని, ఆ వుద్యమాలకు పరోక్షంగా సహకరించే వారిని, విరాళాలు అందించే వారి ఆలోచనలు, అభిప్రాయాలు, ప్రవర్తన గురించి బేదనబాల చెప్తుంది. బేదనబాల తల్లి అయిన కమలిని ఈ నవలికలో ప్రధాన పాత్ర. కమలిని జీవితంతో ముడి పడిన వ్యక్తుల జీవితాలు వారి వేదనలు, వేశ్యా వృత్తి నుండి బయటపడటానికి వాళ్లు పడే ఆరాటం పాఠకుల మనసులను కదిలిస్తుంది.

బేదనబాల చేత దీదీమాగా పిలవబడే కామినిబాల వేశ్యాగృహానికి యజమాని. దీదీమా నియమించిన మనుషులు ఆడపిల్లలను వెంటాడి, వేటాడి వారిని ఎత్తుకొచ్చి ఆమెకు అప్పగిస్తారు. డబ్బులు, బంగారం ఏదీ కావాలంటే అది, ఎంత కావాలంటే అంత యిచ్చి ఆడపిల్లలను వారి దగ్గర నుండి కొనుగోలు చేస్తుంటుంది. వాళ్లకు మంచి ఆహారం, దుస్తులు సమకూరుస్తూ యుక్తవయస్సు వచ్చేవరకు పోషిస్తుంది. 15-16 సంవత్సరాల

వయస్సులో పూజ కార్యక్రమం నిర్వహించి, ఒక ఇనుప కత్తితో వివాహం లాంటి తంతును నడిపి ఆ తర్వాత ఆ యువతిని వేశ్యగా ప్రకటిస్తుంది. దానితో ఆ యువతి పేరు "లిస్ట్ "లోకి ఎక్కుతుంది. వీరి శరీరాలతో చేసే వ్యాపారం ద్వారా సంపాదించిన సంపదతో, దీదీమా మూడంతస్థుల భవంతికి అధిపతి అవుతుంది. స్వయంగా వేశ్యగా జీవితం గడిపే ఈమె కడుపున పుట్టిన సొంత బిడ్డ చన్నన్ అనే పురుషునితో ప్రేమలో పడుతుంది. అయితే అతను ఆమెను నిరాకరించి వేరే స్త్రీని వివాహం చేసుకోవటంతో నిరాశకు, భరించరాని వేదనకు గురయ్యి విషం మింగి చనిపోతుంది.

జమీందారీ బిడ్డ అయిన కమలిని ఒకటిన్నర సంవత్సరం వయసులోనే తల్లిదండ్రులకు దూరమవుతుంది. యింటి పనిమనిషికి డబ్బు ఆశ చూపించి జిప్సీలు పసిపిల్లను ఎత్తుకుపోతారు. వీరి దగ్గర నుండి దాదీమా కమలినిని కొనుగోలు చేస్తుంది. కమలిని పెరిగే కొద్దీ ఆమెపట్ల ప్రత్యేక ప్రేమ ఏర్పడుతుంది. ఒక ప్రత్యేక బాలికగా మరింత శ్రద్ధతో పెంచుతుంది. బెంగాలీ చదవటం, వ్రాయటం, ఎంబ్రాయిడరీ, కీర్తనలు, భజనలు లాంటి వాటిని నేర్పిస్తుంది. కమలిని కోసం ప్రత్యేకంగా మణిని కేటాయిస్తుంది. కమలినిని వేశ్యల "లిస్టు"లోకి ఎక్కించటానికి ఆమె మనసు ఒప్పుకోదు.

పోలీసుల దృష్టిలో పడకుండా వుండటానికి నబ్య(వ్య) హిందూ సమాజం అనే సంఘాన్ని స్థాపించి పరోక్షంగా స్వదేశీ వుద్యమానికి సహాయపడుతుంటాడు సదానంద స్వామి. జమీందారీ కుటుంబంలో పుట్టిన బలరామ్ బాబు కూడా అక్కడికి వస్తూ వుంటాడు. ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వదేశీ వుద్యమకారులకు రహస్యంగా అందిస్తూంటాడు. వేశ్యా వృత్తిని కొనసాగిస్తూనే నాటకాలల్లో నటించే సత్యభామ తన వృత్తికి నెమ్మదిగా స్వస్తి చెప్పి ఉచిత హోమియో క్లినిక్ మొదలు పెడ్తుంది. ఆ క్రమంలోనే సదానంద స్వామి ఆశ్రమానికి రావటం మొదలు పెడ్తుంది.

దీదీమా ఆస్థి వ్యవహారాలు, లావాదేవీలు నడిపే 'లాయర్ బాబు' కమలిని అందం, ప్రవర్తన చూసి ఆమెకు గౌరవప్రదమైన జీవితం గడిపే అవకాశం వుందని, మంచి భవిష్యత్తును కల్పించే బాధ్యత దీదీమాదే అని హెచ్చరిస్తూవుంటాడు. బయట ప్రపంచాన్ని లాయర్ బాబు ద్వారా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తూ వుంటుంది. అతని ద్వారానే స్వదేశీ వుద్యమం, సదానంద స్వామి ఆశ్రమం గురించి తెలుసుకుంటుది. కమలినిని తనతో పాటు సదానంద స్వామి ఆశ్రమానికి తీసుకొని పోవటం మొదలు పెడుతుంది . బయట ప్రపంచానికి, నాగరిక సమాజ సంస్కృతికి దూరంగా బ్రతికే వీరికి అక్కడి ప్రపంచం కొత్తగానూ, ఆశ్రమానికి వచ్చే వ్యక్తులు చాలా గొప్పవారిగా, ఉన్నత ఆశయాలు కలవారిగా కనిపిస్తారు. వేశ్యావృత్తిని వదిలి సమాజ సేవకు అంకితమయిన సత్యభామ మాటల పట్ల దీదీమాకు గురి ఏర్పడుతుంది. కమలినిని చూసి ఆశ్చర్య చకితురాలయిన సత్యభామ 'ఈ వజ్రాన్ని ఎక్కడ సంపాదించావు. దయచేసి లిస్టులోకి మాత్రం ఎక్కించకు.. కాంతులు వెదజల్లే ఈ పుష్పాన్ని అందుకోటానికి అదృష్టవంతుడు ఎక్కడో ఒకచోట వుండేవుంటాడు' అని ఆశలు రేకెత్తిస్తుంది.

బాలరామ్ బాబు కమలిని పట్ల ఆకర్షితుడవుతాడు . కమలినిని వివాహం చేసుకుంటానని ఆమె పెంపుడు తల్లి (దీదీమా)ని అడుగుతాడు. ఆమె పుట్టుకతోనూ, ఎవరి దగ్గర పెరిగిందనే విషయంతోనూ తనకు సంబంధం లేదని కేవలం కమలిని మీద వున్న యిష్టంతోనే వివాహం చేసుకుంటానని తన అభిప్రాయాన్ని వెలుబుచ్చుతాడు.

వివాహం తర్వాత తన గత జీవితానికి సంబంధించిన మణి, దీదీమాల నీడ కూడా తన మీద పడకూడదనుకుంటుంది కమలిని. విపరీతమైన అభద్రత భావానికి గురవుతుంది. తనను కన్న తల్లిదండ్రులకు దూరం చేసిన దీదీమా పట్ల ద్వేషాన్ని బాగా పెంచుకుంటుంది. తనను చూడటానికి కూడా రావాల్సిన అవసరం లేదని మణి ముఖం మీదనే చెప్తుంది. దీదీమా మరణం తర్వాత విధి లేని పరిస్థితిలో కమలిని దగ్గరకే వచ్చిన మణిని గది దాటి బయటకు రాకుడదని, కేటాయించిన పనే చేయాలి తప్ప, ఎవ్వరితోనూ మాట్లాడకూడదని నియమం పెడ్తుంది. పరువు, కుటుంబ గౌరవ మర్యాదల గురించి కొత్తగా ఆలోచించటం మొదలు పెట్టి భయాందోళనలకు గురవుతుంది. బలరామ్ బాబు యిష్టాలే తన యిష్టాలుగా, అతని అవసరాలే తన అవసరాలుగా భావిస్తూ, పతిభక్తే తన జీవిత లక్ష్యం చేసుకుంటుంది. బలరామ్ బాబు మరణం తర్వాత కమలినికి జీవితంపట్ల ఆశక్తి నశించి, అతనినే తలుచుకుంటూ కొద్దికాలానికే మరణిస్తుంది.

యువతుల చేత వ్యభిచారం చేయించి డబ్బులు సంపాదించటం నేరమనే విషయం దీదీమాకు ముందునుండి తెలుసు. వేశ్యలకు తమ వృత్తిని వదిలి వేరే పనులు చేసి పోషించుకునే పరిస్థితులు సమాజంలో లేవనీ, తమని తిరిగి అదే వృత్తిలోకి నెట్టివేస్తాయని కూడా తెలుసు. తను చేసినవి పాపాలు అన్న అభిప్రాయం అప్పటికే బలపడి మొదలయిన పాశ్చాత్తాపం సత్యభామ వెలిబుచ్చే అభిప్రాయాలతో మరింత సున్నితంగా ఆలోచిస్తూ పరివర్తన చెందుతుంది. వేశ్యావృత్తిని వదలటానికి, తను నడిపే వేశ్యాగృహాలల్లో మగ్గే యువతులకు రక్షణతో కూడుకున్న గౌరవప్రదమైన జీవితం కల్పించలనే కోరిక కేవలం సత్యభామ, లాయర్ బాబుల మాటల ప్రభావం నుండి వచ్చినదే కాదు. ఆ తర్వాత పరిచయమైన స్వదేశీ వుద్యమంతో పాటు సంఘసంస్కరణల ప్రభావం కూడా కనపడుతుంది. కూతురు మరణం తర్వాత 'వేశ్యలుగా పుట్టిన వారు వేశ్యలగానే బ్రతుకుతారు తప్ప వేరేగా బ్రతకరు' అన్న అభిప్రాయాన్ని మెల్లిగా మార్చుకోవటం మొదలు పెడుతుంది. వేశ్యలకు జన్మించిన ఆడపిల్లలు వేశ్యలుగా బ్రతకటానికి యిష్టపడరని, ఆ మురికి కూపం నుండి బయట పడటానికి సాధ్యమయినప్పుడు సర్వశక్తులు వొడ్డి పోరాడటానికి సిద్ధపడతారని అర్థం చేసుకుంటుంది.

హత్యలు, ఆత్మహత్యలు వేశ్యల జీవితాల్లో సర్వసాధారణం . ప్రేమించిన సలీమ్‌తో కలిసి బ్రతకాలనే కోరికతో రెగ్యులర్‌గా తన దగ్గరకు వచ్చే లక్ష్మీదాసును తిరస్కరించినందుకు తారామణి

హత్యకు గురవుతుంది. గృహిణిగా బ్రతకాలనే బలమైన కోరిక దీదీమా కూతురును కట్టిపడేస్తుంది. ప్రేమ విఫలం కావటంతో ఆత్మహత్య చేసుకుంటుంది. వేశ్యల మరణానికి అది ఒక బలమైన కారణంగా ఈ నవలికలో కనపడుతుంది. కమలిని కూడా యిందుకోసమే ఆరాటపడేది. బలరామ్ బాబును వివాహం చేసుకున్న తర్వాతనే స్వర్గంలాంటి ఈ జీవితం గురించి తెలిసిందని లేకపోతే నరకంలాంటి గత జీవితంలోనే గడపాల్సివచ్చేదని మణితో మాటల సందర్భంలో అంటుంది. అతను ఆమె జీవితంలోకి రాకపోయి వుంటే బలవన్మరణం పొందేదే కాని "లిస్టు" లోకి ఎక్కడానికి సిద్ధపడేది కాదు. ప్రేమించిన వాడి కోసం ముస్లింగా మతం మార్చుకొని వేశ్యావృత్తి నుండి బయట పడి అతనితో చివరి వరకు సహజీవనం సాగించిన సుర్జోముఖి ఉదంతం సంతోషకరం. అయితే కొన్ని వేల మందిలో యిలాంటి అదృష్టం ఒకరికో యిద్దరికో దక్కుతుందనేది కఠిన వాస్తవం. అదే విషయాన్ని బేదనబాల కూడా చెప్తుంది "నాలాంటి, మా అమ్మ లాంటి అదృష్టవంతులు కొందరు పుడుతుంటారు."

దక్షణాసియాలో పరువు హత్యల గురించి ఆడపాదడపా వింటూనే వుంటాము. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న యువతులను హతమార్చి, కుటుంబ గౌరవ మర్యాదలను నిలబెట్టాము అని విర్రవీగే మూర్ఖ శిఖామణులకు ఇరవైఒకటవ శతాబ్దంలో కూడా కొదవ లేదు. యిక యిరవైయవ శతాబ్ది తొలి దినాల్లో భారతదేశంలో అందులోనూ బెంగాల్ లాంటి ప్రాంతంలో పరువు ప్రతిష్టలకు ప్రాణాలు యిచ్చే మధ్యతరగతి మనోగతాలు ఎలా వున్నిండేవో సొంత తల్లిదండ్రుల చేతిలోనే తిరస్కారణకు గురి అయిన మణి జీవితం చెప్తుంది. ఆరు సంవత్సరాల మణిని బరోడోల మేళాలో దీదీమా మనుషులు ఎత్తుకొని పోతారు. కుటుంబ సభ్యులను చూడాలనే కోరికతో యిరవై సంవత్సరాల వయసులో వేశ్యాగృహం నుండి తప్పించుకొని వెళ్తుంది. అనుకోకుండా జాతరలో తల్లిని పోల్చుకుంటుంది. కూతురిని చూసి తల్లడిల్లిన తల్లి, కూతురును తిరిగి కుటుంబంలోకి ఆహ్వానించలేకపోతుంది. మిగిలిన ఆడపిల్లలకు పెండ్లి కాదని భయపడుతుంది. కూతురు తిరిగి రావటం కంటే చనిపోతేనే సంతోషిస్తానని అంటుంది. మనసు వికలమయిన మణి గంగా నదిలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. అది విఫలమై తప్పని పరిస్థితిలో దీదీమా పంచకే చేరుకుంటుంది. దీదీమా, కమలినిలకు సేవలు చేసుకుంటూ జీవితాన్ని గడిపిన మణి చివరి రోజుల్లో బేదనబాల దగ్గరే వుండిపోతుంది. బేదనబాలకు కూడా తన తల్లి పుట్టుక, ఆమె సొంత తల్లిదండ్రులు ఎవరయివుంటారు, గత జీవితం యివన్నీ కూడా మణి ద్వారానే తెలుస్తాయి. దీదీమా, మణి పట్ల తల్లి వ్యవహరించిన కఠిన వైఖరి పట్ల బేదనబాలకు అభ్యంతరం వున్నప్పటికి కమలినిలో గూడు కట్టుకొని వుండిపోయిన అభద్రతభావాన్ని అర్థం చేసుకుంటుంది.

భారతదేశానికి స్వతంత్రం కావాలి, సమాజంలో మార్పు రావాలి అని కోరుకునే స్వదేశీ ఉద్యమ కార్యకర్తలల్లో కూడా వేశ్యల పట్ల, వారి ప్రవర్తన పట్ల సదభిప్రాయం వుండేదికాదని తెలుస్తుంది. బలరామ్ బాబు కమలినిని వివాహం చేసుకోవటాన్ని స్వదేశీ ఉద్యమ కార్యకర్త ఒకరు జీర్ణించుకోలేకపోతాడు. ఆ కార్యకర్త ఒకానొక బాంబుదాడిలో చేతికి గాయమై, పోలీసుల కంట పడకుండా రహస్యంగా గడపాల్సి వస్తుంది. అలాంటి సందర్భంలో దీదీమా తన గృహంలో రెండురోజుల పాటు వుంచుకొని శ్రద్ధతో అతనికి సేవలు చేస్తుంది. బలరాం అతనికి ఈ విషయాన్ని గుర్తు చెస్తాడు. "మనిషి లోపల పేరుకుపోయిన బూజు పట్టిన భావాలను కాల్చుకోకుండా విదేశీ వస్తువులను కాలిస్తే సరిపోతుందా" అని మండిపడతాడు. వేశ్యావృత్తి సమాజంలో కొనసాగటానికి ఆర్థిక పరిస్థితులు ప్రధాన కారణంగా కనిపిస్తాయి. ట్రాఫికింగ్ సరేసరి. అనాథ బాలికలు, ఒంటరి మహిళలను బెదిరించో, భయపెట్టో, మభ్యపెట్టో, ప్రేమ పేరిట మోసం చేసి వేశ్యాగృహాలకు అమ్మటం జరుగుతోంది. యింత మందికి యిందులో భాగస్వామ్యం వుంటే కేవలం వేశ్యలను మాత్రమే సమాజం తప్పుపడుతోంది. "మగవాళ్లు యిక్కడకు ఎందుకు వస్తారు?"

అన్న కమలిని ప్రశ్నకు "కొత్త రుచుల కోసం...కొత్త అనుభవాల కోసం వస్తుంటారు. వాళ్లని పాపులు అని మాత్రం ఎవ్వరూ అనరు. మనల్నే అంటారు.." అని మణి సమాధానం యిస్తుంది. మణి నిర్వేదంగా చెపితే బలరాం బాబు యిదే అభిప్రాయాన్ని తీవ్ర సంఘర్షణతో ఉద్యమ కార్యకర్తతో అంటాడు. జాతీయోద్యమ కాలంలో "స్త్రీలు బయటకు రావాలి, చదువుకోవాలి" అని పిలుపును అయితే నాయకులు యిచ్చారు కాని స్త్రీల కన్నీళ్లకు, అణచివేతకు కారణం పురుషాధిపత్య సమాజం అన్న విషయాన్ని జాతీయ ఉద్యమం పక్కన పెట్టింది. ఆ లోటును అంతో యింతో మహాశ్వేతా దేవి బలరామ్ బాబు ద్వారా పూడ్చే ప్రయత్నం చేశారు.

బేదనబాల, బలరామ్ బాబుల పాత్రల ద్వారా మహాశ్వేతాదేవి కంఠస్వరాన్ని పాఠకులు వింటారు. సున్నితంగా, ఆర్ద్రతతో కూడుకున్న సంభాషణలతో కథ నడవటం వలన పుస్తకం చదివిన పాఠకులు ఆ అధోజగత్తు స్త్రీల కష్టాలను సహానుభూతితో అర్థం చేసుకొని ఆ స్త్రీల వైపు నిలబడతారు. ఇక్కడే రచయిత్రిగా మహాశ్వేతా దేవి సంపూర్ణ విజయం సాధించారు.

పుస్తకం చదవటం పూర్తి అయ్యాక పాఠకుల మదిలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. ఒకవేళ కమలిని అందంగా లేకపోయింటే ఆమెకు వివాహం అయ్యేది కాదా? "లిస్టు"లోకి ఎక్కి వుండేదా? దీదీమాకు కమలిని పట్ల అంత ప్రేమ, శ్రద్ధ ఎందుకు? అసలు ఏ ప్రమాణాలతో అందాన్ని నిర్వచిస్తున్నారు? పురాణాలల్లో వర్ణించే పద్మిని జాతిస్త్రీల శరీర వర్ణనే అందమా? అదే నిజమయితే ప్రస్తుతం వ్యభిచార వృత్తిలో మగ్గిపోతున్న దళిత, గిరిజన స్త్రీల మాట ఏమిటి? మార్క్సిస్ట్ రచయిత అయిన మహా శ్వేతా దేవి రచనలో అందం, దేవతా స్త్రీరూపం లాంటి పదాలు పునరావృతం కాకుండా వున్నింటే బాగుండు అని పాఠకులు అనుకోవటంలో తప్పులేదు.

(ఈ వ్యాసం రాయడానికి సహకరించిన కొలీగ్, మిత్రురాలు నస్రీన్ నూర్‌కు కృతజ్ఞతతో..)

లెఫ్ట్ ఫ్రంట్ - మహాశ్వేతాదేవి

వివి

బెంగాల్ అంతా ఒక్కటైనా తూర్పు బెంగాల్‌కు కమ్యూనిస్టు విప్లవ భావాల విషయంలో ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. విప్లవ కవిత్వానికి పర్యాయపదమైన నజ్రుల్ ఇస్లాం తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన వాడే కాదు, బంగ్లాదేశ్ ఏర్పడిన తరువాత కూడ అక్కడే తన శేష జీవితం గడిపి అమరుడయ్యాడు. మహాశ్వేతాదేవి కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చింది. తండ్రి మారిష్ ఘటక్ ప్రసిద్ధమైన కవి, నవలా రచయిత. సినిమా రంగాన్ని విప్లవ పంథా వైపు మళ్లించిన రుత్విక్ ఘటక్ ఆమెకు స్వయాన చిన్నాయన. చదువుకున్నదొక్కటే శాంతినికేతన్‌లో కాని సాహచర్యాన్ని చేపట్టింది కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేసిన ఫాసిస్టు వ్యతిరేక కళా సాంస్కృతిక సంస్థ ఇప్టా ప్రముఖ సభ్యుడైన బిజోన్ భట్టాచార్యను. ఆయన బెంగాల్ కరువు (1943) గురించి రాసిన 'నబన్న' నాటకం విస్తృత ప్రచారాన్ని పొందింది. దాని ఆధారంగానే కెఎ అబ్బాస్ 'ధర్తీ కే లాల్' సినిమా తీశాడు. కాని వాళ్ల సాహచర్యం చాలాకాలం నిలువలేదు. కొడుకు నబరుణ్ భట్టాచార్య సుప్రసిద్ధ నాటకకర్త, కవి. 'సృజన' ద్వారా 'మృత్యులోయలో' వంటి ఆయన సుప్రసిద్ధ కవితలు తెలుగు పాఠకులకు తెలుసు. విప్లవోద్యమ నాయకుడు కిషన్‌జీ బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడైనప్పుడు ఆయన కిషన్‌జీపై కూడ కవిత రాశాడు. కుటుంబం అంతా ఇట్ల కమ్యూనిస్టు పార్టీతో, ఉద్యమంతో, భావజాలంతో పెనవేసుకున్న మహాశ్వేతాదేవి నందిగ్రామ్, సింగూర్, జంగల్‌మహల్‌ల విషయంలో లెఫ్ట్ ఫ్రంట్ విధానాలతో విభేదించి మమత బెనర్జీని సమర్థించడం ప్రారంభించింది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే

"వాళ్లు (సిపిఐ ఎం) లాల్‌ఘడ్ (పశ్చిమ మేధినీపూర్)కు అర్ధసైనిక బలగాలను పంపించారు. వాళ్లతో కలిసి లెఫ్ట్ ఫ్రంట్ శ్రేణులు దాడి చేశాయి. 19 గ్రామాల నుంచి స్థానికులు స్వయంగా నన్ను కలిసి గాని, ఫోన్ మీద గాని ఈ వామపక్ష శ్రేణులు అర్ధసైనిక బలగాలు కలిసి తమ మంచి నీళ్ల బావులలో మలమూత్ర విసర్జన చేసి కలుషితం చేస్తున్నారని నాకెన్నో ఫిర్యాదులు చేశారు. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. కాని ఈ ఉదాహరణ లెఫ్ట్ ఫ్రంట్ మైండ్‌సెట్ (ఆలోచనా ధోరణి) ఎట్లా ఉన్నదో మనకు చూపుతుంది. సిపిఐ ఎం విద్యా విధానాన్ని నాశనం చేసింది. స్త్రీల, పిల్లల భద్రత లేకుండా చేసింది. (బర్గా ఆపరేషన్ సందర్భంగా) చేపట్టిన భూసంస్కరణలు సింగూర్ (హుగ్లీ జిల్లా)లో తలకిందులు చేసింది. అక్కడి భూములు చాలా సారవంతమైనవి. అక్కడి రైతులు ఎంతో అద్భుతంగా వ్యవసాయం చేస్తున్నారు. కాని సిపిఐ ఎం వాళ్ల సస్యశామలైన భూఖండాలను టాటాలకు (ప్రత్యేక) ఆర్థిక మండలం కోసం ఇచ్చేమన్నారు.

బెంగాల్‌కు పరిశ్రమలు కావాల్సిందే. అటువంటి వేల కర్మాగారాలు తెరవడానికి సిపిఐ ఎం చాలా సులభంగా ఒక పథకాన్ని రచించవచ్చు. అప్పటిదాకా నిరుపయోగంగా ఉన్న భూమిని ఉపయోగించవచ్చు. కాని వాళ్లెప్పుడూ అది ఆలోచించలేదు.

బెంగాల్‌లో భూసంస్కరణలు జరగలేదని కాదు, దానికి సిపిఐ ఎం కన్న భూసంస్కరణ మంత్రి బినోయ్ చౌధరి ఎక్కువ బాధ్యుడనుకుంటాను. ముఖ్యంగా సిపిఐ ఎం ముస్లింలను, ఆదివాసులను భూమి విషయంలో చాలా బాధలకు గురిచేసింది.

సిపిఐ ఎం అధికారానికి వచ్చిన తరువాత ప్రజలకు ఎన్ని ఆశలు చిగురించాయో ముప్పై ఏళ్లలో క్రమంగా అంత నిరాశకు గురయ్యారు."

(సుహోజిత్ బాగ్చికి కృతజ్ఞతలతో)

మట్టి కప్పిన ఆమె పార్థివ దేహంపై మహువ మొక్క నాటుదాం

మహాశ్వేతా దేవి మౌఖిక చరిత్రను నమోదు చేసిన సృజనాత్మక చరిత్ర రచయిత. ఆమె పోరాటం అంతా సమూల మార్పు కోసం. ఆ బలమైన ఆకాంక్ష వల్ల రాజకీయార్థిక డిమాండ్‌ను, ఒక చారిత్రక వాస్తవికతను ఆమె కాల్పనిక సాహిత్యంగా మలచగలిగింది. అది ఆమె శైలి. బ్రిటిష్ కాలపు అడివి చట్టాలకు వ్యతిరేకంగా అడివి మీద అధికారం ప్రకటించిన బిర్సా ముండా నుంచి నందిగ్రామ్, సింగూర్, జంగల్‌మహల్‌లలో జల్ జంగల్ జమీన్‌ల కోసం పోరాడిన ముస్లింలు, ఆదివాసులు, దళితుల సాధికారత కోసం ఆమె నిలబడింది. ఎంతో ఉన్నతమైన మానవీయ సమాజం కోసం ఆమె

అణచివేతకు, పీడనకు గురైన ప్రజలు ప్రతిఘటించి పోరాడే చైతన్యాన్ని అలవర్చుకునే వైపు తన సాహిత్యాన్ని నిలబెట్టింది.

పబ్లిక్‌గా తల్లులు పిల్లలకు పాలు ఇవ్వకూడదని అర్జెంటీనా ప్రభుత్వం నిషేధం విధించినప్పుడు ఒక నిరసనగా అక్కడి ఆ స్త్రీలు ఆ పనిచేసినప్పుడు మనకు మహాశ్వేతాదేవి 'గాంగోర్' (ఇదే ఛోలీ కే పీఛే క్యా హై అనే పేరుతో హిందీలో అనువాదమై సినిమాగా కూడా వచ్చింది) గుర్తుకు వస్తుంది. ఎవరో ఒకరు ఫొటో జర్నలిస్టు ఒక ఆదివాసీ స్త్రీ తన పాపకు పాలు కుడుపుతున్న ఫొటో తీసి ప్రచురించారని పోలీసులు ఒక ఆదివాసీ తల్లిని భయంకరంగా చిత్రహింస చేయడం ఇందులోని వస్తువు. ఒడిశాలో డోంగ్రియా కోంద్ ఆదివాసీ తెగ తాము దేవతలుగా భావించే కొండలను, నదులను కాపాడుకోవడానికి నియాంగిరి కొండల్లో వేదాంతకు వ్యతిరేకంగా ఒక చారిత్రక పోరాటం చేసి విజయాన్ని సాధించినప్పుడు మనకు మహాశ్వేతాదేవి 'శిశు' కథ జ్ఞాపకం వస్తుంది. ఆ ఆదివాసులకు అడవి, కొండలు, ప్రకృతి సంపదంతా ఆరాధనీయమైన నివాస యోగ్యం. వాళ్లు వాటన్నిటినీ తమ శిశువుగా సాకుతారు. తాము వాటన్నిటికి చెందిన శిశువులం అనుకుంటారు. ప్రధాన స్రవంతిగా భావించబడే ఈ వ్యవస్థ ఈ అడవిని మైనింగ్ కోసం, పరిశ్రమల కోసం విధ్వంసం చేసే హింసా ప్రవృత్తికి పూనుకున్నప్పుడు తల్లి నుంచి వేరుచేయబడిన శిశువు వలె శిశువును కోల్పోతున్న తల్లి వలె తల్లడిల్లుతారు. ఆ అనుబంధం ప్రాణాలకు తెగించే పోరాటానికి వాళ్లను ఆయత్తం చేస్తుంది. అందుకే నియాంగిరి కొండల పోరాట కాలంలో అందరూ మహాశ్వేతాదేవి సాహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. 'అవతార్' సినిమాలోను నియాంగిరి పోరాటాన్నే పోల్చుకున్నారు.

ఆమె 'ద్రౌపది' కథలో ద్రౌపది అనే ఆదివాసీ మహిళను అర్ధసైనిక బలగాలు ఒక్కొక్క వస్త్రమే వలుస్తూ చిత్రహింసలు పెడుతున్నప్పుడు ఇంక భరించలేక ఆమె తన ఒంటి మీది బట్టలన్నీ తీసేసి ఇదీ నా శరీరం. నా పోరాట సాధనం. ఇంకేమి చూస్తారు, దీన్నింకేమి చేసుకుంటారు అని అడుగుతుంది. ఈశాన్య రాష్ట్రాల్లోను, కశ్మీర్‌లోను సాయుధ సైనిక బలగాలకు ఇచ్చిన ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ మణిపూర్ మహిళలు వివస్త్రలు చేసుకోవడం దేశమంతా సంచలనాన్ని కలిగించినప్పుడు 'ద్రౌపది' కథ ఒక కథ అనిపించదు. వాస్తవం కాల్పనికత కన్న ఎంత రోమాంచితం అనిపిస్తుంది.

బూటకపు ఎన్‌కౌంటర్‌లో ఎక్కడ ఏ విప్లవకారుడు అమరుడైనా, సాయుధ బలగాల దాడుల్లో ఎక్కడ ఏ ఆజాదీ పోరాట యోధుడు అదృశ్యమైనా 'హజారీ చౌరాసీ మా'యే గుర్తుకొస్తుంది. వాళ్ల తల్లుల వేదనంతా గుర్తుకొస్తుంది.

స్వార్థపూరిత సమాజంలో తమ తల్లిదండ్రులను కూడా బైటికి తోసిన సంతానం చూస్తున్నప్పుడు మహాశ్వేతాదేవి 'స్తన్యదాయిని' కథలోని యశోద గుర్తుకొస్తుంది.

మహాశ్వేత తాను మరణించనని, తనకు మరణమే లేదని ప్రకటించింది. కాని ఒకవేళ మరణిస్తే మాత్రం తన మీద మట్టి కప్పి దానిపై ఒక మహువ (ఇప్ప పువ్వు) మొక్క పెట్టాలని తన ఆకాంక్ష ప్రకటించింది.

అవును కదా! మహాశ్వేతాదేవి సాహిత్యానికి, భావజాలానికి, పోరాట చైతన్యానికి మరణం లేదు. అవి ఎట్లాగూ ఎల్లకాలం సజీవంగా ఉంటాయి. మనం కాపాడుకోవాల్సిందల్లా మహువ మొక్కలు మహా వృక్షాలు అయ్యే అరణ్యాలను. ఆ అరణ్యాలను తమ ఒడిలో పెట్టుకొని కాపాడుకుంటున్న ఆదివాసులను. ఆ అర్థంలో ఇవాళ మనం బస్తర్‌ను కాపాడుకుందాం. జల్ జంగల్ జమీన్‌ల కోసమే కాదు, ఇజ్జత్ కోసం ఈ అన్నింటిపై సత్తా (అధికారం) కోసం జనతన సర్కార్‌ను కాపాడుకుందాం.

(అంతరాదేవ్ సేన్‌కు కృతజ్ఞతలతో)

కవులకు విజ్ఞప్తి!

అరుణతార విప్లవసాహిత్యానికి వేదిక. గత నలభై ఏళ్లుగా ఎందరో రచయితలు తమ రచనను ఈ పత్రిక ద్వారా మెరుగు పర్చుకున్నారు. తెలుగునేలలో విప్లవ కవిత్వం, పాట, కథ, నవల, వ్యాసం, నాటిక మొదలైన ప్రక్రియలలో లబ్ధ ప్రతిష్ఠులైన వారందరికి ఇది వేదికగా ఉంది. ఈ ప్రక్రియలలో కవిత్వం తక్షణ స్పందనగా వ్యక్తమవుతుంది. నలభై ఏళ్ల విప్లవ సాహిత్య చరిత్రలో కవిత్వం వస్తు-రూప పరిణతి ఎంతో సాధించింది. ఈ క్రమంలోనే ఎన్నో వైవిధ్యం గల కవితలు-పాటలు అరుణతారకు విరివిగా వస్తున్నాయి. కేవలం కవిత్వానికే పరిమితం చేసి అరుణతారను ప్రచురిస్తే ఆరునెలలకు సరిపడ కవితలు స్టాక్ ఉన్నాయి. కనుక వచ్చిన వాటిలో నుంచి సమకాలిత కలిగిన వైవిధ్య భరితమైన వాటిని ప్రచురిస్తూ పోతున్నాము. కొన్ని సమకాలితను కోల్పోవటం వలన ప్రచురించలేకపోవచ్చు. ఈ విషయాన్ని పాఠకులు గమనించాలి.

పత్రిక ఒక ఆర్గనైజర్ లాంటిది. ఆర్గనైజర్స్ ఎలాగైతే కార్యకర్తలను, రచయితలను తయారు చేస్తారో, పత్రిక అదే పనిని చేయాలి. కనుక కవులు తమ పాటలను, కవితలను రాసిన తర్వాత కొన్నాళ్లు మాగపెట్టి రెండో సారి తమ రచనను చదువుకొని, తగిన మార్పులు చేసి ప్రచురణ కోసం పంపిస్తే బాగుంటుందని కవులకు విజ్ఞప్తి. అలాంటి రచనలను సమయానుకూలంగా ప్రచురించగలం. అరుణతారకు వచ్చే చాలా రచనలకు చిరునామాలుండవు. కనుక ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.

- సంపాదకవర్గం

అమరావతి- ఓ రెండు కథలు

అరసవిల్లి కృష్ణ

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటున్న క్రమంలో దాదాపు ముప్పై వేల ఎకరాల భూ సమీకరణ జరిగింది. ఇరవై ఏడు గ్రామాల నుండి భూమిని సేకరించారు. విప్లవ రచయితల సంఘం ఇతర ప్రజాసంఘాల మిత్రులతో రెండు రోజులు (2015 మే నెల) పాటు ఈ గ్రామాలలో పర్యటించింది. రైతులను, కౌలు రైతులను, కూలీలను, కొన్ని దళిత కుటుంబాలను కలిసింది. ఎర్రటి ఎండలో రెండు రోజుల పాటు ఆటోలో తిరిగినా, రాజధాని భూముల్లో చూడవలసింది, అక్కడి ప్రజలతో మాట్లాడవలసిందీ మిగిలే ఉంది. నిజానికి ఉండవల్లి, నిడమర్రు వంటి గ్రామలలో మినహా భూసమీకరణకు అక్కడి రైతుల నుండి ఆమోదం ఉన్నట్లనిపించింది. ఈ ఆమోదం వెనుక బలమైన సామాజిక కారణాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ముఖ చిత్రంలో కమ్మ, రెడ్డి, కాపు కులాల మధ్య అధికారం కోసం తీవ్రమైన పోటీ ఉంది. 2014 ఎన్నికలలో కాపు సామాజిక వర్గం, కమ్మ సామాజిక వర్గానికి అండగా నిలిచింది. రెడ్డి సామాజిక వర్గం అధికార పీఠాన్ని అందుకో లేకపోయింది. విభజన ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగయినా అధికారంలోకి రావాలనుకున్న కమ్మ సామాజిక వర్గం అధికారంలోకి వచ్చి రాజధాని ప్రాంతాన్ని తమ సామాజిక వర్గం ఉన్నచోట కేంద్రీకరించింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి అమరావతి రాజధాని ప్రాంతంగా ఏర్పడడానికి 2014లోనే బీజం పడింది. కాబట్టి ముప్పై ఆరు వేల ఎకరాల భూ సమీకరణకు మార్గం పడింది. విరసం సభ్యులు అక్కడి రైతులను, కౌలు రైతులను, కూలీలను పలకరించినప్పుడు బతుకుదెరువు కోసం ఈ భూములపై రైతులు ఆధారపడి లేరని తెలిసింది. కౌలు రైతులు ఈ భూమి లేకుంటే వేరే ప్రాంతానికి వలసపోయి అక్కడ భూమిని కౌలు తీసుకుంటాం. లేదా కూలికి పోతాం అనే సమాధానమిచ్చారు. కూలీల పరిస్థితి కూడా అదే. అయితే దళితులు తమ జీవిత కాలమంతా శ్రమిస్తే ఎకరమో, అరెకరమో భూమిని సంపాదించుకున్నారు. తమ జీవనాధారం పూలింగ్‌లో పోయిందనే ఆందోళన కనబర్చినా అమరావతికి దూరంగా వెళ్ళి భూములు కొనుక్కుంటాం అనే భరోసాతో ఉన్నారు. రాజధాని ప్రాంతపు స్థితిని అంచనా వేసినప్పుడు, భూసమీకరణ భూ ఆందోళనగా మారలేదు. ఓ రంగుల వల వారి చుట్టూ ఏర్పడింది. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. కార్ల కంపెనీలు, ఖరీదయిన వినియోగ వస్తువుల షోరూంలు వారి ఊర్లకు చేరాయి. తిరుపతి వెంకన్న దగ్గరకు విమానంలో వెళ్ళి రావడం రాజధాని ప్రాంత రైతుల జీవన శైలిగా మారింది.

సింగపూర్, జపాన్ కలలు రాత్రి వేళలలో కాదు పగలు కూడా వారికి వస్తున్నాయి. ఏ మాత్రం ఘర్షణ లేకుండా, ప్రజల ఆందోళన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తన పని కానిచ్చింది. దాదాపు రెండేళ్ళ కాలం గడిచింది. ఇవాళ పూలింగ్‌లో భాగంగా ప్లాట్ల కేటాయింపు దశకు చేరుకుంది ప్రభుత్వం. ప్రజాస్వామికవాదులు పంట భూములన్నారు. పర్యావరణానికి మంచిది కాదన్నారు. ఈ సణుగుడు పాలక పక్షానికి వినిపించలేదు. ఇంత జరుగుతున్నా ఈ ప్రాంతపు రచయితలేమయినారు? అనే ప్రశ్న సహజంగానే వస్తుంది. రాజధాని ప్రజలు, పాలకపక్షం- వీటి మధ్య సాగుతున్న ఘర్షణ పైకి కనబడకున్నా అంతర్లీనంగా ఉంటుంది. దళిత రైతులైతే భూమి కోల్పోవడం వలన తమ ఆత్మాభిమానం వదులుకున్నారు. అయినా మంది దారిని విడవలేదు. లోపల ఆందోళన ఉన్నా, పది మంది వెళ్ళిన దారిలోనే నడవాలనుకున్నారు. ఈ భావోద్వేగాన్ని లేదా స్థానిక ప్రజల భావోద్వేగాన్ని రచయితలు తమ సృజనలో పలికించగలగాలి. ఎంతో కొంత అమరావతిపై కవిత్వం వచ్చినా, కథా రచయితలు ఓ చారిత్రక సందర్భాన్ని ప్రజలు పరాయికరణ చెందుతున్న కాలాన్ని తమ సాహిత్య సృజనలో పలికించలేకపోయారు. ఈ మౌనం దేనికి సూచిక? ఈ పరాయికరణ దేనికి సంకేతం?

ఈ నేపథ్యం నుండి అమరావతి ప్రాంతానికి దగ్గరగా ఉండి, ఈ పరిణామలను నిశితంగా గమనించిన, నల్లూరి రుక్మిణి 'పూలింగ్' అనే కథ, పాపినేని శివశంకర్ 'కొండచిలువ' అనే కథ రాజధాని భూ దందాపై రాశారు. ఈ ఇద్దరు రచయితలు అమరావతి కేంద్రంగా ప్రభుత్వం సమీకరించిన భూమిపై ఆధారపడిన ప్రజల జీవన స్థితి తెలిసినవారు. కథని చెప్పే క్రమంలో రైతు కుటుంబాలలోని జీవన ఘర్షణను ఈ కథలు బలంగా పట్టుకున్నాయి. రాజధాని నిర్మాణంలో ఏం జరుగుతున్నది? అక్కడి ప్రజల ఆమోదం ఉన్నది కదా! అంతా సజావుగానే జరుగుతున్నది కదా అని వెలుపలి సమాజం భావించవచ్చు. సమాధానపడవచ్చు. వేలాది ఎకరాల భూమి రాజధాని నిర్మాణానికే సమీకరించారు కదా అనుకోవచ్చు. కాని భూమి ఎలాంటి ఘర్షణ లేకుండా, పూలింగ్‌కు ఇచ్చినవారికి. కొంత కాలం గడిచినాక, తాము పొరపాటు చేసామా అనే సందేహం కలగవచ్చు. నల్లూరి రుక్మిణి 'పూలింగ్' కథ భూ సమీకరణ దశను, చిత్రిస్తే పాపినేని శివశంకర్ 'కొండచిలువ' ఇంకా ముదుకెళ్ళి గ్రామీణ జీవన సంస్కృతి ధ్వంసమై మహా నగరాలుగా రూపొందుతున్న క్రమంలో మనుషుల మధ్య ఆర్థిక అంతరాలను నమోదు చేసింది. భ్రమాన్విత స్వప్నం కింద ఇరవై ఏడు గ్రామాల ప్రజల జీవితంలో వచ్చిన ఆర్థిక సామాజిక మార్పులను చెప్పడం

లేఖ

ప్రియమైన అరుణతార సంపాదకులకు,

విరసం ప్రచురించిన 'జాజిపూల పరిమళం' - షహీదా కథల సంకలనం, 'ఒక మాట - ఒక సంభాషణ' - షహీదా కవితల సంకలనం చూశాను. ఈ పుస్తకాల ప్రచురణలో మీరు వెచ్చించిన శ్రమ, సమయం, చూపిన సహనం....అన్నీ నన్ను మూగబోయేలా చేశాయి.

పోతే, వాటిలో

1. కవితా సంకలనంలోని ఆఖరి కవిత 'ఔను! వాడెప్పుడూ విజయభాస్కరుడే' అనే కవిత నేను రాసినది కాదు.
2. కథా సంకలనంలో 'పోరు లేనిదే...' కథ సగమే ప్రచురణ అయ్యింది. ప్రచురణ అయినమేరకు కథ ప్రయోజనం నెరవేరదు, 'పోరు లేనిదే...' అనే శీర్షికకూ న్యాయం జరగదు. పూర్తి కథ కోసం 'అక్టోబర్- డిసెంబర్ 1998 మహిళామార్గం' చూడాలని మనవి.
3. ఈ కథా సంకలనంలోని 'ఓ పగ్ని కథ' మొదటి ముసాయిదా. దానికి కొన్ని మార్పులు (వాటిలో ఒకటి ముఖ్యమైనది) చేసి పంపినదే 'సెప్టెంబర్-అక్టోబర్ 2011 అరుణతార' సంచికలో ప్రచురించారు. అదే 'దండకారణ్య కథలు - 2005-2012' కథాసంకలనంలోనూ ప్రచురణ అయ్యింది. అదే ఫైనల్ వర్షన్. ఈ సంకలనంలోని కథను కాక వాటినే ఫైనల్‌గా చదువుకోవాలని మనవి.
4. రెండు సంకలనాల్లోనూ అచ్చుతప్పులూ, ఇతర లోపాలూ (ఎడిటింగ్, పంక్చువేషన్ మొదలైనవి) చాలానే వున్నాయి. కవిత్వంలో మరింత కొట్టొచ్చినట్టు ఉంటాయి, ఉన్నాయి కూడా. కొన్నిచోట్ల ఉండకూడని విధంగా కూడా ఉన్నా అవన్నీ ఇక్కడ ప్రస్తావించలేము. భవిష్యత్తులో ఎప్పుడైనా ఇవి లేకుండా పాఠకులకు మంచిగా అందుబాటులోకి వస్తాయనే ఆశాభావంతో ఉందాం.

ఈ ఉత్తరం తప్పక మీ పత్రికలో ప్రచురించాలని కోరుతున్నాను.

మీ, **షహీదా**

మాత్రమే కాదు, ఇది హఠాత్తుగా పగిలే రంగుల కల అని రచయిత తేల్చేస్తారు. పొలింగ్, కొండచిలువ కథలు రెండూ ఒకేసారి చదివినప్పుడు రాజధాని నిర్మాణం వెనుక దాగిన పాలక, సంపన్న వర్గాల ప్రయోజనాలు రూపుకడతాయి. రచయితలు చేయవలసిన పని కూడా అదే. కథా రూపంలోకి చర్చించపడుతున్న ఓ సమస్య వెళ్ళినప్పుడు ఆ సమస్య పొరలు వాటంతటవే విడిపోతాయి.

రుక్మిణి పొలింగ్ కథ భూ సమీకరణను ఓ దళిత కుటుంబం నుండి చెప్పగలిగారు. పూలింగ్‌కు ఇవ్వనన్న తండ్రి దేవదానం, పూలింగ్‌కు ఇస్తే తమ ఉన్న కాస్త మడిచెక్క పోతే ఎలా అనేది దేవదానం ఆలోచన. కాని కొడుకు పూలింగ్‌కు ఇచ్చేసి ప్రభుత్వం కేటాయించే పద్నాలుగు వందల గజాలలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించాలని కొడుకు ఆలోచన. ఇదేనా అంటే వ్యవసాయం దండగమారిగా మారినా ఇంకా భూమి పైనే జీవించాలనే దేవదానం వంటి వారి ఆశలు. వయసు అంతరాల మధ్య నిర్మితమవుతున్న జీవితం. చివరకు దేవదానం కొడుకుల ముందు ఓడిపోతాడు. భూమి పూలింగ్‌కు వెళ్ళిపోతుంది. ఇది ఒక దశ. పాపినేని శివశంకర్ ఆ తర్వాత దశ గురించి కథావరణలో పలికించారు. భూమి విలువ అమాంతంగా పెరిగితే వచ్చే ఆర్థిక, భూ వివాదాలు, కుటుంబ సంబంధాల్లో, మానవ సంబంధాల్లో వచ్చిన మార్పులను, కొండచిలువలా, రాజకీయార్థిక సంక్షోభం మొత్తం గ్రామీణ జీవన సంబంధాలను చుట్టివేస్తుందనే వాస్తవ దశను చిత్రించారు. పాపినేని శివశంకర్, నల్లూరి రుక్మిణి గ్రామీణ భూ సంబంధాల నుండి వచ్చిన కథకులు. వారిదయిన లో చూపు ఉన్నది. భూమిని, ప్రజల్ని, పాలక పక్షాన్ని ఎంతగా అంచనా వేయాలో తెలిసిన వారు. తెలుగు సమాజంలోని రెండు చీలికలను చారిత్రక క్రమంలో ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం రచయితలకు ఉన్నది. ఆ బాధ్యత నిర్వర్తించకపోతే, వర్తమాన సమాజపు రాజకీయార్థిక సమస్యను, భూమి కేంద్రంగా జరుగుతున్న విధ్వంసాన్ని చెప్పకపోతే, రచయితలు మౌనాన్ని ఆశ్రయిస్తే, పాలకపక్షం విసిరే బహుమతులు, సత్కారాలు వైపు దృష్టి సారిస్తే, అంతిమంగా ప్రజలకు ద్రోహం చేసిన వారవుతారు. చరిత్ర గమనంలో తమ అస్తిత్వాన్ని కోల్పోతారు. ఇది అంతిమంగా పాలక పక్షాలకు మేలు చేసేదిగా మారుతుంది.

ఈ రెండు కథలు కొంతమేరకు ఈ సాలెగూడును విప్పగలిగాయి. అయితే ఈ విధ్వంసం పరాకాష్టకు చేరుతుందని కూడా రచయితలు చెప్పగలిగారు. పాలకపక్షం గొంతు నుండి కాకుండా ప్రజల గొంతు నుండి అంచనా వేసారు. పాపినేని శివశంకర్ 'కొండచిలువ' కథ ద్వారా ఇది విఫల స్వప్నమని తేల్చేసారు. రాజధాని నిర్మాణం గురించి, అభివృద్ధి నమూనా గురించి భ్రమలు ఉన్నవారు ఈ కథల్ని పరిశీలిస్తే సాలెగూడు అని తెలుస్తుంది. కాలం అన్నిటినీ విప్పి చెబుతుంది. అయితే రచయితలు కాలం కంటే ముందే చెప్పగలగాలి. అదే ప్రజల వైపు నుంచి, రాజధాని భూ సమీకరణ కారణంగా భూములు కోల్పోయిన వారిలో సందేహాలు మొలకెత్తుతున్నాయి. అది ఆందోళనగా, ఉద్యమంగా మారేందుకు ఎంతోకాలం లేదని ఈ కథలు స్పష్టం చేస్తాయి.

భూమికి సరే, జ్ఞాపకాలకు నష్టపరిహారం ఇవ్వగలరా?

సి. కాశీం

ఈ వ్యాసాన్ని ఐడిఏ బొల్లారం(మెదక్) పోలీస్‌స్టేషన్‌లో ఉండి రాస్తున్నాను. జూలై 27న విరసం, తెలంగాణ ప్రజాఫ్రంట్ కలిసి పోలీస్‌ల ఫైరింగ్‌లో గాయపడిన మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలను కలువడానికి వెళ్లాయి. ఏ దారిలో వెళ్లినా ముంపు గ్రామాల రహదారులన్నీ పోలీస్ దిగ్బంధంలో ఉన్నాయి. కాని ఆ గ్రామాల ప్రజలు మమ్ములను పోలీసుల కంట పడకుండా పిల్ల బాటల వెంట తీసుకెళ్లారు. మేము ఎర్రవల్లి గ్రామ వంట పొలాలలో నడుచుకుంటూ వెళ్తుంటే ఇరవై మందిని పట్టుకోవడం కోసం వందమంది పోలీసులు వచ్చారు. 'ఈ గ్రామంలో 144 సెక్షన్ ఉంది మీరు వెళ్లటానికి వీలులేదని వాదనకు దిగి అడ్డగించారు.' పంట పొలాలలో కూడా 144 సెక్షన్ ఉందా? అని మేము ప్రశ్నిస్తే సమాధానం దాటవేసారు. చివరికి బలవంతంగా మమ్మల్ని పోలీస్ వాహనంలోకి నెట్టివేసి ఐడిఏ బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చారు. మరికొందర్ని ములుగు పోలీస్‌స్టేషన్‌లో బంధించారు. ఇదిలా ఉంటే...

17 జూలై ఆదివారంనాడు విరసం సభ్యులం మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజల వద్దకు వెళ్లాం. మొదట మేం ఎర్రవెల్లి గ్రామ ప్రజలు నిర్వహించిన సభలో పాల్గొన్నాం. ఎవరి కళ్లలో సంతోషం లేదు. అందరి ముఖాల మీద విషాదం ముసురుకున్నది. పోలీసులు కేసులు పెట్టి బెదిరించిన బాలమ్మ మాట్లాడడం మొదలుపెట్టింది. చారెడు భూమి ఉంటే తప్ప జీవించలేని మమ్మల్ని భూమి నుంచి వెళ్లిపొమ్మంటే ఎట్లా? అని ఆ తల్లి ప్రశ్నిస్తున్నది. కేసులు పెట్టి బెదిరిస్తే అదురుకునేది లేదు, బెదురుకునేది లేదు. బొందిలో ప్రాణం పోయినా పుట్టిన ఊరును వదులుకోం అన్నది. ఇరవై ఏళ్ల దళిత యువకుడు(నరేశ్) ఆ సభను నిర్వహిస్తున్నాడు. మల్లన్నసాగర్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చాలా స్పష్టంగా వివరించాడు. ఆ గ్రామ స్థానిక నాయకుడు టిఆర్ఎస్ ప్రజలకు వ్యతిరేకంగా మారి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడు. ఆయన పుట్టినరోజు సందర్భంలో గ్రామంలో ఎవరో అభినందనలు తెలియచేస్తూ బ్యానర్ కట్టారు. తమ భూములను ప్రభుత్వం లాక్కుంటుంటే దానికి మద్దతు తెలయచేస్తున్నాడనే కోపంతో ఆ నాయకుడి బ్యానర్‌ను కొందరు స్త్రీలు చింపివేసారు. దీనిని సాకుగా చేసుకొని ఆ నాయకుడు స్త్రీల మీద అక్రమ కేసు బనాయించాడు.

గ్రామ సర్పంచ్‌తో సహా ప్రజలందరు మల్లన్నసాగర్ అవసరం లేదని మాట్లాడారు. మరో దళిత యువకుడు(శ్రీను) మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను ముంపునకు గురిచేయకుండా ఎన్ని రూపాలలో ప్రాజెక్టును నిర్మాణం చేయవచ్చో గణాంకాలతో సహా వివరించాడు. కాని ప్రభుత్వాలకు కాంట్రాక్టర్ల సూచనలు అవసరం కాని, ప్రజల సూచనలు అవసరం లేదు. ఎర్రవల్లి గ్రామం జాతీయ రహదారికి చాలా దగ్గర్లో ఉంది. మూడు వేల జనాభా ఉన్న గ్రామమిది. రెండు వేల ఏడు వందల ఎకరాల భూమి ముంపునకు గురికాబోతుంది. రెండు పంటలు పండే భూమి మునిగిపోతే, ఊళ్లన్నీ మాయమైతే- విషయాన్ని మాట్లాడుతూ మాట్లాడుతూ శోకం పెడుతున్నారు. ముంపు అనే మాట గుర్తుకువస్తే కడుపులో చేయిపెట్టి దేవినట్లు ఆ ప్రజలు భావిస్తున్నారు. దేవేందర్‌రెడ్డి అక్రమంగా బనాయించిన కేసులో ఉన్న బాలమ్మ మాట్లాడుతూ దుఃఖిస్తుందో, దుఃఖిస్తూ మాట్లాడుతుందో అర్థం కాని స్థితి. ఒకరకంగా శోకంలోనే కడుపులో ఉన్న బాధనంతా చెబుతున్నది. ఎర్రవల్లి ప్రజలు చెప్పిన ముంపు బాధ విన్న మేం బరువెక్కిన మనసులతో సింగారం గ్రామం వెళ్లాం.

సింగారం గ్రామం మొత్తం విషాదం అలుముకున్నది. ఇరవై ఏళ్ల మాదిగ యువకుడు గుండె పగిలి మరణించాడు. మట్టిగోడలతో, గూన పెంకులతో నిర్మించిన ఇల్లు. వర్షానికి సగం తడిసి ఉంది. ఇల్లు అనటం కంటే ఎద్దుల కొట్టం అనవచ్చేమో అంతటి దైన్యస్థితి. వాకిలంతా రాత్రి కురిసిన వర్షానికి పచ్చిపచ్చిగా ఉంది. ఆ వాకిట్లో చిరిగిన చాపలో శవాన్ని పడుకోపెట్టారు. శవం మీద కప్పడానికి సరైన బట్ట కూడా లేదు. చిల్లులు పడిన దుప్పటి ఒకటి కప్పారు. ఈ యువకుడు ఎందుకు చనిపోయాడని నా పక్కన ఉన్న వ్యక్తిని అడిగాను. అతను కళ్లలో నీళ్లతో చెప్పటం మొదలుపెట్టాడు. నిన్నటి వరకు వారితో కలిసి నిరాహార దీక్షా శిబిరంలో పగలంతా నినాదాలు ఇచ్చిన యువకుడు తెల్లారే సరికి శవమై ఉండటాన్ని ఆ ఊరి యువకులు జీర్ణించు కోలేకపోతున్నారు. ఊరు మునుగుతుందనో, ఇళ్లు పోతుందనో, చెట్టుకొకరం పుట్టకొకరం పక్షుల్లా అయిపోతామనో ఆ అర్ధరాత్రి యువకుడు ఏమి ఆలోచించాడో, ఒంటరిగా ఎంతగా రోధించాడో ఊరి ప్రజల బతుకు చిద్రమవుతుంటే అతని చిన్ని గుండె తట్టుకోలేకపోయింది. హఠాత్తుగా ఆగిపోయింది. నేను మళ్లీ అడిగాను అతనికి భూమి ఉందా? అని. సెంటుభూమి లేదని తెలిసాక నా గుండె ఏడ్పును ఆపుకోలేకపోయింది. ఈ దేశంలో దళితులకు భూమి లేదు. ఇలా అనటం కంటే లేకుండా చేసారని అనటం బాగుంటుంది. ఆ యువకుడికి కూడా లేదు. మరి ఎందుకు పోరాటం చేసినట్లు!?

ఊళ్లో భూమి ఉంటే కూలిదొరుకుతుంది. పంట పండితే కనీసం పరిగెనైనా ఏరుకోవచ్చు. పాలుకైనా చేసుకోవచ్చు. భూమే లేకపోతే దేనిని నమ్ముకొని బతుకాలే. రెడ్లకు, దొరలకు, బీసీ కులాలకు భూమి ఉంటే వాళ్లను ఆధారం చేసుకొని కనిపెంచిన ఊళ్లో కనిపెంచినోళ్ల దగ్గర ఉండవచ్చు. ఒకవేళ భూమి మునిగిపోతే కూలిదొరకకపోతే అనే ఆలోచన ఆ యువకున్ని బతుకనీయలేదు.

తెలంగాణ కోసం 14 వందల మంది యువత చనిపోతే తెలంగాణ ఇవ్వని కాంగ్రెస్-సోనియా కారణమని అన్నాం. మరిప్పుడు ఎవరు కారణమని అడిగితే సమాధానం చెప్పటం కష్టమా!? సింగారం దుఃఖాన్ని దోసిల్లలో పోసుకొని బరువెక్కిన హృదయాలతో అశ్రునయనాల మధ్య ఆ ఊరును వదిలివచ్చాం.

పల్లె పహాడ్ గ్రామం మరింత భావోద్వేగంతో స్వాగతం పలికింది. డప్పుల దరువుతో, నినాదాల హోరులో ఎదురొచ్చారు. ఆత్మీయ కరచాలనాలతో దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నాం. ఈ గ్రామం చాలా భిన్నంగా కనిపించింది. వేదిక మీద పదిమందికి పైగా స్త్రీలు దీక్షలో కూర్చున్నారు. వేదిక కింద ఐదువందల మందికి పైగా స్త్రీలు అంతే సంఖ్యలో పరుషులు ఉన్నారు. సభ కూడా ఉద్వేగం-ఆవేశం కలగలిసి జరిగింది. "సారు! ఈ భూములు పోతే మేము బిచ్చగాళ్లం అవుతాం. అడుక్కోవడానికి చిప్ప కూడా దొరకదు. ఎట్లైనా భూములు కాపాడాలె" ఆమె గుండె లోతుల్లో నుంచి తన్నుకొస్తున్న దుఃఖాన్ని వినే ఓపిక ఈ పాలకులకు లేదు. కల కంట కన్నీరు ఒలికిన రాజ్యం ఏమవుతుందో చరిత్ర చాలాసార్లు రుజువు చేసింది. ఎర్రవల్లి, సింగారం గ్రామంలోనైనా కొందరి మాటల్లో నష్టపరిహారం గురించిన ధ్వని విన్పించింది. కానీ వీళ్లది ఒకటే నినాదం "మా భూములను వదులుకోం-ప్రాజెక్టు మాకొద్దు" ఊళ్లను వదిలి వెళ్లిపోతే బొంద పెట్టటానికి గజం భూమి కూడా దొరకదనే బాధను ఎవరు తీర్చాలి. ఊరు మునిగిపోతుందనే విషయం గుర్తుకువస్తే 'కడుపులో బుగులుపుట్టే' స్థితిలో ఓట్లేసిన ప్రజలు ఉండటం ఈ దేశంలో కొత్తేమి కాకపోయినా, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కొత్తే మరి!? పోరాడే శక్తుల పట్ల, వారి పోరాటానికి మద్దతుగా ఉండే సంస్థల పట్ల వాళ్లు ఎంత గౌరవంగా ఉంటారో వాళ్లిచ్చిన ఆతిథ్యమే తార్కాణం. ఆ సంస్కారం ప్రజలకు విప్లవం వలన, విప్లవ ఆచరణ వలన వచ్చింది. ఈ నేల మీదే నడిచిన గిరాయిపల్లి అమరుల జాడలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. సముద్రుడి సమయానికి (కవిత్వానికి) కవి సమయాలు ఈ ఊళ్లు, ఈ ప్రకృతి.

ఈ జ్ఞాపకాలన్నీ మనసులో ముసురుతుంటే, వాటి నుంచి తేరుకొనకముందే, ఇంకో దృశ్యంలోకి ప్రయాణం. ఒక దృశ్యం తర్వాతి దృశ్యం మరింత గాఢంగా, తన్మయత్వంగా, భావోద్వేగంగా ఉంటే, అది దృశ్యరూపకళ అయితే దర్శకుడి నైపుణ్యం తెలుస్తుంది. కాని ఇవి యథార్థ దృశ్యాలు. ప్రత్యక్ష గాథలు-పోరాటాలు. వేములగట్టు మరిచిపోలేని యథార్థం. ఊరి ప్రజలంతా ఒకే చోట కూడారా? అన్పించింది. బహుశ, అన్ని కులాలు కలిసి కూర్చునట్లు చూసాను. పేద, ధనిక, మధ్యతరగతి రైతులు, కూలీలు ఉన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా స్త్రీలే అధికంగా ఉంటున్నారు. ఊరు-భూమి పోతుంటే బిడ్డల్ని కోల్పోయినట్లు ఆ తల్లులు వలపోస్తున్నారు. 500 నుంచి 600 ఎకరాల భూమిలో యాసంగి పంట పండించే గ్రామమిది. తెలుగు నేల మీద కొద్ది గ్రామాలకు మాత్రమే సాధ్యమయ్యే పని ఇది. ఊరుకు అడవి, దాని పక్కన వాగు. అడవి నుంచి నిరంతరం వాగులోకి ఊరే నీరు. యాభై ఫీట్లు బోరు వేస్తే చాలు పుష్కలంగా నీరు వస్తుంది. ఎండాకాలంలో కూడా యాభై నుంచి వంద ఎకరాలు పారే నీళ్లు ఆ గ్రామంలో ఉన్నాయి. వెయ్యి ఎకరాలకు పైగా ఒక్క వరిపంటనే పండించగలుగుతున్నారంటే ఎంతటి ధాన్యాగారమో మనకు అర్థమవుతుంది. తెలంగాణలో అరుదుగా ఉండే పట్టు పరిశ్రమ ఈ ఊళ్లో ఉంది. విత్తన క్షేత్రంగా ఉండటం ఇంకో ప్రత్యేకత. తొంభై ఐదు శాతం ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు.

ప్రజలందరిది ముంపు బాధే.

మరి పాలకులేమంటున్నారు. పాలితులను ముంచుదామంటారు. కాంట్రాక్టర్ల జేబులు నింపుదామంటున్నారు. తెలంగాణకు నీళ్లు వద్దా? అని ప్రశ్నిస్తున్నారు. భూసేకరణ ప్రాజెక్టు కోసం కాదు, కంపెనీల కోసమని మేధావులు విశ్లేషిస్తూనే ఉన్నారు. పేరు మోసిన ఇంజనీర్లు ఈ ప్రాజెక్టు సరైనది కాదంటున్నారు. ఏ రకంగా చూసినా కాలువ మీద నిర్మాణం చేసే బౌల్ సురక్షితం కాదంటున్నారు. జరగరానిది జరిగి పగిలిపోతే ముంపు నష్టాన్ని ఊహించటానికే భయంగా ఉందంటున్నారు.

సరే వీరి వాదనలన్ని పక్కన పెడుదాం

ప్రజలేమంటున్నారంటే...

పోరాడి తెచ్చుకున్న తెలంగాణకు గోదావరి నీళ్లు కావల్సిందే. బీడువడిన పొలాలను కష్ణ, గోదావరితో తడపాల్సిందే. కాని ఎక్కువ మొత్తంలో మమ్మల్ని ముంచేసి, నిరాశ్రయులను చేసి మరికొన్ని జిల్లాలకు నీళ్లు ఇవ్వటం ఏం న్యాయమని అడుగుతున్నారు. కొందరికి ఖేదం మరికొందరికి మోదం ఎట్లా? వాళ్లు ప్రజలు తెచ్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని కూడా ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం ముందు పెడుతున్నారు. వాళ్లు ప్రజలు కదా! నీళ్లను నిలబెట్టి ఆనకట్టలు కట్టినవాళ్లు. చెరువులు నిర్మాణం చేసి పంటలు పండించినవాళ్లు. యాభై టిఎంసిల నీళ్లు ఒకే చోట నిలుపడం కంటే కాలువ పొడుగునా చిన్న చిన్న రిజర్వాయర్లు నిర్మించి నీళ్లను అందించవచ్చునని అంటున్నారు. మూడు జిల్లాలకు నీళ్లు ఇవ్వాలనుకుంటే ఒకే జిల్లాలోని ప్రజలను ముంచడం దేనికి? మూడు జిల్లాలలో జిల్లాకు ఒక చోట ముఖ్యంగా అటవి ప్రాంతం ఉన్నచోట తక్కువ వ్యవసాయ భూమి నష్టంతో రిజర్వాయర్లు నిర్మించవచ్చునని ప్రజల సూచన. దీని గురించి పాలకులు చర్చించరెందుకు?

నిజానికి నేను ఈ వ్యాసం పోలీస్‌స్టేషన్‌లో ఉండి రాస్తున్న సమయానికి డిప్యూటీ కలెక్టర్ వరవరరావు గారికి ఫోన్ చేసి "పల్లె పహాడ్ గ్రామస్తులు వందమందికి పైగా తమ భూములను మాకు రాసి ఇచ్చారు. మీరు ఒకసారి సంగారెడ్డి వస్తే మీతో మాట్లాడుతాను" అని అడిగాడు. ప్రజల మీద ఫైరింగ్ జరిపి, లాఠీచార్జీ చేసి, కేసులుపెట్టి, బెదిరించి సంతకాలు పెట్టించుకొని దానిని ప్రజల సమ్మతిగా మీరు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఆహ్వానాన్ని వి.వి. తిరస్కరించారు. అంటే ఏదో రకంగా ప్రజల నుంచి భూమిని తీసుకోవడం పూర్తిచేసారు. ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో మేం వెళ్లేనాటికే ఈ తతంగం ముగిసింది. ఇక మిగిలిందల్లా వేములగట్టు. ఇవ్వాలో రేపో అది కూడా పూర్తవుతుంది. పాలకులు చేసే దుర్మార్గాలలో ఇదో లెక్కనా.

నష్టపరిహారం గురించి పాలకులు కనీసం స్పందించటం లేదని

ఊళ్లను ముంచాల్సిందేనా?

బాసిత్

పద్నాలుగు గ్రామాలను ముంపునకు గురి చేసి, ప్రజలను చెట్టుకొకరు, పుట్టకొకరుగా నిరాశ్రయులను చేసి భారీ అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మల్లన్నసాగర్ రిజర్వాయర్ అవసరమా? ఎటువంటి ఎత్తిపోతల నిర్మాణ వ్యయం అవసరం లేకుండానే ప్రాణహిత నది నుండి తుమ్మిడిహట్టి గ్రామం దగ్గరి నుండి కాలువల ద్వారా 148 టీ.ఎం.సీ.లు, వాగులు, వంకల ద్వారా ఎల్లంపల్లికి అదనంగా మరో 50 టీ.ఎం.సీ.లు మొత్తం కలిసి 200 టీ.ఎం.సీ.ల నీరు అంది వచ్చే అవకాశం ఉందని నీటి పారుదల తదితర ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. అది కాదని ఎటువంటి అనుమతుల్లేకుండానే వేల కోట్లు ప్రజాధనంతో రీ-డిజైనింగ్ పేరు మీద కాళేశ్వరం - మేడిపల్లి నుంచి మూడంచెల ఎత్తిపోతలకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు తలపెడుతున్నది?

రోజుకో ఊరు దాసోహం?

'మల్లన్న'కు మరో ఊరు... 'భూసేకరణకు సింగారం గ్రామస్థుల అంగీకారం'... 'వేములఘాట్ ఒక్కటే మిగిలింది'... అంటూ రోజుకో వార్త వస్తున్నది. మరి నిజంగానే హరీష్‌రావుకు రోజుకో గ్రామం దాసోహం అవుతున్నదా? లేక వాళ్ళను బలవంతంగా ఒప్పిస్తున్నారా? ఊళ్లన్నీ అవే స్వచ్ఛందంగా 'మల్లన్న సాగర్లో' ముంచమని ముందుకు వస్తున్నాయా? అసలు మతలబు ఏమిటి?

ప్రజలేమంటున్నారు?

ముంపు గ్రామం సింగారం ప్రజలు నెల రోజులుగా దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకొని, 'మల్లన్న సాగర్ రిజర్వాయర్ కోసం మా భూముల్ని అప్పగించం' అని శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. 'ఆ ఊరికి చెందిన 40 మంది నిరసనకారుల మీద భూమిరెడ్డి అనే హరీష్‌రావు దళారీ పోలీసులతో కుమ్మక్కై, కేసులు పెట్టించాడని' రాము అనే యువకుడు శిబిరాన్ని సందర్శించిన విరసం బృందంతో అన్నాడు. నిరసన పోరాటంలో ఉన్న భూమిలేని దళిత యువకుడు నత్తి కర్ణాకర్ 'ఊళ్లో ఉన్న ఆసాముల భూములు మల్లన్నసాగర్ కింద పోతె, కూలి, నైకిలి చేసుకుని తనలాంటి వాళ్ల బతుకులెట్ల?' అనే దిగులుతో గుండె ఆగి చనిపోయాడని శిబిర నిర్వాహకులు చెప్పారు. పూరికాళ్లు, పూరి చేతులతో పూరి గుడిసె ముందు ఆ బక్క పలుచని విగత జీవి పడి ఉన్నాడు. ఆ దళిత యువకుడు చనిపోయిన రోజే నిజ నిర్ధారణ బృందం సింగారం వెళ్లడం యాదృచ్ఛికమేగాని అటువంటి బడుగు జీవులను, రోజుకో ఊరు చొప్పున హోల్‌సేల్‌గాను బలిగొంటున్న హరీష్‌రావుకు మాత్రం మహదానందం కలుగుతూ ఉండవచ్చు.

ఎర్రవల్లి గ్రామానికి కూడా హరీష్‌రావు ఏమి ఎరగా వేసాడో కాని, "మేం గట్టిగా ఉన్నాం... మా దో ఫసల్ పండే భూముల్ని చచ్చినా వదలం... మా శవాల మీద కవాతు చేసినా మేం భూముల్ని ఇవ్వం' అని చెప్పినటువంటి ఊరి సర్పంచ్ తిప్పారావు నర్సింహారెడ్డిని తనవైపు తిప్పుకున్నాడు.

"బంగారు తెలంగాణ కోసం మమ్మల్ని అమ్ముకుంటారా?... మా భూముల్ని కె.టి.ఆర్ ఐ.టి. కంపెనీల కోసం గుంజుకుంటారా?" అని తీవ్రంగా ప్రశ్నించిన సూర్యం హరీష్‌రావు గూండాలను ప్రయోగించిన తర్వాత కూడా అంతే తీవ్రంగా ఉండగలడా? ఇప్పటికే ముంపు గ్రామాల నిరసనకారుల కాళ్లు, రెక్కలు విరగ్గొట్టి, తలల పగలగొట్టి సాయుధ బలగాల కవాతు చేయిస్తున్న పాలకులు ఇంకెంత దమనకాండ ప్రయోగించనున్నారో!

ఇప్పటికే 'కే.సి.ఆర్. పుట్టిన రోజు కానుకగా ఎర్రవల్లి గ్రామాన్ని 'మల్లన్నసాగర్'కు ఇవ్వనున్నామని' ఫ్లెక్సీ పెట్టిన చిట్టి దేవేందర్ రెడ్డి మనుషుల వల్ల బెదిరిపోయిన సాలమ్మ మాట్లాడడానికి సంకోచించారు. "ఇంతకు ముందు మాట్లాడితే తన ఫొటో పేపర్లో పడిందని, దాంతో సీ.ఐ., ఎస్.ఐ.లు తనను చీటికి మాటికి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, చిట్టి దేవేందర్ రెడ్డి మనుషులు చాకులు పట్టుకొని తిరుగుతూ తనను చంపుతామని బెదిరిస్తున్నారని, భయంతో బతకలేక ఆత్మహత్యకు కూడా

ఆ ప్రజలు అంటున్నారు. ఎకరానికి నష్టపరిహారం ఐదు, ఆరు లక్షలు ఇస్తే ప్రాజెక్టు వస్తుందనే ప్రచారంతో ఈ చుట్టూ పక్కల గ్రామాలలో యాభై లక్షలకు ఎకరం చొప్పున అమ్ముడుపోతున్న భూమిని మేము మరోచోట ఏ విధంగా కొనగలుగుతామని అడుగుతున్నారు. భూమి, గ్రామం మాత్రమే మునిగిపోవటం కాదు కదా! ఈ భూమితో, గ్రామంతో చెట్టు పుట్టతో జంతువులు, పక్షులతో ముడివడిన మా జ్ఞాపకాల సంగతేంది? భూమికి పరిహారం ఇస్తారు సరే, జ్ఞాపకాలకు ఏ పరిహారం ఇవ్వగలరనే తాత్విక ప్రశ్నను వాళ్లు వేస్తున్నారు.

అభివృద్ధి వెలుగునీడలో నీడనే ఎక్కువగా ఉంటుందని, వెలుగు ధనికులకు, నీడ పేదలకని భూ స్థలంలో ఇప్పటికే రుజువైంది. మల్లన్నసాగర్ ఇంతకంటే భిన్నంగా ఉంటుందని ఎవరికి భ్రమల్లేవు.

పాల్పడినట్లు" చెప్పారు. "ఇప్పటికే తన మీద, మరో 40 మంది యువకుల మీద పోలీసులు కేసులు పెట్టారని" ఆమె చెప్పారు.

"రాళ్లు, రప్పలున్న జాగాలో ప్రాజెక్టులు కడతారనుకున్నాం. కాని 50 అడుగుల లోతులో భూగర్భ జలం ఉండి, తలాపున వాగు ఉండి, పక్కనే 2000 ఎకరాల అడవి ఉండి, దో ఫసల్ పంటలు పండే, పట్టు పరిశ్రమకు పేరొందిన ఊరు భూములను ప్రాజెక్టు కింద గుంజుకుంటారనుకోలేదు" అంటూ వేములఘాట్ గ్రామ రైతు వెంకటేశ్వర్రెడ్డి అన్నారు. "80 కి.మీ.ల దూరంలోనున్న కాళేశ్వరం నుంచి నీళ్లు తెస్తామనడం బోగస్. ఇది కేవలం కార్పొరేట్ కంపెనీలకు సాగు భూముల్ని కట్టబెట్టడం కోసమే. అత్యధిక ఫలసాయం అందే భూముల్ని ముంచి ఎవరైనా గుండ్రటి మట్టి కట్టలో నీళ్లు నిలుపుకుంటారా?" తెగితే చుట్టూ ఉన్న ఊళ్లన్ని ఏం కావాలని?" రాజారెడ్డి అన్నారు. "ఈ పచ్చటి ఊరును మంట కలిపి ప్రాజెక్టును కడతామంటే... మా శవాల మీదనే కట్టాలని" వేములఘాట్ ప్రజలు ముక్తకంఠంతో అన్నారు.

పల్లెపహాడ్ గ్రామ ప్రజలు 45 రోజులుగా నిరాహారదీక్షా శిబిరం నడుపుతున్నారు. "నిర్బంధాలెన్నెదురైనా భూములు ఇచ్చేది లేదన్నారు. ఊళ్లో కొందరితో హరీష్‌రావు మనుషులు సంప్రదింపులు జరుపుతున్నారని, వారితోనే ముప్పు ఏర్పడవచ్చని" శిబిర నిర్వాహకులు అన్నారు. "అయితే వాళ్లను నమిష్టిగా ఎదుర్కొంటామని" వారు అన్నారు. అంతేకాక గ్రామ పంచాయితీలో ఏకగ్రీవంగా "మల్లన్న సాగర్ వద్దు" అని తీర్మానం కూడా చేసినట్లు చెప్పారు.

వేములఘాట్ గ్రామస్తులు కూడా ఇటువంటి తీర్మానమే గతంలో చేసారు.

ఏటిగడ్డ కిష్టాపూర్ ఊళ్లో కూడా ఇదే స్థితి. "ఊళ్లో ఎవరూ ఇష్టపూర్తిగా సంతకాలు పెట్టలేదు. ఊరి మాజీ సర్పంచ్, ఇప్పటి ఎం.పి.టీ.సి. ప్రతాప్‌రెడ్డి బలవంతంగా సంతకాలు పెట్టించిండు. చికెన్ బిర్యానీలు తినిపించి, విననోళ్లని చితక్కొట్టించి సంతకాలు పెట్టించిండు. అయినా అందరు సంతకాలు పెట్టలేదు. నేను కూడా పెట్టలేదు" అని చాకలి రాజమ్మ అన్నారు. "మేం ఇండ్లల్లో బట్టలు ఉతికి బతికెటోండ్లం... ఊళ్లు పోయాక ఏం చేసి బతకాలె?" అని చాకలి బుచ్చమ్మ అన్నారు.

సాదా బైనామా ద్వారా ఎకరం, రెండెకరాలు చాలా ఏళ్ల క్రితం భూములు కొనుక్కున్న వాళ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొనుక్కొన్న వాళ్లను పక్కన బెట్టి పట్టాదారులను సిద్దిపేటకు పిలిపించుకొని హరీష్‌రావు సంతకాలు పెట్టించుకున్నాడని, ఇక తమ పని వాళ్ల మీద దుమ్ము పోయడేమనని, లేకుంటే ఇంకా ఏం మిగిలిందని" భర్త చనిపోయిన జోగమ్మ అన్నారు.

"ఊళ్లు కాపాడుకోవడం కోసం హరీష్‌రావుకు దళారీగా వ్యవహరించిన దామరవంచ ప్రతాపరెడ్డి చేన్లు పీకేసినం. చేన్లు పీకేసినందుకు 200 మంది మీద కేసులు పెట్టిండ్లు" అని పోలేరమ్మ అన్నారు. "ఆలస్యమైతే నష్టపరిహారం ఇవ్వకుండానే భూములు లాక్కుంటామని హరీష్‌రావు తరపున ప్రతాపరెడ్డి బెదిరిస్తున్నాడని, ఇరవై ఏండ్లుగా ప్రతాపరెడ్డిని సర్పంచ్‌గా, ఎం.పి.టీ.సి.గా గెలిపిస్తే కులపోళ్లు అని కూడా చూడకుండా మా బతుకులు ఆగం జేస్తున్నాడని" రెడ్డి ఆదెమ్మ దు:ఖపడుతూ అన్నారు.

నిజానికి ముంపుకు గురవుతున్న అన్ని గ్రామాల మహిళలు అందరూ ఒక్క పెట్టున ఏడుస్తూ గగ్గోలు పెడుతూ తమ కష్టాలనూ, కడగండ్లనూ వినిపించారు. ఈ గ్రామాల్లోని మగవాళ్లంతా ఏదో ఒక పోరాట రూపంలో ఉన్నప్పటికీ కొందరు ప్రలోభాలకు గురవుతున్నారు. కాని స్త్రీలు తీవ్రంగా ప్రతిఘటనను, ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేములఘాట్, పల్లెపహాడ్ గ్రామాల్లో స్త్రీలు దీక్షా శిబిరంలో కూర్చుని నిర్వహిస్తున్నారు.

ఏటిగడ్డ కిష్టాపూర్‌లో చదువుకున్న యువకులు ముందుకు వచ్చి ఇతర ముంపు గ్రామాల కన్నా ముందుగానే స్పందించి దీక్షా శిబిర నిర్వహణ, ట్రిబ్యునల్‌లో న్యాయపోరాటం నిర్వహించారు. కాని వాళ్ల తండ్రుల్లో కొందరు ప్రతాప్‌రెడ్డి ప్రలోభాలకు గురై అమ్ముడు పోయారని ఆ ఊరి మహిళల మాటల్ని బట్టి తెలుస్తోంది.

మల్లన్న సాగర్ ఎందుకోసం?

ప్రతిపాదిత మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఏటిగడ్డ కిష్టాపూర్, వేములఘాట్, ఎర్రవల్లి, సింగారం, పల్లెపహాడ్, కొనాయపల్లి, బంజరుపల్లి, దస్తగిర్ తండా అనే 8 గ్రామాలు పూర్తిగాను, లక్ష్మాపూర్, తుక్కాపూర్, తొగుట, మాతపల్లి, మంగోల్, మేదినాపూర్ అనే 6 గ్రామాలు పాక్షికంగానూ ముంపుకు గురి కాబోతున్నాయి. ఈ 14 గ్రామాలు చెరువులు, కుంటలతో దో ఫసల్ పంటలతో పచ్చగా కలకలలాడే స్వయంపోషిత గ్రామాలు. ఈ గ్రామాల్లో కొన్ని చోట్ల విత్తనాభివృద్ధి కేంద్రాలు, పట్టు పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఈ గ్రామాల్లో యువత ఉద్యోగాల కోసం వెంపర్లాడడం కన్నా 'మడి దున్నక బతుక వచ్చునన్న' ఆత్మస్థైర్యంతో ఉన్నారు. ఉద్యోగ కల్పన అనే ఆశయాన్ని మరిచి చేతులెత్తేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామాల యువత ఆత్మస్థైర్యాన్ని సైతం దెబ్బతీయడానికా అన్నట్లు మల్లన్న సాగర్ పేరు మీద వాళ్ల భూవనరుల్ని, స్వయం ఉపాధి కేంద్రాల్ని లాక్కొంటున్నది. ఈ గ్రామాల ప్రజలెవరూ మాకు మల్లన్న సాగరో, మరో ప్రాజెక్టో కావాలని దరఖాస్తు చేసుకున్న పాపాన పోలేదు. కనుక వీళ్లెవ్వరికీ 'మల్లన్న సాగర్' అక్కర్లేదు. మరి ఎందుకోసం, ఎవరికోసం అంటే, మెదక్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలకు చెందిన తొమ్మిది నియోజక వర్గాల పంట పొలాలకు నీళ్లందించడానికి అని పాలకులు చెబుతున్నారు. ఇది నిజమా? ఇది నిజమే అనుకున్నా, అందుకోసం 14 గ్రామాల ప్రజలు నిర్వాసితులు కావల్సిందేనా? 22 వేల ఎకరాల పచ్చని పంట పొలాలు బుగ్గిపాలు కావల్సిందేనా? గ్రామాల్ని ఆవరించి ఉన్న 2500 ఎకరాల అటవీ సంపద ధ్వంసమై పోవలసిందేనా?

భారీగా అంచనా వ్యయం

భారీ అంచనా వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం రీడిజైన్ చేసి దారి మళ్లించడం వల్ల 60 వేల కోట్ల ప్రజాధనం వృథా కానుంది.

వాస్తవానికి కేంద్ర జలవనరుల సంస్థ అనుమతి లభించిన చోటు ప్రాణహిత నది నుండి తుమ్మిడిహట్టి గ్రామం నుంచి ఎల్లంపల్లికి సహజ పద్ధతిలో గ్రావిటీ వల్ల కాలువ ద్వారా నీటిని తరలించడం ద్వారా కేవలం రూ. 28 వేల కోట్లు మాత్రమే వ్యయం కాగలదని ప్రభుత్వమే వేసుకున్న అంచనా. కాని తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం తాజాగా రీడిజైన్ పేరు మీద రూ. 83 వేల కోట్లు అంచనా వ్యయం పెంచుకున్నారు. భవిష్యత్తులో మరింత పెరుగొచ్చు. అంత మాత్రమే కాదు కాళేశ్వరం దగ్గరి నుండి నీళ్లు తరలించే క్రమంలో మేడిగడ్డ దగ్గర, అన్నారం దగ్గర, సుందిళ్ల వద్ద మూడు చోట్ల మూడంచెల ఎత్తిపోతల వల్ల ప్రతి ఏటా అవసరమయ్యే వేల మెగావాట్ల విద్యుత్తు ఖర్చు అదనం. వీటికోసం ఏ ప్రణాళిక కూడా ప్రభుత్వం దగ్గిర లేదు.

తెలంగాణ ప్రభుత్వం, ఎవరి ప్రయోజనాల కోసమో ప్రతిష్టకు పోయి ఎవరూ అడగని రిజర్వాయరు కోసం లక్షల కోట్ల భారీ భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తున్నారు?

పునరావాసం ఏమైనా కల్పిస్తారా?

ఇట్లా, భూములు కోల్పోయినందుకు ఎకరాకు 5 లక్షల 85 వేల నగదు ఇస్తామంటున్నారు. ఈ మొత్తానికి సిద్దిపేట హైవే పక్కన గుంటెడు ఇంటి జాగా సైతం రాదు. ఇస్తామన్న పునరావాసం ఇస్తారన్న గ్యారంటీ లేదు. ఎందుకంటే దేశ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల కింద నిర్వాసితులైన ఎందరికో పునరావాసం అందక బిచ్చగాళ్లుగా మారిన ఉదాహరణలు కోకొల్లలు. బాక్రానంగల్, హీరాకుడ్, నాగార్జునసాగర్, పులిచింతల ఇటువంటి ఎన్నో దేశవ్యాప్త ప్రాజెక్టుల కింద నిర్వాసితులైన ప్రజలకెందరికో పునరావాసం సవ్యంగా అమలు కాలేదు. 'నర్మదా బచావో ఆందోళన్' తదితర ఎన్నో ప్రజాఉద్యమాలు నిర్వాసిత సమస్యను ప్రముఖంగా బైటికి తీసుకొని వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2013లో బ్రిటిష్ భూసేకరణ చట్టాన్ని సవరించింది. అందులోని మాట వరసకైనా ఉన్న పునఃస్థిరీకరణ, ఉపాధి కల్పన వంటి ఉదాత్త మాటల్ని ఈ ప్రభుత్వం పక్కన బెట్టింది. దానిస్థానంలో బ్రిటిష్ భూసేకరణ చట్టంకన్నా క్రూరమైన 123 జీ.వో.ను తెచ్చింది. ప్రజలు అభివృద్ధి ప్రక్రియలో భాగంగా ప్రభుత్వానికి స్వచ్ఛందంగా భూములు సమర్పించుకొంటున్నట్లు, ప్రభుత్వం దయదలచి ఎంతో కొంత తాము ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు, అట్లా నయవంచకంగా రూపొందించిన జీ.వో.నెం. 123 ప్రకారం పునరావాసం పేరిట 'పిల్లికి భిక్షం' చేతిలో బెట్టి భూములు గుంజుకుంటారు. పైగా ఇది 2013 చట్టం కన్న ఎన్నోరెట్లు మెరుగైందని నమ్మబలుకుతారు! తెలంగాణ ప్రభుత్వం ఇంతటి క్రూరమైన పరిహాసానికి పాల్పడింది కనుకనే జూలై 20న హైకోర్టు 123వ జీ.వో.ను, దానితోపాటు 214 జీ.వో.ను కొట్టి వేసింది. ఇప్పటికైనా ఈ అమానవీయ భూసేకరణ విధానాలను మానుకుంటారా?

మల్లన్న సాగర్ ఆచరణ సాధ్యమేనా?

ప్రాణహిత నుండి తుమ్మిడిహట్టి దగ్గరి నుండి ఎల్లంపల్లికి, ప్రాణహిత - చేవెళ్ల పథకానికి, తక్కువ ఎత్తులో ఎత్తిపోతతో 148 టి.ఎం.సీ.ల నీటి వినియోగ అనుమతిని 2009లో కేంద్ర జల సంఘం ఇచ్చింది. అది కాదని 14 గ్రామాలను ముంపుకు గురిచేసే దారి మళ్లింపు రీ-డిజైన్‌తో కాళేశ్వరం-మేడిగడ్డ నుండి సుందిళ్లకు భారీ ఎత్తిపోతల నిర్మాణ ఖర్చుతో 50 టీ.ఎం.సీ.ల రిజర్వాయర్‌ను నిర్మించడం ఆచరణ సాధ్యమేనా? ఆచరణ సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు. పాలకులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని సమర్థకులు అనవచ్చు. కాని వాళ్లు ఏ శాస్త్రీయ ప్రాతిపదికన అంటున్నారు? ఇందుకోసం ఎంత మూల్యం చెల్లించుకోవాలి? ఎన్ని గ్రామాల ప్రజలు జీవన విధ్వంసానికి గురి అవ్వాలి? ఎంత మంది నిర్వాసితులు కావాలి? ఏది ఏమైనా రిజర్వాయర్ నిర్మించి తీరుతామంటారా? ఇంత భారీ మూల్యం చెల్లించినా, 14 గ్రామాల ప్రజల బొందల మీద నిర్మించిన వలయాకార మట్టి కట్ట నిలుస్తుందా? ఇట్లా వలయాకారంగా, అదీ కాలువ మీద రిజర్వాయర్ నిర్మించిన దాఖలాలు ప్రపంచం మొత్తం మీద ఎక్కడా లేదు. ఏమైనా ఈ వలయాకారపు 'నీటి గోళెం'లో 14 గ్రామాల ప్రజల్ని వేసి ముంచుతారన్నమాట! మరి మట్టి కట్ట 50 టీ.ఎం.సీ.ల నీటిని తట్టుకొని తెగిపోకుండా నిలవ గలదా? అప్పుడు చుట్టూ ఉన్న గ్రామాల పరిస్థితి ఏమిటి? ఇంత జీవన విధ్వంసం, పర్యావరణ విధ్వంసం కళ్ల ముందు కనబడుతున్నా రిజర్వాయర్ కట్టాల్సిందేనా?

సాంకేతిక ఇబ్బందులు

ప్రాణహిత నది నుండి పెన్‌గంగ, వార్ధా, వేన్‌గంగ ఉపనదులు కలిసే తుమ్మిటిహట్టి గ్రామం వద్ద 1100 టీ.ఎం.సీ.లకు తక్కువ కాకుండా నీరు లభిస్తుందని నిపుణులు చెప్తున్నారు. కేంద్ర జల సంఘం కూడా 2009లో ఇక్కడి నుండి ఎల్లంపల్లికి కాలువ ద్వారా 148 టీ.ఎం.సీ.ల నీటి వినియోగానికి అనుమతించింది. ఇట్లా గ్రావిటీ ద్వారా నీటి తరలింపుకు తక్కువ ఖర్చు అవుతుంది కూడా. ఇది కాదని కాళేశ్వర-మేడిగడ్డ అను దిగువ ప్రాంతం నుండి ఎత్తిపోతల ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. మూడు దశల ఎత్తిపోతల వల్ల తెలంగాణ ప్రజలపై అదనపు భారం మోపడం కాగలదు. పైగా ఇక్కడి నుండి నీటి తరలింపుకు కేంద్ర జల సంఘం అనుమతి లేదు. కొత్తగా అంతర్రాష్ట్ర జల వినియోగ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మరోవైపు తుమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లి నీటిని తరలించడానికి తీసుకున్న అనుమతి రద్దయ్యే ప్రమాదం ఉంది. ప్రాణహిత, కాళేశ్వరం వద్ద గోదావరిలో కలుస్తుంది కాబట్టి ఇక్కడ నీళ్లు ఎక్కువ టీ.ఎం.సీ.లు లభిస్తాయని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఇక్కడి నుండి నీటి తరలింపు వల్ల 'పోలవరానికి కేటాయించిన వాటా నీటి లభ్యత' తగ్గుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గగ్గోలు పెట్టవచ్చు. ఉన్న సమస్యలకు తోడు ఇది కొత్త సమస్య అవుతుంది.

సరే ఆంధ్రప్రదేశ్ లేవనెత్తే అభ్యంతరాలు ఎలా ఉన్నా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న గోదావరిపై ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు, దేవాదులకు నీటి లభ్యత సమస్యలు తలెత్తవచ్చు. లేదా నీటి అనుమతి రద్దు సమస్య తలెత్తవచ్చు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల స్థానిక అవసరాల కేంద్రంగా కాకుండా పాలకుల దళారీ ప్రయోజనాల కేంద్రంగానే ప్రాజెక్టులు రూపొందడం, ప్రాంతేతర దోపిడీ స్థానంలో ప్రాంతీయ దోపిడీ ఇంకొంచెం ఎక్కువ స్థాయిలో జరుగుతుందన్న మాట! ఇన్ని సాంకేతిక ఇబ్బందులున్నా పాలకులు ప్రజల్ని మభ్యపెట్టడంలో ప్రాంతేతర దోపిడీదారులను మించిపోతున్నారు.

పర్యావరణ సమస్యలు

హరితహారం పేర ఎన్ని మొక్కలు నాటితే మాత్రం ఏం ప్రయోజనం? మల్లన్న సాగర్ కింద 14 గ్రామాల 22 వేల ఎకరాల పచ్చని పంట పొలాలతో పాటు 2500 ఎకరాల అటవీ సంపద కూడా మునిగిపోతున్నపుడు. వేల ఎకరాల సహజసిద్ధ అడవుల్ని కార్పొరేట్ ప్రయోజనాలకు బలిపెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రీన్‌బెల్టు 23 శాతానికి పడిపోయిందని గగ్గోలు పెడితే ఏం ప్రయోజనం? మల్లన్న సాగర్ అనబడే మట్టికట్ట రిజర్వాయర్ తెగితే ఎంత ముప్పు? అంచనాకి సైతం అందని విధ్వంసం వలయాకారపు కట్టి తెగితే సంభవించవచ్చని నిపుణులు అంటున్నది పట్టించుకోవద్దా?

మల్లన్న సాగర్ ఎవరి ప్రయోజనాల కోసం?

మల్లన్న సాగర్ ప్రజల కోసం కాదు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ అనేది నిజానికి ప్రభుత్వ గెజిట్‌లో లేదు. పాత తడకపల్లి వద్ద 1.5 టీ.ఎం.సీ.ల రిజర్వాయర్ మాత్రమే గెజిట్‌లో ఉంది. అంటే మల్లన్న సాగర్ రిజర్వాయర్ బోగస్. కాని 'మల్లన్న సాగర్' పేరు మీద భూసేకరణ జరుగుతుంది. సేకరించిన 22 వేల ఎకరాల భూముల్ని బడా కార్పొరేటు కంపెనీలకు, బహుళజాతి సంస్థలకు అప్పనంగా కట్టబెడతారు. మల్లన్న సాగర్ పేరు మీద రియల్ ఎస్టేట్ దందా జరుగుతుంది. ప్రతిఫలంగా తండ్రీ కొడుకులు, కూతురు, మేనల్లుడు దళారీ ప్రయోజనాలు పొందుతారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ పేరు మీద జరిగేదంతా ల్యాండ్ మాఫియా అనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఇటువంటి నేపథ్యంలో ముంపుకు గురవుతున్నాయని చెపుతున్న 14 గ్రామాల నిండా పోలీసులు, పారా మిలిటరీ, సరిహద్దు భద్రతా దళాలు కవాతు చేస్తున్నాయి. పంట పొలాల్లో 144 సెక్షన్ విధిస్తున్నారు. మొత్తం ఊళ్లన్ని 'కల్లోల కశ్మీర్'ను తలపిస్తున్నాయి. ఎవరిని కదిపినా చీకటి బేరాల గురించి కథలు కథలుగా చెప్తున్నారు. ఎదిరించిన వారిని, 'భూముల్ని విడవం' అన్న వారిని టార్గెట్ చేసి కాళ్లు, రెక్కలు విరిచి పారేస్తున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్కుల్లో వందలాది రక్త సిక్త గాయాల చిత్రాలు రోజూ దర్శనమిస్తున్నాయి. మల్లన్న సాగర్ అనే బోగస్ రిజర్వాయర్ కోసం ఇన్ని గాయాలా? ఇంతగా విధ్వంసం సృష్టించాలా? తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ ఒక ప్రత్యేకమైన ప్రదేశాన్ని ఎంచుకొని వ్యక్తులను ఇంతగా టార్గెట్ చేసి హింసాకాండ జరపలేదు. 'మావోయిస్టుల ఎజెండానే తమ ఎజెండా' అని ప్రచారం చేసుకున్న కే.సి.ఆర్. కోసం ఆయన అల్లుడు ఆయన పుట్టిన రోజు కానుకగా 14 గ్రామాలను ఒక్కో గ్రామంలో చిట్టి దేవేందర్‌రెడ్డి లాంటి ప్రభు బంటుల ద్వారా బలి ఇవ్వాలని హరీశ్‌రావు అనుకుంటున్నారా?

తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్‌కౌంటర్లో అమరుడైన శాకమూరి అప్పారావు అంత్యక్రియల్లో పాల్గొన్న హరీశ్‌రావు పీడిత ప్రజలను మభ్యపెట్టాలనుకున్నాడు. వాళ్ల ఓట్లను కొల్లగొట్టిన మామా అల్లుళ్ళు, వాళ్ల బతుకుల్లో వెలుగు నింపటం అటుంచి వాళ్ల మానానా వాళ్లను బతుకనివ్వడం లేదు. వాళ్లపై సాయుధ బలగాల తొక్కిళ్లతో భయభ్రాంతులకు గురిచేసి భూముల్ని గుంజుకుంటున్నారు. ఇట్లా భూమి నుండి బేదఖల్ కాబడుతున్న వారికి దిక్కేది? బతుకు దెరువు కోసం తండ్లాడే ప్రజలకు దారేది?

ప్రాజెక్టుల పేరు మీద భూసేకరణ జరిపి బడా కంపెనీలకు బహుళ జాతి సంస్థలకు కార్పొరేట్ ప్రయోజనాలు అందించడం కోసం ఊళ్లను ముంచాల్సిందేనా?

గమనిక :- నిరసన కారుల కాళ్ళు రెక్కలు విరగ్గొడుతూ తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని అములు చేస్తున్నందువల్ల పైన పేర్కొన్న నిరసనకారుల పేర్లు మార్చడం జరిగింది.

☆

విరసం ఆన్‌లైన్ మ్యాగజైన్ www. virasam. org 15 మే 2016 నుంచి ప్రారంభమయ్యింది.
ప్రతి 15 రోజులకు ఒకసారి కథ, కవిత్వం, వ్యాసాలు, నివేదికలు, పుస్తక పరిచయాలు, సమీక్షలు, ప్రకటనలు, ఇతర సాహిత్య ప్రక్రియలతో అప్‌డేట్ చేస్తూ అందిస్తున్నాం.
మీ రచనలను యూనికోడ్ ఫాంట్‌తో virasam1970@gmail.com కు మెయిల్ చేయగలరు.

- ఆన్‌లైన్ మ్యాగజైన్ ఎడిటోరియల్ టీం

విరసం
Revolutionary Writers Association

బాసిత్ కథావరణం

మాతంగి

విరసం కథా వర్క్‌షాపుల వల్లే బాసిత్ కథకుడయ్యాడు. కల్పనా సాహిత్య పఠనం, దాని గురించిన చర్చలు మానవ జీవితాన్ని నింపాదిగా అర్థం చేసుకోడానికి దోహపడతాయి. జీవిత వైశాల్యాన్ని చూపిస్తాయి. బహుశా మన జీవితమే మనకెంతో విశాలంగా అర్థమయ్యేలా చేస్తాయి. చాలా దూరం నుంచి.. దగ్గిరి నుంచీ, చాలా సూక్ష్మం నుంచి.. స్థూలం నుంచీ మనకు జీవన దర్శనం చేసే లక్షణం ఏదో కథలకు, నవలలకు ఉంటుందనుకుంటాను.

అలా వాటి గురించి ఆలోచించడానికే తీరిక చేసుకొని వెళ్లి వర్క్‌షాపుల్లో కూచోవడం, కథల్లోని జీవితాన్ని శిల్పంలోంచి, దృక్పథంలోంచి తరచి చూడటం దానికదే ఒక రచనా సంవిధానం. బాసిత్ అలా కథకుడయ్యాడు. ఇటీవల వర్క్‌షాపులు కుంటుపడటం వల్లేమో ఆయన మామూలుగా ఇతర ప్రక్రియల్లోకి, పనుల్లోకి వెళ్లిపోయాడు. రాసిన ఆరు కథలూ చిన్న పుస్తకమేశాడు. దీని పేరు 'మిగిలేటోళ్లు'

మిగిలేటోళ్లు
బాసిత్ కథలు
ప్రచురణ : విరసం, ప్రచురణ : 2014,
పేజీలు : 87, వెల : రూ. 50/-

ఈ సంపుటిలోని నాలుగు కథల్లో గొప్ప ముస్లిం వాతావరణం ఉన్నది. ముస్లిం జీవిత కల్లోలాలు, కన్నీటి వ్యథలు, ఉర్దూ భాషా సౌరభాలు, అందులో కలగలసి ఉన్న విషాదాలూ ఎన్నో ఉన్నాయి. ఇది ఈ సంపుటిలోని ప్రత్యేకత. ఈ జీవితావరణకు దూరంగా ఉన్న వాళ్లకు ఆయన ఇవన్నీ అందించినందుకు అభినందించాలి. ఒక గొప్ప జీవితానుభవాన్ని ప్రగతిశీల దృక్పథం వెలుగులో ఇతరులకు అందించడంలో ఆయన విజయం సాధించాడు. ఈ కథలు శిల్పపరంగా ఇంతకంటే ఇంకా బాగా రాసి ఉండవచ్చని ఎవరికైనా అనిపించవచ్చు. నిజమే. ఆ రకంగా బాసిత్ అందుకోవాల్సిన రచనా నైపుణ్యాలు ఉన్నాయి. కానీ అంతమాత్రాన ఈ కథల ప్రభావం మన మీద తక్కువగా ఉంటుందని అనలేం. చాలా జాగ్రత్తగా ఈ కథలను మలిచాడని కూడా మనకు తెలుస్తూ ఉంటుంది. ఆ రకంగా బాసిత్‌కు కథా శిల్పమంటే ఏమిటో తెలుసని ఈ కథలు నమ్మకాన్ని ఇస్తాయి.

ఇందులోని అబ్బా అనే కథ నిర్దిష్టంగా తెలంగాణ ముస్లిం జన జీవితాన్ని చిత్రించింది. కథకుడి తండ్రి అనుభవాన్ని చెప్పిన కత ఇది. వివేకవంతుడైన ఆ తరం మనిషి వ్యక్తిగత, సామాజిక జీవితం నుంచి మనకు అప్పటి పరిస్థితులు తెలుస్తాయి. ఆ తండ్రి పాత్ర గ్రామీణ జీవన వివేకంలోని లోతులను గుర్తు చేస్తుంది. జీవన సంఘర్షణలోంచి పట్టుబడే అవగాహన అది.

ఆ తండ్రిని కొడుకు ఓసారి 'మనసు అంటే ఏంది' అని అడిగాడు.

దానికి ఆయన 'తోటి మనుషుల గురించి ఆలోచించే మెదడే మనసు' అంటాడు. ఆయన తన అవగాహన వల్ల, ప్రవర్తన వల్ల పుట్టుకతో వచ్చిన గుర్తింపులన్నీ అలా ఉండగా 'జానమ్మ్రదు' అనే మనిషి గుర్తింపు పొందుతాడు. బిడ్డలకూ అదే ఇచ్చిపోతాడు. ఈ కథ చదువుతోంటే మన ఇండ్లల్లో, ఊళ్లలో ఇలాంటి వివేకవంతమైన, ప్రేమాస్పదమైన లౌకిక మానవులు గుర్తుకు వస్తారు. ఇలాంటి వాళ్ల గురించిన మన అనుభవాన్ని ఈ కథ మరింత అర్థవంతం చేస్తుంది.

సరిగ్గా ఇలాంటి పాత్రకు మరో పార్శ్వం ఈద్ నమాజ్‌లోని ముస్లిం రైతు. ఒక రకంగా మొదటి కంటే మరింత లోతైన కథ ఇది. మతానికి, మనిషికి, శ్రమకు ఉన్న సంబంధాన్ని చాలా గొప్పగా చిత్రించిన కథ ఇది.

పండగనాడు సంప్రదాయబద్ధంగా నమాజుకు వెళతాడు. అక్కడ మత పెద్ద ధర్మం గురించి, స్వర్గం గురించి ప్రసంగిస్తుంటాడు. అప్పుడు అక్కడ ఒక రకమైన పారమార్థిక వాతావరణం ఉంటుందని అనుకుంటాం. కానీ నిజం కాదు. అక్కడ రక్త మాంసాలు, కష్టసుఖాలు ఉండే మామూలు సహజ మానవులు ఉంటారు. నిత్యం వాటితో సతమతమవు తుంటారు. వాళ్ల జీవితం గడ్డు వాస్తవం. అందరి మాటల్లో, మనుసుల్లో ఇదే ఉంటుంది. ఈ ప్రధాన పాత్రకు అక్కడి ఖురాన్ ప్రవచనాలు ఏవీ మనసుకు ఎక్కవు. చేలు చెలకలు, పంటలు ఎట్ల ఉండింది, ఏ పనులు చేయాల్సిందీ ఆయనలో రొద పెడుతూ ఉంటాయి. మానవ జీవితంలోని వాస్తవికత ఎంత బలిమైందో, అందునా జీవించడమంటే కష్టం చేసుకోవడమే అనే వివేకవంతమైన పల్లెటూరి మనుషుల వ్యక్తిత్వం ఎలా ఉంటుందో ఈ కథ అద్భుతంగా చిత్రించింది.

ఈ రెండు పురుష పాత్రలకు గొప్ప కాంట్రాస్ట్‌లో సైదాబీ తాయమ్మ కథ నడుస్తుంది. ఈ మూడు కథల వల్లే బాసిత్ కథావరణంలోని విస్తృతి మనకు అర్థమవుతుంది. సైదాబీ మనిషిగా

శ్రామిక జన విముక్తికి దిక్సూచి

సత్యం, కె.జి. సత్యమూర్తి

(చైనా శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవానికి 16 మే 2016 నాటికి యాభై ఏళ్లు. అలాగే రాబోయే మూడు నాలుగేళ్లలో బోల్షివిక్ విప్లవం వందేళ్లు, మార్క్స్ 200 జయంతి, చైనా విప్లవానికి 70 ఏళ్లు, నక్సల్బరీ యాభై ఏళ్లు, విరసం యాభై ఏళ్ల వంటి చారిత్రక సందర్భాలు రాబోతున్నాయి. వీటిని పురస్కరించుకొని మార్క్సిస్టు సిద్ధాంత, రాజకీయ అధ్యయనంలో భాగంగా విరసం 'సోషలిజమే ప్రత్యామ్నాయం' అనే నినాదాన్ని ఇచ్చింది. దీని గురించిన విరసం కార్యదర్శి ఓ చిన్న నోట్ అరుణతార ఏప్రిల్ 2016 సంచికలో రాశారు. అప్పటి నుంచి విప్లవ సిద్ధాంత, సృజనాత్మక సాహిత్య పరిచయ వ్యాసాలు అరుణతారలో అచ్చేస్తున్నాం. అలాంటి రచనలు అరుణతారలో ఎప్పుడూ వచ్చేవే అయినా ఈ సందర్భంలో ప్రత్యేకంగా వస్తున్నాయి. గమనించే ఉంటారు. ఈ మూడు నాలుగేళ్ల ఇలాంటి రచనలకు అరుణతారలో మరింత ప్రాధాన్యత ఇద్దామనుకున్నాం. విరసం అంతర్జాల పత్రికలో కూడా ఈ తరహా వ్యాసాలు అచ్చవుతున్నాయి. అక్కడ 'సోషలిజమే ప్రత్యామ్నాయం' అనే శీర్షిక కింద వస్తున్నాయి. కాబట్టి అరుణతారలో కూడా ఇక నుంచి ఇలాంటి వ్యాసాలకు ఇదే శీర్షిక ఇద్దామనుకుంటున్నాం. మార్క్సిస్టు మౌలిక రచనల పరిచయం, అనువాదం, ప్రపంచ విప్లవోద్యమాల విశ్లేషణలు, మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత రేఖలు, ఆయా విప్లవాల నేపథ్యంలో వచ్చిన సృజనాత్మక సాహిత్య పరిచయాలు ఈ శీర్షికకు రాసి పంపమని మనవి. - సం.)

కమ్యూనిస్టు ప్రణాళిక తొలిసారిగా ప్రచురితమై నేటికి 168 సంవత్సరాలు. ఈ 168 సంవత్సరాలలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం అనేక ఒడిదుడుకులతో ముందుకు సాగుతోంది. ప్రపంచ వ్యాపితంగా కార్మిక వర్గ స్థావరాలన్నీ కూలిపోయి ప్రపంచ విప్లవం తిరిగి ఆరంభమైన శకంలో మనమున్నాం. కమ్యూనిస్టు ప్రణాళికను ముందెన్నడు లేని విధంగా అధ్యయనం చేయాల్సిన అవశ్యకత ఈనాటిది. 1981 జూలై 'రాడికల్ మార్చ్'లో ప్రచురితమైన కమ్యూనిస్టు ప్రణాళిక పరిచయ వ్యాసమిది.

1848కు పూర్వం సోషలిస్టు ఉద్యమం గందరగోళంగా ఉండేది. అతి సాహసిక, అవకాశ ధోరణులతో కలగాపులగంగా ఉండేది. చీకట్లో తడుములాటగా ఉండేది.

ఈ పరిస్థితులలో కారల్‌మార్క్స్, ఏంగెల్సులు రచించిన "కమ్యూనిస్టు ప్రణాళిక" శాస్త్రీయ సోషలిజానికి పునాది వేసింది. మహావృక్షంగా ప్రపంచవ్యాపితంగా అభివృద్ధి చెందిన విప్లవ కార్మికోద్యమానికి కమ్యూనిస్టు ప్రణాళిక "విత్తనం" లాంటిది. అది శ్రామికి జన విముక్తికి దిక్సూచి.

1847 డిశంబర్‌లో అంతర్జాతీయ కార్మిక సమాఖ్య అయిన కమ్యూనిస్టు లీగ్ ప్రణాళికను రూపొందించే బాధ్యతను మార్క్స్, ఏంగెల్స్‌లకు అప్పజెప్పింది. 1848 ఫిబ్రవరిలో లండన్‌లో కమ్యూనిస్టు ప్రణాళిక తొలిసారిగా ప్రచురించబడింది.

ప్రణాళికలో ఉన్న మూలభావాన్ని ఏంగెల్స్ ఇలా వివరించారు. (1) ప్రతి చారిత్రక శకంలోను ఆర్థిక ఉత్పత్తి విధానం. ఆ విధానం నుండి తప్పనిసరిగా ఉత్పన్నమయ్యే సామాజిక వ్యవస్థను కలిపి ఆ శకం యొక్క రాజకీయ, సాంఘిక, తదితర చరిత్రకు పునాదిగా ఉంటుంది. (2) ఆదిమ సమాజ వ్యవస్థ తరువాత నడిచిన చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రే. (3) బూర్జువా వర్గంపై (పెట్టుబడి దారీ వర్గంపై) కార్మిక వర్గం చేసే విప్లవం తన వర్గాన్నే గాక మొత్తం

బతకడానికి ఎంతో పోరాటం చేయాల్సి వస్తుంది. మతాచారాలు, కట్టుబాట్లు, పెద్ద మనుషుల వ్యవహారాలు ... అన్నీ కాదనుకోక తప్పదు. ఇవన్నీ మతానికి, మగవాడికి సంబంధించినవి కూడా. ఈ స్పష్టత ఆమెకు ఎంత బాగా ఉంటుందంటే... బాసిత్ ఈ మూడు కథల్లోని మూడు పాత్రలను చాలా మామూలు మనుషులుగా చిత్రించాడు. అందువల్ల సైదాబీ ఆలోచనలు, వైఖరులు అన్నీ జీవితంలోంచి వచ్చినవే. అయితే అనేక సామాజిక కారణాల వల్ల జీవితానికి ఉండే పరిమితులను ఆమె కాదంటుంది. అందు వల్ల ఆమె కథలోకి వచ్చింది. మనల్ని కదిలిస్తోంది. జీవితాన్ని ఉన్నదున్నట్లు రాయాలనే మోజు ప్రదర్శించే రచయితలూ మన దగ్గరుంటారు. కానీ అది ఉన్నదున్నట్లు ఉండదు. ఉన్నదాంతో మనుషులు ఏదో ఘర్షణ పడుతుంటారు. ఇంకేదో కావాలని తన్లాడుతుంటారు. తమ ఆలోచనారీతుల వల్ల, సంసిద్ధత వల్ల సమాజానికి భిన్నమైన వైఖరులు తీసుకుంటూ ఉంటారు. అందులో మంచి చెడుల వివేచనేగాక, ఉన్నదానికంటే భిన్నమైన, ప్రగతిదాయకమైన వైఖరులూ ఉంటాయి. అందువల్ల సైదాబీ మనకు నచ్చుతుంది.

ఈ సంపుటిలో ఇంకో మూడు మంచి కథలు ఉన్నప్పటికీ ఇప్పుడు చెప్పినవి చాలా విశిష్టమైనవి. జీవితానుభవాన్ని ప్రమాణంగా తీసుకొని, ప్రగతిశీల విప్లవకర దృక్పథంలో ఎలా కథలు రాయవచ్చు.. మామూలు మనుషుల జీవితంలోని వైరుధ్యాలను ఎలా అర్థం చేసుకోవచ్చు.. అనే వైపు నుంచి కూడా ఈ కథలు చాలా మంచివి.

చివరగా ఓ మాట. మన సాహిత్యంలో జీవితమన్నా, పాత్రలన్నా, వాతావరణమన్నా, ఉపయోగించే భాష అన్నా తొంభై తొమ్మిది శాతం హిందూ నేపథ్యానివే. ప్రగతిశీల కథల్లోనూ ముస్లిం నేపథ్యం తగినంత రాకపోవడం చాలా వెలితి కాదా? పైగా ఇప్పుడున్న వాతావరణంలో తప్పక ముస్లిం సాంస్కృతిక నేపథ్యం, ఆ సౌందర్యం, ఆ వైవిధ్యం ఉన్న సాహిత్యం అవసరం చాలా చాలా ఉన్నది. ఇలాంటి అవసరాన్ని విప్లవ దృక్పథంతో గొప్పగా తీర్చగల శక్తి బాసిత్‌కు ఉన్నదని ఈ కథలు నిరూపిస్తున్నాయి. ఆయన నుంచి ఇట్లాంటి మరిన్ని కథల్ని మనం ఆశించవచ్చు.

సమాజాన్నంతటినీ దోపిడీ పీడనాల నుండి, వర్గపోరాటాల నుండి శాశ్వతంగా విముక్తి చేస్తుంది.

కమ్యూనిస్టు ప్రణాళిక గురించి లెనిన్ ఇలా అన్నారు : ప్రణాళికలో మహా మేధావులకు సహజంగా ఉండే స్పష్టత ఉంది. ప్రజ్ఞ ఉంది. ఈ గ్రంథం (1) నూతన ప్రపంచ దృక్పథాన్ని స్థూల రేఖతో ఆవిష్కరించింది. (2) సామాజిక జీవితంతో సహా మానవుని జీవిత రంగాలన్నింటినీ, ఆసాంతం భౌతికవాద దృష్టితో పర్యావలోకించింది. (3) గతితార్కిక దృక్పథమే సమగ్రమైన, ప్రగాఢమైన అభివృద్ధి సిద్ధాంతమని స్పష్టం చేసింది. (4) వర్గపోరాటానికి పిలుపునిచ్చింది. (5) కార్మికవర్గమే నూతన కమ్యూనిస్టు సమాజ సృష్టికర్తని ప్రకటించింది.

"కమ్యూనిస్టు ప్రణాళిక" నాలుగు భాగాలుగా ఉంది: 1. బూర్జువాలూ - కార్మికులూ, 2. కార్మికులూ - కమ్యూనిస్టులూ, 3. సోషలిస్టు, కమ్యూనిస్టు సారస్వతం, 4. ఈ (ఆ) నాటి ప్రతిపక్ష పార్టీల పట్ల కమ్యూనిస్టుల వైఖరి.

"యూరప్‌ను ఒక భూతం ఆవహించింది. అది కమ్యూనిజం అనే భూతం" అనే వాక్యాలతో ఈ రచన ప్రారంభమవుతుంది. "కమ్యూనిస్టులు తమ దృక్పథాన్ని, తమ లక్ష్యాలను, తమ ధోరణులను యావత్ ప్రపంచం ఎదుట ప్రకటించి కమ్యూనిస్టు భూతమనే కాకమ్మ కథను ఎదుర్కోవలసిన సమయం ఆసన్నము అయిందని ప్రణాళిక ప్రకటించింది.

మొదటి భాగం "ఇంతవరకు నడిచిన సమాజ చరిత్రంతా వర్గపోరాటాల చరిత్ర" అనే అంశంతో ప్రారంభమవుతుంది. ఆదాయ సమాజ వ్యవస్థ తరువాత సమాజంలో వర్గాలు ఏర్పడ్డాయి. లిఖిత చరిత్రంతా ప్రధానంగా బానిస యజమానులు - బానిసలూ, భూస్వామ్య ప్రభువులూ - అర్థ బానిసలుగా ఉన్న రైతులు, పెట్టుబడిదారులు - కార్మికుల మధ్య చెలరేగిన వర్గపోరాటాల చరిత్రే.

ప్రణాళిక : బూర్జువా వర్గం పుట్టుక, అభివృద్ధి, పతనం అనే అంశాలను మొదటి భాగంలో వివరించింది. ఆ వర్గం పుట్టుకకు, అభివృద్ధికి, పతనానికి గల భౌతిక కారణాలను వివరించింది. బూర్జువా వర్గంపై కార్మిక వర్గ విజయం తప్పనిసరి అని నిర్ధారించింది.

భూస్వామ్య సమాజపు శిథిలాల నుండి ఆధునిక బూర్జువా సమాజం ఉద్భవించింది. మధ్య యుగాల్లోని భూస్వామ్యదాసుల (అర్థ బానిసల) నుండి ఆనాటి పట్టణాలలోని చేతి పనివాళ్ళూ, వర్తకులూ ఉద్భవించారు. వీరు భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా పోరాడి ఎంతో కొంత స్వేచ్ఛ సంపాదించుకున్నారు. వీరి నుండే తొలి బూర్జువాలు మొలకెత్తారు.

ఏ ఉత్పత్తి సాధనాలను, (యంత్రాలు, పనిముట్లు, పంటలు పండించే భూములు, గనులు వగైరా) మారకపు సాధనాలను (బూర్జువా సమాజంలో డబ్బే మారకపు సాధనం) పునాదిగా వినియోగించుకొని బూర్జువా వర్గం అభివృద్ధి చెందిందో ఆ సాధనాలు భూస్వామ్య సమాజంలో ఉద్భవించాయి. ఆ సాధనాలు క్రమంగా అభివృద్ధి చెందుతూ ఒకానొక దశకు చేరుకోవడంతో భూస్వామ్య ఆస్తి సంబంధాలకు, అప్పటికే అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తులకు మధ్య (ఉత్పత్తి సాధనాలు, వాటిని ఉపయోగించేవారు, వారి పనితనం కలిసి ఉత్పత్తి శక్తులు) వైరుధ్యం ఏర్పడింది. బూర్జువా వర్గం ఆ ఉత్పత్తి సంబంధాలను (ఉత్పత్తి సాధనాలతో గల సంబంధం ఉత్పత్తి సంబంధం) బద్దలు కొట్టి సమాజ పురోగమనానికి దోహదం చేసింది. క్రయ విక్రయ స్వేచ్ఛను అమలుకు తెచ్చింది. దాని వెంట దానికి అనుగుణమైన రాజకీయ, సామాజిక వ్యవస్థ ఆవిర్భవించింది. ఇలా బూర్జువా వర్గం ఆర్థిక రాజకీయ పెత్తనాన్ని చేపట్టింది. అమెరికా ఖండం కనుగొనడంతో, సముద్ర మార్గాలు కనిపెట్టడంతో తొలి బూర్జువాల అభివృద్ధికి మంచి అవకాశాలు లభించాయి. మార్కెట్ విస్తరించడంతో సరుకుల గిరాకీ పెరిగింది. కార్ఖానాలు చేస్తున్న ఉత్పత్తి చాలా లేదు. ఆవిరి యంత్రాలు కనిపెట్టబడ్డాయి. కార్ఖానాలు పోయి, వాటి స్థానంలో బ్రహ్మాండమయిన ఆధునిక పరిశ్రమలు వచ్చాయి. ఆధునిక పరిశ్రమ ప్రపంచ మార్కెట్టును స్థాపించింది.

చరిత్రలో బూర్జువా వర్గం అత్యంత విప్లవకరమైన పాత్ర వహించింది. అది దాని పూర్వీకులు సాధించిన విజయాలను తలదన్నే అద్భుతమైన కార్యాలను అన్ని రంగాల్లోనూ సాధించింది. బ్రహ్మాండమైన విస్తారమైన ఉత్పత్తి శక్తులను సృష్టించింది.

కాని బూర్జువా సమాజం సృష్టించిన ఉత్పత్తి సాధనాలు, మారకపు సాధనాలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడంతో బూర్జువా వర్గం "తన మంత్ర శక్తితో సృష్టించిన భూతాలను తానే అదుపులో పెట్టుకోలేని మాంత్రికుని వలె దురవస్థలో పడింది." ఉత్పత్తి సంబంధాలు; ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఆటంకమయ్యాయి. ఆర్థిక సంక్షోభాలు పెరిగిపోవడం, ఉత్పత్తి శక్తులతో పెద్ద భాగాన్ని నాశనం చేయడం, ఉత్పత్తి అయిన సరుకులను నాశనం చేయడం ప్రారంభమయింది. బూర్జువా వర్గం సమాజ పురోగమనానికి ప్రతిబంధకమయింది.

"బూర్జువా వర్గం తనను నాశనం చేయగల ఆయుధాలను మాత్రమే కాదు, ఆ ఆయుధాలను ధరించే మనుష్యులను కూడా అది సృష్టించింది. ఆ మనుష్యులే ఆధునిక కార్మిక వర్గం".

ఆధునిక కార్మికవర్గం బూర్జువావర్గం సృష్టి. కార్మిక వర్గం బజారులో ఒక సరుకు. అది యంత్రానికి బానిస. దానికి ఆస్తి లేదు. అత్యంత విప్లవకర వర్గం. దాని పుట్టుకతోనే బూర్జువా వర్గంతో పోరాటం ప్రారంభమవుతుంది. ప్రతి వర్గపోరాటమూ ఒక రాజకీయ పోరాటమే. ఏ పునాదుల మీద బూర్జువా వర్గం వస్తు సంపదను ఉత్పత్తి చేసి సొంత పరుచుకున్నదో ఆ పునాదులనే ఆధునిక పారిశ్రామికాభివృద్ధి కూల్చివేస్తుంది. ఇందువల్ల బూర్జువా వర్గం పతనమూ అనివార్యమే.

కార్మిక వర్గ విప్లవ చారిత్రక ప్రాముఖ్యతను "ప్రణాళిక" ఇలా స్పష్టపరిచింది. "చరిత్రలో ఇంత వరకు జరిగిన ఉద్యమాలన్నీ అల్ప సంఖ్యాకుల ఉద్యమాలు, లేదా అల్ప సంఖ్యాకుల ప్రయోజనాల కోసం జరిగిన ఉద్యమాలు. ఈనాటి కార్మిక వర్గ ఉద్యమం అత్యధిక సంఖ్యాకుల ప్రయోజనాల కొరకు అత్యధిక సంఖ్యాకులు చైతన్యయుతంగా స్వతంత్రంగా నడిపే ఉద్యమం."

ప్రణాళిక రెండవ భాగంలో మొత్తం కార్మిక వర్గంతో కమ్యూనిస్టుల సంబంధం ఏ విధంగా ఉంటుంది? అనే ప్రశ్నకు

ప్రణాళిక ఇలా సమాధానమిచ్చింది. "కార్మిక వర్గ సమిష్టి ప్రయోజనాలకు భిన్నంగా, విడిగా కమ్యూనిస్టులకు వేరే ప్రయోజనాలు లేవు."

కమ్యూనిస్టుల తక్షణ లక్ష్యం: కార్మికులను ఒక వర్గంగా సమీకరించడం, బూర్జువా ఆధిపత్యాన్ని కూలదోయడం, కార్మిక వర్గం రాజకీయాధికారాన్ని కైవసం చేసుకోవడం."

ప్రపంచాన్నంతటినీ మరమ్మత్తు చేయదలచిన ఏ మహానుభావుడో సృష్టించిన సూత్రాల మీద ఆధారపడి కమ్యూనిస్టు సిద్ధాంతం లేదు. ఈ సిద్ధాంతం వాస్తవికమైన వర్గ పోరాటాల నుండి, మన కళ్ళ ముందు జరుగుతున్న చారిత్రక మార్పుల నుండి తలెత్తుతున్న వాస్తవ సంబంధాల వాస్తవ వ్యక్తీకరణే.

కమ్యూనిస్టు సిద్ధాంతం యొక్క ప్రత్యేక లక్షణం బూర్జువా ఆస్తిని రద్దు చేయడం. బూర్జువా ఆస్తి అంటే పెట్టుబడి. పెట్టుబడి సమైక్య కృషి ఫలితం. అందువల్ల అది వ్యక్తి యొక్క శక్తి కాదు. అది ఒక సామాజిక శక్తి. పెట్టుబడిని సమిష్టి ఆస్తిగా మార్చినప్పుడు అది సమాజంలోని సభ్యులందరి ఆస్థిగా మారుతుంది. ఆస్థి తన వర్గ స్వభావాన్ని కోల్పోతుంది. కమ్యూనిస్టు సమాజంలో కూడ బెట్టిన శ్రమ (పెట్టుబడి) శ్రమపడే వారి జీవితాన్ని సంపన్నం చేయడానికి సాధనమవుతుంది.

బూర్జువా సమాజంలో పెట్టుబడికి స్వాతంత్ర్యం, వ్యక్తిత్వం ఉంటాయి గానీ, ప్రాణం గల మనిషికి స్వాతంత్ర్యం ఉండదు. వ్యక్తిత్వమూ ఉండదు. కమ్యూనిస్టుల లక్ష్యం నిస్సందేహంగా బూర్జువా వ్యక్తిత్వాన్ని, బూర్జువా స్వాతంత్ర్యాన్ని, బూర్జువా స్వేచ్ఛను రద్దు చేయడమే.

బూర్జువా స్వేచ్ఛ అంటే వ్యాపారానికి స్వేచ్ఛ, క్రయ విక్రయాలకు స్వేచ్ఛ. ఈ స్వేచ్ఛను రద్దు చేయవలసిందే.

స్వేచ్ఛ, సంస్కృతి, న్యాయశాస్త్రం, నీతి సూత్రాలు - వాటి గురించి బూర్జువా వర్గం వ్యక్తం చేసే భావాలు బూర్జువా వర్గ అస్తిత్వానికి అవసరమైన ఆర్థిక నియమాల చేత నిర్ణయించబడిన భావాలే. అవి ప్రకృతి సిద్ధమూ, తర్కబద్ధమూ అయిన నిత్యసత్యాలు కావు.

కమ్యూనిజం మీద బూర్జువా వర్గానికి గల ఆరోపణలను, ఆక్షేపణలను ప్రణాళిక అనితర సాధ్యమైన రీతిలో తూర్పార బట్టింది. అవహేళన చేసింది. వివాహం గురించి, కుటుంబం గురించి, విద్య గురించి, స్త్రీల గురించి ఇంకా ఇతర విషయాల గురించి కమ్యూనిస్టులపై బూర్జువాలు వేసే అపనిందలను తుత్తునియలు చేసింది.

రాజ్యాంగ యంత్రం (సైనికులు, పోలీసులు, చట్టాలు, కోర్టులు, జైళ్ళు వగైరా) గురించి 'కమ్యూనిస్టు ప్రణాళిక' ఇలా నిర్వచించింది. "రాజ్యాంగ యంత్రం ఒక వర్గాన్ని పీడించడానికి మరొక వర్గం ఉపయోగించే సాధనం మాత్రమే."

"కార్మిక వర్గ విప్లవంలో మొదటి మెట్టు కార్మిక వర్గం పరిపాలక వర్గం కావడం. ఉత్పత్తి సాధనాలను కార్మిక వర్గం స్వాధీనం చేసుకుని ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయడం. సమాజ అభివృద్ధి క్రమంలో వర్గ విభేదాలు అంతరించినపుడు ప్రభుత్వాధికారం రాజకీయ స్వభావాన్ని కోల్పోతుంది. కాలక్రమంలో కార్మిక వర్గం తన వర్గాధిపత్యాన్ని రద్దు చేసుకుంటుంది. వర్గ సమాజ స్థానంలో వర్గరహిత సమాజం ఆవిర్భవిస్తుంది. ప్రతి ఒక్కడూ స్వేచ్ఛగా అభివృద్ధి చెందినపుడే అందరూ స్వేచ్ఛగా అభివృద్ధి చెందగల సమాజం అది."

ప్రణాళిక మూడవ భాగంలో అభివృద్ధి నిరోధక సోషలిస్టు సిద్ధాంతాలను మార్క్స్, ఏంగెల్స్‌లు తీవ్రంగా విమర్శించారు. అవి (1) భూస్వామ్య సోషలిజం (2) పెటీ బూర్జువా సోషలిజం (3) జర్మన్ సోషలిజం లేక "అసలైన, సిసలైన" సోషలిజం. ఇవిగాక బూర్జువా సోషలిజాన్ని, ఊహాజనిత సోషలిజాన్ని, ఊహాజనిత కమ్యూనిజాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. ఆ సిద్ధాంతాల వర్గ స్వభావాన్ని బయట పెట్టారు.

రాజ్యాధికారాన్ని కోల్పోయిన భూస్వామ్యవర్గాలు బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని కూడగట్టేందుకు ముందుకు తీసుక వచ్చిన సిద్ధాంతమే భూస్వామ్య సోషలిజం. ఇది "సగం ఏడుపు, సగం ఎక్కిరింత, సగం గతకాలం ప్రతిధ్వనీ, సగం భవిష్యత్ అంటే భయం." రాజకీయ ఆచరణలో ఈ భూస్వామ్య సోషలిస్టులు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నిలిచారు. నిర్బంధ శాసనాలన్నింటినీ బలపరిచారు.

కార్మిక వర్గానికి బూర్జువా వర్గానికి మధ్య ఊగిసలాడే పెటీబూర్జువా వర్గం ప్రతిపాదించిన సోషలిజమే పెటీ బూర్జువా సోషలిజం. ఇది పెట్టుబడిదారీ విధానంలో దోపిడీ దౌర్జన్యాలను బహిర్గతం చేయగల్గింది. కానీ దానికి నిర్మాణాత్మక లక్ష్యాలు లేవు. పాత ఉత్పత్తి సాధనాలను పాత సమాజాన్ని తిరిగి స్థాపించడం దాని లక్ష్యం.

జర్మన్ సోషలిజం లేక 'అసలైన, సిసలైన సోషలిజం' జర్మన్ బూర్జువా వర్గాన్ని దెబ్బతీయడానికి జర్మన్ భూస్వామ్య ప్రభుత్వాలు ఉపయోగించిన ఒక ఆయుధం. జర్మన్‌లోని అభివృద్ధి నిరోధక పెటీ బూర్జువా ప్రయోజనాలకు ఇది ప్రత్యక్ష ప్రాతినిధ్యం వహించింది. జర్మన్ జాతి ఆదర్శజాతి అని, జర్మన్ పెటీ బూర్జువా వర్గం కల్తీ లేని మానవులనీ ఇది ప్రచారం చేసింది.

ఒకవైపు బూర్జువా దోపిడీ విధానాలను కట్టుదిట్టంగా కొనసాగిస్తూనే మరొకవైపు సంస్కరణలను ప్రవేశపెట్టాలని వాదించిన సోషలిజం బూర్జువా సోషలిజం. బూర్జువా వర్గం ఉన్నది కార్మిక వర్గ శ్రేయస్సు కోసమేనని దీని ప్రచారం.

కార్మిక వర్గానికి బూర్జువా వర్గానికి మధ్య వర్గ పోరాటం ఇంకా అభివృద్ధి కాని దశలో ఊహాజనిత సోషలిజం, ఊహాజనిత కమ్యూనిజం ఆవిర్భవించింది. కార్మిక వర్గ విప్లవ కార్యకలాపాలను ఈ సిద్ధాంతం వ్యతిరేకిస్తుంది. ఆదర్శప్రాయమైన చిన్న చిన్న ప్రయోగాల ద్వారా చివరకు సమాజాన్ని మార్పు చేయవచ్చునని దీని వాదన. పెట్టుబడిదారీ సమాజాన్ని విమర్శించడంలో ఈ సిద్ధాంతం గణనీయమైన పాత్ర వహించినా వర్గపోరాటాలు అభివృద్ధి అయ్యే కొద్దీ అది కార్మిక వర్గ వ్యతిరేక వైఖరిని చేపట్టింది.

మార్క్స్, ఏంగెల్స్‌ల కాలంలో చలామణిలో ఉన్న అభివృద్ధి నిరోధక సోషలిస్టు సిద్ధాంతాలు నేడు కూడా రూప భేదంతో ప్రచారంలో ఉండటం చూస్తాం.

ఆ పది టీఎంసీలు తాగడానికేనా?

పాణి

శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 10 టీఎంసీల నీరు గుంటూరు, ప్రకాశం జిల్లాల తాగు నీటి అవసరాలకు తీసకపోతారట అనే వార్త జూలై 27వ తేదీ సాయంకాలమే వచ్చింది. రాత్రి 9 గంటల కల్లా జీవో విడుదలైందన్నారు. 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి నీళ్లు కిందికి తీసుకపోవడం మొదలైంది. ఆగస్టు 1వరకు రోజుకు 6 వేల క్యూసెక్కుల ప్రకారం, ఆ తర్వాత మరో 7 రోజులు రోజుకు 13 వేల క్యూసెక్కుల ప్రకారం తరలించుకపోతారు.

ఇది కొత్తేం కాదు. శ్రీశైలం రిజర్వాయర్‌లో నీళ్లు వచ్చీ రాకముందే కిందికి తరలించుకపోవడం ఆనవాయితీ. కోస్తా ప్రాంతానికి తాగు నీటి సమస్య వచ్చిందని ఇంత హడావిడిగా స్పందించిన ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ ఇతర ప్రాంతంలోనైనా తాగు నీటి సమస్య వస్తే ఇలాగే స్పందించాలి కదా? నీటి వినియోగంలో తాగు నీరు అత్యంత ప్రధానం, ఆ తర్వాతే వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు. అలాగే ఒక ప్రాంతపు తాగు నీటి సమస్యను మరో ప్రాంతపు తాగు నీటి సమస్యతో పోల్చాల్సిన పని కూడా లేదు. అనంతపురం, కర్నూలు పశ్చిమ ప్రాంతవాసులకైతే బిందెడు మంచి నీళ్ల కోసం నాలుగైదు మైళ్ల దూరం నడిచి పోవడం అలవాటు. అక్కడికీ దొరక్కపోతే ఇళ్లూ, ఊళ్లూ వదిలేసి వలస పోతారు. కృష్ణా, గుంటూరు జిల్లాలవాళ్లకు ఈ పనులు కష్టం కావచ్చు. కాబట్టి వాళ్లకు వెంటనే తాగు నీరు సప్లై చేయాలని ప్రభుత్వం అనుకుంటుంది. అంత మాత్రాన ఆ ప్రాంత ప్రజల మీద ప్రభుత్వాలకు అపారమైన ప్రేమ ఏదో ఉందని భ్రమపడాల్సిన పని లేదు. ఏ ప్రాంత ప్రజలపట్లనైనా ప్రభుత్వాలు ప్రభుత్వాల్లాగే ఉంటాయి. వాళ్లను దుంప నాశనం చేసే పనులేవో చేస్తునే ఉంటాయి. కాకపోతే ఉమ్మడి సంపద అయిన నీళ్ల పంపిణీ దగ్గర అభివృద్ధి చెందిన ప్రాంతాల పాలకవర్గాలు మొదటి నుంచీ అప్రజాస్వామిక పద్ధతులు పాటిస్తూ వచ్చాయి. అవి ఆనవాయితీగా మారాయి. ఒక్కోసారి వాటికి తగినట్లు చట్టాలను, జీవోలను కూడా తయారు చేస్తారు. చాలా సార్లు ఏ చట్టాలూ, పద్ధతులూ అక్కర్లేకుండా ఆనవాయితీగా కొన్ని పనులు చేసుకుంటూపోతారు. అప్పుడవి మామూలు విషయాలవుతాయి. తప్పుపట్టేందుకు ఏముంది అన్నట్లు తయారవుతాయి.

శ్రీశైలం జలాశయం నుంచి నీరు తరలించుకొనిపోవడం అలాంటిదే. అట్లని కింది ప్రాంతాలకు శ్రీశైలం నీళ్ల మీద హక్కు లేదని కాదు. రాయలసీమ వాళ్లకెంత ఉందో అంతే ఉంటుంది. నీళ్ల మీద అన్ని ప్రాంతాలకు సమాన హక్కులుంటాయనే ఎరుకలేకపోవడమే అసలు సమస్య. అభివృద్ధి చెందిన ప్రాంతాల నుంచే ఈ సమస్య తలెత్తుతూ ఉంటుంది.

అందువల్ల శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీళ్ల తరలింపు మొదటి నుంచీ సమస్యాత్మకం. కృష్ణా ప్రవాహం తక్కువగా ఉన్నప్పుడు జూలై, ఆగస్టు నెలల్లో ఇది కాస్త చర్చనీయాంశమవుతుంది. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోరు. ఈ మధ్య రాయలసీమ వాళ్లు ఇలాంటి వాటి గురించి కొంచెం ఆలోచిస్తున్నారు. అందువల్ల ఇదేం పద్ధతి అని అడుగుతున్నారు.

ప్రణాళిక నాల్గవ భాగంలో ఆనాడు ప్రతిపక్ష పార్టీల ఎడల కమ్యూనిస్టులు వహించవలసిన వైఖరి గురించి చర్చించబడింది. కమ్యూనిస్టులు అనుసరించవలసిన "రాజకీయ నడవడి" గురించి ప్రణాళిక ఇలా స్పష్టపరిచింది. "కమ్యూనిస్టులు కార్మిక వర్గం యొక్క తక్షణ లక్ష్యాలు సాధించడానికి, తాత్కాలిక ప్రయోజనాలు అమలుపరచడానికి పోరాటం చేస్తారు. కాని వారు వర్తమాన ఉద్యమంలో ఉద్యమ భవిష్యత్తుకు కూడా ప్రాతినిధ్యం వహిస్తూ ఆ భవిష్యత్తు పట్ల కూడా శ్రద్ధ వహిస్తారు."

"బూర్జువా విప్లవం ఆ వెను వెంటనే వచ్చే కార్మిక వర్గ విప్లవానికి ఉపోద్ఘాతం మాత్రమే." అని ప్రణాళిక స్పష్టం చేసింది.

ముగింపులో కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ కార్మికులకు ఇలా విప్లవ సందేశాన్ని అందించింది. "కమ్యూనిస్టు విప్లవాన్ని చూసి పాలక వర్గాలు గజ గజ వణకనీయండి, కార్మికులకు పోయేదేముంది సంకెళ్ళు తప్ప. వారికి జయించేందుకు ప్రపంచం ఉంది. సకల దేశ కార్మికులారా ఏకం కండి."

కమ్యూనిస్టు ప్రణాళిక ప్రాముఖ్యతను వివరిస్తూ ఏంగెల్స్ ఇలా అన్నాడు. "జీవ శాస్త్ర పరిశోధనలో డార్విన్ పరిణామవాదం ఎంత గొప్పదో, మానవ జీవిత చరిత్రలో మార్క్స్ యొక్క సమాజ పరిణామ వాదం అంత గొప్పది."

కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురించబడి వంద సంవత్సరాలు దాటినా దీనిలో మూల సూత్రాలు మొదట్లో ఎంత సరైనవో ఇప్పుడూ అంతే సరైనవి. "ప్రణాళిక"లోనే సూచించినట్లు దాని మూల సూత్రాలను అన్వయించటంలో దేశ కాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి. మార్క్స్, ఏంగెల్స్‌ల రచన "కమ్యూనిస్టు ప్రణాళిక"ను మనం చదవాలి, చర్చించాలి. అవగాహన చేసుకోవాలి.

ప్రతి మార్క్సిస్టు సంవత్సరానికి ఒకసారి తప్పని సరిగా అధ్యయనం చేయవలసిన గ్రంథం "కమ్యూనిస్టు ప్రణాళిక" అని మావో సూచించారు.

"కమ్యూనిస్టు ప్రణాళిక" మన అవగాహనకు, ఆచరణకు పునాదిగా ఉండాలి అని లెనిన్ ఉద్బోధించాడు.

ఇంతకూ శ్రీశైలం జలాశయం నుంచి కిందికి నీళ్లు తరలించుకపోవడానికి ఏదైనా ఒక పద్ధతి ఉందా? అనేదే ప్రశ్న. అంతకంటే ముందు అన్ని ప్రాంతాల నీటి ఎద్దడి గురించి ప్రభుత్వం ప్రజాస్వామికంగా స్పందించే లక్షణం ఉన్నదా? అనేది మరీ ముఖ్యమైన ప్రశ్న.

ఇప్పుడు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు మంచినీళ్ల కోసమని తీసుకొనిపోతున్నారు కదా? ఇట్లా మంచినీళ్ల సమస్య రాష్ట్రంలో ఎన్ని ప్రాంతాల ప్రజలు ఎదుర్కోవడం లేదు? ఒక్క రాయలసీమే కాదు, మిగతా ప్రాంతాల్లో కూడా. అభివృద్ధి చెందిన ప్రాంతాలనుకునే చోట కూడా ఈ 'అభివృద్ధి' దాపున గుక్కెడు నీళ్ల కోసం ఆరాట పడుతున్న పల్లె కొంపలు ఎన్ని లేవు? దళిత వాడల సంగతి, ఆదివాసీ ప్రాంతాల గురించి ఏమైనా పట్టింపు ఉందా?

ప్రభుత్వాలు ఇట్లా తగలడ్డాక పత్రికలు, టీవీలు ఇంకెలా ఉంటాయి? సున్నితత్వాన్ని కోల్పోవడంలో, అప్రజాస్వామికంగా ప్రవర్తించడంలో మీడియా అన్ని వ్యవస్థలను మించిపోయింది. అందుకే కొన్ని ప్రాంతాల తాగు నీటి సమస్య జిల్లా పత్రికలకే పరిమితమవుతుంది. కొన్ని ప్రాంతాల మంచి నీటి సమస్యలు పత్రికల్లో సముచిత గుర్తింపుకు నోచుకుంటాయి. గత వేసవిలో విజయవాడలో నీటి ఎద్దడి వచ్చి ట్యాంకుల దగ్గరికి బిందెలు తీసుకొని పోవడం అతి పెద్ద వార్తగా అన్ని దినపత్రిల్లో పతాక శీర్షిక అయింది. ఏ ప్రాంతంలో అయినా తాగునీటి సమస్య వస్తే కష్టమే. తక్షణం తీర్చాల్సిందే. ప్రశ్న ఏమంటే ఆ పక్కనే పల్నాడులోనో, ప్రకాశం జిల్లా పాత కర్నూలు ప్రాంతాల్లోనో, రాయలసీమలోనో నీటి ఎద్దడి వీళ్లెవరికైనా కనిపిస్తుందా? అని. దీనికి ఏ సమాధానం అక్కర్లేదు అనుకోవడమే అసలు సమస్య.

గత ఏడాది కృష్ణా, గుంటూరు జిల్లాలో తాగునీటి సమస్య రాగానే ప్రభుత్వం బాధ్యతగా స్పందించింది. ఇది మంచిదే. కానీ అన్ని ప్రాంతాల ప్రజల సమస్యలపట్ల ఇలాగే స్పందించినప్పుడే నాగరిక ప్రభుత్వమనిపించుకుంటుంది. ఈ ఏడాది కూడా ప్రకాశం జిల్లాలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉంది. గుంటూరు జిల్లాలో కూడా ఇలాగే ఉండొచ్చు. ఆ ప్రాంతం వాళ్లకు సాగర్ నుంచి నీళ్లు వెళ్లకపోతే చాలా కష్టం.

అట్లాగే ఈ ఏడాది మార్చి నెల నుంచి పడమటి కర్నూలులో ఘోరమైన తాగునీటి ఎద్దడి తలెత్తింది. అనంతపురం పరిస్థితి ఇంత కంటే అన్యాయం కావచ్చు. ఇది ఏటా ఉండేదే. ఆ ప్రాంతాల వాళ్లకు ఏలాగూ సాగు నీరు వస్తుందనే ఆశ లేదు. కనీసం మళ్లీ వలస పనులు మొదలై పెళ్లాం బిడ్డలతో ఊరొదిలి వెళ్లే దాకా నీళ్లు తాగైనా బతకాలి కదా? మిగతా రోజుల్లో కూటి కోసం ఎంత కష్టపడాలో ఎండాకాలంలో అయితే(ఈ ప్రాంతాల వాళ్లకు ఏడాదిలో ఎండాకాలమే ఎక్కువ) నీళ్ల కోసం అంత యాతనపడాలి. నిర్దిష్టంగా చెప్పుకుంటే ఈ ప్రాంతాల వాళ్లకు హంద్రీ నీవా ద్వారా మంచి నీళ్లు ఇవ్వాలి. ప్రభుత్వానికి ఈ ముచ్చటే పట్టదు.

ఇది ఇట్ల ఉంటే శ్రీశైలం జలాశయంలో ఇప్పుడు ఉన్న 35 టీఎంసీల నీళ్లలో పది టీఎంసీలు సాగర్‌కు తీసపోతోంటే ఆ ప్రాంతం వాళ్లకు ఆగ్రహం ఎందుకు కలగదు? ఇంత కాలం నడిచింది కాని ఇక ఒప్పుకోమని అంటున్నారు.

అయితే గుంటూరు, ప్రకాశం జిల్లాలకు మంచి నీళ్లు ఇవ్వొద్దా..? అనే పోటీ ప్రశ్న ఎదురవుతుంది. ఇవ్వాల్సిందే. మరి మిగతా ప్రాంతాలకు ఇవ్వొద్దా? పైగా నీటి పంపకాల్లో తరతరాలుగా అన్యాయానికి గురవుతున్న వాళ్లకు సమాధానం చెప్పి తీసికెళ్లాలి. ఎందుకంటే.. కొన్ని ప్రాంతాలకు నీటి ఎద్దడి వస్తుంది. మరి కొన్ని ప్రాంతాలు నీటి ఎద్దడిలోనే ఉంటాయి. శాశ్వతంగా ఉంటాయి. ఉంటున్నాయి. మరి వాటి మాటేమిటి?

అన్ని ప్రాంతాల్లోని ప్రజాస్వామికవాదులైనా ఆలోచించాల్సిన విషయాలివి. కొన్ని ప్రాంతాల ప్రజలకు తాగు నీళ్ల కోసం కాస్త ముందో వెనుకో ఏ పద్ధతీ పాడూ లేకుండా జలాశయం నుంచి నీళ్లు తరలించకపోవడం, మరి కొన్ని ప్రాంతాల ప్రజలను వాళ్ల చావుకు వాళ్లను వదిలేయడం ఆనవాయితీ అయితే చూస్తూ ఊరుకోవాల్సిందేనా? గుండు గుత్తగా ప్రాంతాల వారిగానే మాట్లాడుకుంటే... కోస్తా 'రిచ్‌నెస్' గురించి(అంతర్గత అసమానతలు ఉన్నప్పటికీ) రాయలసీమ వాళ్లకు కాస్త మోతాదు మించి అయినా అవగాహన ఉండొచ్చుగాని, రాయలసీమ వాళ్ల దరిద్రం గురించి కనీసంగానైనా కోస్తా వాళ్లకు తెలుసా? అని అనుమానం. ఉత్తరాంధ్ర గురించి.. అందునా అక్కడి ఆదివాసీ ప్రాంతాల గురించి ఇతరులకు తెలుసా? అనే ప్రశ్న ఎదురవుతుంది.

ఇలాంటివి ఎవరూ ఏమీ తెలుసుకోనవసం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తుంటుంది. ఇప్పుడు అదే జరిగింది. గుంటూరు, కృష్ణా జిల్లాల తాగు నీటి అవసరాల కోసం సాగర్ కుడికాలువ ద్వారా 10 టీఎంసీల నీరు విడుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్య బోర్డును కోరింది. సాగర్ పర్యవేక్షణ చూస్తున్న తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి మీరు నీళ్లు తెచ్చుకుంటేనే కుడి కాలువకు నీళ్లు వదులుతామన్నది. దాంతో హడావిడిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి నీళ్లు తరలించుకొనిపోతోంది. ఇప్పుడు శ్రీశైలంలో ప్రస్తుతం 803.60 అడుగుల్లో కేవలం 30.82 టిఎంసీల నీరు మాత్రమే ఉంది. ఆ నీళ్లలో 10 టీఎంసీలు కిందికి తీసుకపోడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ఈ ఏడాది కృష్ణా నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంది. మార్చి నెల నుంచి గొంతెండిపోతున్న రాయలసీమ పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న ప్రభుత్వానికి తలెత్తలేదు.

దీని మీద రాయలసీమ వాళ్లు ఎలాంటి విమర్శ అయినా పెట్టవచ్చు. తాగడానికని 10 టీఎంసీలు తీసుకోవడం మీదే వాళ్లకు అనుమానం కలుగుతోంది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కుడి కాలువ ఎన్ని గ్రామాలకు, ఎంత జనాభాకు తాగు నీళ్లు ఇవ్వాల్సి ఉన్నదో లీటర్ల ప్రకారం లెక్కలు వేశారు. హైదరాబాదుకు రెండు టీఎంసీలు పోయినా మిగతా ఎనిమిది టీఎంసీలు ఆ ప్రాంతంలో కనీసం ఎనిమిది నెలలు తాగునీటికి సరిపోతాయని అంచనా వేశారు. తాగడానికి ఇన్ని నీళ్లు తీసకపోయి ఏం చేస్తారు? అనుమానం కలగడం సహజం. నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంది కాబట్టి భవిష్యత్ ఎలా ఉంటుందో అని ముందుగానే వచ్చిన నీళ్లు వచ్చినట్లు కిందికి తీసుకపోతున్నారని రాయలసీమ వాళ్లు సందేహించడం

తప్పెలా అవుతుంది? అసలు నీటి ఎద్దడి ఉన్న ప్రకాశం, గుంటూరు ప్రాంతాలకు ఇందులో ఎన్ని నీళ్లిస్తారో? వాళ్లనూ మోసం చేసి డెల్టా ప్రాంతానికి సాగు నీటి కింద ఎన్ని తరలిస్తారో? అనే ఇంకో వాదన కూడా ఉంది. దీనికి రాయలసీమ వాళ్లను ఏమీ అనలేం. డెల్టా పాలకవర్గానికి ఇలాంటి 'ఘన' చరిత్ర తక్కువ ఉన్నదా?

పట్టిసీమ ద్వారా మిగిలే నీళ్లలో ఆంధ్రప్రదేశ్ వాటా రాయలసీమకే ఇచ్చేస్తాం.. అని చంద్రబాబు నాయుడు రోజుకోసారైనా చెబుతుంటాడు. నిత్యం ఇలా మాట్లాడుతోంటే వినీ వినీ నీళ్లు వచ్చేశాయని రాయలసీమ వాళ్లు భ్రమకు గురవుతారనుకున్నట్టుంది. పట్టిసీమ వాటా పైనే బిగపట్టి రాయలసీమకు ఇవ్వడమేమోగాని డ్యాంలో ఉన్న 35 టీఎంసీల్లో పది టీఎంసీలు సాగర్‌కు తరలించడానికి ఎంత బరితెగింపు ఉండాలి? విచిత్రమేమంటే పట్టిసీమ మిగులు నీళ్లు రాయలసీమకు ఇవ్వడం గురించి జీవో లేకపోవడం అటుంచి డెల్టా నాయకులు నోరు తెరిచి దాని గురించి ఒక్కమాట కూడా అనడం లేదు. ముఖ్యమంత్రి మాట అంగీకరించి మౌనంగా ఉంటున్నారా? లేకపోతే మాటలెందుకు చేసే పనులు చేసుకపోగలమనే ధీమాతో ఉన్నారా?

కాబట్టి ఇప్పుడు సమస్య 10 టీఎంసీలు కిందికి తీసుకపోవడమే కాదు. రేప్పొద్దున నీటి ప్రవాహం పెరిగితే సమస్య ఉన్నట్లే అనిపించకపోవచ్చు. కాబట్టి అంతకంటే ముఖ్యమైన రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి: పట్టిసీమ నీళ్లు రాయలసీమకే అనే మాట గురించి. మామూలుగా నీటి మీద రాతలు అంటారు. సరిగ్గా ప్రభుత్వ వాగ్దానం అలాంటిదే. రాయలసీమకు దారి ఎటో తెలియని పట్టిసీమ నీళ్ల మీద ఆయన రాయలసీమ పేరు రాశాడు. కనీసం కాగితం మీద కూడా కాదు. ఎందుకంటే కాయితం మీది రాతలకే దిక్కు ఉండదు. దీనికి భారత రాజ్యాంగానికంటే మంచి ఉదాహరణ అక్కర్లేదు. కాబట్టి పట్టిసీమ వచ్చినా, పోలవరం వచ్చినా నీటి పంపకాల్లో రాయలసీమ దగా పడుతూ ఉండాల్సిందే అనే సత్యం ఈ 10 టీఎంసీల అడుగున దాగి ఉంది., గోదావరి నీళ్లు డెల్టాకు వస్తున్నా.. శ్రీశైలం నుంచి ఏదో ఒక పేరుతో ఆనవాయితీగా కిందికి నీళ్లు తరలిపోతునే ఉన్నాయి. కాబట్టి ఈ పది టీఎంసీలు తరలిపోవడమనే వాస్తవం గురించి కాదు ఆలోచించాల్సింది... చంద్రబాబు చెబుతున్న పట్టిసీమ నీళ్ల తరలింపనే మోసం గురించి.

రెండో అంశం మరీ దారుణమైంది. పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్లు దక్కాలంటే శ్రీశైలం రిజర్వాయర్‌లో 841 అడుగులకు పైన నీరు ఉండాలి. ఇది తప్ప మరో దారి లేదు. అందుకే వాళ్లు డ్యాంలో 854 అడుగుల నీరు ఉండేలా చూడాలని, సాగర్‌కు 875 అడుగల పైనే నీళ్లు ఇవ్వాలని ఎప్పటి నుంచో ఉద్యమిస్తున్నారు. దీనికి అవరోధంగా ఉన్న 69 జీవోను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇవేవీ చేయకపోతే నీళ్లు లేక రాయలసీమ ఖాళీ అయిపోతుంది.

విచిత్రం ఏమంటే ప్రభుత్వం పట్టిసీమ నీళ్లపై రాయలసీమ వాళ్లకు హక్కు దఖలు పరుస్తూ ఒక్క కాయితం ముక్క ఇవ్వదు. ఇప్పటికే ఉన్న హక్కును కాలరాస్తున్న జీవో 69ను రద్దు చేయదు. అంటే నీటి మీద రాయలసీమకు కనీసం రాత రూపంలో కూడా హక్కులు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నమాట. ఆ కాయితం ఇవ్వదు. ఈ కాయితం తీసేయదు. ఇక ఆచరణలో ఎలా ఉన్నదో, తరతరాలుగా ఎలా ఉండిందో ఆలోచించండి. కొత్తగా ఇచ్చేదేమీ లేకపోయినా శ్రీశైలంలో ఎన్ని నీళ్లు ఉన్నాయనే దానితో సంబంధమే లేకుండా ఎన్ని ఉంటే అన్ని కిందికి తీసుకపోవడమే ప్రభుత్వ విధానం. గత ఏడాది జూన్ 18, 19 తేదీల్లో తెలంగాణ, కోస్తా ప్రభుత్వాలు కలిసి శ్రీశైలం జలాశయంలో 790 అడుగుల నీరు ఉంటే చుక్క మిగిల్చకుండా కిందికి నీళ్లు తీసుకపోయాయి. 790 అడుగులను త్రెషోల్డ్ లెవల్‌గా కృష్ణా యాజమాన్య బోర్డు నిర్ణయించింది. గతంలో డ్యాం నుంచి ఎట్లపడితే అట్ల నీళ్లు తీసుపోవడం కంటే మరింత ప్రమాదకరమైన విషయం ఇది. ఈ సంగతి రాయలసీమ జనాలకు చాలా నెలలపాటు తెలియనే తెలియదు. అంటే ఇందులో కుట్ర ఉన్నది. మేం ఏమైనా చేయగలమనే ధీమా ఉన్నది. ఒకసారి మొదలు పెట్టామంటే అదే ఆనవాయితీ అవుతుందనే నమ్మకం ఉన్నది. ఇవన్నీ ఇప్పటికిప్పుడు డెల్టా నాయకత్వానికి పుట్టలేదు. దశాబ్దాల వాళ్ల ఆచరణ నుంచి ఈ ధీమా కలిగింది. ఇక ఇది రాయలసీమకు అధికార, అనధికార మరణ శాసనం అవుతుంది. ఉరితాడు అవుతుంది. పక్క ప్రాంతాన్ని ఇంతగా దగా చేసి మనకు నీళ్లు ఇస్తున్నారనే సంగతి డెల్టా రైతాంగానికి తెలుసో లేదో తెలియదు. ఎవరైనా రైతులే కదా.. రాయలసీమ రైతులను ఇంత దగా చేయడం ఏమిటని అడిగే ఆ ప్రాంతీయ ప్రజాతంత్రవాదుల అక్కడ ఉన్నారో లేదో తెలియదు.

ఈ నెల 27వ తేదీ నాటి జీవో, 10 టీఎంసీల నీరు తరలింపు ఈ కుట్రకు కొనసాగింపు మాత్రమే. గుంటూరు, ప్రకాశం జిల్లాలకు తాగునీళ్లు అవసరం లేదని ప్రజాస్వామికవాదులెవరైనా ఎందుకు అంటారు? తాగు నీళ్లు అందరికీ కావాలి. అక్కడా ప్రజలే ఉన్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గమైన విధానాలు అనుసరిస్తోంది. కొన్ని వెనుకబడిన ప్రాంతాల ప్రజలు దానికి మనుషులుగానే కనిపించడమే లేదు. ఇదీ అసలు సమస్య.

తన విధానాల ద్వారా రాయలసీమకు సాగు నీళ్లే కాదు, తాగు నీళ్లు కూడా అక్కర్లేదని ప్రభుత్వం ఆచరణతో చెబుతున్నది. రాయలసీమ వాళ్లను ఇంత కాలంపాటు కరువుకు అలవాటు చేశారు. దశాబ్దాల తరబడి అనేక అన్యాయాలకు గురి చేశారు. ఇక నుంచి శ్రీశైలం డ్యాంలో 790 అడుగులు ఉన్నా కిందికి నీళ్లు తీసుకొనిపోతారు. 854 అడుగులు ఉండేలా చూడాలనే ఆందోళనలో వాళ్లు ఉంటే ఇలా 790 అడుగులు ఉన్నప్పుడు కూడా నీళ్లు తీసుపోతూ క్రమంగా దీనికీ అలవాటుపడేలా చేసే కుట్ర ఇందులో ఉంది. ఆ రకంగా 69 జీవో రద్దు, జలాశయంలో 854 మెయిన్‌టెన్స్ అనే డిమాండ్లను ఇర్రిలవెంట్ చేసే దుర్మార్గం ఇందులో ఉంది. ఏ ప్రాతిపదికలపై కృష్ణా నదీ జలాల హక్కు కోసం రాయలసీమ వాళ్లు పోరాడుతున్నారో, పోరాడాల్సి ఉన్నదో వాటిని పూర్తిగా తుడిచేసే విధానం ఇది. వాళ్లను పూర్తిగా నిరాయుధం చేసే ఉద్దేశం ఇందులో ఉన్నది. ఇప్పటి దాకా అంతం మాత్రంగా అందుతున్న నీళ్లు కూడా ఇక అందకుండా చేసి పూర్తిగా ఆ ప్రాంతాన్ని శిథిలం చేయడం, ఆ దరవస్థ నుంచి రాయలసీమ

తల్లులకు రక్షణ లేని ప్రపంచ తల్లుల దినం

సాధన

అమ్మలందరికీ వందనాలు!

ప్రపంచవ్యాప్తంగా మే-10 నాడు తల్లుల దినాన్ని పాటించారు. బాగుంది! ఆ రోజు తమ తమ తల్లులను బిడ్డలందరూ గుర్తు చేసుకొని ఉంటారు. అవకాశం ఉన్న వాళ్ళు తల్లుల ప్రేమను పంచుకొంటూ అమ్మలతో ఆ రోజు గడిపి ఉంటారు. నిజానికి ఈ అమ్మల దినం నాడే ఏమిటి పరిస్థితి! అసలు అమ్మ గుర్తు రాని రోజంటూ బహూశా జీవితంలో ఎవరికీ ఉండదేమో! సుఖ-సంతోష ఘడియలలో తల్లిని గుర్తు చేయని వారు ఉంటారేమో గానీ, కష్ట సమయాల్లో మాత్రం ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో అమ్మ గుర్తొస్తుంది. సరే! ఇవన్నీ అందరికీ తెలిసినవే కాబట్టి ఇతర విషయాలు చెప్పుకుందాం. కాకపోతే ముందు ఒక విషయం చూద్దాం. గమ్మత్తేమంటే, అంతర్జాతీయ మహిళాదినం, ప్రపంచ కార్మికదినం సహా ఇలాంటి దినాలనేకం పాలకులు హైజాక్ చేస్తున్నారు. ఆయా దినాల ప్రాముఖ్యతను సంబంధిత ప్రజారాశులు జరుపుకొని తమ సాధకబాధకాలు పంచుకోవడం మరుగున పడిపోయి ప్రభుత్వాలే భారీ హంగులతో అనేక ప్రోగ్రాంలను స్పాన్సర్ చేయడం ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఆ కార్యక్రమాలలో అంతా ప్రభుత్వ సొంత డబ్బా ఉంటుంది. అందుకే ఇక్కడ ప్రజల గురించి చెప్పాలనిపిస్తోంది.

గత సంవత్సరం మే-11 నాడు జరిగిన అమానుష ఘటనతో ఈ వ్యవస్థలో అమ్మలకు రక్షణ ఎక్కడుంది? నిన్ననే కదా, ప్రపంచ అమ్మల దినం అంటూ ఆకాశహార్మ్యాలు దద్దరిల్లేలా మీడియా వినిపించింది. తెల్లారేసరికే దాన్నంతా పక్కన పెట్టేసి సి-60 గా గణుతికెక్కిన క్రాక్ కమాండోలు ఒక ఆదివాసీ తల్లితో ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు? ఆ తల్లి పేరు మైనీ పుంగాటి. మైనా, అడవిలో అపురూపమైన పక్షి. కాలక్రమంలో లుప్తమై పోతున్న పక్షి అది. కాని అడవి పల్లెల్లో మైనీ కనరాని పల్లె ఉండదేమో! అలాంటి పల్లెల్లో ఒడ్డెర ఒకటి. మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో గల ఆ పల్లెలో కాపురం చేస్తున్న మైనీ పుంగాటి పై 2015 మే11 ఉదయాన్నే సి-60 కమాండోలు అసభ్య వ్యవహారానికి పాల్పడ్డారు. ఆమె చేసిన నేరమేంటి? అని ఆలోచిస్తున్నారనుకుంటాను.

ఆమె చేసిన నేరమంటే ఉద్యమ గడ్డగా పేరొందిన గడ్చిరోలి అడవుల్లో జీవించడమే పెద్ద నేరమవుతోన్న రోజులివి. ఆమె ఆదివాసీ గావడం అంతకన్నా పెద్ద నేరం. గడ్చిరోలి కమాండోలు ఎవరితోనైనా తమ చిత్తం వచ్చినట్లు వ్యవహరించడానికి ఈ రెండు కారణాలు సరిపోతాయి. పైగా మహిళలతో అంటే, కమాండోలలోని 'ఖాకీ పితృస్వామ్య కాముకత్వం' బుసలు కొడుతుంది. మే-11 నాడు అక్షరాల జరిగిందిదే!

ఆదివాసీ మైనీ ఆ రోజు ఉదయాన్నే ఇప్పపూలు ఏరుకోవడానికి బయలుదేరింది.. అడవంతా కలియదిరిగి అటవీ ఉత్పత్తులు సేకరించుకోవడం ఆదివాసీలకు జీవితం నేర్పింది. కానీ ఫాసిస్టు సల్వాజుడుం, శాంతియాత్రలతో పాటు పోలీసు, అర్ధసైనిక బలగాలు గత కొద్ది సంవత్సరాలుగా తుపాకులతో అడవులకు పహరా కాస్తుండడంతో ఆదివాసీ ప్రజలు నిర్భయంగా అడవుల్లోకి వెళ్ళడం లేదు. అందులో మహిళలు ససేమిరా అంటున్నారు. మైనీకి వయసు పైపడుతున్నా, పోలీసు ముష్కరులకు మహిళల వయసుతో సంబంధమేముండదనే ఎరుక తోనే అడవిలో ఒంటరిగా తాను పోలీసులకు చిక్కితే ఎదురయ్యే ప్రమాదాల అనుభవంతోనే ఆమె

రైతు లేచి నిలబడి నీళ్ల కోసం పోరాడలేనంతగా కుంగదీయడం దీని లక్ష్యం.

అందువల్ల ఇప్పుడు ఈ 10 టీఎంసీలు మంచినీళ్ల సాకుతో తీసుపోవడం సమస్యే కాదు. రాయలసీమ వాళ్లు పెనం మీది నుంచి పొయ్యిలో పడబోతున్నారు. నీళ్లు ప్రకృతి సంపద. అన్ని ప్రాంతాలకు హక్కు ఉంటుందని నమ్మే ప్రజాస్వామికవాదులను కలచివేసే దారుణమిది.

కృష్ణా నీటి పంపకాల్లో గత ఏడాది పద్ధతే ఈసారీ అమలవుతుందని ఉమాభారతి చెప్పిన దాని పరమార్థం ఇదే. ఇక ప్రతి ఏటా 790 అడుగులకే శ్రీశైలం నుంచి నీళ్లు తరలిపోతాయి. ప్రజాస్వామ్యమంటే అన్ని ప్రాంతాల కనీస అవసరాలు సమదృష్టితో చూడటం కదా? శ్రీశైలంలో ఉండాల్సిన జల మట్టానికంటే దాదాపు 60 అడుగులు తక్కువ ఉన్నా నీరు తరలించుకపోవడం ఒక అనధికార మరణశాసనం ప్రభుత్వం రాసేస్తున్నది. సాగర్ నుంచి గుంటూరుకు నీళ్లు ఇస్తే హైదరాబాదుకు తాగు నీళ్లు కాసిని తక్కువ అవుతాయేమో అని తెలంగాణ ప్రభుత్వం భావించింది. కానీ 30 టీఎంసీల నీటిలో 10 టీఎంసీల నీళ్లు కిందికి తీసుకపోతోంటే రాయలసీమ ఏమవుతుంది? అని ఆ ప్రాంత రాజకీయ నాయకులకు అనిపించడం లేదు. జలాశయంలో 790 అడుగులున్నా కిందికి నీళ్లు తీసకపోయే శాసనం తయారైందనే సోయి వాళ్లకు లేదు. ఇక దాని గురించి ఏం మాట్లాడతారు? తమ ప్రాంతానికి ఏం జరిగినా చీమ కుట్టినట్టు కూడా వాళ్లకు ఉండదు. వాళ్ల తోలు అంత మందం మరి.

తన పొలం వద్దనే ఉన్న ఇప్ప చెట్ల వద్దకు బయలుదేరింది. వంగి ఇప్పపూలు ఏరుకుంటున్న మైనీకి ఏదో అలికిడి విన్పించి తల పైకెత్తి గిర్రున వెనక్కి తిరిగింది. అంతే! ఒక్క ఉదుటున కమాండోలు ఆమెపై పడ్డారు. ఆమెకు విప్లవోద్యమం, విప్లవ మహిళా సంఘాలు రవిక ధరించడం నేర్పాయి. కానీ ఆ కమాండోలు ఆమెను అర్ధనగ్నంగానే ఉంచాలనుకున్నారు. ఆమె తన ఛాతీపై ఎలాంటి ఆచ్ఛాదన లేకుండానే తరతరాల ఆదివాసీ మహిళకు ప్రతినిధిగానే ప్రపంచం ముందు తిరుగాడాలనుకున్నారేమో! క్షణాల్లో ఆమె రవిక ముక్కలైంది. కానీ, ఆ లోపు ఆమె ఎదిగిన కూతురు, మరో ఆదివాసీ పురుషుడు అక్కడికి చేరడంతో కమాండోల ఆ తర్వాతి పైశాచికత్వానికి బ్రేకు పడింది. ఆ ముగ్గురిపై కమాండోలు చేయి చేసుకుని మైనీ పుంగాటిని కొద్ది దూరంలో ఉన్న బుర్గి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. ఆ వార్త క్షణాల్లో అడవిలో ప్రతిధ్వనించింది.

గత మూడున్నర దశాబ్దాల ప్రజా పోరాటాల ఫలితంగా గడ్‌చిరోలి జిల్లా ఆదివాసీ ప్రజలలో ఆత్మగౌరవంతో జీవించాలన్న స్పృహ పెరిగింది. గ్రామాల్లో చదువుకుంటున్న యువత పెరిగింది. ప్రభుత్వ చట్టాల గురించి, సామాజిక సంస్కరణల గురించి అర్థం చేసుకుంటున్న వాళ్ళు గ్రామాల్లో తారసపడుతుంటారు. 1980కి ముందే గడ్‌చిరోలి చేరిన 'లోక్‌బిరాదరి' సంస్థ (ఎన్.జీ.వో) సహ జిల్లాలో పుట్టుకు వచ్చిన అనేక ఎన్.జీ.వో.లు ప్రజలను సంస్కరణల ఊబిలో ముంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. వెరసి మైనీపై కమాండోల అఘాయిత్యం ఉద్యమ రూపం తీసుకుంది. వారం రోజుల్లో పదివేల మంది ప్రజలు పోలీసు దాష్టీకాన్ని ఖండిస్తూ మైనీకి న్యాయం జరగాలంటూ పోలీసు, సివిల్ అధికారులకు విన్నవించుకున్నారు. పోలీసు అధికారి నల్వాడే జనాలను నయానా, భయానా నియంత్రించే ప్రయత్నం చేసాడు. కాని జనాలు వినేలా లేరని అర్థం చేసుకొని దోషులను శిక్షిస్తామని 'అధికారిక' హామీ ఇచ్చి వారిని పంపించేసాడు.

ఏడాది దాటింది. మళ్ళీ మరో విశ్వ మాతృదినం వచ్చింది. పోలీసు అధికారి నల్వాడే హామీ గాలిలో కలిసిపోయింది. మైనీ తనకు న్యాయం జరగాలనీ, దోషులు తమ తప్పునైనా కనీసంగా అంగీకరించాలనీ ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకుంటున్నది. పెసా చట్టం గురించి ఆదివాసులకు అరచేతిలో స్వర్గం చూపే ఆదివాసీ నాయకులు పెదవి విరుస్తున్నారు. ఈలోపు దళిత, ఆదివాసీ ప్రజలపై అత్యాచార నిరోధక చట్టాన్ని ప్రభుత్వం దోషులను మరింత కఠినంగా శిక్షించే విధంగా సవరించింది (2016 జనవరిలో). కానీ మైనీ పుంగాటికి ఏ చట్టం న్యాయం చేసింది లేదు. గడ్‌చిరోలి జిల్లాలోని 1680 గ్రామాలలో 1300 గ్రామాల్లో పెసా అమలు కావాలి. కానీ ఏ ఒక్క ఊళ్ళో కూడా పెసా వాస్తవంగా అమలే కావడం లేదు. గ్రామసభను గుర్తించలేదు. అలాంటపుడు మైనీ పుంగాటికి పెసాపై ఏం నమ్మకం ఉంటుంది? గ్రామసభలే లేనప్పుడు ఆమె తన గోడు ఎవరికి వినిపిస్తుంది? 'జల్-జంగల్-జమీన్ హమారా హై', 'లోక్‌సభ గాదు- రాజ్యసభ గాదు, గ్రామసభే సర్వోపరి' అంటూ ఆదివాసీలకు అండగా నిలిచే ఆత్మీయుడు బ్రహ్మదేవ్ శర్మ కూడా మనల్ని వదిలి వెళ్ళిపోయి అప్పుడే ఆరు మాసాలు దాటాయి. ఇక మైనీ పుంగాటికి ఏ దిక్కు మిగిలింది?

దళిత, ఆదివాసీ అత్యాచార నిరోధక చట్టాన్ని ఆశ్రయించాలంటే ఇప్పటికే దేశంలో ఈ ప్రజలపై 42 రకాల నిషేధాలు అమలవుతున్నా చట్టం నిరోధించలేక పోతోంది. ఈ చట్టాన్ని ఎత్తివేయాలని గతంలో అధికారంలో ఉన్నపుడు శివసేన ప్రతిపాదించింది. గుజరాత్‌లో ఈ చట్టం ప్రకారం నమోదైన వందలాది కేసులు 20వ శతాబ్దం చివరి నాటికే ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఉత్తర ప్రదేశ్‌లో సోషల్ ఇంజనీరింగ్‌లో అందె వేసిన 'బహన్ జీ'గా, దళిత, బహుజనుల ద్రష్టగా చెప్పుకొనే మాయావతి తన హయాంలో ఈ చట్టం ప్రకారం కేసులను నమోదు చేయవద్దంటూ పోలీసులకు తాఖీదులిచ్చింది. ఇక ములాయం సింగ్ సరేసరి! అనేక మంది రాజకీయ నాయకుల్లా ఆయనా 'ఈ చట్టం పెద్ద తలనొప్పి' అనే కోవలోనే ఉన్నాడు. గడ్‌చిరోలి జిల్లాకు పొరుగున ఉన్న గోందియా జిల్లాలో దాదాపు దశాబ్దం క్రితం ఖైర్లాంజీలో దళిత కుటుంబంపై దారుణమైన దాడి జరిగి తల్లీ-కూతుళ్లను అమానుషంగా హత్య చేసిన ఘటన ఈ చట్ట పరిధిలోకి రాదంటూ పోలీసులుకేసు నమోదు చేయకుండా చట్టాన్ని వెక్కిరించారు. దంత విహీన గజరాజు లాంటి చట్టాల గురించి గతంలో మైనీకి తెలియదేమో గానీ ఇప్పుడు అన్నీ తెలిసి వస్తున్నాయి. చట్టాన్ని మనువాదులు, మోదిత్వశక్తులు మరింత కఠినతరం చేయడం లోని విచిత్రం ఆమెకు బోధపడుతోంది. ఏ చట్టం తనను ఆదుకోనేది కాదనీ, ఆ చట్టాల వల్ల తనకు న్యాయం జరగదనీ ఆమె పదే పదే వాపోతోంది. సో, ...ఆమెకు మిగిలింది అడవి దారేనా అడవి బిడ్డలను అనాదిగా తన ఒడిలో దాచుకుంటున్న 'అడవి తల్లి' మైనీ పుంగాటిని విశ్వ మాతృదినం సాక్షిగా రక్షిస్తుందనీ ఆశిద్దాం. అడవులను కాపాడుకుందాం.

అడవుల్లో తల్లులకు రక్షణ కరువైంది. ఏడు పదులు దాటిన దూది మూమెను సూక్మా జిల్లా కిస్టారం ఏరియాలో పోలీసులు హింసించారు. తాజాగా 2015 అక్టోబర్‌లో బుడిగినీ, గెల్లూరు, తర్రెం, పెగడపల్లిలలో పదుల కొద్ది మహిళలపై పోలీసులు అత్యాచారానికి తలపడ్డారు. ఏడాది క్రితం రేవలిలో భీమాను హత్య చేసి ఒక తల్లిని పోలీసులు 'విధవరాలు'గా మార్చారు. ఆమె బిడ్డలకు తండ్రి లేకుండా చేసారు. బస్తర్ ఆదివాసీ మహిళలపై జరుగుతోన్న పోలీసు ఆగడాలను ప్రపంచం దృష్టికి తేవడానికి జగ్‌దల్‌పూర్ చేరిన మాలతీ సుబ్రహ్మణ్యంను పోలీసులు, వారి గూండాలు తీవ్రంగా వేధించి వదిలారు. ఈ మధ్య 2016 మే మూడవ వారంలో ఢిల్లీ నుండి ప్రొఫెసర్ నందినీ సుందర్, అర్చనా ప్రసాద్, రుచా కేశవ్‌లు మార్క్సిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు సంజయ్ పరాతేతో బస్తర్‌లో నాలుగు రోజుల పర్యటించి అక్కడి ప్రజల ముఖ్యంగా మహిళల జీవన స్థితిగతులను తెలుసుకొని వాస్తవాలను బయటి ప్రపంచం ముందుంచడంతో వారంతా మావోయిస్టుల మనుషులంటూ పోలీసులు కేసు నమోదు చేసి వేధించడం ప్రారంభించారు. గత మూడేళ్ళుగా బస్తర్ ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తోన్న ముంబయికి

చెందిన బేలా భాటియాను పోలీసులు పదే పదే లక్ష్యం చేసుకొని హింసించడం చూస్తున్నాం. వీళ్ళందరి సమస్యలు ఇలా ఉంటే, సోనీ సోడి సమస్య మరింత తీవ్రంగా ఉంది.

సోనీ సోడీ ఒక హాస్టల్ వార్డన్. నాలుగు పదులు నిండిన గృహిణి. ఆమె తన ఉద్యోగంతో పాటు భర్త, పిల్లలతో సాధారణ జీవితం గడుపుతుండగా పోలీసులు ఆమెను మావోయిస్టు మనిషిగా అనుమానించి అరెస్టు చేసారు. ఎస్.ఆర్. కంపెనీ యాజమాన్యాల నుండి మావోయిస్టులకు రూ. 50 లక్షలు చేరవేసినట్లు తప్పుడు కేసు ఆరోపించి జైలుపాలు చేసారు. పోలీసు లాకప్‌లో ఆమెను చెప్పనలవి కాని విధంగా, రాతల్లో పెట్టలేని రీతిలో హింసించారు. ఆమె మర్మావయవంలో మొరం రాళ్ళు కూరారు. ఈ హింసాత్మక చర్యకు నాయకత్వం వహించిన ఆనాటి ఎస్.పి. అంకిత్ గార్గ్‌కు దేశంలోని హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు నిరసిస్తున్నా మహిళా రాష్ట్రపతి చేతుల మీదుగా శౌర్యపతకం లభించింది. తుదకు రెండేళ్ళ తర్వాత ఆమెను నిర్దోషిగా కోర్టు నిర్ధారించింది. ఆమె తన ఉద్యోగాన్ని వదులుకుంది. తనలాగా పోలీసుల అత్యాచాలకు నిత్యం గురవుతోన్న అనేక మంది ఆదివాసీ మహిళల పక్షాన నిలిచి న్యాయ పోరాటం జరపాలని నిర్ణయించుకుంది. పోలీసులు, జైళ్ళు తనలో ఆ తెగువను పెంచాయనీ ఒకనాటి సాధారణ ఆ 'ఇల్లాలు' ఇపుడు గర్వంగా చెప్పుకుంటున్నది. ఆమె బస్తర్ పోలీసులకు కంట్లో నలుసైంది. పోలీసులు ఆమెను వదలడం లేదు. 2016 ఫిబ్రవరి రెండవ వారంలో సివిల్ దుస్తుల్లో పోలీసులు ఆమెపై రాత్రివేళ దాడి చేసి ఆమె ముఖంపై మంటలు గొలిపే ప్రమాదభరిత రసాయన పదార్థాన్ని రుద్దారు. ఆమె చాలకాలం వైద్యం తీసుకొంటే గానీ మళ్ళీ సాధారణ మనిషి కాలేకపోయింది. అయినప్పటికీ ఆమె ముఖం నల్లగా మారి పోలీసుల దుర్మార్గానికి, బస్తర్ ఐ.జి. శివరాం ప్రసాద్ కల్లూరి అమానుషత్వానికి చిహ్నంగా మిగిలిపోయింది. ఈ ఘటన ఆమెలో మరింత తెగింపును పెంచింది. తనకు రక్షణ కరువైందనీ సోనీసోడీకి తెల్సినా ఆమె పిల్లలు ఆ తల్లిని ప్రజల పక్షం నిలవాలనే కోరుతున్నారు.

అడవుల్లో నివసిస్తున్న అమ్మలు మైనీ పుంగాటి, మాసే, విజ్జో, కుమిలి, సోనీసోడిలకు విశ్వమాతృదినం ఏ వాగ్దానం చేసి వెళ్ళింది? మాలినీ సుబ్రహ్మణ్యం, నందినీ సుందర్, అర్చనా ప్రసాద్, రుచా కేశవ్, బేలా భాటియా, వీణా గ్జాగ్జాలకు ప్రపంచ అమ్మల దినం ఎంత అండగా నిలుస్తుంది? బస్తర్ మిషన్ 2016 పేరుతో అడవులను జల్లెడ పడుతున్న ఖాకీల నుండి ఆదివాసీ తల్లులకూ, వారికి అండగా నిలిచే అమ్మలకు రక్షణ ఇచ్చేదెవరు? ఈ దేశ చట్టాలా! ప్రజా పోరాటాలా! తేల్చుకోవలసిన సమయమిది.

చివర్లో ఒక్క మాట! రానున్న అతి కొద్ది సంవత్సరాలలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి మాటల్లో రెండు, మూడేళ్ళలో రాష్ట్రంలో మావోయిస్టుల సమస్య పరిసమాప్తం కానుంది. ఆ రాష్ట్ర గవర్నర్ బల్‌రాంజీ టాండన్ భద్రతా బలగాలు మావోయిస్టుల పైకి దూసుకు పోతున్నాయనీ పదే పదే సెలవిస్తున్నాడు. మున్నెన్నటికన్నా అధిక సంఖ్యలో అడవుల్లో గాలింపులు జరుపుతున్న ఖాకీ బలగాలకు మావోయిస్టులను అణచడానికి 'ఫ్రీహాండ్' ఇచ్చారు. రాష్ట్రంలో ఏడాది క్రితం కొత్తగా నక్సల్ డి.జి. పదవిని కల్పించి డి.ఎం.అవస్థి (దుర్గేష్ మనోజ్ అవస్థి) కి బాధ్యతలు అప్పగించారు. ఆయన ఏప్రిల్‌లో చెప్పిన భవిష్యవాణితో నామాట ముగిస్తాను.

'అడవుల్లో భద్రతా బలగాలు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నాయని మావోయిస్టుల మనుషులు అనేక ఆరోపణలు చేస్తుంటారు. బలగాల మొరేల్ దెబ్బతీయడనికి చేసే ఆరోపణలను లక్ష్య పెట్టకూడదు' అంటూ అక్షరాలా మీడియా ముందే మాట్లాడాడు. ఇదీ మహిళల పట్ల అత్యున్నత పోలీసు అధికారి వైఖరి. వీళ్ళు రక్షక భటులు ! ఇలాంటి వారిపై భరోసాతో ఈ దేశ ప్రజలు తమ రక్షణను, భద్రతను నమ్ముకొని నిశ్చింతగా ఉండడమా లేదా తమ రక్షణ కోసం తామే నిలబడడమా! మీరంతా తేల్చుకోవల్సిన తరుణమమ్మా. మీ రక్షణే కాదు, మీ బిడ్డల రక్షణ కోసం కూడా మీరు పోరాడి తీరాలమ్మా. ఈ మధ్యే రోహిత్ వేములను మనువాదులు హత్య చేసి ఆయన తల్లి రాధికకు కడుపు శోకం మిగిల్చారు. దండకారణ్యంలో రజిత, రాగో, నవత, భీమే, సోమిడి, సోని, లచ్చి, హారతి, నిర్మల, సరిత వంటి ఎందరెందరో మహిళా విప్లవకారులను పోలీసులు పొట్టన పెట్టుకొని వారి తల్లులకు గర్భశోకం మిగిల్చారు. మనువాదుల పాలనలో ఇలాంటి హత్యలు ఇంకా ఇంకా పెరగకుండా మీరంతా పోరాడి తీరుతారని ఆశిస్తున్నానమ్మా.

చదవండి! చదివించండి!

మార్క్సిజం లెనినిజం మావోయిజం
స్టడీ నోట్స్
వెల : రూ. 100/-
న్యూ విస్టాస్ పబ్లికేషన్స్

మార్క్సిస్టు తత్వశాస్త్రం
ఒక పరిచయం
వెల : రూ. 80/-
న్యూ విస్టాస్ పబ్లికేషన్స్



మా ప్రచురణలు : నవోదయ బుక్ హౌస్, ఆర్యసమాజ్ ఎదురుగా, కాచిగూడ చౌరస్తా, హైదరాబాద్‌లోనూ లభిస్తాయి. ఫోన్ నెం: 040-24652387
నవ తెలంగాణ, 1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాదు-500020. ఫోన్ నెం: 040-27608107, 9490099373

'జనతన రాజ్యం'లో విప్లవ ప్రజాస్వామ్యం

కా.ఆలూరి భుజంగరావు 3వ వర్ధంతి సభలో వక్తలు

19-06-2016 వ తారీఖున రాహుల్ సాహిత్య సదనం ఆధ్వర్యంలో ఆలూరి భుజంగరావు 3వ వర్ధంతి సభ జరిగింది. నల్లూరి రుక్మిణి ఆహ్వానం పలికారు. కవిని ఆలూరి అధ్యక్షత వహించారు. సంగ్రామ్ భుజంగరావు ఫొటోకు పూల మాల వేశారు. అల్లం రాజయ్య గారు, సి. యస్. ఆర్ ప్రసాద్ గారు పాణి రాసిన 'జనతన రాజ్యం' పుస్తక విశ్లేషణ చేశారు.

అల్లం రాజయ్య మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పత్తి సంబంధాలు, వ్యవసాయ సంక్షోభం మొదలగు విషయాలను వివరిస్తూ స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న పరిణామాలలో అన్ని రంగాలలోనూ ఒక విధ్వంసకర నమూనా కనపడుతున్నది అని అన్నారు. ఈ విధ్వంసకర నమూనాను సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు భారత దేశంలో అమలు చేస్తున్నారన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగం 70 శాతంగా ఉన్నదని, రైతుల, జ్ఞానాన్ని, అనుభవాన్ని, వెన్నెముకలేని దిశగా తీసుకు వెళుతూ, వాళ్ళను ఆత్మ విశ్వాసం లేని మనుషులుగా చేస్తున్నారన్నారు. భారతీయ సమాజం అనేక కులాలుగా, మతాలుగా, వర్గాలుగా, ప్రాంతాలుగా, అనేక రకాలుగా విభజింపబడి ఉన్నదని ఆనాటి పీపుల్స్ వార్ పార్టీ 1970 దశకం నుండే మైక్రో లెవెల్‌లోకి వెళ్లి విప్లవాచరణ దిశగా ఈ వైరుధ్యాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అయితే చాలా సమస్యలు ఉద్యమాన్ని ప్రభావితం చేస్తూ వచ్చిందని అన్నారు.

నిజానికి మావో, లెనిన్ కాలాలలో ఇలాంటి సమస్య తలెత్త లేదన్నారు. 1970 నుంచి అనేక ఆటుపోట్లను అనుభవించిన తరువాత జనతన రాజ్యంలో ఒక ప్రయత్నంగా భారత విప్లవోద్యమం ముందుకు వెళ్లిందన్నారు. అక్కడ చేస్తున్న సహకార, సమిష్టి వ్యవసాయ నమూనా ఆదర్శవంతమైనదని అన్నారు. "జనతన రాజ్యం" పుస్తకం లో పాణి అక్కడి ప్రభుత్వం ఏర్పరచిన 9 విభాగాలను వివరించారని చెప్పారు. వివిధ రంగాలను అభివృద్ధి చేసే దిశలో ఆచరణాత్మకంగా ప్రజలు నాయకత్వం వహిస్తే ఎలా ఉంటుందనేది ఈ పుస్తకంలో ఉందని అన్నారు. వర్తమాన రాజకీయాలతో జోడిస్తూ సవివరంగా వివరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఆలూరి. భుజంగరావు "వెలుగు రవ్వల జడి" పుస్తకంలో విప్లవాచరణ గురించి ఆయన ఉదహరించిన విషయాలను ప్రస్తావించారు.

సి. ఎస్. ఆర్ ప్రసాద్ రాహుల్జీ 40 సంవత్సరాల క్రితం హిందీలో రాసిన "బహురంగి మధుపురి" అనే కథల సంపుటిని ఆలూరి భుజంగరావు తెలుగులోకి తేవాలనుకొన్నారు కానీ ఆ పని కాలేదని, అయితే కవిని ఆ పుస్తకాన్ని "మధుపురి" అనే పేరు మీద అనువదించి భుజంగరావుగారికి అంకితం ఇచ్చారని, అది త్వరలో విడుదల కాబోతోందని అన్నారు.

పాణి రాసిన "జనతన రాజ్యం" పుస్తకాన్ని పరిచయం చేస్తూ విప్లవ ప్రజాస్వామ్యం ఎలా ఉంటుందో విశ్లేషణాత్మకంగా వివరించారు. అక్కడ మహిళలు అన్ని స్థాయిలలో సమానంగా స్వావలంబన కలిగి ఉన్నారని అన్నారు. దండకారణ్యం ప్రభుత్వం చేతుల్లోకి వెళ్ళిపోయాక ఈ మహిళలు మరలా తిరిగి మగవాడి బానిసలుగా మారతారేమో? అని ఒక ప్రశ్నిస్తే... సమాధానంగా ఉత్పత్తి ప్రక్రియలలో భాగస్వామ్యం చేయక పోతే అదే అవుతుందని, స్వావలంబన దిశగా రాజకీయ చైతన్యాన్ని అందిస్తున్నాం కాబట్టి వెనక్కు తగ్గటం ఉండదని అక్కడి ఉద్యమ నాయకుడు చెప్పారని గుర్తు చేశారు.

విద్యా సాంస్కృతిక శాఖ ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ విద్య సంస్కృతికి ఒక పని ముట్టు అని, విద్య వేరు, సంస్కృతి వేరు కాదని, శాస్త్రీయమైన ఆలోచనలు కలిగించేదే విద్య అని దండకారణ్యం నిరూపిస్తోందని అన్నారు. అందుకే జతనత సర్కార్ గొండి భాషలో లిపిని తయారు చేసి పిల్లలకు చదువు నేర్పుతోందని అన్నారు. అక్కడి ప్రజలు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో కాకుండా జనతన సర్కార్ పాఠశాలలోనే ఎక్కువగా చదువుతున్నారని, ఆ పాఠశాలలలో బాషా, సంస్కృతి లాంటి విషయాలను నేర్పుతున్నారని పుస్తకంలోంచి వివరించారు.

గిరిజన సంతల మీద కూడా సామ్రాజ్య వాద ప్రభావం సెల్ ఫోన్‌లు, రిస్ట్ వాచ్‌లు, సినిమా పాటల రూపంలో ఉన్నదన్నారు. వైవిధ్యం, అసమానతలు ఉన్న మన సమాజంలో ఆధిపత్య భావజాలం, విద్య, ఆర్థిక సాంస్కృతిక విషయాలను దృష్టిలో పెట్టుకుని పాత సమిష్టి సాంప్రదాయం నుంచి ఆదివాసులను నూతన సమిష్టిలోకి తీసుకు రావటం అక్కడ జరుగుతున్నదని తెలిపారు. తెలంగాణ పోరాటంలో లక్షల ఎకరాలను స్వాధీన పరచుకున్న ప్రజలు నూతన రాజ్య బీజ రూపం కూడా వేశారని అన్నారు. ఇలాంటి ఫలితాలు సాధించడానికే కాదు, వాటిని నిలబెట్టుకోడానికి కూడా నిరంతర పోరాటం అవసరం అన్నారు. లేకపోతే వ్యక్తి వాదం ప్రబలి సమిష్టి వాదాన్ని దెబ్బ తీస్తుందని అన్నారు. సమాజ అభివృద్ధికి చలనం, వేగం గుణాత్మకంగా అవసరం అవుతాయని అన్నారు. దండకారణ్యంలో చలనం ఉంది. ఆ చలన వేగం గుణాత్మకంగా మారుతున్నదనడానికి ఈ పుస్తకంలో చాలా వివరాలు ఉన్నాయని అన్నారు. గుణాత్మక మైన మార్పుల ద్వారా నూతన ప్రజాస్వామిక సంస్కృతిని అక్కడ నిర్మిస్తున్నారని అన్నారు. పాణి ఈ పుస్తకంలో చేసిన ప్రయత్నం చాలా అవసరమైనదని, అయితే దీన్ని విమర్శనాత్మకంగా చదివి విప్లవోద్యమానికి అవసరమైన చర్చను ముందుకు తీసుకుపోవాలని అన్నారు.

వరవరరావు కవిత్వంలో అభివ్యక్తి, వస్తు వైవిధ్యం

బిఎస్ రాములు

(2)

(గత సంచిక తరువాయి...)

12

కార్మికవర్గ చైతన్యం - మత తత్వం ఒకేచోట రెండు పాయలు

నేను 1982లో బీడీ కార్మికుల గురించి 'బతుకుపోరు' అనే నవల రాశాను. ఈ నవలలో 1981లో మొదలై ఏడాదిన్నర సాగిన దత్తా సామంత్ నిర్వహించిన బొంబాయి బట్టల మిల్లు కార్మికుల సమ్మె గురించి దాని పర్యవసానాలు కరీంనగర్ జిల్లాకి తిరిగి కార్మికులు తమ పల్లెల్లోకి వెళ్లడం, బతుకుల్లో వచ్చిన పరిణామాలను అదే సమయంలో జరిగిన అంకం నారాయణ, వాసమ్ గజేందర్‌ల ఎన్‌కౌంటర్‌ను చిత్రించాను. ఆ తర్వాత చరిత్ర ఎంతో గడిచిపోయింది. ఎన్నో పరిణామాలు సంభవించాయి. కార్మికవర్గంలో విప్లవచైతన్యం మరింత పెరిగింది. మరోవేపు అవే నగరాల్లో మత తత్వం బుసలు కొడ్తూ ఎదుగుతూ వచ్చింది. వీటన్నిటినీ 'అంతస్సూత్రం కవితలో ఒక దీర్ఘ కావ్యంలా, డాక్యుమెంటులా దృశ్యీకరించాడు. సమాజం ఎంత సంక్లిష్టంగా, సంఘర్షణాయుతంగా మారుతుందో ఈ కవిత స్పష్టం చేస్తుంది. ఈ కవిత చదివాక ఆ మూడ్ నుండి బాహ్యప్రపంచంలోకి రావడం అంత సులభం కాదు. మూడ్ అంటే మానసికమైనది కాదు, అది సామాజిక చరిత్రను మనముందు వుంచడం వల్ల కలిగే చైతన్యం.

'వాడు దారం తెంపడానికే వచ్చాడు / ఆధారం / దప్పికలో కాలువలో / జీవధారయై ప్రవహించిన దారం'... 'ఒక నీటిచుక్కపై శబలతను తుంచే / ఒక ఉప్పురాయిపై లావణ్యాన్ని చెరచే'... 'మానవ వనరుల రహస్యాన్ని / వేళ్ల చివర చిగురులో దాచిన / చేతుల్ని ఛేదించడానికే వచ్చాడు'... 'చేతులు షాక్‌కొట్టి పడిపోయాయి / కాళ్ల కింది నేల రియల్ ఎస్టేట్ అయింది / ట్రేడ్‌యూనియన్ లీడర్లు బ్రోకర్లయినారు'... 'ఏడాదిపాటు సమ్మె ఒక ఆవాన్ పాటయింది / ఏడాదిపాటు సమ్మె ఒక నవజవాన్ ఉద్యమమయింది / ఏడాదిపాటు సమ్మె గ్రామాల్లో గానమయింది / ఏడాదిపాటు సమ్మె ఎక్కడో మారుమూల జగిత్యాలపల్లెలో / అంకం నారాయణ వాసం గజేందర్‌ల ఎన్‌కౌంటర్ అయింది / సమ్మె ఓడిపోయింది / షాక్ కొట్టిన చేతులు చచ్చుబడ్డాయి / చాల్‌లో ఒక సాంస్కృతిక చలనం మొదలయింది'... 'చేతివృత్తులు వేళ్లు తెగిన చెట్లవలె కూలిపోయాయి'... 'గాలిపటం తెగినపుడు పటం కోసమే కానీ / తెగిపోయిన మాంజా కోసం వెతకం కదా'... 'సూరత్‌లో పైజామా ఊడదీసి / సున్తీ వెతికిన కాషాయపు కళ్లల్లో / ఖండిత శిరస్సుల రక్తధారలేమిటి-'... ఖండించడంలోనే ఒక హింసాప్రవృత్తి ఉన్న / నాగరికతా పరిణామం సంగతి ఏమిటి- / రోడ్డు వెడల్పయినకొద్దీ / వేగమయ్యే ప్రమాదాల ప్రగతి ఏమిటి?'... 'కాలిబాటలు తారురోడ్లయిపోయి / ఫుట్‌పాత్‌లు 'మెయిన్‌స్ట్రీమ్'లో కలిసిపోయి / నడకే నేరమైన హైవే నాగరికతలో / దారులే కరవైనపుడు ఇంక దారం ఏం సుతారం'... 'కత్తిచీల్చిన గర్భంలోంచి చిమ్మిన నెత్తురే కారగా / ఏ కవీ ఏం చేయగలడు నేరుగా'... ఈ కవితకి ప్రత్యేకంగా వ్యాఖ్యానం ఏమందించగలం? చదివి ఆ అనుభూతుల్లో జీవించాలని చెప్పడం తప్ప.

కొందరు కవులు భావాలు మేస్తూ బతుకుతూ సమాజానికి ప్రత్యేకంగా సామాజిక ఆచరణను ఏమీ చేపట్టకపోయినా ప్రజానుకూలం, విప్లవానుకూలం అని ప్రకటించుకుంటూనే మీ అభిమానులం అంటూనే విప్లవ సాహిత్యకారుల వీపులపై గుర్రం ఎక్కే పనిచేశారు. అందుకు ఫలాన వస్తువు పట్టించుకోలేదని, ఫలాన విధంగా శిల్పం లేదని విమర్శించారు.

ఈ కవి విప్లవ సాహిత్యానికి, విరసానికి ఒక ప్రతినిధిగా వీటన్నిటికీ కవితల్లో కూడా జవాబులిచ్చాడు. సాహిత్య చరిత్రలో ఈ వస్తుశిల్ప చర్చ మిత్రపూరితంగా ఎలా సాగిందో రికార్డు చేయడం ఎంతో అవసరం. దేవీప్రియ అనే కవి ప్రధానంగా జర్నలిస్టుగా జీవిస్తూ ఆ యా విషయాల పట్ల వెంటది వెంట దినపత్రికలో రన్నింగ్ కామెంట్రీ రాసేవాడు. తనంత వేగంగా ఇతరులు కూడా రాయాలని అతని తపన. సామాజిక ఉద్యమం కూడా అంతే వేగంగా కదలాలని అతని ఆశ.

అయితే నిత్యనిర్బంధాల్లో ఏది ముఖ్యం, ఏది ఎంత మేరకు చేయాలి, మనకున్న మానవ వనరులు, కార్యకర్తలు ఎంత అనే అంచనాలను అనుసరించి ఉద్యమాలు, కార్యక్రమాలు తీసుకుంటాయి. ఎన్నో చేయాలని చూసే కవులకే ఉన్నప్పుడు చేసే కవులకు, ఉద్యమకారులకు ఇంకా ఎంతో ఉత్సాహం, ఉద్వేగం ఏమీ చేయలేకపోతున్నామనే బాధ ఎన్నో రెట్లు ఎక్కువగా వుంటుంది. ఈ విషయం కేవలం చూసే కవులకు, రాసే కవులకు, విప్లవాభిమానులకు అర్థం అవుతుందా? సందేహమే. అర్థమైతే తాను కూడా విప్లవం కోసం, ప్రజల కోసం కొంత పనిచేస్తాడు. సహకరిస్తాడు. ఆ క్రమంలో విప్లవ కవులు, విప్లవకారులు సామాజికంగా, మానవ వనరుల పరంగా ఎదుర్కొంటున్న పరిమితులు, వారి హృదయంలోని ఆవేదన, ఆర్ద్రత కూడా తెలిసివస్తాయి. ఈ లింకు లేకపోవడంవల్ల చూసే కవులు కదలడంలేదని అనుకోవచ్చు. అలాంటివారికి ఈ కవి ఎలా స్పందించాడో చూడండి.

'అప్నా సూరత్ బొంబాయి' కవితలో 'ఎంతో చేసామనుకుంటున్న మనమందరికంటే / అజంతాలే

నయమనిపించి / అధివాస్తవిక ఆశాభంగాలు రాయొద్దుగానీ దేవీప్రియా, / మనం చేయాల్సినంత చేయడం లేదనీ / చేసింది చెట్టులోని చీడపురుగు తినేస్తుందనీ ఒప్పుకుంటున్నాను'... 'తిలక్‌ను విడిపించుకున్న ఈ శతాబ్దపు మొదటిపాదం నుంచీ / నవజవాన్ భారత్‌సభ ఎనభైల దాకా / కెరటాలు కెరటాలుగా కదిలిన కార్మికశక్తి'... "ప్రతి ఊరికీ ఒక మాలపల్లె అస్పృశ్యంగా వున్న మాతృదేశం మనది / పట్నాలకిప్పుడు ముస్లింలు అస్పృశ్యులు'... 'వలసపోతే ఎక్కడికని పోగలం / అవి మళ్ళీ మీ కాశీ ప్రయాణాలే అవుతాయి'... 'ఇక్కడ పిడికెడు అగ్రకుల దురహంకారం / మెజారిటీ మత విశ్వాసంగా చెల్లి / హిందూ జీవన విధానమని దబాయిస్తున్నది'... అని కవి కార్మిక చైతన్యం మహారాష్ట్ర, గుజరాత్ కార్మికుల్లో పెరగడాన్ని అదే సమయంలో శివసేన, ఆరెస్సెస్, బిజెపి, హిందూ మత తత్వ పరివారం సృష్టిస్తున్న అగ్రకుల క్రమాలు రెండు పాయలుగా కొనసాగుతున్న చరిత్రను దేవీప్రియ ముందుంచాడు.

అది మత తత్వం కాదని, అవి మతకలహాలు కావని, రాజకీయ అధికారం కోసం చేస్తున్న కుట్రలో భాగంగా మత తత్వాన్ని పెంచి పోషిస్తున్నారని స్పష్టం చేస్తాడు. ఇలా కవి మత తత్వం పేరిట రెచ్చగొట్టిన ప్రతి సందర్భంలో కవితలు, వ్యాసాలు, ప్రసంగాలు, సంపాదకీయాలు మొదలైనవాటి ద్వారా విస్పష్టంగా ఖండించాడు. మైనారిటీల పక్షం వహించాడు. హిందువుల పేరిట కొనసాగుతుందని హిందువులోని మైనారిటీ అయిన అగ్ర కుల దురహంకారమని సమయం వచ్చినప్పుడల్లా స్పష్టం చేస్తూనే వున్నాడు. 'అయోధ్య రామా! సయోధ్యకు రామా! మొదలైన కవితల్లో ఇది గమనించవచ్చు.

13

అమెరికన్ సామ్రాజ్యవాదం దోపిడీ, యుద్ధాల తీరు

ఈ కవి ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ మొదలైన దేశాలపై అమెరికా దాడి చేయడాన్ని ఒక కొత్త కోణంలో ఖండిస్తాడు. ప్రభుత్వాలు చెప్పే కోణానికి ఇది భిన్నమైనది. అమెరికా చెప్పే కారణాలకు పూర్తిగా వ్యతిరేకమైనది. రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న అన్ని దేశాలు గెలిచినా, ఓడినా బలహీనపడిపోయాయి. ఒడ్డున కూర్చున్న అమెరికా మరింత బలపడిపోయింది. అప్పటినుంచి అగ్ర రాజ్యంగా, సామ్రాజ్యవాదంగా ఎదుగుతూ వస్తున్నది. నయాన భయాన బెదిరిస్తూ ప్రపంచంలోని పలు దేశాల్లో గల పెట్రోలు, ఖనిజాలు, వనరులు మొదలైన వాటన్నిటినీ చవకగా కొట్టెయ్యాలని చూస్తున్నది. కొట్టేస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్య విధానంలో డాలర్‌ను అంతర్జాతీయ కరెన్సీగా మార్చి బంగారాన్ని ఆ స్థానం నుంచి తొలగించింది. తన డాలరు విలువను పెంచుకుంటూ ఇతర దేశాల కరెన్సీ విలువను తగ్గిస్తూ వస్తున్నది. ఉదా॥కు 1947 ఆగస్టులో ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇంగ్లాండులోని పౌండు, ఇండియాలోని రూపాయి, అమెరికాలోని డాలరు ఒకే విలువ కలిగివుండేవి. ఒక డాలరుకు ఒక రూపాయి విలువ ఉండేది. ఇప్పుడు ఒక డాలరుకు 45 రూపాయల విలువ. నిజానికి రూపాయి డాలరు నిజ విలువ 5 రూపాయల నుండి 7 రూపాయల మధ్యే వుంది.

అనగా 30 వేల జీతం తీసుకునే ఇక్కడి లెక్చరరు ఎలా బతుకుతున్నాడో అమెరికాలో 4 వేల డాలర్లు పొందుతున్నవాళ్లు అదే స్థాయిలో బతుకుతున్నారు. కాని డాలరుతో రూపాయి విలువను 7 రెట్లు అనగా 700 శాతం తగ్గించింది అమెరికా. అనగా వంద కోట్ల డాలర్లకు 700 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా సుమారు 45 వేల కోట్ల రూపాయలను చెల్లించవలసి వస్తున్నది. ఇంత మోసపూరితమైన ద్రవ్య మారకం ద్వారా ఇండియా లక్షల కోట్ల రూపాయల సంపద దోపిడీ చేయబడుతున్నది.

అలాగే మరో దేశంలో తానే పెట్రోల్ కంపెనీలను నెలకొల్పుకుంది అమెరికా. ఆ కంపెనీలకు అమెరికా కోరిన చవక ధరలకు పెట్రోల్ అమ్మాలని అక్కడి దేశాలను బెదిరిస్తున్నది. ఆ దేశాలపై యుద్ధాలను ప్రకటించి ఏకపక్ష యుద్ధం చేస్తున్నది. మధ్యయుగాల్లో మధ్యాసియా పాలకులు ఇండియా మీదికి దాడికి వచ్చి రాజులను ఓడించి తమ దేశంలో సంపద సృష్టించడానికి వేలాదిమంది వృత్తి నైపుణ్యం గల ప్రజలను తరలించుకు వెళ్లారు. అది ఆనాటి మాట. ఇవ్వాళ రూపాయి విలువ తగ్గించి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల పేరిట, ఔట్‌సోర్సింగ్ పేరిట వృత్తినైపుణ్యం గల ప్రజలను అమెరికా తరలించుకుని పోతున్నది. చైనా దేశం ఒకటే ఈ క్రమానికి భిన్నంగా ఎదుగుతున్నది. ప్రపంచీకరణలో అమెరికా ఎత్తుగడలు చైనా మీద పారలేదు. అమెరికా మార్కెట్లోకి చైనా సరుకులు గంగానదిలా ప్రవహించి అమెరికా మార్కెట్‌ను ముంచేస్తున్నాయి.

ఈమధ్య మా పిల్లలు అమెరికా నుంచి వస్తూ కొనుక్కొచ్చిన సరుకుల్లో నాలుగింట మూడొంతులు చైనా తయారీయే. అమెరికా కంపెనీల కోసం చైనాలో తయారయ్యాయి అని వాటిమీద ప్రచురించబడింది. అయితే ఆ అమెరికా వున్న కంపెనీలు అమెరికావో, చైనావో, జపాన్‌వో, ఇజ్రాయిల్‌వో తెలియదు. 2000ల ఏళ్లుగా భారత ఉపఖండంలోని వనరులపై, వృత్తినైపుణ్యంపై కన్నేసిన ఇతర ప్రాంతాలు ఇక్కణ్ణించి మనుషులను, సరుకులను శతాబ్దాల తరబడి తరలించుకుని వెళ్లాయి. గ్లోబలైజేషన్‌లో తిరిగి ఇలాంటి క్రమం మొదలైంది. ఇది ఇప్పుడు ఎగుమతి పేరిట కొనసాగుతున్నది. బౌద్ధం తెచ్చిన ప్రపంచీకరణ చరిత్ర చైనాకు ఈ ఆధునిక గ్లోబలైజేషన్‌లో చరిత్ర ఎంతో గొప్ప అనుభవంగా ఉపయోగపడిందని ఎబికె ప్రసాద్ వంటి కొందరి అభిప్రాయం.

చైనా తన సరుకులను, మానవ వనరులను ఎగుమతి చేస్తున్నది. ఇండియా ఇంకా ఆ స్థాయిని అందుకోలేదు. అందువల్ల యూరప్, అమెరికా, చైనా దేశాల సరుకులు ఇండియాలోకి కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతున్నాయి. మానవ వనరులను మాత్రం అమెరికాకు, యూరప్, ఇజ్రాయిల్ అరబ్బు దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నది. స్థానిక, దేశీయ మానవ వనరులను, ప్రకృతి వనరులను ఉపయోగించుకుని చైనా లాగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రవేశిస్తే అమెరికా, యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థలు రెండేళ్లలో కుప్పకూలిపోతాయని అందువల్ల గ్లోబలైజేషన్‌ను ఆహ్వానించాలని మరికొందరి అభిప్రాయం.

అమెరికా గత 25 ఏళ్లుగా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నది. యుద్ధ సామగ్రిని అమ్మడం ద్వారా, డాలరు

విలువను పెంచి ఇతర దేశాలకు కరెన్సీ విలువను తగ్గించి, స్విస్ బ్యాంకుల్లో వున్న రహస్య ఖాతాల్లోని ఖజానాను, జపాన్, ఇజ్రాయిల్ దేశాల పెట్టుబడులను తనకనుకూలంగా మలచుకుని మేకపోతు గాంభీర్యాన్ని ప్రకటిస్తున్నది. మరోవేపు ఆయుధాలు అమ్మడానికి, పాత ఆయుధాలు చెల్లుబాటు కావడానికి దేశాల మధ్య యుద్ధాలను రెచ్చగొట్టి, తానే యుద్ధాన్ని ప్రకటించి ఆయుధ సేకరణను అనివార్యం చేస్తూ ఆ యా దేశాల సంపదను అమెరికా ఆయుధ కంపెనీలకు చేరేట్టు చేస్తున్నది. ఇలా తన ఆర్థిక సంక్షోభాన్ని ఇతర దేశాల సంపదను కొల్లగొట్టడం ద్వారా, ఇతర దేశాల ప్రజల జీవనప్రమాణాలను దిగజార్చడం ద్వారా పరిష్కరించుకుంటున్నది.

ఇలా గత 60 ఏళ్లుగా అమెరికా దోపిడీ, అణిచివేత పెరుగుతూ వస్తున్నది. సోషలిస్టు రష్యా, అమెరికా సామ్రాజ్యవాదాన్ని అడ్డుకుంది. 1985లో రష్యా 13 దేశాలుగా విడిపోయింది. దాంతో అమెరికాకు ఎదురులేకుండాపోయింది. దీన్నే ఏకధృవ ప్రపంచం అని పిలుస్తున్నారు. అమెరికా ఇలా 60 ఏళ్లుగా సాగిస్తున్న కుట్రపెత్తనంతో కమ్యూనిజానికి, రష్యాకు వ్యతిరేకంగా అంటూ ఎన్నో దేశాల్లో తిరుగుబాట్లను, సైనిక పరిపాలనను, మత తత్వాన్ని, టెర్రరిస్టులను పెంచి పోషించింది. ఆ తర్వాత అవి అమెరికా అదుపాజ్ఞలను ధిక్కరించాయి. అమెరికాను వ్యతిరేకించాయి. అమెరికా సృష్టించిన టెర్రరిజమే ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు కొనసాగుతున్నది. అమెరికా తిరిగి కొత్త పాట ఎత్తుకొని టెర్రరిజానికి వ్యతిరేకంగా అంటూ యుద్ధాలను, దాడులను కొనసాగిస్తున్నది. ఈ చరిత్ర అర్థం చేసుకోకుండా ఇవాళ టెర్రరిజాన్ని ముస్లిం ఫండమెంటలిజాన్ని అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. అంతేకాదు, కవి మరింత చరిత్ర లోతుల్లోకి వెళ్లి ఎంత గొప్పగా కవిత్వీకరించాడో చూడండి.

'పాత నాగరికత నదుల ఒడ్డునైతే / కొత్త నాగరికత పెట్రోల్ బొడ్డులో జన్మించింది / అరబ్ దేశాల బొడ్డు కోసి పెట్రోల్ శిశువు నెత్తుకపోవాలని / సామ్రాజ్యవాదం అర్థశతాబ్దంగా చేస్తున్న కుట్ర ఫలితమే నీ నరమేధం - జెనోసైడ్'... పాలస్తీనానడుగు / నిలవనీడలేని చోట ఎడారిలో ఏబయ్యేళ్ళ / ప్రజల పోరాటాల గుడారాలనడుగు / అజర్‌బైజాన్ నుంచి బోస్నియా దాకా / లిబియా నుంచి సోమాలియా దాకా'... 'ఇరాక్‌లో మనమంతా పోల్చుకున్న నేరస్తుడు / ఇవాళ ప్రపంచమంతటా 'మతకలహాలు' సృష్టిస్తున్నాడు / ఆశల్లా చచ్చీ చెడీ గెలిచిన బుష్ ఓడిపోయాడు / ఐరాస మరణశాసనం రాసినా సద్దాంహుస్సేన్ అలసిపోలేదు'... జగన్మోహిని ప్రపంచమార్కెట్ సరుకులమాయలో పరీకయింది' అంటూ గ్లోబలైజేషన్, సామ్రాజ్యవాదం, ప్రపంచబ్యాంకు మూడూ అమెరికా, యూరప్ ప్రయోజనాల కోసం ప్రపంచాన్ని దోపిడీ చేయడానికి, అణిచివేయడానికి పుట్టిన బుద్ధులే అని స్పష్టం చేస్తాడు.

14

అమరత్వం ఎలా రమణీయమైనదో చెప్పిన కవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ విప్లవకారులను మోసపూరితంగా పట్టుకుని చిత్రహింసలు పెట్టి, చంపివేసింది. కొందరి శవాలను ఆనవాళ్లు లేకుండా చేసింది. కొన్ని శవాలను తల నుండి మొండాన్ని వేరుచేసి స్తంభాలకు వేలాడదీసింది. భయానకమైన వాతావరణాన్ని సృష్టించి ప్రజలను పిరికివాళ్లుగా మార్చడానికి వలపన్నింది. కవి ఈ కుట్రను, వలను ఛేదించదలచుకున్నాడు. పిరికితనం కాకుండా ఆ సంఘటన నుండి ఒక విజయకేతనాన్ని ఎగురవేసి ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచిన తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది.

విషాదాన్ని, విలాపాన్ని, ఆత్మీయతను, అనుబంధాలను, ఆత్మవిశ్వాసాన్ని ఎంత వైవిధ్యపూరితంగా ప్రతిసారీ కొత్త వ్యక్తీకరణతో రాయడం ఎంతో కష్టం. ఒకే వస్తువును తీసుకుని 50 కవితలు ఒక వాక్యం కూడా పోలిక లేకుండా చర్వితచరణం కాకుండా రాయడం ఎంతో కష్టం. రెండు రాయవచ్చు, పది రాయవచ్చు. కాని పదుల్లో వందల్లో అనుబంధాల క్రమాలు ఉన్నప్పుడు వాటి వైవిధ్యాన్ని కనుక్కోవడం వాటి ప్రత్యేకతను కవిత్వంలో నిలబెట్టడం అంత సులువు కాదు. ఎంతో పరిశీలనాశక్తి ఉన్నపుడే అది సాధ్యం. విప్లవం కోల్పోయిన అమరుల గురించి రాసేటప్పుడు కవి ఈ సంక్లిష్టతను ఎదుర్కొన్నాడు. దాన్ని వస్తువైవిధ్యంగా, శిల్పవైవిధ్యంగా, వ్యక్తిత్వ వైవిధ్యంగా మలిచి చిత్రించిన తీరు ఆశ్చర్యం గొలుపుతుంది. అలా అని వారి జీవితాలను శిల్పాలుగానో, నిర్జీవ కళాఖండాలుగానో, నినాదాలు గానో చిత్రించలేదు. ఈ కవి కవిత్వం చదివితే ఎవరికైనా వారి పట్ల కళ్లు చెమరుస్తాయి. కవితకు ప్రయోజనం అంతకన్నా ఇంకేం కావాలి?

అమరత్వంలోని రమణీయతను ఎన్ని రకాలుగా అభివ్యక్తీకరించాడో చూడండి.

'ఒంటరి కన్నీళ్లు క్రమంగా సమూహమై మా కన్నీరే పూలై' అంటాడు ఒకచోట. 'మీ చావెక్కడ? శత్రువు గుండెల్లో' అంటాడు మరొకచోట. 'మృతదేహాలూ నిషేధిత ప్రాంతాల్లో జనం కవాతులు నడిపినచోట' అని ఇంకొక చోట అంటాడు. 'సున్నితమైనవన్నీ ధ్వంసమైనవి' అంటాడు వేరొకచోట. సున్నితమైన నిజాలు అని మరొకచోట చెప్తాడు. ఇంకో కవితలో 'పెదవులపై తల్లి చనుబాల ధార తడి ఆరలేదు, కుతి కూడా తీరలేదు, తలాపున గోదారుండి నెర్రెలువాసిన బీడుదేహం' అని చిత్రిస్తాడు.

'వీరుడు' కవితలో కవి అనేక జ్ఞాపకాలను ఇలా గుర్తుచేస్తాడు. 'ఇల్లు ఖాళీ చేయడమంటే / ఇదివరకటి అనుబంధాలేవో వదిలేయడమే గదా'... 'మా ఇల్లంతా అతడు సగం భుజం మీద / సగం సైకిల్ మీదా మోసాడు / అప్పటినుంచి మామధ్య పెనవేసుకున్న అనుబంధం పనే'... రాజకీయాలంటే ప్రజలకు సేవచేయడం అని / మేధావులకు అర్థమయ్యేలోపుగానే / ఆయన ప్రజల్లోకి వెళ్ళిపాయాడు / ఎదురుపడి మాట్లాడడానికే కాదు / ఫోన్‌లో మాట్లాడడానికీ ఎగపోస్తూ మాటలు వెతుక్కునేవాడు'... 'ఏ పుట్టలో ఏ పాముందో అనే భయంకన్నా / ఏ మనిషిలో ఏ మంచి వుందో అనే భరోసాతోనే బలాదూర్‌గా తిరిగాడు' అని అతని రూపాన్ని, స్వభావాన్ని, త్యాగాన్ని దృశ్యాలు దృశ్యాలుగా మనకళ్లముందుంచుతాడు.

'హాయి వస్తాం' కవితలో వీరుల త్యాగం, ఆచరణ ఎంతగా విస్తరించుకుని దేశమంతా ప్రవహిస్తున్నదో ఇలా వ్యక్తీకరిస్తాడు. నల్ల ఆదిరెడ్డి గురించి 'కొత్తగట్టు నుంచి మెట్టుమెట్టుగా / ఆంధ్ర

దండకారణ్య బీహార్‌లను / తన ప్రవాహ చొరవతో నిర్మించిన / మానేరు నాగేటి చాళ్ళలో / గంగా కావేరులై ప్రవహిస్తున్నది' అని మహోన్నత వ్యక్తిత్వాన్ని కీర్తిస్తాడు.

మనిషి పట్ల స్పందించే తీరును రచయితలే సమాజానికి నేర్పవలసి వుంటుంది. అందుకు కొత్త సెంటిమెంట్లను సృష్టించి అందించవలసి వుంటుంది. కొత్త భావాలను సన్నివేశాలుగా మార్చి మనిషిని కదిలించవలసి వుంటుంది. ఉన్నది చిత్రించడమే కాదు, ఎలాంటి భావం సృష్టించాలో అందుకనువైన దృశ్యాలను కల్పించాలి. సృష్టించాలి. వాటి ద్వారా మనిషిని కదిలించాలి. శరత్‌బాబు, ప్రేమ్‌చంద్ ఈ పనే చేశారు. అందుకే వారంతా మానవాళికి అంత ప్రేమ. ఈ కవికి ఉన్నది ఉన్నట్టు రాసినా స్పందన తీసుకువచ్చే సంఘటనలే ఎదురయ్యాయి. అది ప్రజల జీవితం నుండి వచ్చిన విషాదం. దాన్ని ఎలా పట్టుకున్నాడో 'గుర్తుతెలియని నక్సలైట్ శవం' అనే కవితలో చూడవచ్చు. 'గుర్తు తెలియని నక్సలైట్ శవమయితే నాకిచ్చెయ్యండి / గుర్తింపు పొందిన నక్సలైట్‌ను కదా 'నేను' / కడుపులో పేగుకదిలిన ఏ తల్లికయినా చూపించండి' అంటాడు. ఇది ఒక కన్నతల్లి కడుపుకోత. ఈ మాటతో హృదయం బాధతో కలుక్కుమంటుంది. గుండెలో బాధ ఎగదన్నుతుంది. ప్రతి మనిషిలో మాతృహృదయం మేల్కొంటుంది.

'ఆ ముగ్గురు' కవితలో ఉద్యమ విస్తృతి, వ్యాప్తి ఎలా జరిగిందో చెప్తాడు. ఒకటి మరొకటిగా మారుతూ పాతది కొత్తది రెండూ కొనసాగే క్రమాన్ని చిత్రిస్తాడు. పారిస్ కమ్యూన్, సోషలిస్టు రష్యా, సోషలిస్టు చైనా విప్లవాలు ఒకటి మరొకటిగా మారుతూ పాతది కొత్తది భావాల్లోనూ, భౌతికంగానూ నిలిచిపోయిన క్రమం కళ్లముందున్న చరిత్ర. పారిస్ కమ్యూన్ పోయిందా? ప్రపంచ విప్లవాల్లో అంతర్లీనంగా కొనసాగుతూనే వుంది. నక్సల్బరీ పోయిందా? జగిత్యాల పోయిందా? అవి ఎక్కడికీ పోలేదు. భావజాలంలో, చరిత్రలో, వర్తమాన విప్లవాల్లో అంతర్లీనంగా కొనసాగుతూనే వున్నాయి. అందుకే ఒక కవి 'తిరిగి తిరిగి వచ్చింది నక్సల్బరీ, తనకు మరణమే లేదంది నక్సల్బరీ అని అన్నాడు. అలా ఈ కవి అమరుల గురించి, వారి కలల గురించి, కృషి గురించి 'కడివెండి నుంచి జగిత్యాల దాకా / తెలంగాణ నక్సల్బరీ తెలిమలి రేకలను / ఏటికి ఎదురీది / కొత్తగట్టు చేర్చాలన్న మీ కలల్ని / మీ అంతిమయాత్రలో పోల్చుకున్నాం'... 'ప్రజల మనసులో దాగిన / పాలపిట్ట ఇపుడు / కాలిబాటలే కాదు / పాటయై / కంకుల పిడికిళ్లెత్తిన / ప్రతిజొన్న చేనుపైనా వాలింది / జమ్మిచెట్టు జాడ చెప్పింది' అంటాడు. జమ్మిచెట్టు జాడ చెప్పిందంటే అర్థం ఆయుధాలు తీసుకుని ముందుకు సాగుతాం అని చెప్పినట్టయింది. ఇలా పాత భారతం కథను కొత్త భారతం కోసం చిత్రించడం కవి సారూప్య చిత్రణ నైపుణ్యాన్ని తెలుపుతుంది.

'ఆ ఇద్దరూ వెలుగు వెన్నెలలు' అంటూ విప్లవకారులను ఇలా గుర్తు చేసుకుంటాడు - తరాలుగా గాట్లుపడ్డ నెత్తుటి రొమ్ములు / తలాపున గోదారుండి నెర్రెలువాసిన బీడుదేహం'... 'నదులు పారే ఎడారికదా మనది / మట్టికందని నీళ్ళ మాగాణం కదా మనది / ఇక్కడ కృష్ణమ్మ పారినంత దూరం కరువే / నది వలసపోయినట్టే మనుషులూ ఇక్కడ వలసపోతారు'... పాలమూరు జిల్లాలో పుట్టిన విప్లవకారులను తలుచుకోవడంలో పాలమూరు ప్రజల కడగండ్లను, వలసలను చిత్రించిన తీరు ఆ ప్రాంతపు దయనీయ స్థితిని మనముందుంచుతుంది.

మరొక మహిళా కామ్రేడ్ గురించి, ఆమె వచ్చిన క్రమాల గురించి, ఎదుర్కొన్న సంఘర్షణ గురించి పూసగుచ్చినట్టు కరుణార్ద్రంగా, దయాపూరితంగా చిత్రిస్తాడు. 'ఒక భద్ర జీవితం నుంచి / కాని ఒక ఆదర్శ మధ్యతరగతి విలువల్నించి / ఎమర్జెన్సీ చీకట్లు చీలిన అరుణోదయం నుంచి / ఆమె బయళ్లలోకొచ్చింది'... 'ఒక్కటి కాదు / నిండా నలభై నిండకుండా మూడుజీవితాలు అనుభవించింది'... 'ప్రతి ఇద్దరిమధ్యా ఒక జైలున్నది / ఆమె ప్రశ్న కూడ అదే / పురుషస్వామ్యపు జైలు గురించి'... 'మనుషులున్నచోట స్నేహాలుంటాయి / గతం జ్ఞాపకాలున్నట్లే / వర్తమానం స్పందనలుంటాయి' అని అంటూ విప్లవంలో స్త్రీలు అదనంగా ఎదుర్కొనే సమస్యలను, సంఘర్షణను, దాన్ని పరిష్కరించే తీరును చరిత్రంత స్పష్టంగా రికార్డు చేస్తాడు.

ప్రభుత్వాలు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాక ప్రభుత్వ శాఖలు వాటిని అమలుపరుస్తుంటాయి. పోలీసు శాఖ కూడా అందులో ఒకటి. విప్లవకారులను ఎలాగైనా తొలగించండి అని ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే ఎన్‌కౌంటర్ల పేరిట హత్యలు వేగం పుంజుకుంటాయి. ఎన్‌కౌంటర్లు అన్నీ ప్రభుత్వాలు చేయించే హత్యలే అని వివరించే ప్రజాసంఘాల నాయకులను భయపెట్టి నోరు మూయించాలని వారిని కూడా భయపెడుతుంటారు, హత మారుస్తుంటారు. 35 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ క్రమాన్ని చూస్తూనే వున్నది. అనుభవిస్తూనే వున్నది. అందులో భాగంగా డా॥ రామనాథం, గోపి రాజన్న, జాప లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం వంటి ఎందరో పౌరహక్కుల కోసం పనిచేసినవారు హతులయ్యారు. వీరందరిని తలపోసుకునే కవితల ద్వారా వారిని, వారి చరిత్రను, సామాజిక పరిణామాలను కవితల్లో నిక్షిప్తం చేస్తాడు.

అలాగే 'మనమే కాకపోవచ్చు మనుషులు కలుసుకుంటరు' అంటూ కవి పురుషోత్తంను గుర్తుచేసుకుంటాడు. 'సున్నితమైనవన్నీ ధ్వంసమైనవి' / ఎన్ని సున్నితమైన నిజాలు చెప్పాలనుకున్నవు / నువు కళ్ళతో చూసినవి చెవులతో విన్నవి / మననం ఆకళించుకున్నవి' అని జ్ఞాపకం చేసుకుంటాడు. పౌరహక్కుల సంఘాల్లో పనిచేసే వారు ఎన్ని నిర్బంధాలను ఎదుర్కొన్నారో!

'ఒక సముద్రం - నాలుగు పేర్లు' కవితలో రియాజ్ గురించి గుర్తుచేసుకుంటూ అతన్ని మనం చూస్తున్నంత స్పష్టంగా మనముందుంచుతాడు. కవితో పాటు మనమూ అతని స్నేహితులుగా సాన్నిహిత్యం పొందుతాము. సాహిత్యం సాధించే విశిష్ట ప్రయోజనం ఇది. ప్రభుత్వంతో చర్చలకు వచ్చినవారిని చంపడం ప్రపంచ చరిత్రలో అరుదు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఒక దేశానికి, రాజ్యానికి వుండే ఉదాత్త లక్షణాలు ఇంకా అబ్బలేదు. అందుకే చర్చల అనంతరం జాడలు తీసి, వెంటాడి, వేటాడి చంపడానికి సిగ్గుపడడంలేదు. దీన్ని ప్రజలు ఎందుకు రొటీన్‌గా ఫీలౌతున్నారో అర్థం కాదు. వాజ్‌పేయి పాకిస్తాన్ వెళ్లి వచ్చాడు.

ముషర్రఫ్ పాకిస్తాన్ నుంచి వచ్చి ఢిల్లీలో తను పుట్టిన ఇల్లునూ చూసుకున్నాడు. అనుభూతులనూ కలబోసుకున్నాడు. అయినా యుద్ధం యుద్ధమే.

కాని యుద్ధంలో వుండే ధర్మనీతిని శత్రువులు కూడా పాటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సంస్కారం లేకపోయింది. అందుకే చర్చల్లో పాల్గొన్న విప్లవ ప్రతినిధులను, మధ్యవర్తులను కూడా వెంటాడుతున్నది. ఇది దురదృష్టకరమైన దుస్థితి. ముందు మనిషిని బతకనీయండి. బతికితే అతడు మరింతగా సమాజానికి సేవ చేస్తాడు. ప్రజల్లో అజ్ఞానాన్ని అంతమొందిస్తాడు. చైతన్యాన్ని విస్తరిస్తాడు. పోయేదల్లా కొందరి స్వార్థం, అధికారం మాత్రమే. పోయేటప్పుడు వాళ్ళ కూడా కట్టుకుపోయేదేమీ లేదు. అపకీర్తి తప్ప. అయినా ఎందుకో ఇంత ఆరాటం?

మనుషుల్ని చంపాలని ఎందుకో ఇంత భయంకరమైన హింస. చిత్రహింస. అణిచివేత. ఒక్కసారైనా మనిషిగా బతుకుతున్నందుకు హృదయం కలుక్కుమనదా? పోయేది మన బిడ్డడే అని, కన్నీరు కారదా? చనిపోతున్నది తన పౌరుడే అని హృదయం కరగదా? పాలకుడు కూడా మనిషే కదా? పోలీసు కూడా మనిషే కదా? ఎందుకింత క్రూరంగా వేటాడుతారు? వారి బతుకు వారిని బతకనీయచ్చుగా? ఈ భూమ్మీద ఎన్నో జీవరాశులు బతుకుతున్నాయి. చీమలు బతుకుతున్నాయి. దోమలు బతుకుతున్నాయి. పాములు బతుకుతున్నాయి. పులులు బతుకుతున్నాయి. జింకలు బతుకుతున్నాయి. పులుల కోసం, జింకల కోసం అంతరిస్తున్న పక్షుల కోసం, జంతువుల కోసం ఎకరాల కొద్ది రక్షిత వనాలను ఏర్పాటు చేస్తున్నారు. కొల్లేటి సరస్సులను కేటాయిస్తున్నారు. మనుషుల కోసం పనిచేసే వారికోసం అడవుల్లో బతికేందుకైనా కాసింత అవకాశం ఇవ్వరాదా? అని హృదయమున్న మనిషి హృదయం విలవిల లాడుతున్నది. అది వ్యక్తం కానీయని బాధ.

సిద్ధాంతాలు ఏవైతేనేం, వాళ్ళ ముందు మనుషులు. వాళ్ల మనుషుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మనుషులు. వాళ్ల సిద్ధాంతాల్ని చర్చించు. వాళ్ల ఆచరణల్ని ఖండించు. వాళ్ల ఆశలను, ఆశయాలను, లక్ష్యాలను రూపుమాపు. కాని మనుషులను మట్టుబెట్టి ఆశయాలను రూపుమాపుతారా? మార్క్స్ లేడు. మార్క్సిజం వుంది. గాంధీ లేడు. గాంధీయిజం వుంది. మనుషులు లేకుండాపోతే సిద్ధాంతాలు లేకుండా పోతాయా? దమ్ముంటే, చేవ వుంటే, ధైర్యం వుంటే సిద్ధాంతాలతో ఎదుర్కో. సిద్ధాంతాలను పూర్వపక్షం చేయి. నీ సిద్ధాంతాలేమిటో వారికన్నా గొప్పవి ఎలా అవుతాయో నిరూపించు.

హత్యకు హత్య అనేది ప్రజాస్వామిక సమాజంలో రాజ్యం ఆచరించేదైతే అది రాచరికం కన్నా హీనమైనది. మృగాల కన్న నీచమైనది. మృగాలు ఆకలైనపుడే మంది తెరువుకు పోతాయి. పాలకులు ఎందుకని ఇంత హింస పెడుతున్నారు? ఇంత హింస ప్రయోగించకుండా బతకలేరా? ఇంత పిరికితనం దేనికి? అంటూ ఇలాంటి ఎన్నో భావాలను పాఠకుల్లో కలిగించే కవితలు ఇందులో విస్తారంగా పరుచుకుని వున్నాయి. అందుకే విప్లవకవులంటే పాలకులకు భయం. భయం నుండి, పిరికితనం నుండి పుట్టిన చర్యలు విప్లవకారులను బలితీసుకుంటున్న క్రమంలో కవిగా ఈ కవి వారిని గుండెల్లోకి ఆహ్వానిస్తారు. అందుకు ఎంత ధైర్యం కావాలి? ఇప్పుడు ప్రజలందరికి ఈ ధైర్యం రావాలి అని కవి ఆశ.

అలాంటివారి గురించి కవి అంటాడు - 'తీరికలేని మన కలయికల్ని కలబోసుకుంటున్నాను / నుదుటిమీదికి వాలుతున్న జులపాల నుంచి ఆ చురుకు చూపులు / అలల లోని చేప కళ్లా / వాటినిపుడు చీకటి నక్షత్రాల్లో నిలుపుకుంటున్నాను'...: 'సముద్రం ఒడిలో పుట్టి పెరిగిన నువ్వు / మా నీళ్లన్నీ దోచుకుని మా కన్నీళ్లలో / ఉప్పన మిగిల్చిన కోస్తా రాజనీతిని దగ్గరగా వివరించావు / పోరాటమే కావాలని కోరుకుంటే / కావలికి కరీంనగర్ ఎంత దూరం / శాంతే కావాలని కోరుకుంటే యుద్ధం ఉన్నంతకాలం / చర్చలుంటాయి'... 'అక్టోబరులో నల్లమల అడవినుంచి చర్చల ప్రతినిధివి'... తెలిసి తెలిసి ప్రభుత్వాలు ఎలా పట్టుకుని కాల్చివేస్తున్నారో ఈ కవితలో విప్పిచెపుతాడు. అంతలోనే ప్రజలు, విప్లవకారులు నిరాశ పడకూడదని, ధైర్యాన్ని ఇస్తూ 'మీ అరెస్టుకూ, ఎన్‌కౌంటర్‌కూ మధ్యన ఆ ఆరుగంటలు / ఆరాటపడిన వాళ్లంతా / పోరాటంలో తప్ప మిమ్మల్ని / బతికించుకోలేమని తెలియనివాళ్లు కాదు' అంటాడు.

యుద్ధం వున్నంతకాలం చర్చలు వుంటాయి అనే మాట ఒక గొప్ప సత్యాన్ని గుర్తుచేస్తుంది. వేల ఏళ్లుగా రాజరికాల కాలం నుండి, గణ తెగల కాలం నుండి కూడా ఎన్నో యుద్ధాలు జరిగాయి. ఎన్నో చర్చలు జరిగాయి. రెండు ప్రపంచ యుద్ధాల్లో ఎన్నో చర్చలు జరిగాయి. సంధి ఒప్పందాలు జరిగాయి. శత్రువులు కూడా కలిసి పోరాడారు. రేపు అమెరికా సామ్రాజ్యవాదం ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌పై ఏకపక్ష యుద్ధం చేసినట్టే ఇండియాపై కూడా చేస్తే ఈ ప్రభుత్వాలు వారికి వ్యతిరేకంగా పోరాడక తప్పదు. అప్పుడు ఈ విప్లవకారుల సహాయం తీసుకోక తప్పదు.

చైనాలో ఏం జరిగింది? జపాన్ దాడిని తిప్పికొట్టడానికి కమ్యూనిస్టులు, వాళ్ల అంతదాకా వ్యతిరేకిస్తున్న చైనా ప్రభుత్వం ఒక్కటవ్వలేదా? ఇవాళ సైద్ధాంతిక యుద్ధం జరుగుతున్నది. గ్లోబలైజేషన్ రూపంలో సరుకుల యుద్ధం జరుగుతున్నది. యుద్ధం సిద్ధాంతాల పర్యవసానమే. సిద్ధాంతాలతో పరిష్కరించబడకపోతే యుద్ధం మొదలౌతుంది.

సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని కలుపుకొని తీసుకుని పోవాల్సివుంటుంది. ఎప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విప్లవ ఉద్యమాలు కలిసి సామ్రాజ్యవాద శత్రువును తరిమివేయక తప్పదు. రేపటి యుద్ధం కోసం అయినా, రేపటి శాంతి కోసమైనా నేటి విప్లవకారులు, విప్లవోద్యమం మరింత విస్తరించాలని కోరుకోవడం రాజనీతిజ్ఞత. ముషర్రఫ్‌కు వున్న పాటి విజ్ఞతైనా ఇండియా పాలకులకు వుందా? అని అనుమానం. అమెరికా సహాయం పొందుతూనే బిన్ లాడెన్, తాలిబాన్ ఉద్యమకారులకు అన్నీ తానై ఎలా సాయపడ్డాడో ఇండియా పాలకులు గుర్తించాల్సిన అవసరం వుంది. అలాంటి రాజనీతిజ్ఞులను కోల్పోయిన జాతి, దేశం నిర్వీర్యమౌతుంది. అలాంటివారిని పెంచి పోషించుకోవడం కూడా అవసరం అని రాజ్యం గుర్తిస్తేనే విజ్ఞత.

కవి ఇలాంటివాటిని ఏకరువు పెట్టి విసిగించదలచుకోలేదు.

అతనికి ఆ ఓపిక, తీరిక కూడా లేదు. అతడు దుఃఖంలో వున్నాడు. దుఃఖిస్తూనే వున్నాడు. దుఃఖించేవాడి నుండి జ్ఞానాన్ని పిండుకోవడం ఎలా సాధ్యం? అతనికి ఓదార్పు కావాలి. అతడు తిరిగి గొంతెత్తి మాట్లాడగలగాలి. అప్పటిదాకా దుఃఖాన్నే వ్యక్తం చేస్తాడు. కన్న కొడుకులను, బిడ్డలను వలపోస్తూనే వుంటాడు. ప్రకృతిలో వారిని వెతుక్కుంటూనే వుంటాడు.

'మేఘ్యా' కవితలో 'నీ ఒక్క నెత్తుటిచుక్క నేలపై రాలినా / అది వానచినుకయి చిగురిస్తుందని'... 'ఒక బీభత్స నగర గ్రీష్మంలో / మూడేళ్ళ క్రితం నిలిపిన విజయకేతనం వలె నువ్వు.' ఇంకా ఇలాంటి ఎందరో యువ కిశోరాల గురించి, భూకంపాల గురించి, వరదల గురించి, కరవుల గురించి, ప్రాజెక్టు నిర్వాసితుల గురించి, ప్రపంచబ్యాంకు సూచనలను అనుసరించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎలా ప్రవర్తిస్తున్నాయో కవి ఇలా చిత్రిస్తాడు.

కవి మానవాళి ప్రతినిధిగా ఎంతగా తపించిపోతాడో! అతన్ని కేవలం విప్లవ పార్టీ కోసం పనిచేసేవాడని అనడానికి నోరెలా వచ్చిందో? 'భూమి కంపించినా చావు ఒక వార్తేనా?' అని కవి 'నాకు పీడకలలో ఒళ్ళు జలదరించి / ఇల్లు అల్లల్లాడినట్లు అనిపించిన రాత్రేనా / బిడ్డలారా / భూగర్భంలో జీవసమాధి అయిపోయారు'... 'బురదా బండరాళ్ళ బతుకులో / బరువయిన కల ఏదో పరిసమాప్తమయి వుంటుంది'... 'మీ కాళ్ళకింది నేలను / ప్రపంచబ్యాంకే కాదు / ప్రకృతి కూడ పక్కకు లాగేస్తున్నదట'... 'బిడారి దాహం / ఒంటె కడుపు చీల్చితే తప్ప తీరనట్లు'... అంటూ సామాజిక విశ్లేషణను ప్రజలకు అందిస్తాడు. తన తప్పును కప్పిపుచ్చుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తాడు.

ప్రజలను నిర్వాసితులను చేసి ప్రాజెక్టులు కట్టేది ఎవరికి? నిర్వాసిత ప్రజలకు అందులో లాభమేమైనా వుందా? వారి జీవితం, సంస్కృతి, సహజీవనం తునాతునకలై జాతులకు జాతులే, తెగలకు తెగలే నశించిపోవాలా? నగర నాగరికతలో వాళ్లు పనిమనుషులుగా, రిక్షా కార్మికులుగా, అడ్డా లేబరుగా, వేశ్యలుగా మారడానికోసమా ప్రాజెక్టులు? వారి జీవితాల్లో వెలుగు నింపేదైతే వాళ్లెందుకు వ్యతిరేకిస్తారు? ఈ ఇంగితజ్ఞానం ప్రభుత్వాలకు ఎందుకు లేకపోయింది? మేధాపాట్కర్, నర్మద ప్రాజెక్టు బాధితులకోసం ఏళ్లుగా చేస్తున్న పోరాటం ఓడిపోయినట్టేనా? మానవత్వం ఓడిపోతే ఇక మనిషికి మనుగడ ఎక్కడ? ఈ దేశంలో అభివృద్ధి పేరిట ప్రాజెక్టులు, పరిశ్రమల పేరిట 25 శాతం గిరిజనులను నిర్వాసితులను చేశారు. వారి బతుకు బాగోగులను పట్టించుకున్నవారేరి? కళ్లు చెమర్చినవాళ్లు కడుపు ఎండిపోయిన వారికి ఆసరా ఇవ్వడం కూడా నేరమా? అరుంధతీ రాయ్ చేసిన పని ఇదే కదా? ఈ నేపథ్యాన్ని కవి ఇలా అక్షరీకరించాడు.

'కోయనాల నుంచి నర్మదాల దాకా / కోటికి పడగెత్తిన ప్రాజెక్టులు / కూటికి లేనోళ్ళనే కాటేస్తాయి'... 'ఎవరి కన్నీళ్ళ / నాగరికభాషకూ అర్థం కాదు / అభివృద్ధి వాదానికీ అంతపట్టదు'... 'కంకర రేగడి నేలల్లో / జొన్న సంకటి రొట్టె కోసం / ముప్పొద్దుల పనిచేసే / ముతక బట్టల ముసలి మూర్ఖుల / మనోగతం ఏమిటో...' 'మీ కళేబరాల మీది ముక్కుపుల్లా / చెవిపోగూ కాలి కడియాల వేట ముగించుకొని / గ్రామాలకు గ్రామాలే శ్మశానాలైన / సామూహిక శవదహనాల మృత్యుహేలలో / పాలతో స్నానమాడి / సూతకం వదులుతారు'... ఇలాంటి నిర్వేద దుస్థితికి పరిష్కారం లేదా? సరుకుల మాయలో పడి, వినియోగదారి సుఖలాలసత్వంలో పడి తోటి మనిషిని పట్టించుకోకపోతే ఇది సమాజం ఎలా అవుతుంది? ఎవరి సుఖం వాళ్లు చూసుకుంటే అవి అడవే తప్ప పౌరసమాజం కాదు. నాగరికం ముసుగులో జంతు సంస్కృతి పెరిగిపోతున్న క్రమం పట్ల కవి ఆవేదన చెందుతాడు.

స్మృతిలో ఆర్ద్రత, అనుబంధాలు

కవి మరణం సృష్టించే శూన్యాన్ని చాలా కవితల్లో ఎంతో బలంగా చెప్పాడు. ముఖ్యంగా అలిశెట్టి ప్రభాకర్ గురించి రాసిన కవితలోనూ, నర్సులా వచ్చావు కవితలోనూ దీన్ని మరింత ఉన్నతంగా చెప్పాడు. అలాంటి అవ్యక్త శూన్యాన్ని చెప్పే మరో బలమైన కవిత ఇది.

'అభాగ్యజీవుల భాగ్యయుగానికి...' కవితలో 'మృత్యువెంత అవ్యక్తశూన్యాన్ని హఠాత్తుగా సృష్టిస్తుందో / ప్రేమ తొడికిసలాడే మెరిసేకళ్ళు అదృశ్యమవుతాయి / అంట్లు తోమి అన్నం వండి అయినవాళ్ళవీ కానివాళ్ళవీ / రోగులవీ ఉచ్చబట్టలూ పీతిగుడ్డలూ ఉతికి / సేవలు చేసి సేదదీర్చి / బలాత్కారాలను అసహ్యంతో తోసిసి / మందులూ ఇంజక్షన్లూ యిచ్చి / జెండాలు పట్టి పిడికిళ్ళు బిగించి జైకొట్టి / పునర్నవించిన జీవితంలో అక్కునచేస్కుని / తుపాకి పట్టిన చేతులు నిశ్చితనమైపోతాయి / కలసినపుడు గలగల ప్రవహించే మాటలు / ఇంకెప్పుడూ జ్ఞాపకాల్లో తప్ప గాలిలోనూ వినిపించవు'... 'మింగనూలేని కక్కనూలేని అనుబంధాలు / కడుపులో పేగుల్ని నులిపెట్టినట్లు / నరాల ట్రాన్స్‌ఫార్మర్లు పేలినట్లు / మనసొక్కటే కాదు మనిషంతా నిద్రరాని / ఒక నీలిమంట'... అంటాడు కవి. ఇంకా మాట్లాడడానికి ఏమి మిగిలిందని? భౌతిక శూన్యమూ, జ్ఞాపకాలు తప్ప.

నేపాల్‌లో 30 ఏళ్లుగా మార్క్సిజం దృక్పథంతో విప్లవం కొనసాగుతున్నది. నేపాల్ తద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్శిస్తున్నది. ఎందుకంటే రష్యా, చైనా దేశాల్లో విప్లవ క్రమాలు, ప్రభుత్వాలు పలుచబడ్డాయి అని ప్రపంచవ్యాప్తంగా నీరసపడుతున్నపుడు ఒక ఫిలిప్పీన్స్, ఒక క్యూబా, ఒక నేపాల్ వాటి వాటి ప్రత్యేకతలతో ఆకర్శిస్తున్నాయి. బీహార్ దాకా వెళ్లినప్పుడు నేను, ఈ కవి కలిసి చంపారన్ జిల్లాలోని బీర్‌గంజ్ దాటి నేపాల్ లోని రక్సోల్‌లో అడుగుపెట్టాము. తొలిసారిగా నేపాల్ ఎలా వుంటుందో చూశాము. ఎంత పేదరికమో గమనించాము. ఆ తర్వాత విప్లవం మరింత విస్తరించింది. కవి మళ్లీ నేపాల్‌ను ఒక స్ఫూర్తితో చూశాడు. దాన్ని 'నేపాల్ ప్రజాయుద్ధం' కవితలో ఇలా చిత్రించాడు. 'ఖాట్మండు కూడ కవి కలలాగే వున్నది / కళ్ళల్లో కొండశిఖరాలమీద జలతారు తొడుగుల మేఘాలు / కాళ్ళకింద జిలజిల బురద, చెత్తా చెదారం చిత్తడి / కేంద్రప్రభుత్వ సంక్షోభాన్ని ఊడ్చే దిక్కులేని / కార్పొరేషన్‌ను దాచిన లోయమీద / అందంగా కప్పిన దస్తర్ లాగున్నది ఆకాశం'... ఇక్కడి ప్రాచీనత్వం మీద మాలెమాలకెంత

మక్కువో / ఖాట్మండులో పశుపతినాథ దేవాలయం / పాతన్‌లో బౌద్ధాలయాలు'... మానవత్వం అక్కడ మనల్ని పెనవేసుకుంటుంది'... 'ఓట్లు సీట్లపై మనుషుల్ని మారుస్తాయి గానీ / సమాజాన్ని మార్చలేవు'

ఓట్లు సీట్లపై మనుషుల్ని మారుస్తాయి గాని సమాజాన్ని మార్చలేవు అనే మాట ఒక గొప్ప సత్యాన్ని ఆవిష్కరిస్తుంది.

మనిషి మరో మనిషి కోసం, మాట కోసం ఎంతగా ఆరాటపడ్తాడో 'భావాన్నే కాదు జీవాన్ని మింగేస్తున్న శబ్దం' కవితలో ఆవేదనతో చిత్రిస్తాడు. మనుషులు ఎదురుపడితే / మనసుకు హత్తుకోవాలనిపిస్తుంది / ఎదురుచూసిన మనుషులే కానక్కర్లేదు / ఎదలో నిలుపుకున్న వారు కావాలనీ కాదు / ఎదురుపడిన వాళ్ళు / మనుషులైతే చాలు'... అని అంటాడు. అదేసమయంలో పల్లెల్లో రాత్రులు మనుషులను 'నిద్రలో ఊళ్ళో నుంచి తోడేలు ఎత్తుకపొయ్యే' తోడేళ్ల గురించి హెచ్చరిస్తాడు.

ఒరిస్సా, కళింగాంధ్ర, జార్ఖండ్ ప్రాంతాల్లో ఉక్కు గనులు అక్కడి ప్రజలను ఎలా మట్టిపాలు చేస్తున్నాయో కవి 'ఉక్కుచెట్టు' కవితలో చిత్రిస్తాడు. 'మర్రిచెట్టు కింద మరో మాను బతకదు / అది మన మామూలు జ్ఞానానికీ తెలుసు'... రుషికుల్య నదిలో చేపలూ / సముద్రతీర జాలర్ల వేటలూ / సమస్తమూ పెకలించే ఒక ఉక్కుచెట్టు వస్తున్నది (ఆ చెట్టుకింద మనుషులూ బతకరు'... 'ఆ చెట్టుకోసం ఇళ్ళు కూల్చి / ఊళ్ళు ఖాళీ చేయించడానికి / గండభేరుండాల వంటి క్రేన్లూ / తిమింగలాల వంటి బుల్‌డోజర్లూ'. ఈ కవిత చదివేదాకా చాలామందికి ఉక్కు గనులు ప్రజల జీవితాల్లో సృష్టిస్తున్న బీభత్సాన్ని, పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్న క్రమాన్ని తెలియకపోవచ్చు. ఇలా పాఠకులకు తెలియని అనేక ప్రాంతాలను, దేశాలను, రాష్ట్రాలను, జాతులను, సమస్యలను, సంస్కృతిని తన కవితల ద్వారా అందిస్తాడు. పాఠకుల అవగాహనా పరిధిని విస్తృత పరుస్తాడు. విశాల విశ్వాన్ని ఎలా ప్రేమించాలో, ఎందుకు ప్రేమించాలో అర్థం చేయిస్తాడు.

పల్లెల్లోని నోరులేని అమాయక జీవుల గురించి ఎవరు మాట్లాడాలి? ఎవరి బతుకు వారు బతికితే వాళ్ల బతుకులేం కావాలి? కవికి ఈ విషయం గుర్తొచ్చినప్పుడల్లా కలత చెందుతూనే వుంటాడు. రొటీన్ జీవితంలో పడిపోయి మనిషి ఎన్ని స్పందనలను, సంవేదనలను కోల్పోతున్నాడో? టీ.వీ.కి కళ్లు, చెవులు, కాళ్లు అప్పగించి తనకు తానే తన గదిలోనే బందీ అయిపోయిన విషయం కూడా మరిచిపోతున్నాడు. ఇక ఇతరుల గురించి ఎలా పట్టించుకుంటాడు? కవి మనిషిలోని మానవత్వాన్ని తట్టిలేపే గొప్ప కవిత ఇది.

'నోరున్న మనిషి' 'అడవిలో చెట్లమీద పక్షులు / అల్లకల్లోలంగా అరుస్తూ / గరిక మేసే పశువుకూ గంతులేసే శిశువుకూ / పులి రాకను హెచ్చరిస్తాయి'... 'నీటిలో చేపకు / గాలం గురించి అలలు చెప్తాయి / గూటిలో పావురానికి / వల గురించి విసురుగాలి చెప్తుంది'... 'కాళ్లేతుల కడుపే కానీ నోరులేని మనిషికి / మంచి చెడూ ఎవరు చెప్పాలి?' అని ప్రశ్నించడంతో ఒక్కసారిగా నీ హృదయంలో, నీ అనుభవంలో ఎదురైన అమాయకులు, అన్నార్థులు, పేదలు, కరవు బాధితులు గుర్తుకు రాకపోతే నీవు కూడా ఒక నిర్జీవ శవంలాగే బతుకీడుస్తున్నావని అర్థం.

చమురు కోసం, అనగా పెట్రోల్ కోసం వచ్చిన వాళ్ల గురించి అక్కడి మనుషులు ఏమంటున్నారో వారి ఆవేదన 'మన్నెం మనుగోపుల' కవితలో చూడండి. 'మా రంగూ మట్టిరంగూ చూసి / యింక అంటితే చేతులకు నెత్తురే కదా అని / వాళ్ళు మైదానాల నుంచి కారడవిలోకి / కారుచవుక ముడిసరుకుపై చాకిరీపై / కన్నేసి వచ్చారు'... మా వొంటి మీది అడవిపొరల్ని విప్పుతుంటే / వేళ్ళు తెగిన చెట్లవలె మేం / మా ఆకాశంలోనే వికారంగా / వేళ్లాడుతూ నెత్తురోడుతున్నాం'... మా ఆకాశంలోనే వికారంగా వేళ్లాడుతూ నెత్తురోడుతున్నాం అనే భావన మనిషిని బాధతో నులిపెడుతుంది.

విప్లవంలో కొంతకాలం పనిచేసి సరెండర్ అయిన వారి గురించి, వాళ్లు ఎదుర్కునే కష్టాల గురించి, పొందే సుఖాల గురించి, అందులోని డొల్ల గురించి మీది త్రిశంకుస్వర్గం అయిపోయిందని ఆవేదనను, ఆగ్రహాన్ని ఏకకాలంలో ఒక కవితలో వ్యక్తం చేస్తాడు కవి.

రాజకీయ పలుకుబడి, కుల బలం లేని ఎందరో పేద విప్లవకారులను బతుకుదామన్నా బతకనీయకుండా సరెండర్ చేస్తామని నమ్మించి హత్యచేసి ఎన్‌కౌంటర్ కథలల్లిన ఎన్నో సంఘటనలకు ఒక ప్రతీకగా 'తలలు జెండాలు' కవిత చూడవచ్చు. 'లొంగిపోయిన తలనైనా సరే / చంపేసిన శరీరం నుంచి వేరుచేయకపోతే / గుర్తింపుకోసం పెనుగులాడుతున్న వ్యక్తిత్వాలు / గుర్తు తెలిసిన వ్యక్తులవుతాయి కదా' లొంగిపోయిన వారిని చంపిన తీరు సభ్యసమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన సన్నివేశం.

ప్రేమ పేరిట వంచించడం, కులం పేరిట శీలం లేదని హేళన చేయడం కేంద్ర విశ్వవిద్యాలయంలో జరిగిన సంఘటన గురించి యువతరం తీరు గురించి తులనాత్మకం చేసి కవిత్వీకరిస్తూ 'సుకూన్! దుశ్శాసనా' కవితలో 'యూనివర్సిటీ రెడ్లెంబడి అడవినిండా / ఆకులన్నీ ఎండిపోయి చెలరేగిన సుడిగాలిలో / సునీత ప్రేతాత్మను / తెలుగోత్సవ్ కిక్కుల్లో మరచిపోదాం' అంటూ అధిక్షేపిస్తాడు.

16

అభివృద్ధి పథకాలు - అవి అందుకుంటున్న పాలకవర్గాలు

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సామ్రాజ్యవాదానికి, గ్లోబలైజేషన్‌కు, ప్రపంచ బ్యాంకుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక ప్రయోగశాలగా మారింది. అందులో భాగంగా ఎన్నో కొత్త పేర్లతో ప్రభుత్వ పథకాలు ముందుకు వచ్చాయి. సుదీర్ఘ పథకం పేరిట వచ్చిన విజన్ 2020 గురించి కవి దానిలోని అసలు స్వభావాన్ని వ్యక్తం చేస్తాడు. 'కలలు ఎవరు కంటారు / పోగొట్టుకున్న దృశ్యాలన్నీ / ఊహల్లో ఊరించుకునేవాళ్ళు / చూపున్న గుడ్డివాళ్ళు'... 'తొణకిన స్వప్నాలతోనూ / భవిష్యత్తుపై విశ్వాసం తొలగని వాళ్ళు / కలలు కంటారు' అయితే కొసమెరుపు ఏమంటే చంద్రబాబు వంటి పాలకవర్గాలు ప్రజలకోసం పీడకలలు కంటారని కవిత ముగిస్తాడు. అలా అది ఒక పీడకల అని స్పష్టం చేస్తాడు. ఇలాంటి సిద్ధాంతపరమైన మలుపుల్లో మేధావులు అసలు విషయాలను బయటపెట్టాలి. ఆ పని చేయడం చాలా తక్కువ. అందుకే 'ప్రజాదీవెన' కవితలో కవి 'మన బుద్ధిజీవుల ఇళ్ళలో /

మొగవాళ్ళెవరూ పనిచేయరు గనుకనే కదా / ఒక 'పనిమనిషి'ని పెట్టుకుంటాం / వంటా తంటా అన్నీ చేసే ఇంటావిడను / పనిచేయని హౌజ్‌వైఫ్ అంటాం గదా' ఎద్దేవా చేస్తాడు. ఈ కవిత చివర పాలకుల చెప్పులు నాకే మేధావులు అని స్ఫురించే బొమ్మ ఒకటి వుంది. అదొక కొసమెరుపు.

వ్యంగ్య శిల్పం - మేధావుల తీరు

కవిలో వ్యంగ్యం ఒక పరిణతిలో కనబడుతుంది. 'మనకు చేతనైన పని' కవితలో 'పొయి మీదికి బియ్యం ఎగ్గొట్టి / పొయి కిందికి గ్యాసు ఇవ్వడం ఒక కళ'... 'ఇంటి దీపం ఆర్పేసి / ఇల్లాలుకు 'దీపం' ఇవ్వడం ఒక కళ'... 'దున్నే రైతు భూముల్లో పోలీసుల్ని దించి / 'జన్మభూమి' ఫోజు పెట్టడం ఒక కళ'... 'ఔను, మనం మేధావులం / మనకి చేతనైన పని అదొక్కటే!' అంటూ చంద్రబాబుకు భజన చేసేవారిని ఎద్దేవా చేస్తారు.

'హామీ' కవితలో చట్టం అసలు స్వభావాన్ని ఇలా చెప్తాడు. 'ఎవరు చట్టమును గౌరవింతురో / వారినా చట్టము ఆరగించును / ఎవరీ వ్యవస్థను నమ్ముకుందురో / వారినీ వ్యవస్థ అమ్ముకొనును / ఎవరు నేరస్తులనెన్నుకుందురో / వారినా నేరస్తులేలుకుందురు' అని వ్యంగ్యాన్ని ఒక బలమైన సాధనంగా మలుచుకుంటాడు.

అలాగే 'ప్రయోజనం' కవితలో 'తాటిచెట్టు ఎందుకెక్కినవు?' 'దూడ గడ్డి కోసం!'... 'బాంబుప్రయోగం చేసినపుడు / చైనా భయమన్నారు / బస్సుప్రయాణం చాలు / పాక్‌తో మైత్రికన్నారు' అని హేళన చేస్తాడు.

'తెలంగాణ' కవితలో ఆడపిల్ల పుట్టిందంటే / పెళ్ళి తప్ప గత్యంతరం లేనట్లు / పద్దెనిమిదేళ్ళు నిండాయంటే / పోలింగ్‌బూత్‌కు పోవాల్సిందే'... 'ఓటేయకుండా దేశభక్తి చెల్లదు / ఓట్లేయించకుండా సరెండర్ చెల్లదు' అంటూ ఎన్నికల తీరుపై విసుర్లు విసురుతాడు. ఆడపిల్ల పెళ్లిని ఓటుహక్కు వచ్చే వయస్సును కలిపి ఒక కొత్త నుడికారాన్ని చెప్పిన తీరుకు ఎవరైనా నవ్వుకోకుండా వుండలేరు. కవికి వ్యంగ్యంతో పాటు హాస్యం కూడా చాలా వచ్చు. వ్యంగ్యం హాస్యం యొక్క ప్రాధాన్యతను ఈ కవి ఎక్కడో బాగా నొక్కిచెప్పాడు కూడా. కాని ఎందుకో తన కవితా సంపుటాల్లో హాస్యానికి ఎక్కువ చోటు ఇవ్వలేదు. దుఃఖం విస్తృతంగా పరుచుకుంటూ వుంటే హాస్యం చీకటిలా కనుమరుగైపోయింది.

ఏవో కొన్ని సవరణలతో మంచి రాజ్యాన్ని దయామయులైన ప్రభువులను ఎన్నుకోవచ్చు అని చాలామందికి ఒక ఆశ. అందుకని ఒకరిని ఓడించి మరొకరిని ఎన్నుకుంటారు. గెలిచినవాళ్లు షరా మామూలే. ఇది దింపుడుకళ్లెం ఆశ అని కవి 'ప్రతిధ్వని' కవితలో స్పష్టం చేస్తాడు. 'ఇరవయ్యేళ్ళ తర్వాత ఈసారి ఎ.పి.లో / అవతారమెత్తాడు జె.పి. / ప్రభుత్వపాలనలో భ్రమలు తొలగి / ఎన్నికల సంస్కరణలకు ఎత్తుకున్నాడు / దింపుడుకళ్ళెంలో శవం చెవిలో / తిరకాసు రహస్యం ఊది' అని జయప్రకాశ్ నారాయణ్ వర్గస్వభావాన్ని ఒకేమాటలో కొట్టిపడేసాడు. అతని సిద్ధాంతాన్ని, అవగాహనను ఎద్దేవా చేస్తూ పూర్వపక్షం చేస్తాడు.

ఆర్ద్రతకు అనుమానానికి, అవమానానికి తేడా తెలిపిన కవి

'అనంతకోటి అనాథ శిశువు' కవిత ఒకే సంఘటనను ప్రజలెలా చూస్తారో, పోలీసులెలా చూస్తారో అందులోని వైరుధ్యమేమిటో చిత్రిస్తుంది. ప్రజల హృదయంలో ఒక మానవీయ అంశం వుంటే పోలీసు దృష్టిలో నేరం, అక్రమ సంబంధం, అక్రమ సంతానం, అసహజ మరణం అంటూ నేరాల్ని చనిపోయిన తల్లీ పిల్లలపై మోపుతుంది. మానవ హృదయం 'ఒక తల్లి తుది ఊర్పునూ / ఒక బిడ్డ తొలి శ్వాసనూ / తన ఒడిలో చేర్చుకొని ఓదార్చింది' అని కవి మానవత్వాన్ని మేలుకొలుపుతాడు.

నగరంలో వాన ఊళ్లోకి పులి వచ్చినట్టు ఎందుకైంది?

వెనకట కుందుర్తి అనే కవి 'నగరంలో వాన'ను తీరు తీరుగా వర్ణించాడు. ఇప్పుడు నగరంలో పడే వాన స్వభావం మారిపోయింది. మారిపోయింది వాన స్వభావం కాదు, నగర స్వభావమే మారిపోయింది. వర్షం తానెక్కడ మట్టిలో ఇంకాలో తెలియనంతగా కుంటలను, చెరువులను రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు, నగర విస్తరణ మింగేసింది. మనిషి సృష్టించిన సమస్య తిరిగి మనిషికే చుట్టుకుంది. ఇవాళ నగరంలో వాన పల్లెలో వానలా కాదు. అరగంట వానకు నగరమంతా అతలాకుతలమైపోతున్నది. నీరంటే మంజీర నుండో, కృష్ణ నుండో తరలిస్తారు. వానని ఎక్కడికి తరలిస్తారు? అది అడవిలో దారితప్పి ఊళ్లో పడ్డ పులిలా నగరవాసులను భయపెడ్తున్నది. దాన్ని 'జంటనగరాల్లో సైబర్ తుపాను' కవితలో 'నగరంలో వాన వచ్చిందంటే / ఊళ్ళోకి పులి వచ్చినట్లే / పులికి అడవిదారి దొరకదు / నీళ్ళకు నది దారీ దొరకదు'... 'నగరంలో వాన వచ్చిందంటే / వరద వచ్చినట్లే / మనుషులెక్కడికి పోతరు / భవనాలేకాని తోవలు లేవు / రోడ్లే కాని కాలువలు లేవు / మనుషులు పడిపోవడానికి / మ్యాన్‌హోల్స్ మాత్రం ఉన్నయి' అని ప్రభుత్వాల అసమర్థతను తీవ్రంగా ఖండిస్తాడు.

ప్రభుత్వాలు చెప్పే అభివృద్ధి, ప్రజాస్వామ్యం అభివృద్ధిలో ఎదగడానికి ఇచ్చే అవకాశాలు ఎవరికి ఉపయోగపడ్డాయో కవి చాలాచోట్ల కవిత్వీకరించాడు. అందులో భాగంగానే 'రామోజీ ఫిల్మ్ సిటీ' గురించి కవి ఒక చక్కని పాట రాశాడు. 'దెప్పుల గొప్పల సంగతి తెలంగాణయె చెప్తది / ప్రజాస్వామ్య తెలంగాణా ప్రత్యేక తెలంగాణా / బరిమీద కొచ్చినాది గిరిగీసి చెప్తది / ఫిల్మ్‌సిటీ ఈనాడు పోగేసిన ఆస్తులన్ని / కాలరుపట్టి అడుగుతది / కక్కించి తీరుతది' అని స్పష్టం చేస్తాడు. జయప్రకాశ్ నారాయణ్ వంటి వాళ్లు రామోజీరావు గురించి గానీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గానీ ఒక్క మాటా మాట్లాడకపోవడంలో వారి నైజం ఏమిటో స్పష్టం చేసుకుంటున్నారు.

పాత కథను కొత్త కథగా మలిచిన తీరు

కవి రామాయణాన్ని, భారతాన్ని, జానపద కథలను, ఉపనిషత్తులను, పురాణాలను ప్రజల్లో ప్రాచుర్యంలో వున్న గాథలను తన కవితా వస్తువుగా మలుచుకుని వాటినుంచి కొత్త కథలను చెప్తాడు. వీటిని ఇంగ్లీషులో ఓల్డ్ స్టోరీస్ రీ టోల్డ్ అని అంటుంటారు. ఏడుగురు

అక్కచెల్లెళ్ల కథ తిరిగి అలా కొత్త కథగా తిరగరాబయబడింది. కవి 'ఏడుగురు అక్కచెల్లెళ్ళ కథ' లో అన్నం ఉడికే వాసన, చప్పుడు / నీళ్ళు ఉరికే స్పర్శ, వెలుగు / బాల్యం లోంచి నవయవ్వంలోకి / ఏడుగురు కూడినపుడు ఎగసిపడే కలలు'... 'మన పూలకోసమే మనం / ఆమెస్టర్ డ్యాం పోలేం గదా / ఆ మంకెనపూలవంటి మంథని పిల్లలు / అందుకోసం అడవికి పోయిన్రు' అని పిల్లలకు కూడా అర్థమయ్యే విధంగా కథ చెప్తాడు. అందులో చెప్పే ధ్వని కూడా పల్లెల్లోని పిల్లలకు సులువుగానే అర్థమవుతుంది.

రైలు ప్రమాదం జరగకుండా ప్రాణాలకు తెగించి కాపాడిన గ్యాంగ్ మెన్‌లను, వారి త్యాగాన్ని మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని వాళ్లు మా ఊరి సూర్యచంద్రులు అని జేజేలు పలికాడు. 'వాళ్లు సూర్యచంద్రులంత సహజంగా విధులు నిర్వహించారు / ఆకాశమూ భూమీ కార్చిన కన్నీటిరాత్రిలో / చంద్రుడు కరిగిపోయాడు'... 'కల్వర్టు కొట్టుకపోయి రైలువంతెన తెగి / దెబ్బతిన్న ట్రాకు గాలిలో వేలాడిన రాత్రి / కాంట్రాక్టరూ ఆఫీసరూ మంత్రీ / కమ్మగా నిద్రపోవడం లేదని గ్యారంటీ ఉందా'... 'కుట్రగా ప్రాణాలు తీసేవాళ్లకు రివార్డులిచ్చే వ్యవస్థలో / ప్రాణాలు కాపాడే సాహసాలకుంటాయా బహుమతులు / ఉన్నా పైలట్లకేగానీ గ్యాంగ్‌మన్‌లకుంటాయా'... 'మా మట్టి సూర్యచంద్రుల్ని నేను మాత్రం / ఉప్పుతిన్న మనిషిగా / దినమూ రాత్రీ / వెచ్చగా తలచుకుంటుంటాను'. ఇలాంటి సంఘటనే ఒకటి 50 ఏళ్ల క్రితం జరిగినపుడు దాన్ని వెంటనే అయిదవ తరగతి పాఠ్యపుస్తకంలో చేర్చారు. ఇప్పుడు వీరిని అప్పుడే మర్చిపోయారు. సమాజం వెనక్కి పోతుందో ముందుకు పోతుందో అనుమానం ఇలాంటి సందర్భాల్లోనే కలుగుతుంది.

17

చరిత్ర శాస్త్రవేత్తగా కవి

ఒకోసారి కవి రాస్తున్నది కవిత్వమో, చరిత్రో ఒక పట్టాన తేల్చుకోలేము. కవి కవిత్వం రూపంలో వర్తమాన చరిత్రను తన దృక్పథంతో తిరగరాస్తున్నాడు. ఇరాన్ గురించి రాసినా, ఆఫ్ఘనిస్తాన్ గురించినా రాసినా, కార్గిల్ గురించి రాసినా, బాబ్రీ మసీదులోని రాముడి గురించి రాసినా, అది కేవలం కవిత్వం అనుకోలేము. అందులో కవిత్వంతో పాటు చరిత్రను తిరగరాస్తూ నిక్షిప్తం చేయడం వున్నది. సంక్షిప్తంగానైనా నడుస్తున్న చరిత్రను పునర్ వ్యాఖ్యానించడం వున్నది. తనదైన మరో చూపును, కొత్త చూపును అది పాఠకుల ముందు ఉంచుతుంది. ఆ కొత్తచూపులోని నూతన అంశం చరిత్ర అంత తేటతెల్లంగా ఆకర్శిస్తుంది. అది కవిలోని చరిత్రకారునితో పాటు చరిత్ర శాస్త్రవేత్తను చారిత్రక భౌతికవాద, వర్తమాన విశ్లేషణను తెలుపుతుంది.

'మర్చంట్ ఆఫ్ వెనిస్' కవితలో బిన్ లాడెన్ నాయకత్వంలో తాలిబాన్ టెర్రరిస్టులు ప్రపంచ వాణిజ్య కేంద్రం నూరు అంతస్తుల భవనాలను సెప్టెంబరు 11, 2001న ఆత్మాహుతి చేసుకుంటూ కూల్చివేశారు. దానిపై కవి ఇలా అంటాడు - 'కాని వాణ్నెందుకో ద్వేషించలేకపోతున్నాను / పెంటగాన్ పెనుమంటల్లో / వ్యాపారశిఖరాలు నేలపాలయిన బూడిదలో / హతాశువులైన అమాయకమోహాల్లో / అందరికన్నా నిర్మలంగా వానిమోహమే కనిపిస్తున్నది నాకు / మనల్ని జవాబుదారీ చేసి / ప్రాణాలుతీస్తూ ప్రాణార్పణ చేసుకున్నాడు వాడు'... 'వాడేం చేస్తే బాగుండునో మీరే చెప్పండి / వాడో దేశం కాకపాయె- వియత్నాం వలె / వాడో ప్రభుత్వం కాకపాయె- క్యూబా వలె / గుణపాఠం చెప్పలేకపోయినా / లిబియానో, ఇరానో, బ్రెజిలో, చిలీయో కాదాయె' ఇలా ఈ కవితను మొత్తం కోట్ చేయాలనిపిస్తుంది. కాని మరికొన్ని ముఖ్యమైన పంక్తులను ఇక్కడ పేర్కొంటాను.

కవి ఇలా అంటాడు - 'బక్కప్రాణంలో వున్న ప్రమిదలోని దీపం వంటి కోపం తప్ప / వాడో ఇరాక్ వంటి రాజ్యమూ / పాలస్తీనా వంటి ప్రతిష్ఠ అయినా మిగిలిన ప్రవాసయుద్ధమూ / కాకపాయె / వాడు అరవైఏళ్లుగా అనుభవించిన అవమానాలు / మనకు చీమూ నెత్తురూ మిగిలితే తప్ప అర్థంకావు / 'ఏప్రిల్ విప్లవాలు' మొదలు ముజాహిదీన్‌ల తిరుగుబాటు దాకా / రష్యా అమెరికాల చదరంగంలో / ఇవ్వాళ తాలిబాన్ పావులుగా కనిపిస్తున్న ప్రజల్ని / పావులుగా తప్ప / ఆఫ్ఘనిస్తాన్‌లోనే కాదు / అర్థశతాబ్దం పైగా అమెరికా ఎక్కడైనా భావించిందా?' అరవై ఏళ్ల ప్రపంచ చరిత్ర అరచేతిలో వుంటే తప్ప ఈ కవిత్వం రాయడం సాధ్యపడుతుందా? ఎంత చరిత్రను వడబోస్తే ఈ సారాంశం చేతికి చిక్కుతుంది? అందుకే అంటాడు కవి -

'వాడొక్కడివ్వాళ ఉన్మాదియై అమెరికా ఆకాశాన్నే అపహరించి / అమెరికా వాణిజ్య ఆకాశహర్మ్యాలు ధ్వంసించి / అమాయకప్రాణాల్ని బలిగొన్నమాట నిజమేకానీ / వాడు తన ప్రాణాన్ని ఆయుధంగా మలచుకున్నాడు / వాడు ముందే చాల నిబ్బరంగా తన శరీరధ్వంసాన్ని / రాసుకున్నాడు'... 'వాడి ద్వేషమంతా వరల్డ్ ట్రేడ్‌సెంటర్ మీద / అది ఇవ్వాళ ప్రపంచ వాణిజ్యసంస్థ నాడి కేంద్రం / వాడి క్రోధమంతా పెంటగాన్ మీద / అది ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని శాసిస్తున్న సైనికకేంద్రం'... 'బిన్ లాడెన్ కావచ్చు- / నిన్న అమెరికా వేసిన బీజం ఇవ్వాళ వాని పాలిటి విషఫలం / కావచ్చు'... 'బుష్ యుద్ధంలో బలిపశువులెవరు? / అతడు, ఆమె, నువ్వూ, నేను- మనమంతా / మూడు ప్రపంచాల బడుగుజనం- అమాయకులం' / ఈ అమాయకుల కడుపులో ఒక ప్రశ్న ఉంది / జవాబు అమెరికా చెప్తుందో వాజపేయి చెప్తాడో'... 'బుష్ నామాంకిత తండ్రీ కొడుకులనప్పగిస్తారా? / అరవైఏళ్ల యుద్ధ నేరస్తుల్ని విచారిస్తారా? / ఇస్లాంలో పుట్టిన ప్రతి ఒక్కరి గుండెల్లో / గుబుల్కొంటున్న మృత్యుభయాల్ని తొలగిస్తారా? / చంపినవాళ్లు నేరస్తులయితే / వాళ్లు చచ్చిపోయారు / కుట్రచేసిన వాళ్లు నేరస్తులు కదా / కుట్ర చేసినవాడెవడో చెప్పమని / వాడు మనల్ని / భేతాళశవం వలె అడుగుతున్నాడు' ఇలా దినపత్రికల్లో, టీవీల్లో కనపడని, వినపడని సత్యాలను కవిత్వ ప్రక్రియలో నిక్షిప్తంచేసి మనకు అందిస్తాడు కవి.

గ్లోబలైజేషన్, ప్రపంచీకరణ గురించి, మౌనం గురించి

మౌనం గురించి కవి మౌనంగా వుండడం ఎలా నేరమో స్పష్టం చేస్తాడు. అయితే మౌనం మౌనంగా వుండడంలో ఒక నిస్సహాయత

వుంది. ఒక నిరసన వుంది. నిర్ణయం ప్రకటించకపోవడం కూడా ఒక నిర్ణయమే. మౌనం ఒక అణిచివేత సాధనం కూడా. మౌనం శబ్దం కన్నా విలువైన భావాన్ని కూడా తెలుపుతుంది. మౌనం అంగీకారం కాదు. మౌనం అనంగీకారం కూడా కాదు. మౌనం అసురసంధ్య వంటిది. ఉభయసంధ్యల వంటిది. హిరణ్యాకశిపుడు పగలూ, రాత్రీ చావు రాకుండా కోరుకున్నాడు. ఉభయసంధ్యలు రాత్రీ కాదు, పగలూ కాదు. తటస్థంగా ఉండిపోవడం నేరమని కవి భావన. అయితే విప్లవకారులు, విప్లవకవులు దశాబ్దాల తరబడి చాలా విషయాల్లో మౌనంగానే వున్నారు. కొందరు మౌనంతో అణిచివేసే ప్రయత్నం చేశారు. మరింత గొంతెత్తి అరిస్తే 1932లో బ్రిటిష్ వలస ప్రభుత్వం గుర్తించిన కుల సమస్యను 60 ఏళ్ల తర్వాత 1992లో మార్క్సిస్ట్, కమ్యూనిస్ట్ నక్సలైటు పార్టీలు గుర్తించి ప్రత్యేక పోరాటాల రూపాల ఆవశ్యకతను చర్చించాయి.

మౌనం కూడా ఆయుధమే అని చాలామంది కవులు కవితలల్లారు. గోడకు వేళ్లాడేసిన తుపాకి కూడా మౌనంగానే వుంటుంది అని ఒక కవి అంటాడు. కాని ఇక్కడ కవి ఎందుకు మౌనాన్ని బద్దలు కొట్టాలనుకుంటున్నాడు? అందరూ ఒకవైపుకి రావాలని ఎందుకు కోరుకుంటున్నాడు?

'ఇవ్వాళ మౌనం - ఒక యుద్ధనేరం' కవితలో 'యుద్ధం మౌనంగా రాదు / అది ఒక రణగొణ ధ్వని / జీవసారాన్ని హరించే విపణి'... 'ఇంక నేల ఈనినట్లు వీధుల్లోకి వచ్చి / యుద్ధం వద్దనడమే'... 'ఎక్కడా ఈగిల్ ఎగరడానికి / ఇసుమంత స్థలం మిగలకుండా / వెయ్యికోట్ల శాంతిపతాకాల చేతులు / వినువీధుల్లో ఎగరాలి'... 'అసలది ఇరుపక్షాల మధ్య / యుద్ధం కాదు / అమెరికా ఏకపక్ష దాడి / ప్రపంచమార్కెట్లో విధ్వంస సరుకుల సందడి'... 'జార్జ్ డబ్ల్యు బుష్‌కు కావల్సింది / ఇరాక్‌లో జీవరసాయన ఆయుధాల తనిఖీ కాదు / అమ్మిన ఆయుధ వ్యాపారికి / అంతుపట్టని రహస్యమా అది?'... 'సామ్రాజ్యవాదమంటే మృత్యువుకదా'... 'ఇరాక్ అంటే సద్దాం మాత్రమే కాదు / సద్దాం ఇవ్వాటి ఒక సందర్భం'... 'మెసపటోమియాలో మారాకు తొడిగిన / మహా మానవసంస్కృతి'... 'పసిపాపలెందరు పడిలేచి నడిస్తే / వికసించిన నాగరికత ఇది / విస్తరణలోని విధ్వంసాన్ని నిరసిస్తూ / మాట్లాడు ఇండియా మాట్లాడు / మహెంజోదారో సింధు నాగరికతల / గంగా ప్రవాహమై మాట్లాడు'... అందుకే అందరూ మాట్లాడంటాడు కవి. అందుకోసం కవులు, రచయితలు, కళాకారులతో ఒక విశాల ఐక్య సంఘటన నిర్మించాలంటాడు. అందుకు ముందుండి కృషి చేస్తాడు.

ఈ కవి ఇదే విషయంపై 'బాగ్దాద్ చంద్రవంక' మరో కవితలో మరింత స్పష్టంగా చెప్తాడు. ఒకరిమీద కోపంతో మరొకరిని ఎందుకు దగ్గర తీయాల్సివస్తుందో విప్పిచెప్తాడు ఇలా - '1991లోనే కవిమిత్రుడు హెచ్చార్కె అన్నాడు / 'జమీందారు మీద కసితో పల్లెటూరిపిల్ల / బందిపోటుతో లేచిపోయింది' అని'...

అందుకని కవి అమెరికాలోని ఎన్నారైలతో ఇలా అంటాడు - 'తానా' మిత్రులారా వినండి. 'రచ్చబండ'లో చర్చించండి'... 'అమెరికా ప్రజాస్వామ్యంకన్న నాకు అరబ్‌దేశాల మూర్ఖత్వం ఇష్టమైంది'... 'బోనులో నిలబెట్టి విచారిస్తానంటే / నన్ను మీరు బిన్‌లాడెన్‌ను సమర్థిస్తున్నానన్నారు. / నేను ఇంటర్నేషనల్ మానెటరీ ఫండమెంటలిజాన్ని ద్వేషిస్తున్నానంటే'... 'ఆ నేరస్తుడు బుష్, ఆ నేరస్తుని కొడుకు జార్జ్ వాకర్ బుష్ / మానవ చరిత్రలో మట్టికరుస్తారు'... 'అరవైఏళ్ల కింద జెరూసలెం ఇంకా ప్రవాసంలో బందీ / నిన్న కాబూల్ - / ఇప్పటికింకా కాబూలీవాలా కోసం ఎదురుచూస్తున్న టాగోరు పసిపిల్లను నేను'... 'నా బాల్యమంత మధురమైన / మహెంజోదారో హరప్పాల పక్కన'... చైనా, ఈజిప్టు, మెసపటోమియా / ఎడారి మీంచి వీచే ఖర్జూర మధురపరిమళాలు.'... 'ఉద్విగ్న హృదయంతో / వేయిరాత్రుల ఒంటరినిర్బంధంలో చదువుకున్నా'... 'కేవలం ఐదువందల ఏళ్ల చరిత్ర / అది కూడ దురాక్రమణతో మొదలైన చరిత్ర / ఎర్ర ఇండియన్లను, అపాచీలు మొదలైన అమెరికా ఆదివాసీలను అంతం చేసి / ఆఫ్రికా నుంచి నల్లవాళ్లను బానిసలుగ తెచ్చుకున్న వలసవాద చరిత్ర / రెండువందల సంవత్సరాల దురాక్రమణల చరిత్ర / లిబర్టీ స్టాచ్యూ - సాక్ష్యంగా అరవైఏళ్ల నయావలసవాద చరిత్ర'... 'అబ్రహం లింకన్ యుద్ధనౌక కదులుతున్నది / ఆయనేనా? ప్రజలకొరకు, ప్రజల వలన, ప్రజలచేత / ప్రజాస్వామ్యం అన్నాడు'... 'ఆయనతరం కమ్యూనిస్టులు అదృష్టవంతులు - / తెలంగాణలో వాళ్లు నాజీ హిట్లరుతో పోరాడారు / స్టాలిన్ నాయకత్వంలో.'... 'ఇటు నాజీ నిజాంతో పోరాడారు - / ఆంధ్రమహాసభ నాయకత్వంలో. / ఇవ్వాళ స్టాలినే ఉంటే - బోల్షివిక్ పార్టీయే ఉంటే / ఈ ప్రశ్న వచ్చేదా'... 'బాంబులతో పాటు రొట్టెలు విసరడం వాడికి అలవాటే కదా'... అని ఎన్నారైలతో పాటు మానసిక బానిసలైన అందరికీ అర్థం చేయిస్తాడు. సామ్రాజ్యవాద స్వభావాన్ని స్పష్టం చేస్తాడు.

సామ్రాజ్యం సృష్టించిన సమస్యల గురించి, యుద్ధాల గురించి 'ఇసుక తుపానులో సూఫీ ఆలాపన' మరో కవితలో ఇలా అంటాడు - 'యూఫ్రటిస్ టైగ్రిస్ నదుల మధ్యన / మెసపటోమిటా మిసమిసలాడేది / కడుపులో చల్ల దాచుకున్నట్లుగా / తమురు దాచుకున్న ఛవి అది'... 'ఇరాన్‌పై యుద్ధాలు చేసి / మళ్లీ ఆయుధాలు కొనుక్కొమ్మంది అమెరికా / వాడకపోతే ఆయుధం తుప్పు పడుతుందన్నది'... 'చాలు చాలయింది / చమురు అమ్మి ఆహారం కొనుక్కుంటానన్నది ఇరాక్ / ఈ ఇంగితం ఒపెక్ దేశాలను కూడగట్టి చెప్పింది'... 'ఖర్జూరవృక్షం కింద / ఖడ్గం అలీనం కాదంటున్న / బాగ్దాద్‌లో ప్రతిపోరుడూ గెరిల్లానే / మార్కెట్‌బాంబులకు జవాబు / మానవబాంబులే'... అని వారికి మద్దతు ఇస్తాడు.

అమెరికాకు కావలసింది మనుషులు కాదు, వనరులే అని స్పష్టం చేస్తాడు. 'అమెరికాకు ఇరాక్‌లో / చమురుబావులు మిగిలితే చాలు / సహస్రవర్షాల సంస్కృతీ చరిత్ర ఏమైతేనేం'... 'హైదరాబాదులోనూ ప్రతి పాతనగరంలోనూ కనిపించే / అబ్దుల్ ఖాదర్ జిలానీ జెండాలు / సూఫీ నజఫ్ మసీదుపై బాంబులు'... 'సూఫీ అంటే ఏమిటో తెలుసా / ఆస్తి లేని ఆనందమే శాంతి / సామ్రాజ్యవాదమంటే ఏమిటో తెలుసా / ఆస్తి అంతా నాదేననే యుద్ధం'... 'అమెరికా రాజయితేనేమిటి / మొండి ఇరాక్ గెలుస్తుంది / ఇన్‌వేడర్‌కు తెలుగుమాట ఎందుకు' అమెరికా ఒక దేశంగా, సమాజంగా 500 ఏళ్ల చరిత్ర, సంస్కృతి లేని దేశం. అది వలసలతో

ఒక భూఖండాన్ని కబళించి ఏర్పడిన ఒక కొత్త బిచ్చగాళ్ల రాజ్యం. అది యూరప్‌కు పుట్టినా, యూరప్‌నే శాసించే స్థాయికెదిగిన సామ్రాజ్యవాదం. అది ఎంత పిరికిదో 'చిట్లిన పెదవిపై చిరునవ్వు ప్రశ్న' కవితలో స్పష్టం చేస్తాడు. 'నిమిషం భయానికే నేలమాళిగలోకి పారిపోయే ప్రెసిడెంట్ ఈగిల్‌ను కాను'... 'ఓటమి లొంగుబాటు అవుతుందా'... 'చస్తున్నవాళ్లెవరూ సంపన్నుల సంతానం కాదుగదా'... 'ఆమోదాన్ని ఉత్పత్తిచేసే అబద్ధం / అల్‌జజీరాపై పంజావిసరం చూసాం / రాజప్రాసాదాలు మొదలు ప్రజావాసాల వరకు / ధ్వంసమై రక్తసిక్తమవడం చూసాం'... 'యూఫ్రటీస్ టైగ్రిస్ నదులు / సుమేరియా సంస్కృతిని / తమ చేతులు ఎత్తిపట్టే కాలప్రవాహంగా మారవా': ఇరాక్ ఓడిపోయినా అది ఓటమి కాదు అని ధైర్యంగా ప్రకటిస్తాడు.

'సరుకుల దాహం' కవితలో 'ఇరాక్ ఇంకా ముగియలేదు / పిపాసి ఇరాన్ సిరియాల నుంచి / కొరియా ఉత్తరం దాకా ఉరిమిచూస్తున్నాడు'... 'సరుకుల దాహంతో బయల్దేరిన / యుద్ధనౌకలో / హిందూ కులదాహంతో ఎక్కిన పాలకుల / దేశం మనది' అని బిజెపి ప్రభుత్వ స్వభావాన్ని బట్టబయలు చేస్తాడు.

'భూమ్మీద బువ్వకు లేదు' కవితలో ఇలా అంటాడు - 'ఆకాశంలో అంతర్జాతీయంగా ఎగిరేవాళ్లకు / మన భూమి కావాలట / దిగడానికి ఎగరడానికి. / దిగినపుడూ ఫ్లైఓవర్లు, ఫైవ్‌స్టార్ హోటళ్లే / ఎక్కడా అరికాలుకు అంటదు మట్టి / కాని ఎన్నో ఊళ్ల భూమి కావాలట'... 'దిగువన కాలువలే కానీ నీళ్లురాని భారీ నీటి ప్రాజెక్టులకు / భూమి కావాలట / వందల గ్రామాలు, గూడాలు మునిగిపోయే భూమి / ఆవాసాలు ముంపుకు గురయ్యే భూమి'... 'యురేనియం తవ్వకాలకు, ఫైరింగురేంజిలకు / భూమి కావాలట, అడవీ కావాలట / గాలిలో విషమూ, సురేకారమూ వ్యాపించడానికి / భూమి మీది ప్రాణాలు హరించడానికి.'... 'ఒక కర్రా పాతరు, ఒక తీగా సాగదు / సమాచారమంతా / అంతరిక్షంలోనే వేలాడుతుంది / ఒక 'అంతర్ వల'గా, ఒక 'సాలిగూడు'గా, / వేటగాని చేతులూ కనిపించవు / సాలీడూ కనిపించడు / మాయాబజారు ఆహ్వానానికి / ఆమోదాన్ని ఉత్పత్తి చేసే / ఆకాశంలోకి ఎగబాకిన టవర్‌కి / అడుగున భూమి కావాలట.'... 'విద్యకూ వినోదానికీ, పర్యాటనకు / పరిశ్రమకూ వ్యాపారానికీ / ఫైబర్‌కూ సైబర్‌కు / ఎస్టేట్ల తలదన్నివచ్చిన / రియల్ ఎస్టేట్లకు'... 'మా అమ్మ నుడికారం వాడాలంటే / సబ్బుండరాశికీ స్థలం కావాలట'... 'విధ్వంస నిర్మాణానికి'... 'ఇంక ఆకలికి బుక్కెడు తిండి కోసం / దున్నేవారికేడ మిగుల్తుంది భూమి / సృష్టికర్తలకు' బువ్వలేని ప్రజల కోసం, భూమిలేని ప్రజల కోసం చేసే పోరాటాలకు కవి అనుక్షణం మద్దతు ఇస్తాడు.

'జోతిశ్శాస్త్రం' గురించి రాసిన కవితల్లో వాచ్యార్థాన్ని, ధ్వని అర్థాన్ని రెంటిని ఏకకాలంలో సాధించడం ఆసక్తి కలిగిస్తుంది. 'ఇక విద్యాలయాల్లోని జ్యోతిశాస్త్ర శాలల్లో / మా అదృష్టరేఖలు చదివి / అర్హతలు నిర్ణయిస్తావా / అవును / మావి అదృష్ట రేఖలే / నువు భూత అద్దమే పట్టుకుంటావు / అయినా అంటరానివాళ్లం కదా / అరచెయ్యి నీ చేతుల్లోకి ఎట్లా తీసుకుంటావు' అంటాడు. మొదటిసారి చదివినపుడు అర్థమైపోయినట్టే అన్పిస్తుంది. రెండోసారి చదివినపుడు అందులో దాగిన అంతరార్థం పట్టుబడుతుంది. మావి అదృష్టరేఖలే అంటాడు. అయితే నువు గతాన్ని దాని తాలూకు అద్దాన్ని మాత్రమే పట్టుకుంటావు అని వర్ణవ్యవస్థను, కులవ్యవస్థను అనుసరించి జ్యోతిశ్శాస్త్రం భవిష్యత్తును చెప్తుందని చెప్తాడు. మేం పుట్టినప్పటి రేఖలు మా చేతుల్లో ఎక్కడ మిగిలాయని అనడంలో కూడా రెండర్థాలు ఉన్నాయి. మేం పుట్టిన నాటి చారిత్రక వెలుగురేఖలు చరిత్రలో మిగలకుండా చేశారని కవి భావం. అరచేతులల్లో ఏ అందమైన నదులతో పుడతామని అని అంటాడు. అరచేతుల్లో నదులు పుట్టడం అనే వ్యక్తీకరణ శ్రమజీవుల సృజనను, పనిని ఉన్నతీకరిస్తుంది. 'నా చేతుల్లోంచి నదులు, విద్యుత్తులు ప్రవహిస్తాయి. రక్తనదులూ, విప్లవాలూ' అనడం ద్వారా అంటరానివాళ్ల శక్తిసామర్థ్యాలను, ప్రాధాన్యతను స్పష్టం చేస్తాడు కవి.

పసిపాప కోసం తన్లాడే మనిషి ఆర్ద్రతను ఇలా చెప్తాడు - పసిపిల్లల్ని పోల్చుకునేంత సులభం కాదు శత్రువును పోల్చుకోవడం. 'మొగ్గలు చిట్లిన నెత్తురుతో భూమి సుగంధం నష్టపోతుంది. యుద్ధంలో దివారాత్రులు వదులుకోరాని సున్నితమైన బంధం మనుషులమీది ప్రేమ' అంటాడు కవి. ఒక పిల్లల్ని ప్రేమించే యువకుడు మరణించిన సంఘటనను, సందర్భాన్ని ఈ కవి ఇందులో నిక్షిప్తం చేశాడు.

18

కవి వరవరరావు కవిత్వాన్ని విప్లవ పార్టీ సాహిత్యంలో భాగంగా పరిగణించాలా? విప్లవ సాహిత్యంలో భాగంగా పరిగణించాలా? అనేది ఒక ప్రధానమైన తాత్విక సమస్య. ఈ కవి విప్లవ నాయకుడా, విప్లవ కవా అనేది ఈ వర్గీకరణలో స్పష్టం అవుతుంది.

శివసాగర్ కవిత్వాన్ని చదివితే ఒక విప్లవ పార్టీ నాయకుడు పార్టీ ప్రణాళికల్లో భాగంగా తీసుకుంటున్న కార్యక్రమాలు, ఉద్యమాలు, వ్యూహం, ఎత్తుగడలు, ప్రచార కార్యక్రమాలు, విప్లవ కార్యక్రమాలు ఎప్పుడు, ఎలా రూపొందించారో స్పష్టం అవుతుంది. పార్టీ కార్యాచరణ ప్రణాళికలు వ్యాసం రూపంలో, డాక్యుమెంట్ రూపంలో, ఉత్తర్వుల రూపంలో వుంటే శివసాగర్ కవిత్వంలో విప్లవ కవిత్వ రూపంలో సాక్షాత్కరిస్తాయి.

శివసాగర్ ప్రతి కవిత విప్లవ పార్టీలో, విప్లవంలో ఏదో ఒక ముఖ్యాంశాన్ని, మలుపును తెలుపుతుంది. మరోమాటలో చెప్పాలంటే శివసాగర్ కవిత్వం ఆధారంగా పార్టీ విప్లవ మలుపులను, పరిణామాలను విస్పష్టంగా రాయవచ్చు.

వరవరరావు కవిత్వం అలాంటిది కాదు. అతని కవిత్వం ఒక కవి విప్లవం కోసం సమస్త ప్రపంచాన్ని పట్టించుకుని పరిశీలించిన తీరు కనపడుతుంది. ఈ కవిని విప్లవ ప్రభావాల్లో భాగంగా, విప్లవ సాహిత్యంలో భాగంగా పరిశీలించడమే సరియైన పద్ధతి.

గద్దర్, వంగపండు, శివసాగర్, వరవరరావులు ఒకే వర్గీకరణలోకి రారు. గద్దర్, వంగపండు మొదలైన పాట కవులు విప్లవ లక్ష్యాలను, కార్యక్రమాలను సాహిత్య ప్రక్రియలద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. విప్లవ ప్రచారం వారి ప్రధాన లక్ష్యం.

శివసాగర్ విప్లవ పార్టీ లక్ష్యాలను, అవగాహనను, మలుపులను కవిత్వంలో పొదిగారు.

వరవరరావు ఈ రెంటిని వీలైన మేరకు సంశ్లేషిస్తూనే సాహిత్య విలువలతో వస్తువును విప్లవీకరించడం, కవిత్వీకరించడం, తాత్వీకరించడం, చరిత్రీకరించడం చేశాడు. అందువల్ల ఈ మూడు వేరు వేరు అని గమనించడం అవసరం. కొందరికి గొర్రెలన్నీ ఒకేరకంగా కనబడతాయి. గొర్రెలకాపరికే ఏ గొర్రె ఏదో తెలుస్తుంది. వరవరరావు కవిత్వాన్ని నేను పై విశ్లేషణను అనుసరించి విప్లవ కవిత్వంగా వర్గీకరించడం సమంజసమని భావిస్తున్నాను.

విప్లవ సాహిత్యంలో రెండు శ్రేణులున్నాయి. సాహిత్యంలో భాగంగా విప్లవం కోసం పనిచేసేవాళ్లు ఒక శ్రేణి. విప్లవంలో భాగంగా, పార్టీలో భాగంగా సాహిత్యరంగంలో కృషి చేసేవారు. విప్లవశ్రేణులు ఇలా రెండు రకాల అవగాహనలో కొనసాగుతున్నాయి.

నేను పార్టీలో ఉన్నప్పుడు నాకు, పార్టీ నాయకత్వానికి మధ్య ఒక చర్చ జరిగింది. విప్లవ కథలతో ఒక కథల సంపుటి తీసుకురావడం గురించిన నా ప్రతిపాదనను అంగీకరిస్తూనే ఎలాంటి కథలను ఎన్నిక చేయాలో అనే విషయంపై భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. పార్టీ విప్లవ కార్యక్రమాలు ఎలా చేపట్టిందో, వాటిలో వచ్చిన మార్పులను ఒక సామాజిక చరిత్ర పరిణామం తెలిసేవిధంగా కథలను ఎన్నికచేసి వరుసక్రమం రూపొందించాలని అభిప్రాయపడింది.

పార్టీ వ్యూహం, ఎత్తుగడలు, మలుపులతోపాటు అవి ప్రజల జీవితంలో ఎలా ప్రభావం వేశాయి, మానవ సంబంధాల్లో, సంస్కృతిలో, చైతన్యంలో తెచ్చిన మార్పులేమిటి అనే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాహిత్య విలువలను కలిగివున్న కథలకు పెద్దపీట వేయాలని అభిప్రాయపడ్డాను. రెండు వేర్వేరు లిస్టులు తయారయ్యాయి. రెంటి మధ్యన సమన్వయం కుదరలేదు. రోజులతరబడి చర్చించినా ఏకాభిప్రాయం ఏర్పడలేదు. దాంతో ఎనిమిది నెలలు కథల సంపుటి ఎన్నిక వాయిదా పడింది. చివరకు నేను రాజీపడక తప్పలేదు. కొన్ని కథలను నేను సూచించినవి చేర్చి పార్టీ ఇచ్చిన లిస్టును సరిచేసి పార్టీ దృక్పథంలో భాగంగా కథల సంపుటిని తీసుకురావడం జరిగింది. ఆ సందర్భంగా నేను పార్టీ వాళ్లతో ఒకేమాట చెప్పాను. విప్లవ సాహిత్యం పార్టీ సాహిత్యంలో భాగమని పార్టీ భావిస్తే పార్టీ అధికార పత్రిక అయిన 'క్రాంతి మాసపత్రిక'లో ప్రతి నెల కథలు కూడా ప్రచురించండి. క్రాంతిలో కవితలు, వ్యాసాలు, పాటలు, పోరాట వార్తలు ప్రచురించారు. కాని కథలు ప్రచురించలేదు. కథలను సృజన, అరుణతార వంటి సాహిత్య పత్రికలలో ప్రచురించారు. అందువల్ల కథలను పార్టీ సాహిత్యంలో భాగం కాకుండా విప్లవ సాహిత్యంలో భాగంగా సాహిత్య విలువలతో కూడిన కథలను ఎన్నిక చేయవలసి వుంటుంది. విప్లవ కథలు, విప్లవ పార్టీ సాహిత్యంలో భాగం అని మీరు ఫీలైతే ఇకనుంచైనా పార్టీ పత్రికలో కథలను కూడా ప్రచురించండి అని అన్నాను. కాని పార్టీ తన అధికార పత్రికలో కథలను ప్రచురించలేదు.

శివసాగర్ తర్వాత కవిత్వంలో పార్టీ వాయిస్ లేని లోపం కొంత కొనసాగుతూనే వుంది. గద్దర్, వివిలు ఆ లోపాన్ని తీర్చేవాళ్లు కాదు. పార్టీలో ఒక మావోలా నాయకత్వంలో ఉన్నప్పుడు రాయడం వేరు, పార్టీ భావజాలంతో కవిగా రాయడం వేరు. ఇవి రెండు దశలు. ఒకటి - నాయకత్వం నిర్మాణం ప్రణాళికలను తెలుపుతుంది. రెండు - దాని అభివ్యక్తిని, ప్రచారాన్ని, వ్యాప్తిని, ఆచరణను, ప్రభావాలను తెలుపుతుంది.

ఈ కవి విప్లవ పార్టీ తన కార్యాచరణతో పోలేని రంగాల్లోకి కూడా విప్లవకవి చొచ్చుకునిపోయి వాటిని కవితావస్తువుగా స్వీకరించాడు, తన దృక్పథంతో విశ్లేషించాడు. తద్వారా ఆ యా విషయాల పట్ల ఎలాంటి అవగాహన అవసరమో మార్గదర్శకత్వం సూచించాడు. ఇలా కవిని తన వస్తు వైవిధ్యం రీత్యా కవిత్వంలోని సాహిత్య విలువలరీత్యా, విప్లవ సాహిత్య అలంకార శాస్త్రం రీత్యా విప్లవకవిగానే వర్గీకరించడం సమంజసం. అలా అని పార్టీ కన్నా, ఉద్యమం కన్నా మించినవాడని అర్థాలు తీయనవసరంలేదు. విప్లవానికి, సాహిత్యానికి, విప్లవ పార్టీ సాహిత్యానికి మధ్య వుండే సున్నితమైన తెరలను, పొరలను పాఠకులతోపాటు పాలకవర్గాలు కూడా గమనించడం అవసరం. ఇలా వస్తువురీత్యా, అభివ్యక్తిరీత్యా శివసాగర్ వంటి విప్లవ పార్టీ నాయకత్వంలో వుండి రాస్తున్న విప్లవ నాయక కవులకు విడిగా స్వతంత్ర అస్థిత్వంతో విప్లవకవిగా వరవరరావు తన విశిష్టతను, ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్న కవి. సృజన పత్రిక విడిగా స్వతంత్ర అస్థిత్వంతో నిర్వహించడం కూడా ఇందుకు మరొక సాక్ష్యం.

ఈ కవి రాసిన కవిత్వ అనుశీలనను ఏ పద్ధతిలో చేయాల్సి వుంటుంది అనే ప్రశ్న వస్తుంది. ఇది కేవలం అందరిలాంటి కవిత్వం కాదు. సామాజిక ఆచరణకు సాహిత్య ప్రక్రియలకు, నిత్యజీవితానికి మధ్య విడదీయలేని అవిభాజ్యతను సాధించిన కవిత్వం ఇది. ఈ కవికి, కవిత్వానికి వ్యక్తిగతమైన ప్రైవేట్ లైఫ్ అంటూ లేదు. అంతా సామాజికమే. అతని జీవితం, సామాజిక ఆచరణను తెరిచిన పుస్తకం. అందువల్ల ఇతర సాహితీవేత్తలతో పోల్చడం, తూచడం కుదరని పని. మహోన్నత లక్ష్యాల కోసం జీవితాలను అంకితం చేసిన రాల్ఫాక్స్, క్రిస్టఫర్ కాడ్వెల్, మాగ్జిమ్ గోర్కి మొదలైన సాహితీవేత్తల శ్రేణికి చెందినవాడు వరవరరావు.

ఈ కవి ఒక వేగుచుక్క. అతన్ని విడిపించండి. అతని నోటికి వున్న ప్లాస్టరు తీసేయండి. అతణ్ణి మాట్లాడనీయండి. అతడు మాట్లాడుతుంటే సత్యాలు ముత్యాల్లా రాలిపడుతుంటాయి. అతని హృదయం తెరవనీయండి. అతని హృదయంలో సమాజ హృదయం సాక్షాత్కరిస్తుంది. అతని భావాలను వ్యక్తం చేయనీయండి. అతడొక శంఖారావం. అతడు రాబోయే వేకువను, వెలుగును తెలిపే తొలి కోడి కూత. అందుకని అతన్ని వినాల్సిందే. అతని చూపు అన్నిటిపై పడాల్సిందే. అతను అన్నిటిని పట్టించుకోవాల్సిందే. అతను రేపటి గురించి రాస్తే నేటిలో మార్పులొస్తాయి. ఆ రేపు వర్తమానం అయినపుడు తిరిగి మరో రేపటి గురించి కొత్తగా మార్గదర్శనం చేస్తూనే వుంటాడు. అతడే కవి. అతడొక తత్వవేత్త. అతడొక సామాజిక శాస్త్రవేత్త. అతడొక ప్రపంచం గర్వించదగిన విప్లవకవి.

'అతడనేక యుద్ధముల ఆరితేరిన కవి.
గెలుపోటముల రెండంచులు చూసిన రవి'.

మార్క్స్ పెట్టుబడి - రచనా క్రమం

ఫ్రాన్సిస్ వీన్

అనువాదం: ముక్తవరం పార్థసారథి

(11)

(గత సంచిక తరువాయి...)

1917 విప్లవ నాయకులందరికీ మార్క్స్ రచనలన్నీ, ముఖ్యంగా దాస్‌కాపిటల్ కంఠస్థమే. ఆయన చెప్పింది వేదం. ప్రతి చర్చలోనూ ఎప్పుడు తమ మధ్య విభేదాలు వచ్చినా మార్క్స్‌ను సంప్రదించల్సిందే. సైబీరియాలో శిక్ష అనుభవిస్తున్న హవిస్కీ అత్యంత దుర్భర పరిస్థితుల మధ్య 1900లో 'దాస్ కాపిటల్' చదివాడు. "ఎటు చూసినా బొద్దింకలే. చదువుతున్న పేజీల మీదికెక్కిన బొద్దింకల్ని ఒక చేత్తో ఏరి పారేస్తూ చదివాను" అంటాడు. పద్దేనిమిదేళ్ళ కుర్రాడిగా ఉన్నప్పుడు 1888లో తన తాత గారింట్లో వంటింట్లో స్టవ్ మీద కూర్చుని దీన్ని చదివేసాడు లెనిన్. ఆ తర్వాత, తను ప్రత్యర్థులతో జరిగిన చర్చల్లో దాస్‌కాపిటల్‌ను ఒక ఖడ్గంలా ఉపయోగించాడు (లెనిన్ ఉపన్యాసాలు ఖడ్గ ప్రహారాలలా ఉంటాయంటాడు గోర్కీ). ఆయన తొలి రచన 'ద డెవలప్‌మెంట్ ఆఫ్ కాపిటలిజమ్ ఇన్ రష్యా' మార్క్స్ రచనలకు అనుబంధం లాంటిదే. అయితే, దాస్ కాపిటల్‌లో ఉన్న వ్యంగ్యం, ఆగ్రహం ఇందులో కనిపించవు. "తక్షణ ప్రయోజనాల కోసం, ఒక లక్ష్య సాధన దిశగా రాసాడు లెనిన్. ప్రత్యర్థుల నోర్మూయించటం అతడి ముఖ్యోద్దేశం" అంటాడు ఎడ్మండ్ విల్సన్. 'ద డెవలప్‌మెంట్ ఆఫ్ కాపిటలిజం ఇన్ రష్యా' రాయటంలో ఆయన ఉద్దేశం రష్యాలో అప్పటికే పెట్టుబడిదారీ విధానం వచ్చేసిందని వాళ్ళకు నచ్చ చెప్పటం. దేశమంతటా అల్లుకుపోయిన రైల్వేలైన్లు, బొగ్గు గనులలో యంత్రాల వినియోగం, స్టీల్ మిల్లులు, జవుళి పరిశ్రమ 1880-1890 లలోనే పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించిందని రుజువు చేస్తున్నాయి. మాస్కో, సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో పారిశ్రామిక కార్మికుల సంఖ్య ఎక్కువే. కాని మిగతా రష్యా అంతా వ్యవసాయ దేశమే. అందువల్ల మార్గదర్శనం చెయ్యాల్సిన, నాయకత్వం వహించాల్సిన కార్మిక వర్గానికి బాధ్యత మరింత పెరిగింది. "కొత్తగా వెలసిన ఫాక్టరీలలో దోపిడీ తారా స్థాయికి చేరుకుంది. దీని గురించి ఎవరికీ సందేహం లేదు. పెట్టుబడికి తాను బానిసనన్న విషయం కార్మికుడు గ్రహించాడు. అంటే కార్మికుడు దోపిడీకి గురవుతున్న పీడిత వర్గానికి ప్రతినిధి" అంటాడు లెనిన్. కాని తరువాత 'వాట్ ఈజ్ టుబి డన్'లో "కార్మికులు స్వంత సమస్యలకే పరిమితమవుతున్నారు. ఆర్థిక పోరాటాలే తప్ప విప్లవ చైతన్యం లేదు వీళ్ళలో" అన్నాడు.

మెరుగైన పని పరిస్థితుల కోసం, పని గంటల తగ్గింపు కోసం కార్మికులు పోరాడాలన్నాడు మార్క్స్ దాస్‌కాపిటల్‌లో. కాని ఇదంతా వృథా ప్రయాస అన్నది లెనిన్ అభిప్రాయం. "సహజంగా, దానంతటదే జరగాలి" అంటారు. కాని అలా సహజంగా అభివృద్ధి చెందిన కార్మికోద్యమం బూర్జువా భావజాలానికి తల వొగ్గుతుంది. సహజంగా ఎదిగిన కార్మికోద్యమమంటే ట్రేడ్ యూనియన్లు. ట్రేడ్ యూనియనిజం అంటేనే బూర్జువా భావజాలానికి ఊడిగం చెయ్యటం, బానిసలుగా మారిపోవటం అని అర్థం. అందువల్ల మన (సోషల్ డెమోక్రసీ) కర్తవ్యం బూర్జువాల కబంధ హస్తాల నుండి కార్మికోద్యమాలను రక్షించటమే. ఆ తర్వాత విప్లవోన్ముఖమైన సోషల్ డెమోక్రసీ నాయకత్వంలో వీళ్ళలో చైతన్యం పెంచాలి.

రష్యా తర్వాత 1949లో చైనా కమ్యూనిస్ట్ దేశంగా పీపుల్స్ రిపబ్లిక్ గా అవతరించింది. మార్క్స్, లెనిన్ నగర కార్మికుల మీద దృష్టి పెడితే, రైతుల లో విప్లవ చైతన్యాన్ని రగిలించాడు మావో. పారిశ్రామికీకరణ కన్నా, గ్రామీణాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్య మిచ్చాడు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలిచింది చైనా. కాని, 1976లో మావో మరణం తర్వాత, చైనా పెట్టుబడిదారీ దేశంగా మారింది (ఇప్పుడది మార్క్సిస్ట్-లెనినిస్ట్ కాదు. మార్కెట్ లెనినిస్ట్ అంటాడు ఫ్రాన్సిస్ వీన్)

* * *

మార్క్స్ ఒక్కడే గాని, ఆయన తర్వాత మార్క్సిజం అనేక రూపాల్లో దర్శనమిచ్చింది. బోల్షివిక్కులు, మెన్షెవిక్కులు, స్పార్టసిస్టులు, రివిజనిస్టులు, యూరో కమ్యూనిస్టులు, చివరికి ఎగ్జిస్టెన్షియలిస్టులు కూడా మార్క్సిస్టులే. ఇందులో ఎవరు నిజమైన మార్క్సిస్టు? అని ప్రశ్న వేసుకునే ముందు "నేను మాత్రం

మార్క్సిస్టును కాదని నాకు తెలుసు" అన్న మార్క్స్ చలోక్తిని మనం గుర్తుకు చేసుకోవాలి.

"మార్క్సిస్టులు అధికారంలోకి వచ్చాక, పార్టీ పాలసీలను ప్రభుత్వ విధానలనే మార్క్సిజంగా ప్రచారం చేస్తారు. మార్క్సిస్టులు అధికారంలో లేని పెట్టుబడిదారీ దేశాలలోనే (ఇంగ్లండు, అమెరికా) మార్క్సిజం గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు" అంటాడు ఫ్రాన్సిస్ వీన్. "ఇక్కడ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని తెలుసుకున్న మార్క్సిస్టులు సాంస్కృతిక విషయాల మీద తమ దృష్టి కేంద్రీకరించాలి. అందువల్ల విద్యాలయాల్లో, యూనివర్సిటీల్లో వీళ్ళ ప్రాబల్యమెక్కడ. చరిత్ర, భౌగోళిక శాస్త్రం, సామాజిక శాస్త్రం, ఆంత్రపాలజీ, సాహిత్య రంగాలలో బాగా కృషి చేస్తున్నారు.

ఇటీవల దాస్‌కాపిటల్‌ను లోతుగా అధ్యయనం చేసి వాళ్ళలో ముఖ్యుడు లూయీ అల్తసర్.

1965లో అచ్చయిన 'Reading Capital' గొప్ప సంచలనం సృష్టించింది. తొలి రోజుల (1844 Manuscipts: Economic and Philosophical Note Books) మార్క్స్‌కూ, దాస్‌కాపిటల్ రాసిన మార్క్స్‌కూ పెద్ద అంతరముందంటాడు అల్తసర్. "మానవ జాతి విముక్తికి కంకణం కట్టుకున్నది యువ మార్క్స్ మాత్రమే" అంటాడు జా(పాల్ సార్త్). అల్తసర్ ప్రకారం దాస్‌కాపిటల్ కేవలం ఒక శాస్త్ర గ్రంథం. అయితే ఇప్పుడు అల్తసర్ గురించి ఉన్న భ్రమలు చాలా వరకూ తొలగిపోయాయి. ఆయన మరణానంతరం అచ్చయిన జ్ఞాపకాలు - The Future Lasts Forever (1994) లో తను ఆత్మద్రోహమూ, పరద్రోహమూ చేసానని అంగీకరించాడు. (అయినప్పటికీ 'రీడింగ్ కాపిటల్' ప్రాముఖ్యత ఏమీ తగ్గలేదు)

మార్క్స్ రాసిన విషయాలను ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా, పెట్టుబడిదారీ విధానం శాశ్వతంగా ఇలాగే ఉండిపోతుందని వాదించినప్పుడు మాత్రం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. "చారిత్రక, సామాజిక పరిణామ క్రమంలో ఇదొక దశ" అని ఎందుకు అంగీకరించరు! ఏదీ శాశ్వతం కానప్పుడు పెట్టుబడిదారీ విధానం మాత్రం ఎలా శాశ్వతమవుతుంది? ప్రతి వ్యవస్థలోనూ దాన్ని నాశనం చేసే బీజాలు కూడా ఉంటాయి.

"పెట్టుబడిదారీ విధానానికి మూలం పోటీతత్వం. కాని పోటీని నాశనం చెయ్యటానికే నిరంతరం ప్రయత్నిస్తుంది పెట్టుబడి. అదే పెట్టుబడిదారీ వ్యవస్థ" అంటాడు 'సప్లై సైడ్ ఎకనమిక్స్' ను ప్రతిపాదించిన వానిస్కీ.

1997లో న్యూయార్కర్ పత్రికా విలేఖరి జాన్ కాసిడీ, ఒక బ్రిటిష్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌ను ఇంటర్వ్యూ చేసినప్పుడు "వాల్‌స్ట్రీట్ వ్యవహారాలు చూస్తుంటే మార్క్స్ చెప్పింది సబబే కదా అనిపిస్తుంది నాకు. పెట్టుబడిదారీ విధానాన్ని అధ్యయనం చెయ్యటానికి మార్క్సిజానికి మించింది లేదు. మార్క్సిజాన్ని మరోసారి ఆవిష్కరించిన వాళ్ళకు (ఆర్థిక) నోబెల్ ఖాయం" అన్నాడట. ఆ తరవాత మార్క్స్‌ను క్షుణ్ణంగా చదివిన కాసిడీ,

"ప్రమాణీకరణ, ఆర్థిక అసమానతలు, రాజకీయ అవినీతి, గుత్త పెట్టుబడిదారీ విధానం, సంకేతిక ప్రగతి, సంస్కృతి పతనం, నిస్సారమవుతున్న ఆధునిక జీవిత సరళి- ఈ విషయాలన్నింటి గురించీ మార్క్స్ ఎంత హేతుబద్ధంగా, శాస్త్రీయంగా వివరించాడో" అన్నాడు. అంటే ఈనాడు మార్క్స్‌ను అంగీకరించని ఆర్థిక శాస్త్రవేత్తలు కూడా ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. బిల్‌క్లింటన్ అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు 'ఇట్స్ ఎకానమీ, స్టుపిడ్' అనబడే నినాదం విరివిగా ఉపయోగించారు. దీన్నే "మార్క్స్ 'ద మెటీరియల్ కన్‌సెప్షన్ ఆఫ్ హిస్టరీ' -చారిత్ర భౌతికవాదం అన్నాడు" అంటాడు కాసిడీ.

ప్రభుత్వ, సామాజిక, వ్యక్తి జీవితాలను నిర్ణయాలను ఆర్థిక కారణాలు నిర్దేశించినంత కాలం మార్క్స్ విశ్లేషణలు సజీవంగా ఉన్నాయన్నమాటే. కొందరు దీన్ని అంగీకరించరు. అలంటి వాళ్ళకు ఫ్రెంచ్ రచయిత మోలియేర్ నాటకం 'బూర్జువా జెంటిల్‌మన్' లోని ఈ వాక్యం వర్తిస్తుంది: ఒక పెద్దింటి యజమాని తన సేవకుడితో అతడి భాష బాగో లేదన్నప్పుడు "అరె, నేను నలభై ఏళ్ళుగా ఫ్రెంచి మాట్లాడుతున్నానా, ఆ విషయం నాకు తెలియదు" అని జవాబిస్తాడు సేవకుడు. అవును. మనకు తెలియకుండానే మనం చాలా పనులు చేస్తుంటాం. మార్క్స్‌ను మనం చదివినా, చదవకపోయినా అంగీకరించినా, అంగీకరించకపోయినా ఆయన ఆర్థిక విశ్లేషణ వర్తించక మానదు.

1997 నాటి తన Frozen Desire: An inquiry in to the meaning of money లో జాన్ బకన్ ఇలా రాసాడు:

"మన పశ్చిమ దేశాల మానసిక జీవితంలో మార్క్స్ ఒక భాగం. భౌతిక పరిస్థితులే జీవితాన్ని శాసిస్తున్నాయని అంగీకరిస్తే మార్క్స్‌ను అంగీకరించినట్టే. 'భౌతిక జీవితమే చైతన్యాన్ని నిర్ణయిస్తుంది' అన్నాడు మార్క్స్". కరడు కట్టిన పెట్టుబడిదారీ సమర్థకులు కూడా మార్క్స్ కృషిని తక్కువగా అంచనా వేయకూడదంటున్నారు.

ఎకానమిస్ట్ పత్రికా విలేఖరులు జాన్ మిక్లెత్ వేట్, ఏడ్రియన్ ఉల్‌డ్రిడ్జ్ తమ A Furure Perfect: The Challenge and Hidden Promise of Globalisation (2000) లో ఇలా రాసారు:

"ప్రపంచంలోని అన్ని దేశాలూ పరస్పరం ఒక దాని మీద ఒకటి ఆధారపడక తప్పదన్నాడు మార్క్స్. దాన్నే ఇప్పుడు 'ప్రపంచీకరణ' అంటున్నాం. అప్పుడది ఊహ. ఇప్పుడు వాస్తవం. తన సమాధి తవ్వే వాళ్ళను తయారు చేసుకుంటుంది పెట్టుబడిదారీ విధానం"

కార్పొరేట్ ఆలోచనలే సొంత ఆలోచనలుగా చలామణీ అవుతున్నాయి. పరాయీకరణ, దోపిడీ అనుభవించని వ్యక్తి లేడు.

ఈ లోకంలో పెట్టుబడిదారీ విధానం అమల్లో ఉన్నంత వరకూ దాస్‌కాపిటల్ ను మనం చదువుతూ ఉండాల్సిందే. మన సమస్యలకు పరిష్కారాలు అక్కడే లభిస్తాయి.

పందొమ్మిదవ శతాబ్దంలో అచ్చయింది గాని, ఇరవయ్యొకటవ శతాబ్దంలో కూడా మనకు మార్గదర్శనం చేస్తుంది దాస్‌కాపిటల్.

'దాస్ కాపిటల్' చదవడం గురించి మార్క్స్ - పర్వతారోహణ కష్టతరమే కానీ, శిఖరం నుండి కనిపించే దృశ్యం అనిర్వచనీయం. అనుభవైకవేద్యం.

(అయిపోయింది)

వర్గపోరాటంతోనే విప్లవ ప్రజాస్వామ్యం

విరసం ఆవిర్భావదినం సందర్భంగా పదేళ్ల జనతన సర్కార్‌పై చర్చ

జులై 3, 2016 ఆదివారం, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో

గత ఏడాది డిసెంబర్‌కు దండకారణ్య క్రాంతికారీ జనతన సర్కార్ ఏర్పడి పదేళ్లు. అంతక ముందున్న గ్రామ రాజ్య కమిటీలు వర్గపోరాట అభివృద్ధి క్రమంలో క్రాంతికారీ జన సర్కార్లుగా అభివృద్ధి చెందాయి. దండకారణ్య నైసర్గిక పరిస్థితులకు అనుగుణంగా, ప్రజాస్వామ్యానికి అసలైన అర్థంలో ఈ ప్రజా ప్రభుత్వం నడుస్తున్నది. ప్రజల క్రియాశీల, చైతన్యవంతమైన భాగస్వామ్యంతో, వాళ్ల దైనందిక జీవిత అవసరాలు తీర్చే విప్లవకర అభివృద్ధి నమూనాతో కొనసాగుతున్నది. ప్రజలకు సరైన భావాలు పరిచయం చేస్తే అవి ఎలాంటి భౌతికశక్తిగా మారుతాయో దండకారణ్యమే గొప్ప ఉదాహరణ. ప్రాచీన జీవన మూలాలున్న ఆదివాసులు మావోయిస్టు రాజకీయ ఆచరణలోకి వచ్చే క్రమంలో ప్రగతిశీలమైన నూతన వ్యవస్థను నిర్మిస్తున్నారు. అంధ విశ్వాసాలను మెల్లమెల్లగా వదులుకుంటూ శాస్త్రీయ చింతనను అలవర్చుకుంటున్నారు. వ్యవసాయంలో నూతన పోకడలు అనుసరిస్తూ ఉత్పత్తిని పెంచుతున్నారు. నూతన సంస్థలను నిర్మించుకొని నిర్వహించుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. ఇదంతా ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి నిదర్శనం. కేవలం అంత మాత్రమే కాదు. ఉత్పత్తి సంబంధాల్లో మార్పు దిశగా సాగుతున్నారు. పాత సాంఘిక బంధనాల విముక్తి కోసం పెనుగులాడుతున్నారు. వాటి నుంచి బయటికి వస్తూ అభివృద్ధికరమైన సామాజిక, సాంస్కృతిక సంబంధాల కోసం కృషి చేస్తున్నారు.

ఇదంతా ఇంకుడు గుంతలు తవ్వుకోవడం లాంటిది కాదు. స్వచ్ఛ భారత్ పేరుతో వీధులు శుభ్రం చేయడం కాదు. చెరువుల్లో పూడిక తీసే మిషన్ కాకతీయతో అవినీతికి అలుగు కట్టడం కాదు. స్మార్ట్ సిటీల పేరుతో మురికివాడలు పెంచడం కానే కాదు. అన్నిటికీ మించి ప్రజలను ఓటర్లుగా, లబ్దిదారులుగా, మార్కెట్లో వినియోగదారుగా మార్చడం అసలే కాదు. చరిత్ర రంగస్థలం మీదికి వచ్చిన అత్యద్భుత ప్రజాస్వామ్య భావనను, దాని ప్రక్రియలను, వాటి అసలైన అర్థాన్ని పెట్టుబడి, సామ్రాజ్యవాదం నాశనం చేశాక వర్గపోరాటం ద్వారానే విప్లవ ప్రజాస్వామ్యం సాధ్యమని నిరూపిస్తున్న అరుదైన ఉదాహరణ. ఎన్నికల సమయాల్లో, చట్టసభల్లో నిత్యం పార్లమెంటరీ పార్టీల మధ్య అభివృద్ధి ఒక వివాదాస్పద అంశంగా మారిపోయింది. అధికారంలోకి రావడానికి ఒక్కో పాలక పార్టీ ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తెస్తోంది. రూపంలో, సారంలో కూడా అవన్నీ బూర్జువా అభివృద్ధి విధానంలో భాగమే. వాటి మధ్య ఏ కొంచెం తేడా లేదు. విప్లవం ద్వారా అసలైన ప్రజాధికారాన్ని సాధించే మావోయిస్టు ఉద్యమంలోనే ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా ఉన్నదని నిరూపించడమే దండకారణ్య విశిష్టత. ఉత్పత్తి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వస్తున్న ప్రజలు దానికి అనుగుణమైన పాలనా వ్యవస్థను కూడా నిర్మించుకుంటున్నారు. అదే క్రాంతికారీ జనతన సర్కార్. అది ప్రాథమిక దశలో ఉన్న ప్రత్యామ్నాయ ప్రజాస్వామ్య రాజ్యం.

ప్రత్యామ్నాయం ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రజాయుద్ధం ద్వారానే సాధ్యం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతి ఐదేళ్లకోసారి ప్రత్యామ్నాయాల చర్చ జరుగుతుంటుంది. అధికారంలో లేని పార్టీలు నిత్యమూ తామే ప్రత్యామ్నాయమని చెప్పుకుంటుంటాయి. ముప్పై అయిదేళ్ల పోరాట చరిత్ర ఉన్న దండకారణ్యంలో కనీసం గత పదేళ్లలో జనతన సర్కార్ సాధించిన వికాసాన్ని, మిగతా దేశంలో అన్ని బూర్జువా పార్టీలు సాధిస్తున్న 'అభివృద్ధి'ని ఎవరైనా నిష్పాక్షికంగా అధ్యయనం చేస్తే ప్రత్యామ్నాయమంటే ఏమిటో తప్పక తెలుస్తుంది. అంతే కాదు.. విప్లవ యుద్ధంలోనే ప్రత్యామ్నాయం ఉన్నదని కూడా బోధపడుతుంది. శ్రామిక ప్రజలు బూర్జువా రాజ్యంలోకి వెళ్లడం కాదు, దాన్ని ధ్వంసం చేసి తమదైన కొత్త రాజ్యాన్ని సాధించుకోవాల్సిందే అనే అవగాహనను దండకారణ్యంలోని మావోయిస్టు ఆచరణ నిజం చేస్తున్నది.

(మిగతా 66వ పేజీలో...)

కార్యక్రమం

ఉదయం 10.00 గంటలకు
'జనతన రాజ్యం' విశ్లేషణ
వక్తలు : జి.యస్.రామ్మోహన్, ఎన్.వేణుగోపాల్
అధ్యక్షత : గీతాంజలి

11.30కు చర్చ

మధ్యాహ్నం 1.00 నుండి 2.00 వరకు భోజన విరామం

2.00 గంటలకు
బూర్జువా ప్రజాస్వామ్యం-అభివృద్ధి నమూనా-విప్లవ ప్రజాస్వామ్యం
వక్త : కాశీం
అధ్యక్షత: వరవరరావు

2.45కు చర్చ

3.30 గంటలకు
వర్గపోరాటం-సాంఘిక విముక్తి
వక్త : వరలక్ష్మి
అధ్యక్షత : కళ్యాణరావు

4.15కు చర్చ
ప్రజాకళామండలి
సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి

ప్రస్తుతం మా వద్ద అందుబాటులో ఉన్న విరసం, ఇతర ప్రచురణలు, వాటి ధరలు

కథ, నవల, కవిత్వం, సాహిత్య విమర్శ

1.	కొడవటిగంటి కుటుంబరావు - 7 (నవలలు)	250-00
2.	కొడవటిగంటి కుటుంబరావు - 8 (నవలలు)	250-00
3.	కొడవటిగంటి కుటుంబరావు - 9 (నవలలు, కథలు నాటికలు)	250-00
4.	కొడవటిగంటి కుటుంబరావు - 11 (చరిత్ర వ్యాసాలు)	150-00
5.	కొడవటిగంటి కుటుంబరావు - 12 (రాజకీయ వ్యాసాలు)	400-00
6.	కొడవటిగంటి కుటుంబరావు - 13 (సంస్కృతి వ్యాసాలు)	300-00
7.	కొడవటిగంటి కుటుంబరావు - 14 (సినిమా వ్యాసాలు-1)	300-00
8.	కొడవటిగంటి కుటుంబరావు - 15 (సినిమా వ్యాసాలు-2)	250-00
9.	కొడవటిగంటి కుటుంబరావు - 16 ఎ (సాహిత్య వ్యాసాలు-1)	300-00
10.	కొడవటిగంటి కుటుంబరావు - 16 బి (సాహిత్య వ్యాసాలు-2)	300-00
11.	కొడవటిగంటి కుటుంబరావు - 17 (తాత్విక వ్యాసాలు)	150-00
12.	కొడవటిగంటి కుటుంబరావు - 18 (లేఖలు)	125-00
13.	కె.వి.ఆర్. సాహిత్య వ్యాసాలు (మొదటి భాగం)	300-00
14.	కె.వి.ఆర్. సాహిత్య వ్యాసాలు (రెండవ భాగం)	250-00
15.	కె.వి.ఆర్. సాహిత్య వ్యాసాలు (మూడవ భాగం)	250-00
16.	కె.వి.ఆర్. సామాజిక వ్యాసాలు (నాల్గవ భాగం)	300-00
17.	కె.వి.ఆర్. మహోదయం	200-00
18.	వసంతగీతం (అల్లం రాజయ్య)	250-00
19.	కొమురం భీం (అల్లం రాజయ్య)	150-00
20.	సృష్టికర్తలు (అల్లం రాజయ్య)	150-00
21.	సాహిత్య సమాలోచన (కృష్ణాబాయి)	300-00
22.	భావవిప్లవకారుడు కొకు	80-00
23.	కొకు సమకాలీనత - విశ్లేషణా వ్యాసాలు	50-00
24.	అక్షరతుణీరం (కె.వి.ఆర్. సాహిత్య విమర్శ వ్యాసాలు)	20-00
25.	సుబ్బారావు పాణిగ్రాహి కవిత్వం, పాటలు	25-00
26.	అంతస్స్రోతం (వరవరరావు కవిత్వం)	40-00
27.	బీజభూమి (వరవరరావు కవిత్వం)	100-00
28.	గుమ్మెటమోత (పాణి నవల)	100-00
29.	కలిసి పాడాల్సిన గీతమొక్కటే (పాణి కవిత్వం)	10-00
30.	చలసాని ప్రసాద్ రచనలు	100-00
31.	దండకారణ్య కథలు (2005-2012)	125-00
32.	తెలుగు భాష - కొన్ని సంగతులు (వి.చెంచయ్య)	15-00
33.	సామాజికం (వి. చెంచయ్య)	30-00
34.	సాహిత్యధోరణులు - విప్లవ దృక్పథం	30-00
35.	కథల పంట-3	120-00
36.	కదిలే కథ	80-00
37.	తీత్వాల్ కుక్క మరికొన్ని కథలు (సాదత్ హసన్ మంటో)	60-00
38.	జాజిపూల పరిమళం (షహీదా కథలు)	150-00
39.	ఒక మాట, ఒక సంభాషణ (షహీదా కవిత్వం)	75-00
40.	సామాన్యుల సాహసం (నిత్య, మైనా, సుజాత కథలు)	60-00
41.	ఫాల్గుణ (పద్మకుమారి నవలిక)	30-00
42.	లాల్‌బనో గులామీ ఛోడో. బోలో వందేమాతరం (ఎన్కె దీర్ఘ కవిత)	25-00
43.	తెహెల్కా అద్దంలో సర్కారు బింబం మరికొంత కవిత్వం (బాసిత్)	100-00
44.	ఆఖరి బిడ్డ (బాసిత్ నాటిక)	10-00
45.	కిటికీ పిట్ట (పి. మోహన్ కవిత్వం)	10-00
46.	మంజీరా మూడ్స్ (మంజీరా కవిత్వం)	25-00
47.	కవితా ఝుంకార్ (విరసం కవితా సంకలనం)	75-00
48.	ఎర్రనక్షత్రం (చైనా నవల)	50-00
49.	నెగడు (కథలు) (నల్లూరి రుక్మిణి)	90-00
50.	పరామర్శ (నల్లూరి రుక్మిణి)	80-00
51.	ఒంర్రుముట్టి (నవల)	170-00
52.	Wake of Telangana? - A docu-drama by Basith	10-00
53.	యంత్రాల మధ్య	35-00
54.	అక్షర కిరణం (కె.వి.ఆర్.)	50-00
55.	డావిన్సి (మోహన్)	150-00
56.	మార్క్సిస్టు సాహిత్య విమర్శ (డా॥ శ్రీనివాస్)	100-00
57.	అగ్నిశిఖ	80-00
58.	కార్మిక వర్గ పుత్రుడు	70-00
59.	బలహీనుడి బలం	25-00
60.	పాలమూరు వలస బతుకు చిత్రాలు - గీతాంజలి	150-00
61.	ఏది నేరం?! (హజారీబాగ్ జైలు గాథలు) - బి. అనూరాధ	75-00
62.	వెలుగు రవ్వల జడి (ఆలూరి భుజంగరావు)	70-00
63.	అరణ్య పర్వం (ఆలూరి భుజంగరావు)	120-00
64.	ప్రజలు అజేయులు (ఆలూరి భుజంగరావు)	25-00
65.	చైనా (ఆలూరి భుజంగరావు)	50-00
66.	గమ్యం దిశగా గమనం (ఆలూరి భుజంగరావు)	30-00
67.	దిక్కు మొక్కు లేని జనం (ఆలూరి భుజంగరావు)	30-00
68.	సాహిత్య వ్యాసాలు (చలసాని ప్రసాద్)	100-00
69.	కలం యోధుడు చెరబండరాజు (వి. చెంచయ్య)	20-00
70.	ఫాలింగ్ (నల్లూరి రుక్మిణి కథ)	20-00
71.	దండకారణ్య కథలు (2013-2015)	70-00
72.	లొంగిన ప్రతిసారీ (కిరణ్ కవిత్వం)	50-00
73.	చిగురించే పాదం (మేడక యుగంధరరావు కవిత్వం)	40-00
74.	అమర శ్రుతి (వరంగల్ యూనిట్ కవిత్వం)	25-00
75.	మందిపాట ఒరవడిలో (సిటీయూనిట్ కవిత్వం)	40-00
76.	కాశీం కవిత్వం	140-00
77.	తెలంగాణ సాహిత్య వ్యాసాలు (కాశీం)	140-00
78.	కవిత్వంతో మూలాఖత్ (ఎన్.వేణుగోపాల్)	120-00
79.	వెలివాడె తొలిపొద్దై	70-00
80.	విప్లవ స్వాప్నికుడు కా. రవూఫ్	50-00
81.	దండకారణ్య కథలు (2013-2015)	70-00
82.	నల్లమల (పి.చంద్)	225-00
83.	అబూజ్‌మడ్ (పాణి)	50-00
84.	మేమున్నాం (పాలమూరు అధ్యయన వేదిక)	60-00
85.	నదీ బాల్యం (రివేరా)	30-00
86.	ఏప్రిల్ పండు (రివేరా)	30-00
87.	పిల్లనగ్రోవి తుఫాన్ (డి. ఉదయభాను)	20-00
88.	ఒక ఆకుపచ్చని కల (కెనరి)	40-00
89.	లక్ష్మింపేట (విరసం)	25-00
90.	వివేచన (వి. చెంచయ్య)	50-00
91.	సుబ్బారావు పాణిగ్రాహి (విరసం)	25-00
92.	కలిసి పాడాల్సి గీతం ఒక్కటే (పినాకపాణి)	10-00

93. అప్పజెప్పిన తొవ్వ (శాఖమూరి రవి) 10-00
94. పోస్టుమార్టం రిపోర్టు (వడ్డెబోయిన శ్రీనివాస్) 10-00
95. విప్లవ సాహిత్య విమర్శ (విరసం) 25-00
96. ఎదురగ్గి (నవల) కనుంపల్లి రాజారాం 100-00
97. చలసాని ప్రసాద్ సాహిత్య సర్వస్వం-1 270-00
98. ముడిమనిషి (అరుణతార కథలు 1) 30-00
99. చేపలు (అరుణతార కథలు 2) 30-00
100. కథ అడ్డం తిరిగింది (అరుణతార కథలు 3) 30-00
101. కో...బలి (అరుణతార కథలు 4) 30-00
102. అడవిలోని వెన్నెల (అరుణతార కథలు 5) 30-00
103. నెలవు (అరుణతార కథలు 6) 30-00
104. ఒక వీరుడు మరణిస్తే (అరుణతార కథలు 7) 30-00
105. బదిలీ (అరుణతార కథలు 8) 30-00
106. అరణ్య పర్వం (అరుణతార కథలు 9) 30-00
107. పద్మ (అరుణతార కథలు 10) 30-00
108. విప్లవంలో మాతృత్వం (అరుణతార కథలు 11) 30-00
109. కొండపందికొక్కు (అరుణతార కథలు 12) 30-00
110. ఓడిపోయిన కథలు (అరుణతార కథలు 13) 30-00
111. దాడి (అరుణతార కథలు 14) 30-00
112. తుఫాను (అరుణతార కథలు 15) 30-00
113. కొండవాగు (అరుణతార కథలు 16) 30-00

సంస్కృతి, చరిత్ర, రాజకీయార్థిక, సైద్ధాంతిక రచనలు

1. సామ్రాజ్యవాద సంస్కృతి (జేమ్స్ పెట్రాస్ వ్యాసాలు) 125-00
2. మావో రచనలు - 1 220-00
3. మావో రచనలు - 2 220-00
4. రివిజనిజం (మావో) 75-00
5. మార్క్సిజం, లెనినిజం, మావోయిజం 170-00
6. మార్క్సిస్టు తత్వశాస్త్రం 80-00
7. చారుమజుందార్ 8 డాక్యుమెంట్లు 50-00
8. మంద్రస్థాయి యుద్ధం 100-00
9. విద్యార్థి యువజనోద్యమాలు (లెనిన్) 30-00
10. రాజకీయ కృషి - మన కృషి అంతటికీ జీవనాడి (చైనా విప్లవోద్యమన పత్రిక హాంకీ వ్యాసాలు) 35-00
11. నక్సల్బరీ వెలుగులో (భారతదేశ నక్సలైట్ ఉద్యమ చరిత్ర) 180-00
12. జగిత్యాల జంగల్‌మహల్ (1) 75-00
13. జగిత్యాల జంగల్‌మహల్ (2) 100-00
14. స్టోలిపిన్ అభివృద్ధి నిరోధక కాలంలో 15-00
15. అంతర్జాతీయ విప్లవోద్యమాల్లోని ఆటుపోట్లు 60-00
16. భారతదేశంలో ఉత్పత్తి విధానం - ఉత్పత్తి సంబంధాలు 20-00
17. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయోత్పత్తి సంబంధాలు 30-00
18. నేటి రాయలసీమ 100-00
19. గతాన్ని సమీక్షించుకుందాం 50-00
20. చూటే ఏరిన రచనలు 125-00
21. మావో సే టుంగ్ 80-00
22. గెరిల్లా యుద్ధం 60-00
23. చైనా ప్రజా విముక్తి సైన్యం 40-00
24. భూమి సంస్కృతి నాగరికత 15-00
25. స్త్రీవాద ఉద్యమం (అనురాధ గాంధీ) 25-00
26. కొత్త చూపు (ఆర్.ఎస్. రావు) 120-00
27. అభివృద్ధిని ఇలా చూద్దాం (ముదునూరి భారతి) 80-00
28. In Search of Method (Mudunuri Bharati) 200-00
29. On Education (Mudunuri Bharati) 180-00
30. Crisis and Development in Marxian Frame Work (Mudunuri Bharati) 80-00
31. Individual, Sub-Groups, Groups and Freedom (Mudunuri Bharati) 75-00
32. Methodology of Social Enquiry (Mudunuri Bharati) 150-00
33. Fifty Years of Andhra Pradesh 1956-2006 300-00
34. జనతన సర్కార్ కావాలి మేక్ ఇన్ ఇండియా కాదు 15-00
35. విద్యార్థి ఉద్యమాల్లో విప్లవ దిద్దుబాటు 30-00
36. జాతుల సమస్య రిజర్వేషన్లు కార్మిక వర్గ దృక్పథం 25-00
37. తత్వశాస్త్రం మాయాజాలం కాదు 20-00
38. వైరుధ్యాలు 20-00
39. చైనా తాత్విక రంగాన మూడు ప్రధాన పోరాటాలు 1949-64 20-00
40. జనతన రాజ్యం (పాణి) 300-00
41. మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవన రేఖలు 20-00
42. దండకారణ్య సాంస్కృతికోద్యమ చరిత్ర (పునర్ముద్రణ) 100-00
43. సీమ గొంతుక వినండి (అరుణ్ వ్యాసాలు) 70-00
44. ఈలం విముక్తి పోరులో మహిళలు 50-00
45. సామ్రాజ్యవాద దోపిడి మండలాలు (రత్నమాల) 50-00
46. డిటెన్యూ డైరీ (కె.వి.ఆర్.) 170-00
47. సమగ్ర తెలంగాణ (సంపాదకులు - ఎన్. వేణుగోపాల్) 295-00
48. విప్లవ పథంలో వరంగల్ విద్యార్థి ఉద్యమం (విరసం) 40-00
49. వామపక్ష కమ్యూనిజం-ఒక బాలారిష్టం (ఎన్.వి.ఎస్. నాగభూషణ్) 30-00
50. ఐక్య సంఘటన (దిక్సూచి) 35-00
51. బాలగోపాల్ తాత్విక గందరగోళం (సమీర్) 50-00

వర్తమాన సమాజం, ప్రజా ఉద్యమాలు

1. ముజఫర్‌నగర్ మరో మానని గాయం 20-00
2. ఆకాస ఉద్యమ అమరులు 10-00
3. దండకారణ్యంలో గ్రీన్‌హంట్ 60-00
4. ఉద్యమ ఆకాశంలో సగం 15-00
5. తూర్పు మధ్య భారతంలో విస్థాపన-ప్రజా ప్రతిఘటన 20-00
6. జనతన జైత్రయాత్ర 20-00
7. ఫిలిప్పీనో ఉద్యమం 15-00
8. ఖైదీల సైరన్ 60-00
9. విముక్తిబాటలో నారాయణపట్నా 50-00
10. అంతర్యుద్ధంలో ఆదివాసులు 30-00
11. నిత్య జీవితంలో సోషలిజం (భూసారం శివన్న) 100-00
12. ఆకుల భూమయ్య రచనలు 40-00
13. అమలు కానీ హామీల చరిత్ర (శశికళ) 100-00
14. ది ఫ్లేమ్స్ ఆఫ్ నారాయణ పట్నా 60-00
15. దాక్షిణ్య వాదం నుంచి దండకారణ్యం దాకా (రత్నమాల) 200-00
16. నూతన-సంభాషణ (రత్నమాల) 80-00
17. జర్నలిజం ప్రొఫెషన్ (రత్నమాల) 50-00

18.	సాహిత్య ధోరణులు విప్లవ ధోరణులు	30-00
19.	ప్రాణహిత (అల్లం నారాయణ)	150-00
20.	గ్రీన్‌హంట్ ఉత్పాదాలు (విరసం)	25-00
21.	ఆకాసంలో సగం పొ. సగం మహిళ విముక్తి (విరసం)	35-00
22.	లాంగ్ మార్చ్ (తెలంగాణ జర్నలిస్టులు)	100-00
23.	పచ్చని బతుకులపై నిప్పులు కురుస్తున్న రాజ్యం (బిడి దమయంతి)	15-00
24.	కృష్ణానది నీళ్ళు (ఎం. రాఘవచారి)	20-00
25.	మండుతున్న గాయాలు (బిడి దమయంతి)	40-00
26.	సముద్రంలో సంభాషణ (పి. వరలక్ష్మి)	20-00

స్మృతి సాహిత్యం

1.	ఖాన్‌దాదా (ఎం.టి.ఖాన్ స్మృతి)	10-00
2.	ఆదర్శజీవులు అమరులు	30-00
3.	గంటి ప్రసాదం రచనలు	25-00
4.	సూర్యుడు మరణించడు	60-00
5.	చిరునవ్వు సితార	80-00
6.	గెరిల్లా డైరీ	10-00
7.	మన్యం వెలుగులు	15-00
8.	అక్షర కిరణం	20-00
9.	అడవి పుత్రుడు మంగన్న	10-00
10.	గజ్జెల సరోజ	15-00
11.	మహిత	10-00
12.	కోటి జ్ఞాపకాలు	50-00
13.	అమరుల యాదిలో	50-00
14.	అమరుల జీవిత చరిత్ర	30-00
15.	వెగుచుక్కల వెలుతురులో	10-00
16.	లంకపల్లి అమరులకు విప్లవ జోహార్లు	10-00
17.	శారద స్మృతి శకలాలు	30-00
18.	దండకారణ్యంలో చలసాని ప్రసాద్	10-00
19.	సాహసయోధురాలు (గజ్జెల సరోజ రచనలు)	40-00
20.	అమరుడు కామ్రేడ్ సంజయ్	10-00
21.	రైజింగ్ సన్ (సూర్యం స్మృతి)	20-00
22.	అజ్ఞాత విప్లవ యోధుడు కొండన్న (దిక్సూచి)	50-00
23.	పువ్వర్తి అమరులు (దిక్సూచి)	20-00
24.	చిరునవ్వు సితార (విరసం)	70-00
25.	కా॥ సహస గెరిల్లా యోధుడు మాసా (దిక్సూచి)	50-00
26.	కె. దాసారావు కనకచారి (దిక్సూచి)	10-00
27.	మృత్యుంజయులు మొద్దుగుట్ట అమరులు	20-00
28.	బొట్టెం అమరుల జీవిత చరిత్ర (అమరుల బంధుమిత్రుల సంఘం)	40-00
29.	గెరిల్లా అమ్మ (అమరుల బంధుమిత్రుల సంఘం)	20-00
30.	కన్నబిడ్డల కలల యాది (అమరుల బంధుమిత్రుల సంఘం)	20-00
31.	దండకారణ్య విప్లవ మహిళ కా॥ హేమ్లాలచ్చి (దిక్సూచి)	10-00
32.	ప్రజాయుద్ధ వీరుడు కా. నగేష్ (దిక్సూచి)	10-00

డివిడిలు

1.	అరుణతార సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక (1977-2013)	125-00

మా ప్రచురణలు లభించే పుస్తక కేంద్రాలు :

నవోదయ బుక్ హౌస్, ఆర్యసమాజ్ ఎదురుగా, కాచిగూడ చౌరస్తా, హైదరాబాద్‌లోనూ లభిస్తాయి. ఫోన్ : 040-24652387

నవ తెలంగాణ, 1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాదు-500020. ఫోన్ : 040-27608107, 9490099373

అనేక బుక్ స్టాల్, 30-5-26/1, కోకా చలపతిరావు స్ట్రీట్, ఏలూరు రోడ్, విజయవాడ-520002. ఫోన్ : 8977493465

మరిన్ని వివరాలకు సంప్రదించండి : డి.వి. రామక్రిష్ణారావు, అరుణతార ఎడిటర్,
ఫోన్ : 99891 89250 (ఉదయం 9 లోపు సాయంత్రం 8 తరువాత మాత్రమే)
ఈమెయిల్ : arunatara1977@gmail.com
పుస్తకాల ధరకు సరిపడా డబ్బులతో పాటు, పోస్టింగ్ ఖర్చులను జతచేసి
ఎం.ఓ. లేక డిడి ద్వారా పంపి పుస్తకాలను పొందవచ్చు.
ఆన్‌లైన్‌లో డి.వి.రామక్రిష్ణారావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లాలాగూడ బ్రాంచ్, హైదరాబాద్,
ఎకౌంట్ నెం. 10243583773, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : ఎస్.బి.ఐ.ఎన్.0007112కి చెల్లించి పుస్తకాలను పొందవచ్చు.

(63వ పేజీ తరువాత...)

విప్లవ యుద్ధం అన్నాక బూర్జువా రాజ్యం చూస్తూ ఊరుకోదు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత, ముఖ్యంగా వియత్నాం యుద్ధం తర్వాత సామ్రాజ్యవాదం రూపొందించిన మంద్రస్థాయి యుద్ధతంత్రాన్ని ఇవాళ దండకరణ్యమంతా, యావద్దేశమంతా భారత ప్రభుత్వం అనులు చేస్తున్నది. అన్ని రంగాల్లోని ప్రజాస్వామిక లౌకిక శక్తులను తుడిచేయడమే దీని లక్ష్యం. సైన్యాన్ని, భావజాలాన్ని, మార్కెట్ సంస్కృతిని ముప్పేటలా అన్ని రకాల పోరాటశక్తులపైకి ఉసిగొల్పుతున్నది. ముఖ్యంగా హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలు అందులో భాగమే. వీటన్నిటి మధ్య దండకారణ్య ఆదివాసులు అనన్య త్యాగాలు చేస్తూ జనతన సర్కార్‌ను నిర్వహిస్తున్నారు.

అనేక ఆటుపోట్ల మధ్యనే జనతన సర్కార్‌కు పదేళ్లు రావడం ఒక చారిత్రక సందర్భం. పోరాట ప్రజల పక్షాన నిలబడ్డ వాళ్లకు స్ఫూర్తిదాయకం. ప్రపంచ వ్యాప్తంగానే విప్లవశక్తులు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఈ తరుణంలో ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థగా జనతన సర్కార్ కొనసాగుతుండటం అరుదైన ప్రజానుభవం. ఇది వేడుక చేసుకోవాల్సిన, విప్లవోత్తేజం పొందాల్సిన సందర్భంగా విప్లవ రచయితల సంఘం భావిస్తోంది. ఇందులో భాగంగా జరుపుతున్న ఈ సదస్సులో విరసం సభ్యుడు పాణి రాసిన జనతన రాజ్యం పుస్తకావిష్కరణ, విశ్లేషణ కూడా ఉంటాయి. ఈ కార్యక్రమంలో ప్రజానుకూల రచయితలు, బుద్ధిజీవులు, విప్లవాభిమానులు పాలుపంచుకోవాలని విరసం పిలుపు ఇస్తోంది. అందరం కలిసి పదేళ్ల క్రాంతికారీ జనతన సర్కార్‌కు జేజేలు పలుకుదామని స్వాగతిస్తోంది.

- విప్లవ రచయితల సంఘం

-: స్వీకారం :-

మిగ్గు
కవిత్వం

పొన్నాల బాలయ్య

ప్రచురణ :
తెలంగాణ రచయితల సంఘం

వెల : రు. 100/-

పేజీలు : 126



ఈ మట్టి ఆక్రోశం

బండి చంద్రశేఖర్

ప్రచురణ :
కోటిలింగాల ప్రచురణలు

వెల : రు. 80/-

పేజీలు : 116



పక్కకి ఒత్తిగిలితే...
కవిత్వం

కె. శివారెడ్డి

ప్రచురణ :
ఝరీ పొయిట్రీ సర్కిల్

వెల : రు. 80/-

పేజీలు : 199



మృత్యుంజయులు
మొద్దుగుట్ట అమరులు

ప్రచురణ :
అమరుల బంధుమిత్రుల సంఘం

వెల : రు. 20/-

పేజీలు : 40

బొట్టెం అమరుల
జీవిత చరిత్ర

ప్రచురణ :
అమరుల బంధుమిత్రుల సంఘం

వెల : రు. 40/-

పేజీలు : 80



గెరిల్లా అమ్మ

ప్రచురణ :
అమరుల బంధుమిత్రుల సంఘం

వెల : రు. 20/-

పేజీలు : 32



కన్నబిడ్డల
కలల యాది
అరిందమ్ దత్తా

ప్రచురణ :
అమరుల బంధుమిత్రుల సంఘం

వెల : రు. 20/-

పేజీలు : 32



దండకారణ్య విప్లవ
మహిళ
కా. హేమ్లాలచ్చి
@ లక్ష్మి

ప్రచురణ :
దిక్సూచి ప్రచురణలు

వెల : రు. 10/-

పేజీలు : 16



ప్రజాయుద్ధ వీరుడు
కా. నగేష్
(కల్మా సుక్కాల్)కు
జోహారు

ప్రచురణ :
దిక్సూచి ప్రచురణలు

వెల : రు. 10/-

పేజీలు : 16



ప్రభాత కుసుమాలు
నానీలు

రంగు గోవర్ధన్

ప్రచురణ :
రంగు ప్రచురణలు

వెల : రు. 50/-

పేజీలు : 45



పర్ఫెక్ట్ - 27
అనువాద కథలు

ముక్తవరం పార్థసారథి

ప్రచురణ :
నవచేతన పబ్లిషింగ్ హౌస్

వెల : రు. 150/-

పేజీలు : 221



చలసాని ప్రసాద్
సాహిత్య సర్వస్వం-1

ప్రచురణ :
విరసం ప్రచురణ

వెల : రు. 270/-

పేజీలు : 615

అరుణతార నిర్వహణకు విరాళాలివ్వండి

శాశ్వత నిధి ఏర్పాటుకు సహకరించండి

విరాళాలు ఆన్‌లైన్‌లో పంపడానికి వివరాలు :
డి.వి. రామక్రిష్ణారావు, అకౌంట్ నెం. 10243583773, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.)
ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ నెం. ఎస్.బి.ఐ.ఎన్.0007112, లాలాగుడ, సికింద్రాబాద్.
ఎం.ఓ.లు, డ్రాఫ్టులు, చెక్‌లు డి.వి. రామక్రిష్ణారావు పేరిట ఎం.ఐ.జి. - 14, ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ,
కార్బైడ్ కంపెనీ ఎదురుగా, మౌలాలి, హైదరాబాద్ - 500 040 చిరునామాకు పంపగలరు.

KLVA 101M190

ARUNATARA RNI Regn.No.21152/72 Published on 16/8/2016 August, 2016 Vol. : 44 Issue : 7 Hyderabad

A Literary and Cultural Telugu Monthly Journal of Viplava Rachayitala Sangham (VIRASAM - Revolutionary Writers' Association)

అరుణతార నిర్వహణకు విరాళాలివ్వండి
శాశ్వత నిధి ఏర్పాటుకు సహకరించండి

విప్లవ రచయితల సంఘం అధికార పత్రిక అరుణతార 1977 నవంబర్ నుంచి మాస పత్రికగా వస్తోంది. సాహిత్య సాంస్కృతిక సంస్థగా విరసం విప్లవ, విప్లవ సాహితోద్యమాల్లో నిర్వచించుకున్న తన రాజకీయ, సాహిత్య, మేధో పాత్రకు వాహికగా తెలుగు సమాజంపై ప్రభావం వేస్తున్నది. గత మూడు తరాలుగా ఎందరో రచయితల, బుద్ధిజీవుల ఆలోచనా వికాసానికి వేదికగా ఉన్నది. సాహిత్య పత్రిక అయినప్పటికీ సామాజిక, రాజకీయార్థిక, సిద్ధాంత విశ్లేషణలకు, చర్చలకు, అన్వేషణకు సృజనశీలమైన మాధ్యమంగా కొనసాగుతున్నది. నక్సల్బరీ శిశువుగా విరసం తాను ఎంచుకున్న విప్లవోద్యమ ప్రచార కర్తవ్యంలో అరుణతార పాత్ర గణనీయం. 1970లలో ఉత్తర తెలంగాణలో విప్లవోద్యమ పునర్నిర్మాణ దశ నుంచి ఇవాళ దేశవ్యాప్తంగా సాగుతున్న విప్లవ, ప్రజా పోరాట సంచనాలను అరుణతార తన శక్తినంతా వెచ్చించి అక్షరబద్ధం చేస్తున్నది. మరీ ముఖ్యంగా చత్తీస్‌ఘడ్‌లో సల్వాజుడుం దుర్మార్గాలు మొదలైనప్పటి నుంచి ఇవ్వాల్టి ఆపరేషన్ గ్రీన్‌హంట్ మూడో దశ, సాల్వాజుడుం రెండో దశ దాకా దండకారణ్య ప్రజా యుద్ధాన్ని, ప్రజారాజ్యాధికారాన్ని, ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్నీ, అక్కడ సాహిత్య, సాంస్కృక వికాసాన్నీ తెలుగు పాఠకులకు పరిచయరా చేస్తున్నది, విశ్లేషిస్తున్నది. దండకారణ్య విప్లవోద్యమానికి సంఘీభావ హస్తాన్ని అందిస్తున్నది. ఈ పనిలో ఇతర ప్రజాస్వామిక పత్రికల పాత్ర కూడా ఉన్నప్పటికీ అరుణతార దాన్నే ఒక ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది. ఇటీవల పెరిగిపోయిన హిందూ ఫాసిస్టు ప్రమాదానికి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామిక కంఠస్వరాన్ని బలంగా వినిపిస్తున్నది. వేర్వేరు సామాజిక ఉద్యమాల ఆకాంక్షలను ఎత్తిపడుతూ వాటి న్యాయబద్ధతను విశ్లేషిస్తున్నది.

ప్రజాఉద్యమాల్లోని కార్యకర్తల సృజనాత్మక వ్యక్తీకరణలకు అరుణతార అవకాశం ఇవ్వడం వల్ల వాళ్లలోంచి ఎందరో ప్రతిభావంతులైన ఆలోచనాపరులు, రచయితలు తయారువుతున్నారు. అరుణతార ఈ పని ఆది నుంచి చేస్తున్నది. అందువల్ల ఒక పక్క లబ్ధప్రతిష్టుల రచనలతోపాటు ఎప్పటికప్పుడు కొత్త గొంతులు అరుణతారలో వినిపిస్తుంటాయి.

అయితే మొదటి నుంచీ అరుణతార అనేక ఆర్థిక, నిర్వహణ సమస్యలను ఎదుర్కొంటున్నది. ఒక్కోసారి ఈ ఇబ్బందులు కాస్త తక్కువగా ఉన్నా, ఇటీవల తీవ్రమైన సంక్షోభాల మధ్య ఎప్పటికప్పుడు అభిమానుల, మిత్రుల అండదండలతో నడుస్తున్నది. గతంలో ఒకసారి అరుణతారకు విరాళాలు వద్దు.. చందాలు కట్టండనే ఆదర్శాన్ని కూడా అమలు చేసింది. అయితే నానాటికి పెరుగుతున్న ప్రెస్ ఛార్జిలు, నిర్వహణ ఖర్చులు మోయలేని భారమయ్యాయి. దీంతో రెండు నెల్లకో సంచిక వచ్చిన సందర్భాలూ ఉన్నాయి. అయితే పేజీలు పెంచి పాఠకులకు మరిన్ని రచనలు అందిస్తూ వచ్చాం.

ఈ అన్ని అనుభవాల దృష్ట్యా అరుణతారకు శాశ్వత నిధి తయారు చేయకుండా ఇక పత్రికను నాలుగు కాలాల పాటు నడపడం అయ్యేపని కాదని తేలింది. ఇంత కాలం అభిమానుల సహకారంతోనే నడుస్తూ వచ్చిన అరుణతార ఈసారి శాశ్వత నిధి కోసం మీ ముందుకు వచ్చింది. ఇవాళ ఉన్న విప్లవోద్యమ ప్రత్యేక పరిస్థితుల్లో అరుణతార అవసరం ఎంత ఉన్నదో పాఠకులకు తెలుసు. తెలుగు నేల మీద, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో ఉన్న అసంఖ్యాక విప్లవాభిమానులు తలా ఒక చేయి వేస్తే శాశ్వత నిధి సమకూరడం కష్టమేమీ కాదని మా నమ్మకం. దాంతోనే మీ ముందుకు వచ్చాం. విప్లవోద్యమ రాజకీయ, సాంస్కృతిక వేదిక అరుణతారకు మీవంతు విరాళాలు ఇవ్వాలని, ఇప్పించాలని కోరుకుంటూ...

డి.వి. రామక్రిష్ణారావు, అరుణతార సంపాదకుడు

పి. వరలక్ష్మి, విరసం కార్యదర్శి

వరవరరావు, టి. కృష్ణాబాయి, సివిఎస్ఆర్ ప్రసాద్, జి. కళ్యాణరావు, వి. చెంచయ్య, అల్లం రాజయ్య, ఎం. రత్నమాల, సి. కాశీం, పాణి

విరాళాలు ఆన్‌లైన్‌లో పంపడానికి వివరాలు :

డి.వి. రామక్రిష్ణారావు, అకౌంట్ నెం. **10243583773**, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.)

ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ నెం. ఎస్.బి.ఐ.ఎన్.**0007112**, లాలాగుడ, సికింద్రాబాద్.

ఎం.ఓ.లు, డ్రాఫ్టులు, చెక్‌లు డి.వి. రామక్రిష్ణారావు పేరిట ఎం.ఐ.జి. - **14**, ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ, కార్బైడ్ కంపెనీ ఎదురుగా, మౌలాలి, హైదరాబాద్ - **500 040** చిరునామాకు పంపగలరు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY DUVVURI VENKATA RAMAKRISHNA RAO, PRINTED AT CHARITA IMPRESSIONS, DOOR NO: 1-9-1126/B, AZAMABAD, HYDERABAD – 500020, TELANGANA STATE, PUBLISHED AT 12-15-963, MANIKESWARNAGAR, OSMANIA UNIVERSITY CAMPUS, TARANAKA, HYDERABAD – 500007, TELANGANA STATE, EDITOR: DUVVURI VENKATA RAMAKRISHNA RAO.

మనన ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M190
పుస్తకం పేరు	అరుణతార
తారీఖు	08 February 2025
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	nazma
పేజీలు విడదీసినది	Bhanu
స్కాన్ చేసినది	Naveena
పరీక్ష చేసినది	sireesha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
సంస్థితి	[illegible]